
అక్టోబరు 2015

శ్రావణం-ఆశ్వయుజం | శాలివాహన శకం 1937 ₹ 5

ఆంధ్రప్రదేశ్



ఏడాదిన్నరగా ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి ఫలితం దక్కుతోంది. పట్టిసీమ ప్రారంభం, వ్యాపార అనుకూలతలో ప్రపంచ బ్యాంకు గుర్తింపు ఇందుకు ఉదాహరణలు.

ఫలిస్తున్న కష్టం



బ్రహ్మోత్సవంలో బ్రహ్మాండ నాయకుడు

వాడివో కంటిరటిరే వన్నెలవాడు/
పైడి మోలము కటారుపరుజులవాడు
పెద్దకిరీటమువాడు
పీతాంబరమువాడు/
వొద్దిక కౌస్తుభమణి పురము వాడు
ముద్దులమొగమువాడు ముత్తేల
నామమువాడు/
అద్దిగో శంఖచక్రాల హస్తాల వాడు
– వాడివో

అందిన కటిహస్తము
నభయహస్తమువాడు/
అందెల గజ్జల పాదాలమరువాడు
కుందణంపు యీ
మకరకుండలంబులవాడు / కందువ
బాహుపురుల కడియాలవాడు
– వాడివో

నగవుజూపులవాడు
నాభికమలమువాడు/
మొగవుల మొలనూళ్ళా మొలవాడు
చిగురుమోము వాడు శ్రీవేంకటేశుడు/
తగు నలమేలుమంగ తాళిమెడవాడు
– వాడివో

(అన్నమయ్య సంకీర్తన)

ఈ సంచికలో...

ఆంధ్రప్రదేశ్

తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రచురితం

సంపుటి 59 సంచిక 3

శాలివాహన శకం 1937 శ్రావణం-ఆశ్వయుజం

పబ్లిషర్ కమిషనర్
పి కృష్ణమోహన్

ప్రధాన సంపాదకుడు
కందుల రమేష్

సంపాదకుడు
నున్నా నరేష్

సహ సంపాదకులు
నీరుకొండ ప్రసాద్
జాస్తి గోపాల ప్రసాద్
డబ్బీరు రామకృష్ణ పట్నాయక్

ముఖచిత్రం
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రెండవ కవర్
తిరుమల బ్రహ్మోత్సవాల్లో శ్రీవారు

మూడవ కవర్
ముఖ్యమంత్రి కార్యక్రమాల చిత్రమాలిక

నాల్గవ కవర్
పేదరికంపై గెలుపు ప్రకటన

ప్రచురణ
సమాచార, పౌరసంబంధాల శాఖ
సమాచార భవన్, ఎ.సి.గార్డ్స్
హైదరాబాద్ - 500 028
ఫోన్: 040 - 23300258

రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి చెందినవి కానక్కరలేదు.

రూపకల్పన
కార్తీక్ బీసు

ముద్రణ
కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్

www.andhrapradeshmagazine.org
Email: apchiefeditor@gmail.com
www.ipr.ap.nic.in



శ్రమ ఫలిస్తున్న వేళ..

చిత్తశుద్ధితో పనిచేసుకుంటూ పోతే, ఫలితం ఇవాళ కాకపోతే రేపైనా రాకమానదు. ఈ గట్టి నమ్మిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది. అందుకే పదిహేను నెలల క్రితం బాధ్యత చేపట్టిన నాటి నుంచీ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా ఆయన లెక్కచేయలేదు. మనసంతా చేయాల్సిన పనుల మీదే లగ్నం చేశారు. శారీరకంగా ఏ ముఖ్యమంత్రీ పడనంత శ్రమ పడ్డారు. ఆ ఫలాలు ఇవాళ రాష్ట్రానికి దక్కుతున్నాయి. ఒకవైపు నదుల అనుసంధానానికి తొలి అడుగు పడింది. మరోవైపు, వ్యాపార అనుకూల రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌కి అరుదైన గౌరవం దక్కింది. అటు వ్యవసాయ రంగం, ఇటు పారిశ్రామిక రంగం ఇక ఉరకలు వేయడానికి బలమైన భూమిక ఏర్పడింది.

ఈ రెండు విజయాలూ మన రాష్ట్ర ప్రజలనే కాదు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అందరి దృష్టిని ఆకర్షించాయి. చంద్రబాబు దీక్షాదక్షతలకు మరోసారి దేశవ్యాప్తంగా గుర్తింపు లభించింది. పోలవరం కొంత ఆలస్యమయ్యే నేపథ్యంలో, పట్టిసీమను తలపెట్టడం చంద్రబాబు నాయుడి సమయస్ఫూర్తికి నిదర్శనమని జాతీయ దినపత్రిక డిఎన్ఏ కితాబిస్తే, హైదరాబాద్‌ని లాగేసుకున్నా అవశేష ఆంధ్రప్రదేశ్‌ని తక్కువ సమయంలో మళ్లీ ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్‌లలో రెండో స్థానానికి తీసుకెళ్లడం చంద్రబాబు నాయుడి ఘనతేనని ప్రముఖ బిజినెస్ జర్నలిస్టు ఆర్ జగన్నాథన్ వ్యాఖ్యానించారు. భూసేకరణ గురించి దేశమంతా మల్లగుల్లాలు పడుతున్నవేళ, భూసమీకరణ ద్వారా కొత్త రాజధాని నిర్మాణానికి పూనుకున్న విధానాన్ని అందరూ అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ వ్యాపార, వాణిజ్య పత్రిక ఎకనామిక్ టైమ్స్ అభిప్రాయపడింది.

ఈ తొలి అడుగులు రాష్ట్ర నాయకత్వానికి కొత్త ఉత్సాహాన్నిచ్చాయి. తోటపల్లి, పట్టిసీమతో మొదలైన జలయజ్ఞం ముందుముందు మరింత ఊపందుకోనుంది. ఇక పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడంలో చంద్రబాబు నాయుడిని మించిన నేత దేశంలో మరొకరు లేరని మరోసారి రుజువవుతోంది.

అవును, అనుభవం, చిత్తశుద్ధి, కష్టపడే తత్వం గల నాయకుడుంటే ఏదీ అసాధ్యం కాదు. దానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే సజీవ సాక్ష్యం!


కందుల రమేష్

కందుల రమేష్
చీఫ్ ఎడిటర్

Edited, Printed and Published by **RAMESH KANDULA** on behalf of Commissioner, Information and Public Relations Dept., (on behalf of Govt. of AP); Published at Samachar Bhavan, AC Guards, Hyderabad - 500028 Ph: 040-23300258 Printed at **M/s Caxton Offset Pvt. Ltd.**, 11.5.416/3, Red Hills, Hyderabad - 500 004

అమరావతి శంకుస్థాపనకు రండి

సింగపూర్ ప్రధానికి ఆహ్వానం



సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్‌తో కరచాలనంచేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు


అక్టోబరు 22న జరగనున్న రాజధాని అమరావతి శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా సింగపూర్ ప్రధాని లీ సీన్ లూంగ్‌ను ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు ఆహ్వానించారు. తన రెండు రోజుల పర్యటనలో భాగంగా సింగపూర్ ప్రధానితో చంద్రబాబు భేటీ అయ్యారు.

ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరం అమరావతి నిర్మాణానికి మాస్టర్ ప్లాన్ అందించినందుకు ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావానికి, అంతర్జాతీయ స్థాయి ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. సుదీర్ఘ సముద్రతీరం ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్ హబ్‌గా చేయాలనేది తన సంకల్పమంటూ, అందుకు తగిన సహకారాన్ని అందచేయాలని కోరారు.

పెట్టుబడులకు అనుకూల రాష్ట్రాలపై ప్రపంచ బ్యాంకు జరిపిన అధ్యయనంలో ఆంధ్రప్రదేశ్ రెండో స్థానం సాధించిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. దీనిపై అభినందించిన సింగపూర్ ప్రధాని మాట్లాడుతూ, స్వల్ప కాలంలోనే గణనీయమైన ప్రగతి సాధించారని సీఎం చంద్రబాబును ప్రశంసించారు. రాజధాని అమరావతి నిర్మాణానికి 33 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ చేయడాన్ని అభినందించారు.

అమరావతి చారిత్రక ప్రాశస్త్యం గురించి సింగపూర్ ప్రధానికి సీఎం చంద్రబాబు వివరించారు. ఆచార్య నాగార్జునుడు అమరావతి నుంచే బౌద్ధాన్ని విశ్వవ్యాపితం చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో బుద్ధిస్టు టూరిజం అభివృద్ధికి ఉన్న విస్తృత అవకాశాలను తెలియజేశారు. రాజధాని మెట్రో నిర్మాణానికి కేంద్రపట్టణాభివృద్ధిశాఖ ఇప్పటికే ఆమోదం తెలిపిందని చెప్పారు.

❖



ఆంగ్లం కంటే తెలుగు భాష ప్రత్యేకం

సెప్టెంబరు సంచికలో అరుణ గోగులమండ గారి కథ "అసింటాజరుగు" చదివాను. అది రచయిత్రి వ్యధగానే అర్థం అయ్యింది. కుల సమాజంలో ఉన్న వ్యత్యాసాలు, యూనివర్సిటీలలోనూ అవి ఎలా ఇంకా అమలు జరుగుతున్నాయో ఈ కథ చెప్పింది. విద్యావంతులుగా భావితరాలను తీర్చిదిద్దే చోటనే కుల వ్యవస్థలు కొనసాగటం బాధ కలిగించే పరిస్థితి గురించి ఆలోచించాల్సిన బాధ్యత మనందరిది.

కథలో మరో ముఖ్యమైన అంశం భాష. ఆంగ్లం అంతర్జాతీయతను సంతరించుకున్న భాషే. అయితే, తెలుగు భాషకు మాత్రమే ఉన్న ప్రత్యేకతలు ఆంగ్లానికి ఎంత మాత్రమూ లేవు. ఉద్యోగ అవకాశాలు, విశ్వసాహిత్యం అందులోనే దొరుకుతుంది. అయినా, మన రావిశాస్త్రి, వేముల ఎల్లయ్యల్లా ఆంగ్లానువాదాలకు లొంగని సొగసులు అద్దిన ఎందరో రచయితలున్నారు మనకు. పై కులాల వాళ్ళ చాదస్తపు చేష్టలతో కింది కులాల వాళ్ళ పురోగతి ఆగిపోయిన దాఖలాలు లేవు. సినీ రంగంలో రజనీకాంత్, జేసుదాసులు ఎ.ఆర్.రహమాన్‌లు, ఇంకా ఎందరో మనకున్నారన్నది గుర్తుపెట్టుకోవాలి. "లక్ష్మణ్ గైక్వాడ్ ఆత్మకథలు" వంటివి ఆంధ్రప్రదేశ్‌లోని అట్టడుగు కులాల నుండి రావాలి.

– సజ్జా వెంకటేశ్వర్లు, వేటపాలెం

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సూచి 'ఆంధ్రప్రదేశ్'

సెప్టెంబరు 2015 ఆంధ్రప్రదేశ్ చదివాను. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అద్దం పట్టింది. ఇంద్రప్రసాద్ గారి "మట్టిపాట" కవిత అలనాటి చిన్నతనాన్ని, గ్రామాన్ని, మట్టి పరిమళాన్ని గుర్తు చేసింది. ఎల్వీప్రసాద్ గారిపై వ్యాసం క్రమశిక్షణకి, జీవితంలో మంచి ప్రణాళికకు ఒక ఉదాహరణ వంటిది. కిడ్స్ కార్నర్ చిన్నారుల మెదడుకు పదును. ఓ చిన్న నీతి కథ కూడా ప్రచురిస్తే బాగుంటుంది. జీవనమార్గం వ్యాసం వేదాంతపరంగా ఆలోచనాత్మకం, కథలు బాగున్నాయి.

– ఎంకెవివి సత్యనారాయణమూర్తి, కాకినాడ

షడ్రుచుల విందు

ఆంధ్రప్రదేశ్ సెప్టెంబరు సంచిక బహుముఖ ప్రజ్ఞావంతంగా రూపొందింది. రకరకాల శీర్షికలను చక్కగా సమ్మేళనపరిచి సంచికకు చక్కని రూపు అందజేశారు. మీ ఇంటికి – మీ భూమి భూబాధితుల తలుపుతట్టి, వారి సందేశాలను నివృత్తి చేయడానికి ప్రయత్నించింది. ఛాయాచిత్రం లిపి లేని కంటి బాష-గా అభివర్ణించిన తీరు, అందించిన ఛాయాచిత్రాల నైపుణ్యం ఒకటికొకటి పోటీ పడ్డాయి. శ్రీరమణీయంలో సాహితీ చర్చ, స్పర్శ రెండూ ఒకటికొకటి రమణీయంగా పోటీ పడ్డాయి. నవ్యాంధ్ర ఆవశ్యకతయైన అమరావతి పూర్వాపరాలను చక్కగా చర్చించారు. పట్టిసీమ నిర్మాణం పూర్తి అయి జాతికి అంకితం కావటం చంద్రబాబు నాయుడి సంకల్పబలమే. స్మార్ట్ ఫోన్ దిగ్గజం షామి ఆంధ్రఫోన్‌గా మార్కెట్‌లో ప్రవేశించడం గర్వకారణం.ఆనందదాయకం.

– డాక్టర్ శివభూషణం, కర్నూలు



ముఖ్యమంత్రి కార్యాలయంలో ఓఎస్‌డిగా ఉన్న డాక్టర్ పి కృష్ణమోహన్ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్‌గా పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ కృష్ణమోహన్ సమాచార పౌర సంబంధాల శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తారు. చలన చిత్ర టీవీ, నాటకరంగ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరక్టరుగా కూడా ఆయన బాధ్యతలు నిర్వహిస్తారు.

రచయితల భాగస్వామ్యం ఇంకా పెరగాలి

మంచి శీర్షికలతో 'ఆంధ్రప్రదేశ్' మాస పత్రిక ముందుకు సాగిపోతుంది. పత్రికని ఆకర్షణీయంగా ముద్రిస్తున్నందుకు ధన్యవాదాలు. అయితే పత్రికలో ప్రచురించబడుతున్న శీర్షికలను రాస్తున్న రచయితల పేర్లు, పోటో నిడివి పెంచితే బాగుంటుంది. అలాగే పత్రికలో రచయితల భాగస్వామ్యం పెరిగేలా శీర్షికలు వచ్చేలా సంపాదకులు చర్యలు తీసుకోవాలి.

– డి.చాంద్ బాష, కర్నూలు

ఆ సూచనలు శిరోధార్యం

పూర్వం ఎస్.టి.డి లేని రోజుల్లో జనం పోస్టాఫీసుకు వచ్చి కాల్ బుక్ చేసి అది వచ్చే వరకూ 'గంటల తరబడి' పోస్టాఫీసు బల్ల మీద కూర్చుని అట్నుంచి కాల్ వచ్చే వరకూ వెయిట్ చేసేవారు.

చాలమంది ఆలస్యం భరించలేక ఫిర్యాదు చేసేవారు. అప్పటి టెలికాం జనరల్ మేనేజర్– హైదరాబాద్ – త్రిపురనేని హనుమాన్ చౌదరి గారు ఒక చక్కటి జవాబు రాశారు. "how long a minute?" అని ఏదో పత్రికలో. అది చూసి నాకు మతి పోయింది. ఎంత చక్కని ఇంగ్లీషు? అందులో చమత్కారం! పావు గంటలో కాల్ వచ్చినా గంటల తరబడి వెయిట్ చేసామని ఫిర్యాదు చేసేవారికి చక్కని చురక! నేను కంఠతాపెట్టేసాను. అలాంటి మహానుభావుడికి కూడ తెలుగంటే ఎంతభిమానం! ఆయన సూచనలు శిరోధార్యం.

– ఎ.వి.జి. కృష్ణ, హైదరాబాద్

రచయితలకు గమనిక

'ఆంధ్రప్రదేశ్' పత్రికపై అభిమానంతో రచనలను పంపుతున్న రచయితలు రచనతోపాటు తమ బ్యాంకు అకౌంట్ పాస్ బుక్ మొదటి పేజీ ఫోటో కాపీ గానీ, బ్లాంక్ చెక్కు కొట్టేసి పంపితేనే, ప్రచురితమైన రచనలు పారితోషికం ఆయా అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని అకౌంట్స్ అధికారి తెలియజేస్తున్నారు. రచయితలూ, రచయిత్రులు దీని ప్రాధాన్యత గ్రహించి, మాతో సహకరించవలసిందిగా కోరుకుంటున్నాం.

– సంపాదకులు

'ఆంధ్రప్రదేశ్' పత్రికకు చందా ఇలా కట్టాలి

'ఆంధ్రప్రదేశ్' మాసపత్రికకు చందాదారులుగా చేరాలనుకుంటున్న వారు వార్షిక చందా నిమిత్తం 50 రూపాయల మనియార్డరును 'అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్' పేరిట పంపాలి. (మీరు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) తీసుకునేట్లయితే, బ్యాంకు నిబంధనల ప్రకారం రూ. 60 కి డిడి పంపాలి.) తమ పూర్తి చిరునామాను, తాము 'ఆంధ్రప్రదేశ్ ' పత్రికను ఏ భాషలో కోరుకుంటున్నారో కూడా ఆ మనియార్డరులో రాయాలి. ఆ మనియార్డర్‌ను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

అకౌంట్స్ ఆఫీసర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, సమాచార భవన్, ఏ.సి.గార్డ్స్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాద్ – 500 028.


చందాదారులు తమ చిరునామా మార్పు, కాపీలు అందకపోవడం గురించి ఈ ఫోన్ నెంబరుకు కాల్ చేసి వివరాలు కనుక్కోవచ్చు 040 23399048 ఎక్స్‌టెన్షన్ 123

ఆంధ్రప్రదేశ్ పత్రికను పాఠకులు ఇంటర్నెట్‌లో
www.andhrapradeshmagazine.org
లో కూడా చదువుకోవచ్చు.

రాజధాని స్థాయి నగరంగా

విజయవాడ

- సుందరీకరణపై ముఖ్యమంత్రి సమీక్ష
- నగరంలో 14 రహదారులకు రూ 96.32 కోట్లు
- ఫుట్‌పాత్‌లు, డివైడర్లు, గ్రీనరీ, వీధిదీపాల పనులు వేగవంతం
- కృష్ణానదీ తీరం వెంబడి 7.5 కిలోమీటర్ల మేర వున్న కాల్వ గట్లపై ఆహ్లాద వాతావరణం ఏర్పడేలా సుందరీకరణ
- నగరంలోని 54 ట్రాఫిక్ జంక్షన్స్ దగ్గర సెన్సర్ డ్రివెన్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటుకు ఆదేశం
- బ్యూటిఫికేషన్ కోసం ఇప్పటికే బ్లూ అండ్ గ్రీన్ అంతర్జాతీయ సంస్థకు ప్రణాళిక తయారీ బాధ్యత



విజయవాడ నగరాన్ని సుందరీకరణతో రాజధాని స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. విజయవాడలో తన నివాసంలో అధికారులు, మంత్రులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షలో, నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. నగరంలో 40.63 కిలోమీటర్లుగా వున్న మొత్తం 14 రహదారుల నిర్వహణను రూ. 96.32 కోట్లతో అత్యుత్తమంగా చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తక్షణమే నగరంలోని రహదారులు, పౌరసౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టాలని కోరారు.

రాజధాని అమరావతి నగర నిర్మాణం పూర్తయ్యేదాకా విజయవాడ నుంచే పరిపాలన సాగుతుందని, అందువల్ల ఉన్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దాలని, పౌరులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, మెరుగైన సదుపాయాలు సమకూర్చాలని కోరారు. పాదచారుల బాటలు, డివైడర్లు, గ్రీనరీ, వీధి దీపాలు, ట్రాన్సుకో వైరింగ్ పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తిచేసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని చంద్రబాబు సూచించారు. నగరంలో 7.5 కిలోమీటర్ల మేర కృష్ణానదీ తీరం వెంబడి వున్న కాల్వ గట్లపై ఆక్రమణలు లేకుండా, ఆహ్లాద వాతావరణం ఏర్పడేలా సుందరీకరణ చేపట్టాలని కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో మురుగు నీటిపారుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సీవరేజ్, వాటర్ ట్రీట్‌మెంట్ విషయంలో ఆధునిక పద్ధతులను అనుసరించాలని కోరారు. మురుగునీరు మంచినీటిలో కలవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగర రహదారులపై ఎక్కడా గుంతలు లేకుండా చూసుకోవాలని, నిర్వహణపై మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. నగరంలోని 54 ట్రాఫిక్ జంక్షన్స్ దగ్గర సెన్సర్ డ్రివెన్ సిగ్నలింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలన్న పోలీస్ శాఖ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదించారు. రోడ్ డివైడర్లను యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని ఆదేశించారు. త్వరలో నగరంలో ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ఎక్కడ ఎలాంటి తేడా వచ్చినా ఉపేక్షించబోనని సీఎం స్పష్టం చేశారు. మునిసిపల్ కార్పొరేషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను వినియోగించుకుని వెంటనే ప్రణాళికల్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. అవసరమైన చోట అదనపు నిధులు ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు.

ఇప్పటికే నిర్మాణంలో వున్న 2 నైట్ షెల్టర్లకు అదనంగా మరో 4 షెల్టర్లను ఏర్పాటుచేసి వాటి నిర్వహణ బాధ్యతను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని సమావేశంలో నిర్ణయించారు. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఉద్యమస్ఫూర్తితో పనిచేయాలని, ప్రజాచైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కోరారు. విజయవాడలో వున్న అన్ని పార్కులను, కమ్యూనిటీ హాళ్లను ఆధునీకరించాలని, అదనపు సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.


ఇదిలావుంటే బ్యూటిఫికేషన్ కోసం ఇప్పటికే బ్లూ అండ్ గ్రీన్ అంతర్జాతీయ సంస్థకు ప్రణాళిక తయారీ బాధ్యతను ప్రభుత్వం అప్పగించింది. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చొరవతో, విజయవాడ మెట్రో నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలపడం మరొక శుభవార్త.

❖

మన తెలుగుతల్లికి
కృష్ణా-గోదావరీ
సంగమహారం!

నదుల సంధాన స్వప్నాన్ని సాకారం చేసిన

చంద్రబాబు



గల గలా గోదారి కదలి పోతుంటేను.... బిర బిరా కృష్ణమ్మ పరుగులిడుతుంటేను.... బంగారు పంటలే పండుతాయి..... ప్రతి తెలుగువాడి మనసులో మార్మోగే మా తెలుగు తల్లికి మల్లె పూదండ- గీతంలోని మూడు పంక్తులూ ఒక్కటై నిలిచిన చారిత్రక, సృజనాత్మక, బహుళ ప్రయోజనాత్మక సన్నివేశం ఈ నాడు ఆవిష్కారమయ్యింది. మోక్షగుండం విశ్వేశ్వరయ్య నుంచి, కేఎల్‌రావు వరకూ ఎందరో గొప్ప ఇంజనీర్ల కన్న వందేళ్ల కల- నదుల అనుసంధానం- నెరవేరింది. కాల్వలు తవ్వి, పూలహారం తరహాలో నదులను కలపాలని నలభై ఏళ్ల క్రితం కెప్టెన్ దిన్‌షా దస్తూర్ ప్రతిపాదన మన ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిజంచేశారు. కృష్ణ- గోదావరి నదులను కలిపి జలహారం చేసి తెలుగుతల్లికి వేశారాయన.

పవిత్రమైన గోదావరి, కృష్ణా నదులు సంగమించాయి. దక్షిణ భారత దేశంలో ఇది తొలివిజయం. ఇన్నాళ్లూ సముద్రంలోకి పరుగులిడిన గోదావరి జలాల ప్రవాహ దిశ ఇక నుంచి కృష్ణమ్మవైపు తిరిగే శుభగడియకు అంకురార్పణ జరిగింది. నవ్యాంధ్రప్రదేశ్‌లోని కృష్ణాడెల్టా, రాయలసీమ ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించాలన్న పవిత్రమైన సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గోదావరి, కృష్ణానదుల అనుసంధానం ప్రక్రియ విజయవంతమైంది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు సందర్భంగా పవిత్రమైన ఈ నదుల సంగమానికి చంద్రబాబు అంకురార్పణ చేయడం చరిత్రలో ఒక మధురఘట్టంగా మిగిలిపోనున్నది. దక్షిణభారతదేశంలో రెండు నదులను అనుసంధానం చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తొలి విజయం సాధించింది. ఈ ఘనత అపర భగీరథుడు చంద్రబాబుకే దక్కింది. జయహో... చంద్రన్న అంటూ ఆయా ప్రాంతాల రైతన్నలు, ప్రజలు ముఖ్యమంత్రికి నీరాజనాలు పలుకుతున్నారు.

ముహూర్తబలం

సిద్ధాంతులు ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం సెప్టెంబరు 16 బుధవారం ఉదయం సరిగ్గా 11.52కు ఇబ్రహీంపట్నం ఫెర్రీ సమీపంలో కృష్ణా నదికి సమీపంలో గోదావరి, కృష్ణా నదులు సంగమించిన చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. అనంతరం 12 గంటలకు వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. 12.12కు బిందెతో తెచ్చిన గోదావరి జలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కృష్ణమ్మలో విడిచిపెట్టి,



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమ, అధికారులు రాత్రింబవళ్లు చేసిన కృషి నభూతోనభవిష్యతి.

నదుల సంగమం ప్రక్రియను సాకారం చేశారు. ఈ రెండు నదుల పవిత్రమైన కలయికకు నిదర్శనంగా అక్కడ కొత్తగా నిర్మంచిన పైలాన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆవిష్కరించారు.

అంతకుముందు భలేరావుపేట చెరువు వద్ద నీటిని గరిష్ఠ స్థాయికి పెంచి, తర్వాత దాని గట్లు విడగొట్టి గోదావరి నదీజలాలలను వెలగలేరు రెగ్యులేటర్ ద్వారా బుడమేరు కాలువలోకి తరలించారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా పోలవరం కుడి కాలువలో ప్రవహించిన గోదావరి జలాలు బుడమేరు వద్ద కృష్ణమ్మను తాకింది.

పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్ద ఏర్పాటు చేసిన పంపుల్లో ఒక పంపు ద్వారా గోదావరి జలాలను సెప్టెంబరు16న ఉదయమే విడిచిపెట్టాలని ముఖ్యమంత్రి తొలుత నిర్ణయించుకున్నప్పటికీ వరుణదేవుడు కరుణించకపోవడంతో 15 రాత్రే పట్టిసీమ వద్ద భారీ వర్షాలు కురవడంతో తొలుత అనుకున్నట్లుగా ఈ కార్యక్రమం జరగలేదు. ఈ వర్షాల కారణంగా మోటార్లు, పంపుల ఏర్పాటు ప్రక్రియ జాప్యం జరగడంతో పట్టిసీమ పంపు ద్వారా గోదావరి జలాలను విడుదల చేయడం జరగలేదు. ఇలావుంటే, ఇప్పటికే గోదావరి జలాలు తాడిపూడి ద్వారా కృష్ణానది దగ్గరకు చేరుకోవడంతో నదుల సంగమం వేడుకలను అనుకున్నట్లుగానే యథాతథంగా జరిగింది. నదుల సంగమం వేడుకలు పూర్తయ్యాక ముఖ్యమంత్రి చంద్రబాబు హెలీకాప్టర్‌లో పశ్చిమగోదావరి జల్లాలోని పట్టిసీమ ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి, శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గోదావరిజలాల విడుదలకు శ్రీకారం చుట్టారు.

పట్టిసీమ విశిష్టత

పట్టిసీమ ఎత్తిపోతల పథకానికి గత మార్చి 29న శంకుస్థాపనం జరిగింది. ఈ పథకం పనులను కేవలం ఏడాది కాలంలోనే పూర్తి చేయాలని తొలుత లక్ష్యంగా నిర్ణయించినప్పటికీ తదనంతరం



చాతుర్యంతో సాధించిన చంద్రబాబు

నదుల అనుసంధానంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనితర సాధ్యమైన రాజకీయ దక్షత కనబరిచారు. గోదావరి– కృష్ణ అనుసంధానంలో తక్కువ వ్యయంతో జల పర్యావరణం మీద అత్యల్పమైన ప్రభావం చూపే పరిష్కారాన్ని సాధించగలిగారు.

వాస్తవానికి ఆ రెండునదులని కలపడానికి ఉద్దేశించిన అతి పెద్ద ప్రాజెక్టు– పోలవరం ప్రాజెక్ట్. కానీ, అది బాగా ఆలస్యం కావడమే కాకుండా, దాని నిర్మాణం మీద అనిశ్చిత స్థితి నెలకొంది. అటువంటి పరిస్థితుల్లో, 174– కిలోమీటర్ల పోలవరం కుడి కాల్వని వినియోగంలోకి తెస్తూ, పట్టిసీమ ఎత్తిపోతల పథకం పూర్తిచేశారు. గోదావరీ మిగులుజలాల విషయంలో నదీ పరీవాహక రాష్ట్రాల హక్కుల మీద జరిగిన ఒప్పందాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ 80 శతకోటి ఘనపుటడుగుల (టిఎంసి) నీరు హక్కుగా దక్కించుకుంది. దాన్ని ఈ సందర్భంలో ఉపయోగించుకోవడంలో చంద్రబాబు గొప్ప నేర్పు చూపారు. దీని ఫలితంగా, గోదావరి జలాలు కృష్ణానదిలో విజయవంతంగా సంగమించాయి. అయితే, నదుల అనుసంధానం విషయంలో మల్లగుల్లాలు పడుతున్న వారెవరూ గోదావరి– కృష్ణ సంగమాన్ని అంతగా పట్టించుకున్నట్టు లేదు.

– జాతీయ దినపత్రిక 'డిఎన్ఎ' సంపాదకీయం

"

కరవులేని సీమాంధ్రే పట్టిసీమ లక్ష్యం

సముద్రంలో కలిసే వృథా నీటిని ఆదాచేసి, కరవు ప్రాంతాలను ఆదుకోడానికే పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేశాం. రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే నా ప్రధాన ధ్యేయం. బీడుభూములు, వర్షాధార భూములన్నీ సస్యశ్యామలం చేసి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతన్నల్లో ఆనందం చూడాలన్నదే నా లక్ష్యం.

రాష్ట్రంలో సాగు,తాగునీరందక కరవు, కాటకాలతో అలమటిస్తున్న ప్రాంతాలను ఎలా ఆదుకోవాలని రాత్రింబవళ్లు గంటలు గంటలు ఆలోచించాను. గోదావరి నదీజలాలు వృథాగా సముద్రంలో కలిసిపోవడం, కృష్ణాడెల్టా, రాయలసీమలో కరవు పరిస్థితులు నన్ను ఎంతగానో ఆలోచింపజేశాయి. ఆ ఆలోచనల నుంచి పుట్టిందే పట్టిసీమ ప్రాజెక్టు.

పట్టిసీమ పథకాన్ని ఏడాది కాలంలోనే పూర్తి చేసి, కృష్ణా,రాయలసీమ ప్రాంతాలను ఆదుకోవాలని నేను నిర్ణయించాను. అయితే ఈ ప్రాజెక్టును ఏడాదిలో పూర్తిచేయడం సాధ్యంకాదని బిజెపి రాష్ట్ర సారథి కంభంపాటి హరిబాబు, ఇంజినీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వరరావు కూడ సందేహించారు. ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద ప్రాజెక్టు పూర్తిచేయడం అసాధ్యమన్నారు. సంకల్పం బలమైనదైతే కచ్చితంగా నెరవేరుతుంది. ముందుకు వెళ్లండి. నేను ముందుంటాను – అని ఇంజినీర్లకు భరోసా ఇచ్చాను. ఇపుడు అదే నిజం చేసి చూపించ గలుగుతున్నాను. అయితే, మంత్రి దేవినేని ఉమా, ఇంజినీరింగ్ అధికారులు అంకితభావంతో సహకరించడం వల్లనే నా సంకల్పం ఫలించింది.

– ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు

ఆరు నెలల్లోనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను నిర్ధేశించారు. ఆరు నెలల్లోనే తొలిదశను పూర్తి చేసి, సెప్టెంబరు నెలాఖరులోగా నాలుగు పంపుల ద్వారా గోదావరి జలాలను కృష్ణాకు విడిచిపెట్టాలని నిర్ణయించారు. నవంబరు మొదటి వారానికి ఆరు పంపుల ద్వారా కుడి కాలువకు నీటిని మళ్లిస్తారు. తొలుత నిర్ధేశించిన లక్ష్యం ప్రకారం ఈ ప్రాజెక్టును మొత్తం 24 పంపుల ద్వారా 8,500 క్యూసెక్కుల గోదావరి జలాలను 70రోజుల పాటు కృష్ణానదికి తరలించాల్సి ఉంటుంది.

13 టీఎంసీలైనా వినియోగించాలి

పోలవరం రిజర్వాయర్‌లో నిల్వ చేసిన నీటిని పోలవరం కుడి కాలువ ద్వారా మళ్లించి 80 టీఎంసీలనీటిని కృష్ణా నదికి తరలించాలని తొలుత ప్రతిపాదించారు. అయితే ప్రస్తుతం నీటిని వరద కాలంలో పట్టిసీమ ఎత్తిపోతలతో ఎత్తిపోసి అదే పోలవరం కుడికాలువ ద్వారా కృష్ణమ్మకు తరలిస్తున్నారు. నవంబరు వరకు ఉన్న గోదావరి వరద కాలంలో ఈ సీజన్‌లో 13 నుంచి 15 టీఎంసీల వరకు నీటిని కృష్ణా నదికి మళ్లించాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

గోదావరి జలాల తరలింపు నేపథ్యం

పట్టిసీమ నీటిని విడుదల చేసే సమయం నాటికే పోలవరం కుడి కాలువలో నీటిని నింపి, కృష్ణమ్మవైపు మళ్లించారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి నీటిని గుడ్డిగూడెం వద్ద పోలవరం కాలువలో కలుపుతున్నారు. ఈ నీటిని పోలవరం కుడి కాలువలో 171వ కిలోమీటరు వద్దకు చేరింది. అక్కడ వెలగలేరు వద్ద భలేరావు ట్యాంకు ఉంది. ఆ చెరువు గరిష్ఠ స్థాయి నీటిమట్టానికి చేరిన తర్వాత ఆ గట్టు తొలగించి నీటిని బుడమేరులోకి మళ్లించారు. తాడిపూడి ద్వారా ఇస్తున్న గోదావరి నీరు ఆ చెరువును వేగంగా నింపుతోంది. పట్టిసీమ నుంచి 16న నీటిని విడుదల చేసిన అనంతరం అది కూడ ఇప్పటికే కాలువలో ఉన్న నీటితో కలుస్తుంది.

భలేరావు ట్యాంకులోంచి బుడమేరు ద్వారా వెలగలేరు రెగ్యులేటర్ దాటి, బుడమేరు మళ్లింపు పథకం కాలువలోకి ఈ నీరు మళ్లింది. ఆ నీరు కృష్ణా జిల్లా విజయవాడ ఎగువన ఇబ్రహీంపట్నం వద్ద కృష్ణమ్మలో కలిసింది. వెలగలేరు రెగ్యులేటర్ దాటిన తర్వాత గోదావరి, కృష్ణా నదులు సంగమించాయి.



ఓ క్రతువు... ఓ యజ్ఞం...

ఇదొక క్రతువు. ఓ యజ్ఞం. ఓ ఉద్యమం. కూలి జనుల నుండి చీఫ్ ఇంజనీర్ వరకు అందరి ముఖాలలో చిరునవ్వు. గుండె లోలోతుల్లో 'యుద్ధవీరుల' ఉత్సాహం. ఇంకా పామర భాషలో చెప్పాలంటే... ఊరి పెద్ద చెరువును అవలీలగా ఈది ఒడ్డుకు చేరిన నూనూగు మీసాల 'పల్లెటూరి పిల్లగాడి' విజయహేల. సినీఫక్కీలో చెప్పాలంటే సినీ దర్శకులు రాజమౌళి నిర్మించిన బాహుబలికి రెండింతలు ధీటుగా నిర్మాణం చేసిన బాహుబలి-3.

నేను - జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సహకారంతో అనుభవజ్ఞులు, భూగర్భజలాల విజయవాడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వరప్రసాద్ గారితో కలిసి 'పట్టిసం' వెళ్ళాను. కాదు...కాదు... పట్టిసీమకే వెళ్ళాను. నా 43 ఏళ్ళ అనుభవంలో పట్టిసం పేరు వినటం ఇదే. ఆ గ్రామం ఒడ్డున నిర్మిస్తున్న పట్టిసీమకు వెళ్ళటమూ ఇదే.

అక్కడ పనిచేస్తున్న 'వీరులకు' పని ధ్యాస తప్ప ఏ ధ్యాసా లేదు. పనిలోనూ ఉలుకు, పలుకూ లేదు. ఎవరి పని వారిదే.

అదేదో దీక్షబూనినట్లు, గ్రామ దేవత ఆవరించినట్లు అందరిదీ ప్రాజెక్టు పరిపూర్తికి చమటోడుస్తున్న దృశ్యాలే.

ఎవరొస్తున్నారో... ఎవరు పోతున్నారో... ఎందుకొస్తున్నారో... ఏం మాట్లాడుతున్నారో... అక్కడి పనివార్లకు అవసరం లేదు.

ఇక యంత్రాల మాటకొస్తే... అవి యంత్రాలా? ఆకాశ హర్మ్యాలా? మనుజులు చేసినవేనా? లేదా దివి నుండి ఏ దేవుడైనా తయారు చేసి పంపించారా? నేల గర్భాన్ని వందల అడుగుల లోతుల్లో చీల్చి, మళ్ళీ అందులో ఏదో ఆలయ నిర్మాణానికి ధ్వజస్తంభాలను దించుతున్నట్లు వుంది. ట్రంచ్ కట్టర్, హైడ్రాలిక్ గ్రాబ్, క్రేన్స్లు, ప్రాక్లేన్లు ఇలా ఎన్నో. కొన్ని పేర్లు నాకూ తెలియవు.

మరో విశేషం ఏమిటంటే, పట్టిసీమ పథకం యొక్క పైపుల తయారీ అక్కడే. ఇలాంటి యుద్ధ యంత్రాలతో సమంగా, సమ ఉజ్జీగా మనుజుల పోటీ. బాపురే...

అందరూ పనులు చేస్తారు. ఆ పనిని సమర్థవంతంగానూ చేస్తారు. కానీ గిరిగీసిన (టైంబౌండ్) కాలానికి బారెడు (ఎన్నో సంవత్సరాలు పట్టే) పనిని చేయటం అసాధ్యం. అలాంటి అసాధ్యం ఇక్కడ సుసాధ్యం. ఖచ్చితంగా మార్చి 29, 2015న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ శుభ ఘడియల్లో... ఎ.పి. సీఎం చంద్రబాబు నాయుడుగారు పట్టిసీమకు శంకుస్థాపన చేశారు. తరువాయి నెల ఏప్రిల్ మొదటి వారంలోనే ఇంజనీర్లు పనులను మొదలుపెట్టారు. ఆగస్టు 15, 2015వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ... పట్టిసీమను సీఎం జాతికి అంకితం చేశారు. ఇప్పుడు సెప్టెంబరు 16, 2015న పట్టిసీమ ద్వారా గోదావరి నీటిని కృష్ణాజిల్లాలోని ఇబ్రహీంపట్నం దగ్గర కృష్ణమ్మతో కరచాలనం చేయించారు. అంటే కేవలం 5 1/2 నెలల్లో... 172 రోజుల్లో పనులను సాధించారు. అందుకే పట్టిసీమ సంకల్ప దీక్ష బూనిన ప్రభుత్వాధిపతి నారా చంద్రబాబు నాయుడు, జల దళపతి దేవినేని ఉమామహేశ్వరరావు ధన్యులు. ఈ మహా క్రతువులో పాలుపంచుకున్న మనుజులందరూ ధన్యులే. ఇక పట్టిసీమ చరిత పాఠ్యాంశంగా ఎక్కాల్సిందే.

మహా సంకల్పబలాన్ని ఏ కుట్రలూ ఛేదించలేవు, బలహీనపరచనూ లేవు.

– పోతుల బాలకోటయ్య
సీనియర్ జర్నలిస్ట్, విజయవాడ

'పట్టి' వీడని విక్రమార్కుడు



అందరూ పనిచేస్తారు. కానీ, కొందరు మాత్రం అనుకున్న పనిని, అనుకున్న కాలానికి చేస్తారు. అలా పట్టుపట్టి పనిచేసేవారిని 'పట్టి' వీడని విక్రమార్కులుగా ప్రజలు ప్రశంసిస్తారు. ఎ.పి. జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అలాంటి విక్రమార్కుడే. పూర్తిస్థాయి వర్కహాలిక్ (కార్యైక దీక్షితుడు). దేనినీ 'పట్టి' విడువడు. పట్టిసీమ ప్రాజెక్ట్ నిర్మాణ విషయంలో... విజయంలో ఆయన పాత్ర కీలకం. నదుల అనుసంధానపు మహాసంకల్పం చంద్రబాబుది అయితే, ఆ మహాసంకల్ప సిద్ధికి కార్యసారథి దేవినేని ఉమ. ఇప్పటివరకు ఏపిలో నిర్మించిన సాగునీటి రంగ ప్రాజెక్టులలో త్వరితగతిన పూర్తిచేసిన ప్రాజెక్టు పట్టిసీమ ఒక్కటే. ఇది ఒక రికార్డు.

ఈ ఏడాది మార్చి 29న పట్టిసీమ ప్రాజెక్టుకు సీ.ఎం. శంకుస్థాపన చేసిన క్షణం నుంచీ, దేవినేని ప్రాజెక్టు పనులపై పూర్తిస్థాయిలో శ్రద్ధ పెట్టారు. సీఎంతో కలిసి ఆరుసార్లు పట్టిసీమ పనుల పర్యవేక్షణకు వెళ్ళడంతో పాటు, తాను స్వయంగా నెలకు 2, 3 పర్యాయాలు పట్టిసీమ వెళ్ళి పనులను పర్యవేక్షించారు. అక్కడి ఇంజనీర్లతో పదే పదే సమావేశాలు నిర్వహించి, పనులతీరును వేగవంతం చేసారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ లేకుండా చేసారు. చంద్రబాబు ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటిస్తూ ప్రాజెక్టు నుండి నీరు విడుదల చేసేంతవరకు దేవినేని విశ్రమించలేదు.

కృష్ణా గోదావరి నదుల 'పవిత్ర సంగమం' కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం దగ్గర ఫెర్రీలో జరిపిన సందర్భంగా జరిపిన బహిరంగ సభలో సీఎం, దేవినేని పనితీరును ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రశంసలు కురిపించారు. దేవినేని పేరు చెప్పగానే సభలో కరతాళధ్వనులు పెద్దఎత్తున మోగాయి. ఆ రోజు సాంకేతిక కారణాల వల్ల పట్టిసీమ పంపు నుండి విడుదల కాకపోతే, దేవినేని ఆ తర్వాత రెండు రోజుల పాటు పట్టిసీమలోనే మకాం వేశారు. ఎట్టకేలకు సెప్టెంబర్ 18 రాత్రికి దగ్గరుండి మరీ నీరు విడుదలయ్యేలా కృషి చేశారు. పూలు జల్లి సాగునీటికి స్వాగతం పలికారు; దాంతో విపక్ష నాయకుల నోటికీ తాళం వేశారు. ❖

ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ రాష్ట్రాలలో

ఆంధ్రప్రదేశ్ నెంబర్-2





పరిశ్రమల స్థాపనకి, వ్యాపారాలకీ భారతదేశం ఏ మేరకు అనుకూలమో భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ), ఫిక్కీ కన్సల్టెన్సీ సంస్థ అయిన కేపీఎంజీ ల సహకారంతో ప్రపంచ బ్యాంకు తయారు చేసిన నివేదిక నవ్యాంధ్రని దేశంలోనే రెండో స్థానంలో నిలిపింది. ఆ నివేదికలో ఇచ్చిన ర్యాంకింగుల ప్రకారం, దేశంలో వ్యాపారానికి అత్యంత అనువైన రాష్ట్రాల్లో మన ఆంధ్రప్రదేశ్ గుజరాత్ స్థాయిలో ఉంది. దైన్య స్థితిలో ఉన్న అవశేషాంధ్రకి అధినేతగా నారా చంద్రబాబు నాయుడు పాలనా పగ్గాలు స్వీకరించి ఏడాది తిరక్క ముందే రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి సాధించిన గుజరాత్‌కి సమానంగా నిలబెట్టడం విశేషం. ప్రపంచ బ్యాంకు ఆంధ్రప్రదేశ్ కి ఇచ్చిన స్థానం కేవలం రాష్ట్ర ప్రజానీకానికి మాత్రమే తీపి కబురు కాదు; మొత్తం దేశానికే శుభసూచికం.

ఎందుకంటే- ప్రపంచ స్థాయిలో భారత్ లో పరిశ్రమల స్థాపనకి అనుకూల వాతావరణం లేదని, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' లో 182 దేశాల్లో భారత్ 142 వ స్థానంలో ఉందని ప్రపంచ బ్యాంక్ తేల్చి చెప్పింది. మౌలిక వసతుల కల్పన, భూముల కేటాయింపు, నిర్మాణ అనుమతులు, కార్మిక సంస్కరణలు, పర్యావరణ విధానాలు, కంపెనీల నమోదు, పన్నుల విధానం, తనిఖీ నిబంధనలు వంటి అంశాల ఆధారంగా శాస్త్రీయంగా జరిపే సర్వే ఆధారంగా రూపొందించే నివేదికలో వెనకబడిన మన దేశానికి చంద్రబాబు అనుసరిస్తున్న ఆదర్శవిధానాలు కొత్త జవజీవాల్ని అందించినట్టయ్యింది. అందుకే, నవ్యాంధ్రకి ప్రపంచ బ్యాంకు గుర్తింపు యావత్ భారతావనికి దక్కిన గౌరవం.

దేశంలో పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఉన్న (ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ) రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ బ్యాంక్ నెంబర్-2 ర్యాంకింగ్ ఇచ్చింది. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ (71.14 శాతం) మొదటి స్థానం దక్కించుకోగా, 1.02 పాయింట్ల తేడాతో నవ్యాంధ్ర (70.12 శాతం)



ప్రపంచబ్యాంకు జరిపిన ఈ సర్వే నివేదికలో ఒక ఆసక్తికరమైన అంశం ఉంది. అదేమంటే, గతంలో అవిభాజ్య అంధ్రప్రదేశ్‌గా ఉండి, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలా విడిపోయిన రాష్ట్రాల మధ్య తీవ్ర వైరుధ్యం. హైదరాబాద్ అనే బంగారు బాతుని తెలంగాణా దొరకబుచ్చుకున్నప్పటికీ, చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని అవశేషాంధ్ర నిజంగా అద్భుతాన్ని సృష్టించింది. అన్నిరంగాల్లో కలిపి, 70.12 శాతంతో చంద్రబాబు తన ప్రత్యర్థి కె చంద్రశేఖర రావుని మట్టికరిపించారు. తెలంగాణా 42.45 శాతంతో 13వ స్థానానికి సరిపుచ్చుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో మెరుగైన భాగమేదో ఈ విభజనతో స్పష్టమౌతుంది. పోటీతత్వం ఉన్న ఫెడరలిజం ఎటువంటి సత్ఫలితాలనిస్తుందో ఇక్కడ మరోసారి రుజువయ్యింది.

– ఆర్ జగన్నాథన్, ఎడిటర్-ఇన్-చీఫ్, నెట్‌వర్క్ 18

ద్వితీయ స్థానం సాధించింది. రాష్ట్ర విభజన జరిగిన ఏడాది వ్యవధిలోనే ఏపీ దేశంలో రెండవస్థానంలో నిలవడం విశేషం. ప్రపంచ బ్యాంక్ ర్యాంకింగ్‌లో ఏపీ రెండోస్థానాన్ని ఆక్రమించగా, తెలంగాణా 13 స్థానంలో నిలిచింది. గుజరాత్‌కు దీటుగా ఏపీ నిలవడం దేశ, విదేశాల పారిశ్రామిక దిగ్గజాలు నవ్యాంధ్రపై దృష్టి సారించేలా చేసింది. విభజనానంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడులకు అనుకూల విధానాలతో ఇన్వెస్టర్లను ఆకర్షించటంలో సఫలమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్, విదేశీ పర్యటనలతో పెట్టుబడులను ఆకర్షించటానికి చేసిన నిరంతర కృషితో ఇది సాధ్యమైంది. సింగపూర్, జపాన్, చైనా, దావోస్‌లలో పర్యటించి ...ఏపీ పెట్టుబడులకు గమ్యస్థానమని ఇన్వెస్టర్లను ఒప్పించటంలో ఆయన సఫలీకృతులయ్యారు. ఈ పర్యటనల్లో అధ్యయనం చేసిన వ్యాపార, వాణిజ్య అంశాలను పొందుపరిచి, రాష్ట్ర పారిశ్రామిక విధానం రూపకల్పనలో, అమలులో సమర్థంగా వ్యవహరించి, వ్యాపార అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి చేసిన విశేష కృషి వల్ల ఈ గుర్తింపు సాధ్యమైంది.

నెంబర్ 2గా సుసాధ్యం చేసిన అంశాలివి

- పరిశ్రమల ఏర్పాటు కోసం ఆన్‌లైన్ సింగిల్ విండో పోర్టల్‌తో అప్లికేషన్లు నింపే పద్ధతి, కచ్చిత సమయాన్ని నిర్దేశిస్తూ, ట్రాకింగ్, అనుమతులు ఇవ్వడం, దరఖాస్తు, అనుమతులు ఏ దశలో ఉన్నదీ స్వయంగా చూసుకునే వీలు.
- రిజిస్ట్రేషన్: కనీస డాక్యుమెంట్లతో అప్పటికప్పుడే అనుమతులు, ధృవీకరణ.
- సెల్ఫ్ సర్టిఫికేషన్‌తో నిర్ణీత వ్యవధిలో ఫ్యాక్టరీ రిజిస్ట్రేషన్‌కు లేబర్ ఇన్‌స్పెక్టర్ల కేటాయింపు.
- ఇన్స్‌పెక్టర్లను ఇన్‌స్పెక్టర్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం. వివిధ చట్టాల కింద తనిఖీలతో కంప్యూటర్ల సాయంతో నష్టాల అంచనా వేస్తారు.
- భౌతిక తనిఖీలు లేకుండా వివిధ చట్టాల కింద రిజిస్ట్రేషన్లకు, రిన్యువల్స్‌కు ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టడం.
- భూమి: ఆన్‌లైన్ విధానంతో పారిశ్రామిక భూమి గుర్తింపు. అనుసంధానత, మౌలిక వసతులను గుర్తించడానికి వెబ్ ఆధారిత వ్యవస్థను ఏర్పాటు.
- పన్నులు: వ్యాట్ తదితర పన్నులను ఆన్‌లైన్ పద్ధతిలో చెల్లింపులు జరపవచ్చు. రిటర్న్ దాఖలు, రిజిస్ట్రేషన్లకు ఆన్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు.
- వ్యాపారానుకూలత కల్పించడం.

ఆంధ్రప్రదేశ్‌ది మరీ ప్రత్యేకం


ఆంధ్రప్రదేశ్ పది విషయాల్లో తన పనితీరు మెరుగుపరచుకోడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రపంచ బ్యాంకు పేర్కొంది. ఎలక్ట్రానిక్ కోర్టుల ఏర్పాటు, నిర్మాణాలకు అనుమతుల మంజూరులో కొత్త విధానాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపింది. పురపాలక ఘనవ్యర్థాల నిర్వహణ, భవన ప్రణాళికల తనిఖీ, న్యాయపాలన, విద్యుత్ కనెక్షన్, ఆస్తుల రిజిస్ట్రేషన్ వ్యవస్థను మెరుగుపరచడానికి చర్యలు చేపట్టినట్లు నివేదికలో పేర్కొంది.

పారిశ్రామిక విధానాలపై సమగ్ర తొలిసర్వే

మేక్ ఇన్ ఇండియాలో భాగంగా ప్రధాని మోదీ వివిధ దేశాల్లో పర్యటిస్తున్నప్పుడు ఆయా దేశాలు అనుసరిస్తోన్న పారిశ్రామిక విధానం, దేశంలోని వివిధ రాష్ట్రాలు అమలు చేస్తోన్న విధానాలు చర్చకు వస్తున్నాయి. వివిధ రాష్ట్రాల్లో పరిశ్రమలు స్థాపించడానికి ఎదురయ్యే ప్రతిబంధకాలు మోదీని కలవరానికి గురి చేశాయి. ఈ నేపథ్యంలోనే, దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అనుసరిస్తోన్న పారిశ్రామిక విధానాలపై సమగ్రంగా సర్వేను నిర్వహించాలని ప్రధాని మోదీ భావించారు. సర్వే బాధ్యతలను ప్రపంచ బ్యాంకు ఇండియా హెడ్ ఒన్నో రుహ్‌కు అప్పగించారు. ప్రపంచ బ్యాంకు గ్రూప్, మేకిన్ ఇండియా, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రియల్ పాలసీ అండ్ ప్రమోషన్ (డీఐపీపీ), కేపీఎంజీ, సీఐఐ, ఫిక్కీలతో కలిసి 'రాష్ట్రాల్లో వ్యాపార సంస్కరణల అమలుపై అంచనా' పేరిట రూపొందించిన నివేదికను ప్రపంచ బ్యాంకు రూపొందించింది.

పారిశ్రామిక విధానంలో రాష్ట్రాలు అనుసరిస్తున్న 98 అంశాల్లో ఈ పరిశీలన జరిగింది. రాష్ట్రాలకు పంపిన 285 ప్రశ్నల ద్వారా రాబట్టిన సమాచారాన్ని విశ్లేషణ చేసి ప్రపంచ బ్యాంక్ ఈ ర్యాంకింగ్‌లను నిర్ధారించింది. జనవరి 1 నుంచి జూన్ 30 వరకు పరిస్థితులను అంచనా వేసి ప్రపంచ బ్యాంకు ఈ నివేదికను తయారు చేసింది. ఈ సర్వేలో ప్రధానంగా సరళీకృత విధానాల్లో అనుమతులు మంజూరు చేస్తూ పారిశ్రామిక ప్రోత్సాహకాలను ఇవ్వడాన్ని ప్రధానాంశంగా ప్రపంచ బ్యాంకు తీసుకుంది.

నవ్యాంధ్రలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులను 21 రోజుల్లో ఇచ్చేందుకు ఏపీ ప్రభుత్వం రూపొందించిన సింగిల్‌డెస్క్ పాలసీ 2015-20 బాగుందని, ఈ ప్రక్రియను పరిశీలించేందుకు స్వయంగా సీఎం కార్యాలయం ఒక వ్యవస్థను ఏర్పాటు చేసిందని పేర్కొంది. భవిష్యత్తులో ర్యాంకింగ్‌లో 'లీడర్ గా ఎదగాలని ఆశిస్తున్న రాష్ట్రం' గా ఏపీ గుర్తింపు పొందింది. అందుకు భూముల కేటాయింపు, నిర్మాణ అనుమతుల మంజూరు,



రాష్ట్రంలో ప్రతిభావంతంగా పాలన సాగుతోందనడానికి పెట్టుబడులకు అనుకూల రాష్ట్రంగా ప్రపంచ బ్యాంకు రెండో ర్యాంకు ఇవ్వడమే ఉదాహరణ. ప్రభుత్వం, అధికారులు సమన్వయంతో పాలన సాగించడం వల్లే సాధ్యమైంది. భవిష్యత్తులోనూ సమన్వయంతో కృషి చేస్తే ప్రపంచంలో నెంబర్ వన్‌గా నిలవడం అసాధ్యం కాదు. ఇప్పుడు దేశంలో ప్రథమ స్థానం ఆక్రమించాలన్నది లక్ష్యం.

– చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి

ర్యాంకు	రాష్ట్రాలు	స్కోరు
1	గుజరాత్	71.14%
2	ఆంధ్రప్రదేశ్	70.12%
3	జార్ఖండ్	63.09%
4	చత్తీస్ ఘడ్	62.45%
5	మధ్యప్రదేశ్	62.00%
6	రాజస్థాన్	61.04%
7	ఒడిషా	52.12%
8	మహారాష్ట్ర	49.43%
9	కర్నాటక	48.50%
10	ఉత్తర ప్రదేశ్	47.37%
11	వెస్ట్ బెంగాల్	46.90%
12	తమిళనాడు	44.58%
13	తెలంగాణా	42.45%
14	హర్యానా	40.66%
15	డిల్లీ	37.35%
16	పంజాబ్	36.73%
17	హిమాచల్ ప్రదేశ్	23.95%
18	కేరళ	22.87%
19	గోవా	21.74%
20	పాండిచ్చేరీ	17.72%
21	బీహార్	16.41%
22	అస్సాం	14.84%
23	ఉత్తరాఖండ్	13.36%
24	చండీఘర్	10.04%
25	అండమాన్ నికోబార్ దీవులు	9.73%
26	త్రిపుర	9.29%
27	సిక్కిం	7.23%
28	మిజోరాం	6.37%
29	జమ్ము-కాశ్మీర్	5.93%
30	మేఘాలయ	4.38%
31	నాగాలాండ్	3.41%
32	అరుణాచల్ ప్రదేశ్	1.23%

పర్యావరణ, కార్మిక చట్టాలు, మౌలిక సదుపాయాల లభ్యత, పన్నుల రిజిస్ట్రేషన్, వసూళ్లు, తనిఖీల నిర్వహణ విభాగాల్లో జాతీయ సగటు కంటే, మిగతా రాష్ట్రాల కంటే ఏపీ ముందంజలో ఉందని ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొంది.

ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న సింగిల్ డెస్క్ పాలసీ 2015–20ని ప్రత్యేకించి ప్రశంసిస్తూ పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించిందని వరల్డ్ బ్యాంక్ అభినందించింది. పెట్టుబడులకు అనువైన ప్రదేశంగా ప్రపంచ బాంకు లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 11వ స్థానంలో ఉండగా, 14 నెలల వ్యవధిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఇప్పుడు రెండో ర్యాంకును సాధించింది. రాష్ట్రంలో పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టడం మూలంగానే ఈ ర్యాంకుకు చేరుకోవడం సాధ్యమైంది. పరిశ్రమల స్థాపనకు పర్యావరణ అనుమతి సహా అన్ని అనుమతులను 21 రోజుల్లో ఇస్తున్న సింగిల్ డెస్క్ విధానాన్ని మెచ్చుకుంది. ఈ దిశగా ఆన్ లైన్ అప్లికేషన్లను పరిశీలించటంలో, క్లియర్ చేయటంలో చీఫ్ మినిస్టర్ డ్యాష్ బోర్డు సమర్ధనీయ పాత్ర నిర్వహిస్తోందని పేర్కొంది. ఏపీ తర్వాత చత్తీస్‌గఢ్, ఒడిషా, రాజస్థాన్ ఈ గ్రూప్‌లో తర్వాతి స్థానాలను దక్కించుకున్నాయి.

దేశ, విదేశాల నుంచి నవ్యాంధ్రకు పరిశ్రమలు ఒక్కొటీతరలి వస్తున్నాయి. కొద్ది రోజుల కిందట చైనా సెల్‌ఫోన్ కంపెనీ షొమీ ఉత్పత్తిని ప్రారంభించింది. తాజాగా మూడు దేశీయ సెల్‌ఫోన్ కంపెనీలు పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మూడు సెల్‌ఫోన్ కంపెనీలతో ఎంవోయూ కుదుర్చుకుంది. తిరుపతి పారిశ్రామిక క్లస్టర్ రేణిగుంటలో మైక్రోమ్యాక్స్, సెల్‌కాన్, కార్బన్‌సంస్థలు తమ తమ కంపెనీలను నెలకొల్పనున్నాయి. వీటివల్ల రాష్ట్రంలో 7 వేల ఉద్యోగాలు రానున్నాయి. పరిశ్రమల ఏర్పాటుకు ఇది తొలి అడుగు మాత్రమే. మరిన్ని కంపెనీలు ఏపీకి క్యూ కట్టబోతున్నాయి.

జపాన్, సింగపూర్, చైనాకు చెందిన పలు కంపెనీలు ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ చిప్స్, మొబైల్ హ్యాండ్‌సేట్ల తయారీ కంపెనీల ఏర్పాటుకు పెద్ద ప్రోత్సాహం లభిస్తోంది.

దేశవ్యాప్తంగా ఈ పరిశ్రమల ప్రోత్సాహం కోసం గతంలో ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్రోత్సాహకాల ప్యాకేజీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం.. ఏపి కోసం మోడిఫైడ్ స్పెషల్ ఇన్సెంటివ్ ప్యాకేజీ పథకం (ఎం–సిప్స్) పేరుతో మరో ఐదేళ్లు పొడిగించింది. దీంతో ఏపిలో ఇందుకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామికవేత్తలకు రూ.25 కోట్ల వరకు పెట్టుబడి రాయితీ లభిస్తుంది. అదే నానో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలైతే ఈ పెట్టుబడి రాయితీతో పాటు 10 శాతం ఉత్పత్తి సబ్సిడీ కూడా లభిస్తుంది. ఏపిలో ఏర్పాటు చేసే ఎలక్ట్రానిక్, కంప్యూటర్ చిప్స్, మొబైల్ హ్యాండ్‌సెట్ల తయారీ కంపెనీలకు ఇతర పరిశ్రమలకు ఇచ్చే రాయితీలతో పాటు, ఎం–సిప్ కింద ప్రత్యేక రాయితీలు అందనున్నాయి.

నెంబర్ వన్ పొజిషన్ మా లక్ష్యం: సీఎం

ఇప్పుడు నెంబర్ వన్ పొజిషన్ తమ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వరల్డ్ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో నెంబర్–2 ర్యాంకింగ్ రావటంలో పరిశ్రమల శాఖ అధికారుల పాత్ర ఎంతో వుందంటూ.. వారిని అభినందించారు. త్వరలోనే టాప్ పొజిషన్‌కు చేరుకుంటామని అన్నారు.

మీ సేవలో... మీ వెంట!

విజయనగరం ప్రజలతో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పల్లె మమేకం

ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే అది విశాఖపట్టణం వరకే పరిమితమా అని వస్తున్న వ్యాఖ్యలు ఏమాత్రం పసలేని విమర్శలని అన్నారు రాష్ట్ర ఐటి, సమాచార పౌరసంబంధాల మంత్రి పల్లె రఘునాథరెడ్డి. సెప్టెంబర్ 10న ముఖ్యమంత్రి చేతులమీదుగా తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వారా సాగునీరు విడుదల చేసి జాతికి అంకితం చేసిన సందర్భంగా జరిగిన సదస్సులో పాల్గొనడానికీ, ఇంకా 'రైతు కోసం చంద్రన్న' 'చంద్రన్న విజయాలు' యాత్రలో భాగంగా కూడా విజయనగరం విచ్చేసిన ఆయన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా జిల్లా అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడారు.



నాగావళి నదిపై తోటపల్లి సాగునీటి పారుదల ప్రాజెక్టును పూర్తిచేయడం ద్వారా వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల రైతన్నల పన్నెండేళ్ల చిరకాల స్వప్నాన్ని సిఎం సాకారం చేశారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా మెడలో మరికొన్ని జలహారాలు వేయనున్నారని మంత్రి అన్నారు. జంఝావతి, వట్టిగెడ్డ, పెదంకలాం, వెంగళరాయసాగర్ ప్రాజెక్టులన్నీ పూర్తిచేయాలని ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. భూగర్భ జలవనరులు పెంచడానికి చిన్ననీటి వనరులపై చెక్‌డ్యాంలు, చెరువులు, నీటినిల్వ కేంద్రాలు, రిజర్వాయర్లు నిర్మించి భూగర్భ జలమట్టాన్ని పెంచి 3 మీటర్ల నుంచి 8 మీటర్ల లోపే నీటిని పైకి తీసుకొచ్చేందుకు కృషి జరగబోతుందని మంత్రి వివరించారు.

విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోని వంశధార, నాగావళి నదుల్ని సక్రమంగా ఉపయోగించుకోగలిగితే రెండు జిల్లాల్లోనూ కరవన్న మాటే ఉండబోదన్నారు. గోదావరి ఎడమ ప్రధాన కాలువ నీరు విశాఖ వరకూ వస్తుందని, అవసరమైతే ఎత్తిపోతల పథకాల ద్వారా ఆ నీటిని కూడా విజయనగరానికి తీసుకొచ్చే ఉద్దేశం సిఎంకు ఉందని పల్లె స్పష్టం చేశారు. తోటపల్లి ద్వారా డిసెంబరు నాటికి 1,20,000 ఎకరాలకు నిస్సందేహంగా నీరందిస్తామన్నారు.

భోగాపురం దగ్గర అంతర్జాతీయ విమానాశ్రయం గురించి మాట్లాడుతూ, అది పూర్తయితే విశాఖకంటే విజయనగరమే బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఇది గుర్తెరిగి భూములు ఇవ్వడానికి రైతులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని మంత్రి కోరారు.

జిల్లాకి కలిసివస్తున్న జలసిరి కారణంగా ప్రజల్లో చైతన్యం పెరిగిందనీ, మంచి పంటలు పండించి, మంచి దిగుబడి సాధించబోతున్నారని ఆయన జోస్యం చెప్పారు. ఉపాధి లేక వలసలు పోవడం విజయనగరం జిల్లా విషయంలో ఇక గతమేననీ, ఈ పరిస్థితిని మార్చి వలసల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నామని కూడా ఆయన అన్నారు. విజయనగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయనున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

మీ కోసం... మీ వెంట...

తోటపల్లి ప్రాజెక్టును ప్రారంభించి జాతికి అంకితం చేసిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న సభకి ప్రజలు అశేషంగా తరలిరావడంతో ఆ ఆవరణ మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. 'రైతు కోసం చంద్రన్న' 'చంద్రన్న విజయాలు' యాత్రలో భాగంగా కూడా నిర్వహించిన ఆ వేదిక మీద ముఖ్య అతిథిగా మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా మీ వెంటే ఉంటా, మీ కోసం పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి అంకితమవుతానని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. ఈ ప్రాంతపు చిరకాల స్వప్నమైన తోటపల్లి ప్రాజెక్టుని సాకారం చేసినందుకు ముఖ్యమంత్రికి జిల్లా ప్రజల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


చంద్రన్న విజయాలపై సమాచార పౌరసంబంధాల శాఖ రూపొందించిన ఆడియో సీడీలు, కేలండర్, కరపత్రాలు, బ్రోచర్ ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సభాప్రాంగణం దగ్గర సమాచార శాఖ ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి, రాష్ట్రమంత్రులు ప్రత్తిపాటి పుల్లారావు, పరిటాల సునీత, డా.కిమిడి మృణాళిని కూడా సందర్శించారు. రాష్ట్రంలో పలు విశ్వవిద్యాలయాల నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, వ్యవసాయ యాంత్రీకరణ పై రైతులకు అవగాహనా సదస్సులు నిర్వహించారు. కోటి రూపాయల విలువ జేసే వ్యవసాయ యంత్ర పరికరాలను ముఖ్యమంత్రి రైతులకు అందజేశారు.



సీపాన జానకమ్మ

ఈ - ప్రగతిపథంలో నవ్యాంధ్ర

ఈ-ప్రగతి ద్వారా ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్ సేవలతో వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దీక్షబూనింది. అక్టోబరు ఒకటి నుంచి నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లోని అన్ని గ్రామాలలో ఈ-సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.



సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచమే ఓ కుగ్రామం; ఆ స్ఫూర్తిని అందిపుచ్చుకున్న ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రం ఓ కుటుంబం! ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ కుటుంబానికి పెద్ద మాత్రమే కాదు, సాంకేతిక జ్ఞానఫలాలను సామాన్యులకు అందించిన తొలితరం నాయకుడు. నవ్యాంధ్ర పగ్గాలు స్వీకరించిన తర్వాత, ఆ సాంకేతిక ప్రగతిలో మరో ముందడుగు వేయాలని ఆయన సంకల్పించారు. ఆ ఆలోచన ఫలితమే- ఈ-ప్రగతి!

ప్రజలకు మెరుగైన సేవలు అందడంతోపాటు సమయం, డబ్బు వ్యవహారంలో ఆదా జరగాలంటే రాష్ట్రంలో ఈ-ప్రగతిని ప్రోత్సహించడం ఉత్తమమని చంద్రబాబు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ-ప్రగతి ప్రవేశపెట్టి డిజిటల్ పాలన ప్రవేశపెట్టాలని 'సూర్యోదయ రాష్ట్రం' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. తద్వారా ప్రభుత్వ కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్ సేవలతో పనులు వేగవంతం అవుతాయి. ఉత్పత్తి సేవలు, మానవ అభివృద్ధి సేవలు, సాంఘిక సంక్షేమ సేవలను అన్నింటినీ ఏకీకృతం చేయడానికి ఈ-ప్రగతి వారధిగా ఉంటుంది. అక్టోబరు ఒకటి నుంచి నేషనల్ ఇన్ఫర్మేషన్ సెంటర్ సహకారంతో నవ్యాంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాల్లోని అన్ని గ్రామాలలో ఈ-సేవలను విస్తరించనున్నారు.

ఐటీ సీఎం సారథ్యంలో నూతనాధ్యాయం

రాష్ట్రపరిపాలనలో ఐటీ సేవలను ప్రవేశపెట్టడం, విస్తృతంగా వాడుకలోకి తీసుకొచ్చి పదేళ్ళ క్రితం గత పాలనకాలంలోనే హైటెక్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గుర్తింపు సాధించారు. ఐటీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు

ప్రజలు ప్రభుత్వ సేవల్లో సందేహాలు నివృత్తి చేసుకునేందుకు, ప్రభుత్వ పథకాల్లో ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారం కోసం డయల్ ఏపీ కేంద్రం ఉంటుంది. ఈ కేంద్రం ద్వారా ప్రజలు సంతృప్తి చెందేలా సేవలు అందిస్తారు. అధికారులు, ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంపొందించేందుకు వీలవుతుంది.

పేరు చిరస్మరణీయంగా మారింది. మళ్ళీ ఏడాది క్రితం చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినది మొదలు ప్రభుత్వ శాఖల దైనందిన కార్యకమాల్లో ఐటీ రంగంలో చోటుచేసుకున్న విప్లవాత్మక మార్పులను ప్రవేశపెట్టాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని విభాగాల్లో ఐటీ, ఆధునిక పరికరాల వినియోగాన్ని తీసుకొచ్చారు. ఆధునిక సాంకేతికతపై ప్రభుత్వ ఉద్యోగులకు ఆకళింపు చేసి ప్రభుత్వ సేవలను అందించడంలో సులభతరం చేయాలని తపన పడుతున్నారు. అందులో భాగంగానే ఈ–ప్రగతి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యమిస్తున్నారు.

దాదాపు రూ. 2,398 కోట్ల ఖర్చుతో కూడిన ప్రాజెక్టును అమలు చేయడానికి రాష్ట్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. రానున్న మూడేళ్ళలో ఏపీ సర్కారు రూ. 1,528 కోట్లు ఖర్చు చేయనుంది. పౌర సేవలన్నీ తక్షణమే పొందడం, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ఈ ప్రాజెక్టు కీలకం కానుంది. ఈ–ప్రగతితో ధృవీకరణ పత్రాలు లేని సమాజాన్ని సృష్టించాలన్నది ప్రభుత్వ ఆశయంగా ఉంది. పారదర్శకత, సమర్థత, మెరుగైన పౌర సేవల కోసం పరిపాలనలో ఐటీని విస్తృతంగా వినియోగించనున్నారు.

మూడు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టు


ఈ–ప్రగతి ప్రాజెక్టు అమల్లో స్మార్ట్ పల్స్ సర్వే కీలకం కానుంది. పౌరుల వివరాలతో కూడిన డేటా బేస్‌ను సర్కారు సిద్ధం చేసింది. ఇప్పటికే ఈ సర్వే కోసం సర్కారు లక్ష వరకు ట్యాబ్‌లను సేకరించి, కిందిస్థాయి సిబ్బందికి అందజేస్తోంది. ప్రథమంగా మూడు జిల్లాల్లో ఈ–ప్రగతిని పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టింది. ఇంటింటి సర్వేతో ఆన్‌లైన్‌లో సేకరించిన వివరాలతో కూడిన ఈ డేటాబేస్ అన్ని ప్రభుత్వ విభాగాలకు సమాచార నిధిగా ఉపయోగపడేలా చూస్తున్నారు. ప్రజల సామాజిక–ఆర్థిక వివరాలూ తెలుస్తాయి. పౌర సేవలకు ఈ సమాచార నిధి వివరాలు కీలకం అవుతాయి. రాష్ట్రపౌరుడి పుట్టుక నుంచి మరణం వరకు జీవనంలో అవసరమైన పౌరసేవలన్నీ అనుసంధానమైన కచ్చితమైన సమాచారంతో ఆన్ లైన్‌లో పొందవచ్చు. పుట్టిన వెంటనే జనన ధ్రువీకరణ, చదువుకునేటప్పుడు పాఠశాల, కళాశాల సమాచారం, ప్రవేశాలు, ఉపకార వేతనాలు, పొందిన మార్కులు, అర్హతల వివరాలు ప్రభుత్వ డేటాబేస్‌లో పొందుపరుస్తారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో ఆయా వివరాలను సంబంధిత విభాగాలు, కళాశాలలు ఉపయోగించుకుని సరిచూసుకోవచ్చు. ఓటరు నమోదు వివరాలు, వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవర్ లైసెన్సు, నైపుణ్య శిక్షణ నమోదు, ఉద్యోగాలు, పొందుతున్న వేతనాలు, ఆదాయపన్ను చెల్లింపులు, పాస్ పోర్టు వివరాలన్నీ నమోదు చేస్తారు. వ్యక్తి పేరిట ఆస్తుల వివరాలు, ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవచ్చు. అర్హతలన్నీ ఉంటే ఆ వ్యక్తికి వృద్ధాప్య పింఛను అందుకునే వయసు రాగానే నేరుగా పింఛను మంజూరు అవుతుంది. మరణించిన తరువాత ధ్రువీకరణ జరిగిన వెంటనే అర్హులైన సంబంధీకులకు క్లెయిమ్‌ల చెల్లింపులు, ఆస్తుల మ్యుటేషన్లు జరుగుతాయి. ఈ కార్యక్రమాలన్నీ ఇతరుల ప్రమేయం, కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఈ–ప్రగతి ప్రాజెక్టులో యాంత్రికంగా జరుగుతూనే ఉంటాయి.

వేగమందుకోనున్న పరిపాలన

ప్రస్తుతం ప్రజలకు వివిధ శాఖల నుంచి దాదాపు 103 ధ్రువీకరణ పత్రాలు జారీ అవుతున్నాయి. ధ్రువీకరణ లేని పరిపాలన కింద తొలుత డిజిటల్ సంతకంతో కూడిన డేటాబేస్ తయారవుతుంది. ఆన్‌లైన్‌లోనే డిజిటల్ సర్టిఫికెట్ సేవలు లభ్యం అవుతాయి. ఆయా ధ్రువీకరణలను ఎవరైనా ఎక్కడి నుంచైనా నేరుగా సరిచూసుకునేందుకు వీలుంటుంది. తద్వారా కాగితాలపై ఇచ్చే వ్యవస్థ దూరం కానుంది. ప్రజలు ప్రభుత్వ సేవల్లో సందేహాలు నివృత్తి చేసుకునేందుకు, ప్రభుత్వ పథకాల్లో ఎదురయ్యే ఇబ్బందుల పరిష్కారం కోసం డయల్ ఏపీ కేంద్రం ఉంటుంది. ఈ కేంద్రం ద్వారా ప్రజలు సంతృప్తి చెందేలా సేవలు అందిస్తారు. అధికారులు, ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంపొందించేందుకు వీలవుతుంది. తక్షణమే అవసరమైన పరీక్షలు, చికిత్సలను వీడియోలు, సెన్సార్ల ద్వారా అందించవచ్చు. వైద్యాఆరోగ్య సేవల ప్రమాణాలు పెంపొందించడం, ఖర్చు సమయాన్ని ఆదా చేయవచ్చు. యువత వివిధ రంగాల్లో నైపుణ్యాలు పెంచుకునేందుకు ఆన్ లైన్ లెర్నింగ్ యాజమాన్య వ్యవస్థ అందుబాటులోకి వస్తుంది. ఈ–లెర్నింగ్ తో మారుమూల ప్రాంతాలకు నైపుణ్యాలు అందించేందుకు వీలవుతుంది. సాంకేతికరంగ దిగ్గజం విప్రో సహకారంతో ఎనిమిది నెలల్లో ఈ–ప్రగతి ప్రాజెక్టును పూర్తి చేయాలని సంకల్పించారు. ఈ–పాలన, ఈ–సేవలందించడంలో దేశానికి రాష్ట్రం తలమానికం కానుంది. ఈ–ప్రాజెక్టు మూలంగా 33 సచివాలయ శాఖల్లో 300 ప్రభుత్వ ఏజెన్సీల్లోని నాలుగు విధాలైన 745 సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రథమంగా ఈ–ప్రగతి ప్రాజెక్టును రెవిన్యూ,ఆరోగ్యం, విద్య, పౌరసరఫరాలు, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, పట్టణాభివృద్ధి, ఆర్థిక, పరిశ్రమలు, పోలీసు శాఖల్లో ప్రవేశపెట్టనున్నారు. ఈ విభాగాల పరిధిలో దాదాపు 72 ప్రాజెక్టులు అమలు చేయనుంది. 2016 ఆఖరు నాటికి తొలిదశ పూర్తవుతుంది. రెండో దశలో నీటి పారుదల, రవాణా, మౌలిక సదుపాయాలు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కార్మిక, మహిళా శిశుసంక్షేమ, గృహనిర్మాణం, ఇంధనం, పర్యాటక శాఖల్లో అమలు చేస్తుంది. మిగతా ప్రభుత్వ విభాగాల్లో మూడో దశలో ప్రాజెక్టును 2017 డిసెంబరు నాటికి పూర్తి చేయనుంది.

ఐటీ ద్వారా సత్ఫలితాలు

రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో ఇప్పటికే అమలవుతున్న ఈ–పోస్ వల్ల అక్రమాలు, అవినీతి, ఖర్చు తగ్గడంలో సత్ఫలితాలు లభిస్తున్నాయి. దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల వ్యవస్థ నూటికి నూరు శాతం ఈ–పోస్ సాధించిన ఖ్యాతిని సొంతం చేసుకోనుంది. అక్టోబర్ నాటికి ఈ ఘనత సాధించాలని ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఐరిస్, బయో–మెట్రిక్, ఫింగర్ ప్రింట్ తో కూడిన ఈ–పోస్ యంత్రాలను అక్టోబర్ నాటికి అమర్చటం పూర్తిచేయనున్నారు. చౌక ధరల దుకాణాలలో ఇప్పటికే 7,595 ఈ–పోస్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ఇందువల్ల గత మే, జూన్ నెలలలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ రూ 88.51 కోట్ల విలువైన బియ్యాన్ని ఆదా చేసింది. రాష్ట్రమంతా ఇదే వ్యవస్థను నెలకొల్పితే ఏడాదికి రూ. 1,000 కోట్లు ఆదా అవుతుందని భావిస్తున్నారు.



జాస్తి గోపాల ప్రసాద్

రాష్ట్ర వేడుకగా అమరావతి భూమి పూజ

- దసరావేడుకలతో కలిపి భూమి పూజ ఉత్సవాలు
- రాజధాని మండలాల నుంచి పూర్ణకుంభాలతో మట్టి
- పర్యాటక, చారిత్రక స్థలంగా భూమిపూజ ప్రదేశం
- బాబు ఆహ్వానాన్ని మన్నించిన ప్రధాని నరేంద్రమోడి



అమరావతి నగర ఆవిర్భావం యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజల మనసులతో అనుసంధానం చేసేదిగా వుండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారు. విజయవాడలో జరిగిన రాజధాని సలహా కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి, అక్టోబర్ 22న నిర్వహించనున్న 'రాజధాని భూమి పూజ' ఏర్పాట్లపై సమీక్షించారు. భూమిపూజ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధాని నరేంద్రమోడీ అంగీకరించారని చంద్రబాబు తెలిపారు. 'ఎక్కడ భూమి పూజ నిర్వహించనున్నామో అక్కడ ఏమాత్రం వాస్తు దోషం రాకూడదు. ఆ ప్రాంతాన్ని ఒక ఆకర్షణీయంగా, మనోహరంగా తీర్చిదిద్దాలి. భూమిపూజ చేసిన ప్రదేశాన్ని ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిలా రూపొందించాలి. నదుల అనుసంధానం కార్యక్రమం లానే అన్ని మండల కేంద్రాల నుంచి మట్టి తీసుకొచ్చి అమరావతి నగర నేలలో మిళితం చేయాలి' అని ముఖ్యమంత్రి వివరించారు. సీడ్ క్యాపిటల్ కు గుర్తించిన మూడు యూనిట్లలో నదీ ముఖద్వార ప్రదేశం వుండటంతో సీడ్ క్యాపిటల్ చర్చకు వచ్చిందన్నారు.

భూమిపూజ ప్రాంతాన్ని ఒక ప్రజాకర్షణీయ స్థలంగా తీర్చిదిద్దాలని కోరారు. అమరావతి పూర్వం ఎలా వుంది? ఇప్పుడు ఎలా వుంటుంది? భవిష్యత్తులో ఎలా వుండబోతోందో వివరించేదిగా ఈ సందర్శనా స్థలం వుండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. 'ప్రజారాజధానిగా అమరావతి నగర ఆవిర్భావం ఆంధ్రప్రదేశ్ ప్రజల మానసిక అనుబంధం పెనవేసేదిగా వుండాలి' అని ముఖ్యమంత్రి అన్నారు. అద్భుతంగా ఆకర్షణీయంగా, మనకు గర్వకారణంగా భాసించాలి. రాజధాని నిర్మాణంలో యావత్ ఆంధ్రప్రదేశ్ ప్రజలూ తప్పక భాగస్వాములు కావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మండలాల పరిధిలోని సర్పంచులంతా తమ తమ ప్రాంతాల నుంచి నేలతల్లి నుంచి సేకరించిన మట్టిని తీసుకొచ్చి రాజధాని భూమిలో కలపాలని కోరారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలకు అమరావతితో ఒక మానసిక అనుబంధం ఏర్పడుతుందన్నారు. పూజ చేసిన తర్వాత మట్టిని సేకరించి పూర్ణ కుంభాలతో రాజధానికి తేవాలని వివరించారు. ఈ పూర్ణకుంభాలన్నింటినీ ఒక్కచోట చేర్చి భారీ శిల్పంగానో, ఒక స్మృతి చిహ్నంగానో తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజారాజధానిలో ప్రజల భాగస్వామ్యాన్ని ప్రముఖంగా ప్రతిబింబిస్తూ, బుద్ధిజానికి అనుసంధానమైనటట్లుగా బోధి వృక్షం కిందికి ఈ కలశాలను తీసుకువస్తే ఎలా వుటుందని ప్రశ్నించారు. ఈ అంశంపై అందరూ నూతన ఆలోచనలతో ముందుకు రావాలని సూచించారు. రాజధానికి భూమిపూజ అంటే ఏదో అక్టోబర్ 22 విజయదశమితో మాత్రమే ముడిపడిన ఘటనగా భావించవద్దని ముఖ్యమంత్రి కోరారు. వీజీటీఎం ఏరియాలో వెనువెంటనే సుందరీకరణ పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

రాష్ట్రమంతా ఏకరూపత వుట్టిపడాలని, భూమిపూజ మహోత్సవాన్ని దసరా నవరాత్రి ఉత్సవాలను భూమిపూజ వేడుకలతో కలిపి నిర్వహిస్తే బాగుంటుందని, తద్వారా భూమిపూజ వేడుకలకు సాంస్కృతిక సొబగులు అద్దినట్లు వుంటుందని, దసరా నవరాత్రులను భూమిపూజ ఉత్సవంతో కలిపి పండుగ వాతావరణాన్ని తీసుకురావాలని చంద్రబాబు కోరారు. అమరావతి ప్రాంగణంలో రాజధానికి భూములిచ్చిన రైతుల పేర్లను అమరద్వారం పేరుతో నిర్వహించే ఎగ్జిబిషన్‌లో రాసి ప్రదర్శిస్తామన్నారు. వేయిమంది వీఐపీలు, 50 వేల మంది ప్రజలు కూర్చునేలా వేడుక జరిగే ప్రాంగణాన్ని రూపొందిస్తామని సీఎం అన్నారు. వేడుకల నిర్వహణలో అనుభవం వున్న మంచి సంస్థకు ఈ ప్రతిష్ఠాత్మక వేడు నిర్వహణ కార్యక్రమాన్ని అప్పగిస్తామన్నారు.

వేడుకలను ఎలా నిర్వహించాలి, ఎలా చేస్తే బాగుంటుందన్న అంశంపై ఎంపీ గల్లా జయదేవ్, పారిశ్రామికవేత్త జీవీకే సంజయ్ రెడ్డి, జీఎంఆర్ గ్రూపు పక్షాన శ్రీనివాస్, శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, నూజివీడు సీడ్స్ అధినేత మండవ ప్రభాకర్ తదితరులు విడియో కాన్ఫరెన్ ద్వారా తమ సూచనలు, అభిప్రాయాలను తెలియజేశారు. తన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ అమరావతిని యావత్ భారతదేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని గల్లా జయదేవ్ అన్నారు. రాజధాని భూమిపూజ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మధురానుభూతిగా నిలిచిపోవాలని, ఆరోజు అంతా ఏకరూప దుస్తులు (యూనిఫారం) ధరిస్తే దేశానికే మన రాజధాని ప్రత్యేకతను చాటిచెప్పినట్లు వుంటుందని పారిశ్రామికవేత్త సంజయ్‌రెడ్డి అన్నారు. సమావేశంలో మంత్రులు నారాయణ, దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఏకే పరీడా (అటవీశాఖ), ఇంధన శాఖ కార్యదర్శి అజయ్ జైన్, సిఆర్డీఏ కమిషనర్ ఎన్. శ్రీకాంత్, కృష్ణా జిల్లాకలెక్టర్ బాబు పాల్గొన్నారు.

కెమెరా ఫ్రేమ్‌లో భూగోళం!

గ్రాండ్ మాస్టర్ గా తొలి ఆసియా ఫొటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డి









రంగస్థలం మీద కదలాడే ఏడేడు రంగులకి మూలం ఒంటికంటితో వెలిగే దీపం ఒక్కటే అయినట్టు, తొందర తొక్కిడి జీవితాల్లో... మన ఉరుకుల పరుగుల కంగాళీ బతుకుల్లో కదలాడే వేనవేల వెలుగునీడల్ని కెమెరాకంటితో ఒడిసిపట్టే కళ కూడా ఒక్కటే– అదే ఫొటోగ్రఫీ. కాంతి కుంచెతో గీసే ఈ బొమ్మలన్నీ కేవలం కెమెరా మహత్తు మాత్రమే కాదు, ఆ కెమెరా వెనక రిక్కించిన ఓ కంటి గమ్మత్తు కూడా. ఫొటోగ్రఫీయే శ్వాస, ధ్యాస అయిన ఆ కన్ను పేరు– తమ్మా శ్రీనివాసరెడ్డి. విజయవాడ కేంద్రంగా ఎల్లలులేని దృశ్య ప్రపంచాన్ని తన కార్యక్షేత్రంగా చేసుకున్న ఫొటో జర్నలిస్ట్ శ్రీనివాసరెడ్డిని ఫొటోగ్రఫీలో ఈ ఏడాది అంతర్జాతీయ గ్రాండ్‌మాస్టర్‌గా అంతర్జాతీయ ఫొటోగ్రఫీ సంస్థ ది ఇమేజ్ కొలీగ్ సొసైటీ (ఐసిఎస్) ఎంపిక చేసింది. ఆ సంస్థ ఛైర్మన్ టోని వీ కిమ్‌తాన్ విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ఈ ఏడాది డిసెంబర్ లో అమెరికాలో నిర్వహించే 77వ ఫొటోగ్రఫీ కాన్ఫరెన్స్‌లో శ్రీనివాసరెడ్డికి ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. 'ఆంధ్రప్రదేశ్' పత్రికకు కూడా తన సేవలందిస్తున్న శ్రీనివాసరెడ్డి, ఈ అత్యున్నత పురస్రారం అందుకుంటున్న తొలి ఆసియా ఫొటోగ్రాఫర్ కావడం ఎంతో గర్వకారణం.

ఇప్పటివరకు ఒకే ఏడాది వివిధ విభాగాల్లో నాలుగుకు మించి ఉన్నతస్థాయి పురస్కారాలకు అర్హతను సాధించినవారు లేరు. అయితే, ప్రతిష్టాత్మకమైన ఏడు అంతర్జాతీయ గౌరవాలకు అర్హత సాధించటం ద్వారా గతంలో ఆయన ప్రపంచ రికార్డును అధిగమించారు. ఒకేసారి మూడు ఫెలోషిప్‌లు, రెండు ఎక్సలెన్సీలు, రెండు అసోసి యేటెడ్‌షిప్‌లను సాధించటం ద్వారా ఆయన ఆ రికార్డ్ కైవసం చేసుకున్నారు. 75 ఏళ్ల చరిత్ర కలిగిన ముంబాయిలోని ఫొటోగ్రాఫిక్ సొసైటీ ఆఫ్ ఇండియా సంస్థ శ్రీనివాసరెడ్డిని హానరరీ ఆఫ్ పిఎస్ఐ అనే అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫిక్ కౌన్సిల్ (న్యూఢిల్లీ), ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఫొటోగ్రఫీ (కలకత్తా), ఫొటోగ్రఫీ సొసైటీ ఆఫ్ సింగపూర్ సంస్థల నుంచి ఫెలోషిప్‌లు సాధించారు. బ్రిటీష్ రాయల్ ఫొటోగ్రఫీ సొసైటీ, బ్రిటీష్ ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్ అసోసియేట్స్‌ల నుంచి అసోసియేట్‌షిప్‌లు సాధించారు.

ఫొటో జర్నలిజంలో దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన రామ్‌నాథ్ గోయంకా అవార్డును ఆయన గతంలోనే సాధించారు. అంతర్జాతీయంగా ఇప్పటివరకు 96 పతకాలు, 328 అవార్డులు, 569 ప్రతిభ పత్రాలను అందుకున్నారు. వీరు తీసిన 2687 ఫొటోలు అంతర్జాతీయ వేదికల మీద ప్రదర్శనకు ఎంపిక అయ్యాయి.

❖



విజయవాడలో చంద్రోదయం...

నవ్యాంధ్రకి నవశకం!

- ఆమె ఆంధ్ర మాత, మన తెలుగు తల్లి.
- ఆయన ఆమె ముద్దుబిడ్డ, మన అధినేత.
- తొలినాళ్లలో ఆమె అవశేషాంధ్రగా నిలిచిన నిస్సహాయ దృశ్యం.
- నేనున్నానంటూ ఆయన కొండంత భరోసాలా నిలిచిన అసహాయ సన్నివేశం.
- నిండా ఏడాది గడవనే లేదు... దృశ్యం మారింది. నవ్యాంధ్రకి దిశ, దశా నిర్దేశం జరిగింది, చరిత్రలో కొత్తశకం మొదలయ్యింది!

పాత- కొత్త చరిత్రకి సాక్ష్యంగా నిలవనున్న మహోజ్వల రాజధాని నగరం- అమరావతికి అంకురార్పణ జరగడం ఆంధ్రమాతకి ఒక వందనం. దానికి అల్లంత దూరాన ఆమె ముద్దుబిడ్డ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ ఇంటివారవ్వడం ఓ సంబరం. అమరావతికి అట్టహాసంగా భూమిపూజ జరిగి, అక్టోబర్ 22 శంకుస్థాపనకి సమాయత్తమౌతున్న సందర్భంలో ముఖ్యమంత్రి విజయవాడకి మకాం మార్చేయడం, ఆయనతో పాటు వారానికి ఐదురోజులు పాలన బెజవాడలోనే పరుగులు తీయడం, కృష్ణవేణమ్మ ఆ దరిని గుంటూరు జిల్లా ఉండవల్లి పంచాయితీ పరిధిలో ఓ ప్రైవేట్ ఎస్టేట్ భవనంలో పాలు పొంగించి సతీసమేతంగా చంద్రబాబు కాలుపెట్టడం నిస్సందేహంగా పండుగే అంటోంది ఆంధ్ర ప్రజానీకం.

జగమంత కుటుంబం నాది

నాల్గు గోడల మధ్య పాలుపొంగించిన తర్వాత మాత్రమే కుదురుకునే కుటుంబం కాదు చంద్రబాబుది. నిజంగానే, జగమంత కుటుంబం ఆయనది. ఓ సినీ కవి అన్నట్టే, ఏకాకి జీవితం కూడా ఆయనదే అన్పిస్తుంది. అడ్డగోలు విభజన తర్వాత, అవశేష రాష్ట్రంతో ఒంటిగా, ఒంటరిగా ఆయన నిలబడిన నాటి నుంచీ విమర్శల మీద విమర్శలే:

హైదరాబాద్ ని వదలడంలేదనీ... బండిని బండకేసి కట్టేసినట్టు ఉమ్మడి రాజధానిలోనే పాలన కునారిల్లిపోతుందనీ... రాష్ట్రాన్ని కన్నెత్తి చూడటం లేదనీ...

వేటికీ ఆయన పల్లెత్తుమాట బదులివ్వలేదు; తనది మాటల వ్యవహారం కాదనీ, చేతల పాలన అనీ నిరూపించి చూపించారు. తాత్కాలిక బస ఇప్పుడు ఏర్పడింది, క్యాంపు కార్యాలయం పేరిట ఇటీవల ఏర్పాటయ్యింది. కానీ, ఇన్నాళ్లూ ఏ గూడూ లేకుండానే నెలల తరబడి ఆయన తన బస్సులోనే గడిపి, ప్రభుత్వాన్ని నడిపారు; నడపటం కాదు, పరుగులు పెట్టించారు. బెజవాడలో విడిదికి సిద్ధం కానప్పుడు మాత్రమే కాదు, హుద్ హుద్ తుపాను బీభత్సం తర్వాత రెక్కలు తెగిన విశాఖని నిలబెట్టడానికి రెండువారాలు అహర్నిశలూ పాటుపడినప్పుడు, గోదావరి పుష్కరాల్ని అంగరంగ వైభవంగా దగ్గరుండి నిర్వహించినప్పుడు, రాష్ట్రమంతా సుడిగాలి పర్యటనలు చేసినప్పుడూ... ఆయన ఇల్లు ఆ బస్సే. సౌకర్యాలతో పనిలేదు... విశ్రాంతి అవసరం లేదు... రేయింబవళ్ల తేడా లేదు... కాళ్లకి చక్రాలు, కాలానికి రెక్కలు తొడిగిన ఆ అవిశ్రాంత పథికుడు విజయవాడని ప్రధాన కార్యక్షేత్రంగా చేసుకొని తన సహచర మంత్రులకీ, అధికారులకీ మార్గదర్శకమయ్యారు. తత్ఫలితంగా మంత్రులు అందరూ నవ్యాంధ్ర లోనే కనిపిస్తున్నారు.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపితో సహ అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కమిషనర్లు ఆ బాట పట్టారు. కేబినెట్ మీటింగులు... సమీక్షలు... సంప్రదింపులు.... ప్రణాళికల రూపకల్పనలు.... స్వదేశీ దిగ్గజాలు టాటా సుభాష్ చంద్రలూ.... సింగపూర్, జపాన్ విదేశీ ప్రతినిధులు ఎవరితోనైనా భేటీలు.... అన్నీ విజయవాడలోనే. ముఖ్యమంత్రితో పాటు విజయవాడ కూడా రేపటి అధునాతన గమ్యాలకి ఉరకలు వేస్తోంది. ఒక పక్క రానున్న ఆధునిక ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్, మరో పక్క దుర్గ గుడి దగ్గర ఫ్లైఓవర్ పనులకు శ్రీకారం, మెట్రో ప్లాన్‌కు డీపీఆర్ ..... చంద్రబాబు అంతటి వారు ముందుండి మార్గదర్శకంగా నిలవడం అన్నిస్థాయిల్లోని ప్రభుత్వోద్యోగుల్లో గొప్ప స్ఫూర్తిని నింపింది. హైదరాబాద్ నుండి తరలి రావడానికి ఇప్పటివరకు ఇళ్లు లేవనో, వసతులు లేవనో, ఏడాది మధ్యలో ఎలా రాగలమనో ఇబ్బందులు చెప్పుకొచ్చిన ఉద్యోగులు సైతం ప్రభుత్వం ఎప్పుడు రమ్మనమంటే అప్పుడు వచ్చేస్తాం అంటూ సంకేతాలు ఇవ్వడంతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. చంద్రన్న పాలన మరింత చేరువ కావడమే నవ్యాంధ్రకి దిగ్విజయదశమి అన్న భావం వెల్లివిరుస్తోంది.

– నీరుకొండ ప్రసాద్

సుపరిపాలన? మేడిన్ ఏపీ!



రాజధాని లేకపోయినా, ఉండటానికి, పనిచేయడానికి కనీస సౌకర్యాలు లేకపోయినా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అదెప్పుడూ నెపం కాదు. నిరంతరం ప్రజల మధ్య ఉండి, పనులు చేయడమే ఆయనకి తెలిసిన విద్య.

రెండు నెలలుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకలాపాలు గమనిస్తే, ప్రచారార్భాటాలు లేకుండా, చడీచప్పుడు లేకుండా పరిపాలనా వ్యవస్థ నవ్యాంధ్రకి తరలివచ్చేసిందని అనిపించక మానదు.

ఆగస్టు మొదటి వారంలో విజయవాడలో పలు కార్యక్రమాల్లో ఆయన పాలుపంచుకున్నారు. పార్టీ ప్రతినిధుల సమావేశంలో పాల్గోవడంతో పాటు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ మృతికి సంతాపం తెలిపే కార్యక్రమానికి కుడా చంద్రబాబు హాజరయ్యారు. టర్కీవ్యక్తిగత పర్యటన తర్వాత, మళ్లీ విజయవాడలో ఏపీ రాజధాని నిర్మాణంపై అడ్వైజరీ కమిటీతో భేటీ అయ్యారు. అక్కడా నుంచి విశాఖలో విదేశీ స్మార్ట్ ఫోన్ షౌమీ ఆవిష్కరణలో పాల్గొని, ఆ తర్వాత అనకాపల్లిలో 'మీ ఇంటికి మీ భూమి' ప్రారంభించారు. మళ్లీ విజయవాడలో ఇండస్ట్రీస్, వాటర్, ఎడ్యుకేషన్, రాజధాని అంశాలపై వరుస సమీక్షలు నిర్వహించారు. విజయవాడ నుండి లాంఛనంగా పరిపాలన ఆరంభించాక, సిఐఐ ప్రతినిధులతో భేటీ, 'కోడ్ ఫర్ ఏపీ' ప్రారంభ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

రెండవ, మూడవ వారాల్లో జిల్లాల్లో పర్యటించారు ముఖ్యమంత్రి. విశాఖ సాగర తీరాన ఆగస్టు 15–స్వాతంత్రదినోత్సవ వేడుకలు జరపడం ఒక కొత్త అధ్యాయం. కర్నూలు, కడప జిల్లాల్లో అల్ట్రా మెగా ఫుడ్ పార్క్ శంకుస్థాపనతో సహా అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కడప ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష చేసి ఆ రాత్రి విజయవాడ చేరుకున్నారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో 2 రోజులపాటు అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల్లో బిజీబిజీగా గడిపారు. తిరిగి విజయవాడ చేరుకున్నాక, సిఎం క్యాంపు కార్యాలయంలో మద్యం, కార్మిక శాఖపై సమీక్ష, రాజధాని కమిటీతో సమావేశం. సముద్ర ఎగుమతులు, ఉత్పత్తులపై జర్మనీకి చెందిన లింగ్డే గ్రూప్ ప్రతినిధులతో భేటీ. మరో రోజు, రాజధాని శాంతి భద్రతల అంశంపై సమీక్ష, రతన్ టాటాతో సమావేశం. ఆగస్టు మూడవ వారంలో ఢిల్లీ పర్యటనకు ముందు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ సదస్సులో పాల్గొన్న ముఖ్యమంత్రి, ప్రత్యేక హోదాపై ప్రధాని నరేంద్ర మోదీ, తర్వాత పలువురు కేంద్ర మంత్రులతో అధికారులతో సమావేశాలు ముగిశాక నేరుగా విజయవాడకి చేరుకున్నారు. బీసీ సంక్షేమం, 'నీరు–చెట్టు' కార్యక్రమం పై క్యాంపు కార్యాలయంలో సమీక్షలు, సిఆర్డిఏ అథారిటీ తో సమావేశం. ఆ తర్వాత సిఎం క్యాంపు కార్యాలయంలో రక్షాబంధన్ వేడుకలు. ఉండవల్లిలో గృహప్రవేశం.

సెప్టెంబరులో విశాఖలో జరిగిన గురు పూజోత్సవంలో పాల్గొన్న సిఎం, నెలలో కూడా ఎక్కువ రోజులు విజయవాడలోనే గడిపారు. విశాఖ –విజయవాడ మెట్రో ప్లాన్‌లను అందజేసిన శ్రీధరన్ తో సమావేశమయ్యారు. పశ్చిమ గోదావరి ద్వారకా తిరుమల, చంద్రన్న రైతు, చంద్రన్న విజయాలు యాత్రలు, తోటపల్లి ప్రాజెక్టు ప్రారంభించి, కృష్ణా–గోదావరి నదుల అనుసంధాన కార్యక్రమం (పట్టిసీమ)లో పాల్గొన్నారు. రాజధాని నిర్మాణానికి వార్షిక అద్దెలను కూడా విరాళమిచ్చిన తుళ్లూరు రైతులకు అభినందనలు.... ఇలా క్షణం తీరిక లేకపోవడామే కాదు, దాదాపు 'సూర్యోదయ' ఆంధ్రప్రదేశ్ కే చంద్రబాబు అంకితం కావడంతో, పరిపాలనా యంత్రాంగం తరలివచ్చేసినట్టయ్యింది.

❖

ఎన్నాళ్లో వేచిన ఉదయం...

తొలకరించిన తోటపల్లి స్వప్నం!

అంకురార్పణ చేసిన చేతితో ఆరంభించిన చంద్రన్న

ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని చేపట్టిన ఈ ప్రాజెక్టును కాలపరిమితి కంటే ముందే రైతన్నలకు అంకితం చేసి, రైతు పక్షపాతిగా నలిచారు. నాగావళి నదిపై కొత్తగా నిర్మించిన ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర ప్రజలకు వరప్రదాయిని.



ఉత్తరాంధ్రలోని నాగావళి నదిపై తోటపల్లి సాగునీటి పారుదల ప్రాజెక్టును పూర్తిచేయడం ద్వారా వెనుకబడిన శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల రైతన్నల పన్నేండేళ్ల చిరకాల స్వప్నాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సాకారం చేశారు. పుష్కర కాలం నుంచి వేయికళ్ళతో ఎదురు చూస్తున్న రైతన్నల జీవితాల్లో వెలుగురేఖలు నింపారు. విజయనగరంజిల్లాలోని తోటపల్లి ప్రాజెక్టుకు ఎట్టకేలకు అంకురార్పణ జరిగింది. ఈ ప్రాజెక్టునకు స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న పేరు పెట్టారు. ఈ రెండు జిల్లాలలో కొత్తగా 1.31లక్షల ఎకరాల బీడు భూములన్నీ సస్యశ్యామలం కానున్నాయి. మరో 24 గ్రామాలలో 42 చెరువులకు నాగావళి జలాలను తరలించి, ఆయా గ్రామాల ప్రజల దాహార్తిని తీర్చనున్నారు.

ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని చేపట్టిన ఈ ప్రాజెక్టును కాలపరిమితి కంటే ముందే రైతన్నలకు అంకితం చేసి, రైతు పక్షపాతిగా నిలిచారు. నాగావళి నదిపై కొత్తగా నిర్మించిన ఈ ప్రాజెక్టు ఉత్తరాంధ్ర ప్రజలకు వరప్రదాయిని. నాగావళి నదిపై పాతతొటపల్లి రెగ్యులేటర్‌కు 500 మీటర్ల ఎగువన యుద్ధప్రాతిపదికగా నిర్మించిన తోటపల్లి నీటిపారుదల ప్రాజెక్టును సెప్టెంబర్ 10న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభోత్సవం చేసి చరిత్ర సృష్టించారు.


రూ.774.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణం నిర్ణీత కాలంలో చేపట్టి పంటపొలాలకు ఈ ఖరీఫ్‌లోనే సాగునీరందివ్వాలన్న కసి, పట్టుదలతో ముఖ్యమంత్రి చంద్రబాబే దీని పనులన్నీ స్వయంగా పర్యవేక్షించడం గమనార్హం. పనుల తీరును పరిశీలించేందుకు ఆయన భారీవర్షాలను సైతం లెక్కచేయకుండా కాలువ గట్ల మీద నడిచి వెళ్లిన సందర్భాలు కూడ ఉన్నాయి.

వీడిన పదేళ్ల రాజకీయ గ్రహణం

చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే తోటపల్లి ప్రాజెక్టును 2003 నవంబరు 3న శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టు అతీగతీ పట్టించుకోలేదు. అయితే రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు మళ్లీ అధికారంలోకి వచ్చాక ఈ ప్రాజెక్టును తన ప్రతిష్ఠగా తీసుకున్నారు. విభజన వల్ల రాష్ట్రానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ అవేవీ లెక్కచేయకుండా తన చేతుల మీదుగా గతంలో శంకుస్థాపన జరిగిన తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని పట్టువదలని విక్రమార్క ప్రయత్నంతో విజయవంతంగా పూర్తిచేయగలిగారు.

కొత్త ప్రాజెక్టు నిర్మాణ నేపథ్యం

నాగావళి నదిపై 1908లో నిర్మితమైన తోటపల్లి ప్రాజెక్టు పాతరెగ్యులేటర్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో కొత్త ప్రాజెక్టు నిర్మాణం అనివార్యమైంది. అక్కడ భూగర్భ జలవనరులు అందుబాటులో లేవు. అందువల్ల వ్యవసాయబోర్లు ఉండవు. కేవలం వర్షాలపైనే రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. గోగు, రాగి, సజ్జ, జొన్న, అపరాలను పండిస్తున్నారు. వరి పంట వేయడం ఆ రైతులకు



నా భగీరథ ప్రయత్నాన్ని ఆశీర్వదించండి

నవ్యాంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న తపనతో నేను అంకిత భావంతో చేపడుతున్న భగీరథ ప్రయత్నాన్ని ప్రజలంతా ఆశీర్వదించండి. ఇటీవల పట్టిసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును జాతికి అంకితం చేశాను. తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 16న పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి, కృష్ణానదుల అనుసంధాన ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా కృష్ణాడెల్టా, రాయలసీమ జిల్లాలకు సాగు, తాగునీటిని అందిస్తాం. దక్షిణాది రాష్ట్రాలలో రెండు నదులను అనుసంధానం చేయడంలో తొలివిజయం మనదే.

అయితే కొన్ని శక్తులు రాష్ట్రప్రగతిని అడ్డుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. తోటపల్లి ప్రాజెక్టును గతప్రభుత్వాలేవీ పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీనికి నేనే ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేసి, మళ్లీ ఇపుడు నేనే సిఎంగా ఉంటూ ప్రాజెక్టును పూర్తిచేసి ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నాను. నా భగీరథ ప్రయత్నంలో తోటపల్లి ప్రాజెక్టు తొలివిజయం. పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదులను అనుసంధానించడం మలివిజయం అవుతుంది.

విపక్షాలు ఎన్ని అవరోధాలు కల్పిస్తున్నా...నేను ప్రజాహితమే ప్రధాన ధ్యేయంగా తలచి, రాష్ట్ర సమగ్రాభివృద్ధికోసం, నూతన రాజధాని నిర్మాణానికి కసి, పట్టుదలతో అవిశ్రాంతంగా పనిచేస్తున్నాను. ఆ భగవంతుడు నాకు ఇచ్చిన శక్తిని అంతా ధారపోసి, మీ సంక్షేమానికి, ప్రగతికి దోహదపడతాను. నిండు మనసుతో మీరు నన్ను ఆశీర్వదించండి.

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

తెలియదు.

ఈ పరిస్థితులన్నీ అధ్యయనం చేసిన చంద్రబాబు, రైతులను వ్యవసాయకంగా ఆదుకోవాలని నిర్ణయించి, తోటపల్లి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. 2003లో చంద్రబాబే సిఎంగా ఉన్నప్పుడు దీనికి రూ.450.23 కోట్ల అంచనా వ్యయంతో శంకుస్థాపన చేశారు. గత పాలకులు ఈ ప్రాజెక్టును కావాలనే నిర్లక్ష్యం చేయడంతో ఇపుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి దాదాపు రూ.775 కోట్ల వ్యయంతో పూర్తిచేయగలిగారు. సరిగ్గా పుష్కర కాలం తర్వాత మళ్లీ చంద్రబాబే ప్రాజెక్టును పూర్తిచేసి, జాతికి అంకితం చేయడం ఒక చారిత్రక ఘట్టం.

తోటపల్లి ప్రాజెక్టు ద్వారా పాత ప్రాజెక్టు ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు కొత్తగా 1.20లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించాలని ప్రాజెక్టు డిజైన్‌ను రూపకల్పన చేశారు. అయితే తదనంతరం మరి కొన్నిప్రాంతాల రైతన్నల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మరో 11,430 ఎకరాలకు అదనపు ఆయకట్టు ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో ఈ ప్రాజెక్టు ద్వారా విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో మొత్తం 1,31,430 ఎకరాలకు సాగునీటి వసతి కలుగనున్నది. ఇందులో శ్రీకాకుళంజిల్లాలో 58వేల ఎకరాలు, విజయనగరంజిల్లాలో 74 వేల ఎకరాలకు సాగునీరు సరఫరా కానున్నది. అయితే ప్రస్తుతం తొలిదశగా ఈ రెండు జిల్లాల్లో 80వేల ఎకరాలకు కొత్తగా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు.

287 గ్రామాలకు లబ్ధి

కొత్తగా నిర్మించిన తోటపల్లి సాగునీటిప్రాజెక్టు ద్వారా విజయనగరం, శ్రీకాకుళంజిల్లాల్లోని 17 మండలాల పరిధిలో గల287 గ్రామాలు కొత్తగా లబ్ధిపొందనున్నాయి. ఈ గ్రామాలకు సంబంధించి మొత్తం 1,31,430ఎకరాలకు సాగునీరు సరఫరా అవుతుంది. ఇందులో శ్రీకాకుళంజిల్లాలో ఏడుమండలాల పరిధిలోని 132 గ్రామాలకు సంబంధించి 64,036 ఎకరాలు, విజయనగరంజిల్లాలోని పదిమండలాల పరిధిలోని 155 గ్రామాలకు చెందిన 67,912 ఎకరాలకు సాగునీటి సదుపాయం కలుగుతుంది.

అలాగే శ్రీకాకుళంజిల్లాలోని పాత ప్రాజెక్టు పరిధిలోని తొమ్మిది మండలాల పరిధిలోని 19 గ్రామాలకు సంబంధించి 56,865 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కానున్నది. అలాగే విజయనగరంజిల్లాలోని మూడు మండలాల పరిధిలోని 175 గ్రామాలకు సంబంధించి 7135 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ అవుతుంది.

ప్రాజెక్టు విశిష్టతలు

- ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.775 కోట్లు. ఒక్కో ఎకరానికి రూ.38,500ఖర్చు.
- ప్రాజెక్టు జలాశయం వద్ద 2.67 టిఎంసీల నీటి నిల్వ సామర్థ్యం
- శ్రీకాకుళం, విజయనగరంజిల్లాల్లో కొత్తగా 1,31,430 లక్షల ఎకరాలకు సాగునీటి సరఫరా లక్ష్యం
- పాత ప్రాజెక్టు క్రింద ఉండే 64 వేల ఎకరాలు స్థిరీకరణ
- తొలిదశలో రెండు జిల్లాల్లో 80 వేల ఎకరాలకు సాగునీటి సరఫరా
- కొత్త ప్రాజెక్టు క్రింద శ్రీకాకుళంజిల్లాలో 11మండలాలు, విజయనగరంజిల్లాలో 13 మండలాలకు లబ్ధి
- తోటపల్లి కుడికాలువ పొడవు 117కి.మీ.
- 24 గ్రామాలలో 42 చెరువుల ద్వారా తాగునీటి సౌకర్యం

మిగులు పనుల పురోగతి

ఈప్రాజెక్టు పనులలో స్పిల్‌వే, ఎర్త్ డ్యామ్ పనులన్నీ పూర్తయ్యాయి. హెడ్ రెగ్యులేటర్ పనులు కొంత మేరకు పెండింగ్‌లో ఉన్నది. త్వరలో పూర్తికావలసి ఉన్నది. ప్రధానకాలువ నిర్మాణం 3 కి.మీ పొడవు మాత్రమే మిగిలి ఉంది. కుడి ప్రధానకాలువపై 220 కట్టడాల పనులన్నీ పూర్తయ్యాయి. 15వంతెనలు, అండర్ టన్నెళ్ల నిర్మాణం పూర్తికావలసి ఉంది. ఇంతవరకు సుమారు రూ.600 కోట్లు వ్యయం చేశారు.



దబ్బీరు రామకృష్ణ పట్నాయక్

దీపాల దిన్నెను వెలిగించాలి!

మద్రాస్ గవర్నమెంట్ మ్యూజియం, లండన్ లోని బ్రిటిష్ మ్యూజియంల్లో వందేళ్లకు పైగా పడి ఉన్న అమూల్యమైన, అపురూపమైన అమరావతి శిల్ప సంపదని వెనక్కు తెప్పించే ప్రయత్నాలు ప్రారంభించమని ఆంధ్రప్రదేశ్ టూరిజం అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి, అవశేషాంధ్రప్రదేశ్ ఏర్పడటానికి ముందటి, తర్వాతి పరిస్థితులు ఎటువంటివైనా, చంద్రబాబు నవ్యాంధ్రకి సారథ్యం వహించిన సందర్భం మాత్రం ఒక సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాంది వంటిది. కొత్త రాజధానికి అమరావతి పేరు నిర్ణయించడం, నభూతో నభవిష్యతి అన్న రీతిలో గోదారి పుష్కరాలు నిర్వహించడం, కూచిపూడి నాట్య పునర్వైభవానికి రూ వంద కోట్లు కేటాయించడం.... వంటి ఎన్నో అంశాలు తెలుగు జాతి సంస్కృతికి పట్టిన నీరాజనం. ఈ మహాప్రయత్నంలో అన్యాక్రాంతమైన అమరావతి చారిత్రక వైభవాన్ని మన రేపటి రాజధాని – నవ్య అమరావతికి కాన్క చేసే కృతనిశ్చయంతో ఉన్నారు చంద్రబాబు. చరిత్రను, పురాతత్వరంగాన్ని, పర్యాటకరంగాన్ని పరస్పర సంబంధిత రంగాలుగా గుర్తించి, వాటిని అభివృద్ధి చేయడం ద్వారా సంస్కృతీ పునరుజ్జీవానికి చంద్రబాబు చేస్తున్న కృషిలో భాగమే అమరావతి శిల్ప సంపదని వెనక్కు తెప్పించే ప్రయత్నం. ఈ సందర్భంగా, నాడు కల్నల్ కోలిన్ మెకంజీ, సర్ వాల్టర్ స్మిత్, రాబర్ట్ సీవెల్, జేమ్స్ బర్గెస్, అలక్జాండర్ రియ తదితరుల ఆధ్వర్యంలో అనేక దఫాలుగా జరిగిన తవ్వకాలు, తరలింపులపై సవివరణాత్మక కథనాలు ఈ సంచిక నుంచీ..




దక్షిణ భారత దేశంలో 'పోతాల' పర్వతం ఉందని, గౌతమ బుద్ధుడు నిర్వాణం పొందిన తరువాత ఆ పర్వతంపై 'అవలోకితేశ్వరుడు'గా ఉన్నాడని బౌద్ధ సాహిత్యం చెబుతుంది. ఆ పర్వతం ఇప్పటికీ ఊహల్లోనే ఉంది. అలాగే ధాన్యకటకం. టిబెట్, చైనా, జపాన్ బౌద్ధ సాహిత్యంలో ధాన్యకటకం ప్రస్తావన ఉంది. అదెక్కడో ఎవరికీ తెలీదు.

క్రీ.శ. 1798 లో కల్నల్ మెకంజీ అమవరావతి శివారు ప్రాంతంలోని మట్టిదిబ్బను ప్రాథమికంగా సర్వే చేసినపుడూ ధాన్యకటకం తెలీదు. శతాబ్దాలుగా ధాన్యకొట్టం (ధాన్యకటకం) గా వ్యవహరించబడిన ఈ ప్రాంతంలోని మట్టిదిబ్బను అక్కడ చెల్లాచెదురుగా పడి ఉన్న శిల్పాలను చూసి అవి జైన శిల్పాలు అనుకున్నాడు. తన డాక్యుమెంట్లల్లో అలాగే రాసుకున్నాడు. ఇంగ్లండ్ వెళ్లి చరిత్రపరిశోధకులకు, పురావస్తు నిపుణులకు తాను గమనించిన విశేషాలను తెలిపాడు.

రెండవ పర్యాయం సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియాగా పదోన్నతిపై మెకంజీ ఇండియా వచ్చాడు. హెన్రీ మిల్టన్, మార్కెలస్ బ్రూక్ తదితరులతో కూడిన డ్రాఫ్ట్ మెన్ ల బృందాన్ని వెంట తీసుకుని వచ్చాడు. క్రీ.శ 1816 నుంచి రెండు సంవత్సరాలు ఇంగ్లండ్ టీం ఇక్కడ మకాం వేసి శిల్పాల నకళ్లను చిత్రించారు. ఈ మట్టిదిబ్బ పేరు దీపాలదిన్నె! బౌద్ధస్థూపానికి అచ్చమైన తెలుగుపేరు. సాయంత్రం వేళల్లో దిన్నె చుట్టూ వెలిగించిన దీపకాంతులు కృష్ణానదీ తరంగాల్లో ప్రతిఫలించేవి. నింగిలోని తారలు నేడు నేలపైన నిలిచాయి (తారే జమీన్‌పె) అన్నట్లుగా కృష్ణానదికి అటూ ఇటూ సుదూర ప్రాంతాల ప్రజలకు కనువిందు చేసేవి!

మెకంజీ బృందం 84 శిల్పాలకు డ్రాయింగులను రూపొందించింది. వాటి ప్రకారం సరిపోలే శిల్పాలు ప్రస్తుతం 24 మాత్రమే ఉన్నాయి. మిగిలినవి ఏమైనట్లు ? ఇటీవల 2006లో జరిగిన కాలచక్ర సందర్భంగా మెద్రాస్ మ్యూజియంలో గల కొన్ని ఒరిజినల్ శిల్పాలను అధికారులు ప్రదర్శించారు. మరికొన్ని కోల్‌కతా మ్యూజియంలో, కొన్ని బ్రిటిష్ మ్యూజియంలో ఉన్నాయి. బ్రిటిష్ మ్యూజియం 'ది అమరావతి ఆల్బం' పేరుతో తాను భద్రపరిచిన డ్రాయింగ్‌లను ప్రదర్శిస్తోంది. అమరావతి శిల్పాలకు ఒక శాశ్వత ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేసింది.

మెకంజీ బృందం డ్రాయింగ్‌లను చూసిన ఇంగ్లండ్ పురావస్తు శాస్త్రవేత్తలు అచ్చెరువు చెందారు. అయినా, దాదాపు నాలుగు దశాబ్దాలు ఆ చిత్రాలు వెలుగు చూడలేదు. తొలి భారత స్వాతంత్ర్య సంగ్రామం (సిపాయిల తిరుగుబాటు) నేపథ్యంలో భారతదేశం



బ్రిటిష్ అధికారులు గీయించిన అమరావతి కుడ్యాల డ్రాయింగ్స్‌లో ఒకటి.

అంటే అక్కడి ప్రభుత్వ వర్గాల్లో ఏర్పడ్డ అసహనం కూడా ఇందుకు ఒక కారణం. పరిస్థితులు కుదుట పడ్డాక 1879 లో మెడ్రాస్ ఆర్కియాలజీ విభాగాన్ని తవ్వకాలు జరపవలసినదిగా ఇంగ్లండ్ అధికారులు పురమాయించారు. విలియం బర్జర్స్ నాయకత్వంలో సర్జెంట్ కోనీ అనే ఫోటో గ్రాఫర్ కొన్ని ఫోటోలు తీశారు. ఫ్రెంచ్ చిత్రకారుడు, ప్రయోగశీలి డాగొరె కెమెరా కనుగొని అప్పటికి నలభయ్యేళ్లు ! కోనీ ఫోటోలను ఇంగ్లండ్ పంపారు. ఆ ఫోటోలు పురావస్తు చరిత్రలో కొత్త ఆవిష్కరణకు నాంది పలికాయి. అప్పటి వరకూ బౌద్ధం భారతదేశంలోని గంగానదీ పరీవాహక ప్రాంతంలోనే ఉండేదని భావించారు. అదీ సాహిత్యం ఆధారంగానే. అప్పటికి సాంచీ బరుహత్ స్థూపాల తవ్వకాలు జరగలేదు. మెకంజీ రికార్డులు, మ్యాప్‌లు, కోనీ ఫోటోల ప్రకారం ‘తెలంగ’ రాజ్యంలో అమరావతికి శివారు ప్రాంతమైన ‘దాన్యకొట్ట’ బౌద్ధస్థూపమేనని నిర్ధారణకు వచ్చారు. ఆ క్రమంలో తరువాత పరిశోధనలకు వచ్చిన శాస్త్రవేత్తలకు నిజంగా కేవలం మట్టిదిబ్బే మిగిలింది. బౌద్ధం నుంచి భారతీయ సమాజం వైదికీకరణ చెందే క్రమంలో శిల్పాలు పొడులుగా మారాయి. అభిరుచి గల వారి చొరవతో కొందరి వ్యక్తిగత సేకరణకు, కొన్ని ప్రైవేటు మ్యూజియంలకు చేరాయి.

తమ లోతు కనుక్కోమంటున్నాయ్!

ఈ నేపథ్యంలో తదుపరి కాలంలో వెలుగులోకి వచ్చిన కృష్ణానదీ పరీవాహక ప్రాంతాల్లోని బౌద్ధ శిల్పాలను అమరావతి స్కూల్ ఆఫ్ ఆర్ట్ గా (నాగార్జున కొండ – దంతగిరి – నేలకొండపల్లి – ధూలికట్ట –భట్టిప్రోలు) వ్యవహరిస్తున్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్ ప్రాంతాల్లోని బౌద్ధ శిల్పాలను మధుర స్కూల్ ఆఫ్ ఆర్ట్ గా, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్‌లోని బౌద్ధ శిల్పాలను గాంధర స్కూల్ ఆఫ్ ఆర్ట్ గా వ్యవహరిస్తున్నారు. అమరావతి స్కూల్‌కు చెందిన చిత్రకారులు, శిల్పులే అజంతా ఎల్లోరా రూపకర్తలని, అన్ని శైలుల్లోనూ అమరావతీ ఆర్ట్ ఇప్పటికీ ఆధునికమైనవనీ కళావిమర్శకులు పేర్కొంటున్నారు.

ఈ నేపథ్యంలో బ్రిటిష్ మ్యూజియం డ్రాయింగ్‌లతో అందుబాటులో ఉన్న శిల్పాలను పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉన్నది. కొత్తకాంతులు ప్రసరించాల్సి ఉంది. డ్రాయింగ్‌ల ప్రకారం మిగిలినవి కొన్నే. అవీ వివిధ కారణాల వలన దెబ్బతిన్నాయని తెలుస్తుంది. చరిత్రపరిశోధకులు, కళాకారులు దీపాలదిన్నెపై దృష్టి సారించాలి. ఈ డ్రాయింగ్‌లను పాఠ్యపుస్తకాలలో చేర్చాలి. లండన్, ప్యారిస్ మ్యూజియంలకు వెళ్లేందుకు మన చిత్రకారులు తహతహలాడుతుంటారు. సహజమే. యూరోపియన్స్ నెలల తరబడి సముద్రమార్గంలో ప్రయాణించి సంవత్సరాలు మాకాం వేసి మన శిల్పాలను దర్శించారని, నకళ్లు వేసుకున్నారని, ఇందుకు కారణం ఏమై ఉంటుందని ఆలోచించాలి కదా! ఫైనార్ట్స్ విద్యార్థులు వివిధ అంశాలను పరిశోధనావస్తువులుగా స్వీకరించవచ్చు. నలువైపులా దీపాలదిన్నె స్థూపం మొత్తం నమూనాలను చిత్రించిన శిల్ప ఫలకాల డ్రాయింగ్‌లు పదిలంగా ఉన్నాయి. కొన్ని ఒరిజినల్ శిల్పాలు మెడ్రాస్, కోల్‌కతా, ఇంగ్లండ్ మ్యూజియంలలో ఉన్నాయి. బుద్ధుని జీవితంలో సంబంధం కలిగిన ఉత్తరాది ప్రాంతాలలో జపాన్ దేశపు సహకారంతో ఇటీవల కాలంలో ప్రామాణిక స్థూపాలను నిర్మించారు. అపురూపమైన మన సంపదని తిరిగి మన పరం చేయాలన్న రాజకీయ సంకల్పం ఇటీవల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటనలో ధ్వనించింది. ఆ స్ఫూర్తితో అమరావతిలో ‘దీపాలదిన్నె’ కాంతులు చూడగలమా?!



పున్నా కృష్ణమూర్తి

వలసపోయిన వారసత్వ సంపద

బ్రిటీష్ మ్యూజియం

అమరావతి సాంస్కృతిక వైభవాన్ని, ఘన చరిత్రని, నాటి శిల్ప కళావైశిష్ట్యాన్నీ కళ్లకు కట్టే అపురూప సంపద బ్రిటీష్ మ్యూజియంలో కొలువై ఉంది. పల్నాడు పాలరాయిగా పిలవబడే సున్నపురాతి మీద చెక్కబడిన 120కి పైగా అమరావతి కళారూపాలు ఈ మ్యూజియంలోని అసాహి షింబున్ గ్యాలరీలో ప్రదర్శనకు ఉన్నాయి. అనేక విభాగాలుగా చేసిన ఈ ప్రదర్శనలో అమరావతి స్థూపానికి చెందిన తోరణాలు, మహాద్వారాలు, స్థూప గోపురంలోని విడి భాగాలు... మొదలైనవాటిని ప్రతిఏటా వచ్చే 60 లక్షల కళాప్రేమికుల సందర్శనార్థం ఉంచారు. గాజు గోడలతో నిర్మించిన 110 మీటర్ల ఈ గ్యాలరీని 5 లక్షల యూరోలు (రూ. 37 కోట్లు) విరాళమిచ్చిన జపాన్ ప్రముఖ దినపత్రిక అసాహి షింబున్ పేరిట నిర్మించారు. బౌద్ధమత ప్రేమికులైన అసాహి షింబున్ యాజమాన్యం వితరణ వల్ల అమరావతి శిల్ప సంపద అతి భద్రంగా ఉంది. ప్రాచీన భారతదేశపు చిత్ర కళాఔన్నత్యానికి అద్దం పట్టే విదేశీ గ్యాలరీలలో అసాహి షింబున్ గ్యాలరీకి మించినది వేరే లేదు.

మద్రాసు మ్యూజియం

మద్రాసు మ్యూజియంలో ఉన్న అపురూపమైన అమరావతి శిల్పాలను వాటి కాలాలను బట్టి నాలుగు విభాగాలుగా విభజించారు. క్రీ.పూ 2వ శతాబ్దం నుంచి, క్రీ.శ. 2వ శతాబ్దం మధ్య భిన్న శతాబ్దాలకు చెందిన శిల్పాలవి. క్రీ.పూ 200 నుంచి క్రీ.పూ 100 వరకూ వందేళ్ల కాలానికి చెందిన శిల్పాలను తొలిదశగానూ, క్రీ.పూ. 100 – క్రీ.శ. 100 మధ్య 200 ఏళ్ల కాలాన్ని రెండవ దశగా నిర్ణయించారు. మూడోదశ క్రీ.శ. 100 నుంచి క్రీ.శ. 150 వరకు 50 సంవత్సరాలు, మిగిలిన 50 ఏళ్లు (క్రీ.శ. 150– క్రీ.శ. 200) నాల్గవ దశగా విభజించారు. అయితే, ఈ అరుదైన శిల్పసంపదని సంరక్షించే సదుపాయాలు మద్రాసు మ్యూజియంలో కరవయ్యాయి. మ్యూజియంలో సరైన ప్రదేశం లేక, ఏసి సదుపాయం లేకపోవడం వల్ల శిల్పాలు దెబ్బ తింటున్నాయి.

నవ్యాంధ్రకి దేశంలో తొలి నిమ్జ్!

మేక్ ఇన్ ఇండియా'కి మరింత దన్ను

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చొరవ ఫలితంగా దేశంలోనే తొలి జాతీయ పెట్టుబడి మాన్యుఫాక్చరింగ్ జోన్ (నిమ్జ్) ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుకానుంది. నిమ్జ్ కోసం ఒకే చోట 10 చదరపు కిలోమీటర్ల స్థలాన్ని ప్రకాశం జిల్లాలో కేటాయించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి హామీ ఇవ్వడంతో నిమ్జ్ స్థాపనకి అడ్డంకులు తొలిగిపోయాయి.

ఇప్పటివరకు ఇలాంటి 12 జోన్లను దేశంలోని పలు రాష్ట్రాలకు కేంద్రం మంజూరు చేసినా, ఏ ఒక్క రాష్ట్రం భూములు ఇవ్వడానికి ముందుకు రాలేదు. దాంతో, సంవత్సరాల తరబడి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాన నిమ్జ్‌ల ఏర్పాటు ప్రతిపాదనల స్థాయిలో ఆగిపోయింది. శ్రీసిటీ ద్వారా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చొరవతోనే, పెట్టుబడులకు అనుకూల రాష్ట్రాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ని రెండో స్థానంలో నిలిపిన ఆ కార్యదక్షతతోనే, ఇప్పుడు నిమ్జ్ కి మనరాష్ట్రాన్ని తొలి వేదిక చేశారు చంద్రబాబు. దేశంలో తయారీరంగాన్ని ప్రోత్సహించేందుకు పారిశామిక విధానాన్ని రూపొందించడంతోపాటు పరిశ్రమల స్థాపనని ప్రోత్సహించడానికి ప్రధాని నరేంద్ర మోడి ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ నిమ్జ్ గొప్ప దన్ను కానుంది.

నిమ్జ్ ఏర్పాటుకి కనీసం 50 చదరపు కిలోమీటర్లు కావాలని షరతు పెట్టింది కేంద్రం. అంత స్థలం రాష్ట్రాలూ కేటాయించలేక పోవడం, మరే విధమైన ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు కేంద్రం చేయక పోవడం వల్ల ఐదేళ్లు గడిచిపోయాయి. ఇప్పుడు దాన్ని 10 చ. కి. కి కుదించడానికి సిద్ధమయ్యింది కేంద్రం. ఇప్పుడు ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయబోయే నిమ్జ్ కి రూ. 43,500 కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా. రైలు, రోడ్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు వంటి మౌలిక వసతులు, అభివృద్ధి కోసం వయాబిలిటి గ్యాప్ కింద కేంద్ర నిధులు వెచ్చిస్తారు. మిగిలిన రుణం బ్యాంకులు ద్వారా తీసుకోవల్సి ఉంటుంది. కాగా, దీనివల్ల ప్రత్యక్షంగా సుమారు 21 వేల ఉద్యోగాలు, పరోక్షంగా మరో ముప్పై వేల ఉద్యోగాలూ వస్తాయని కూడా అంచనా వేస్తున్నారు.

స్థానిక సంస్థల బలోపేతమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



భారతదేశం ఆత్మ పల్లెల్లో ఉంది. పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు. వాటిని అభివృద్ధి చేస్తేనే దేశం ప్రగతి బాట పడుతుంది. గాంధి కలలు గన్న గ్రామ స్వరాజ్యం స్థాపన సాధ్యమవుతుంది.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక సంస్థల బలోపపేతం మీద దృష్టి సారించింది. ఏకగ్రీవమైన పంచాయితీలకు నగదు పురస్కారాలు అందజేయటంతో పాటు వంద శాతం స్వచ్ఛమైన గ్రామాలకు నిర్మల్ గ్రామ పురస్కారాలు అందజేయటం జరిగింది. దీంతో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తమ గౌరవ వేతనాన్ని పెంచమని రాష్ట్ర పంచాయితీరాజ్ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని కోరటంతో ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా అంగీకరించారు.

దీని ప్రకారం జిల్లా పరిషత్ చైర్మన్ కి ప్రస్తుతం రూ. 7,500 నుండి రూ. 40,000, జడ్పీటిసికి రూ. 2,250 నుండి రూ. 6,000, మండల పరిషత్ చైర్మన్ కి ప్రస్తుతం రూ. 1,500 నుండి రూ. 6,000, ఎంపిటిసికి రూ. 750 నుండి రూ. 3,000 ,గ్రామ సర్పంచ్ కి రూ. 1,000 నుండి రూ. 3,000 లకు పెంచటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనాలు పెంచటం పట్ల ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చాంబర్ హర్షం వ్యక్తం చేసింది.. తమ అభ్యర్ధనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకెళ్ళి తమ వేతనాలు పెంచటం పట్ల పంచాయితీరాజ్ మంత్రి అయ్యన్నపాత్రుడు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ సందర్భంగా మంత్రి అయ్యన్నపాత్రుడు స్థానిక ప్రజాప్రతినిధులు అందరు స్వచ్ఛ విలేజ్ లక్ష్యంగా పనిచేయాలని..అందరు కష్టపడి పనిచేస్తేనే స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు సక్రమంగా ఖర్చు చేస్తే ప్రతి గ్రామం స్మార్ట్ విలేజ్ మారుతుందన్నారు. ఈ సంవత్సరం 782 పెండింగ్ తాగునీటి పథకాలు పూర్తి చేసేందుకు వెయ్యి కోట్లు ఖర్చు పెడుతున్నామని, అదే విధంగా ఫ్లోరైడ్ ప్రభావిత 329 గ్రామాలల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, అదే విధంగా పంచాయితీలకు విద్యుత్ భారం తగ్గించేందుకు అన్ని పంచాయితీల్లో ఎల్.ఈ.డి లైట్లను ఏర్పాటు చేయబోతున్నామని చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు.

– లెక్కల మురళీకృష్ణ
పిఆర్వో, రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ

నైపుణ్యాల రాదారిలో ఉపాధి గమ్యాలకి...

స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లతో యువతకి ప్రభుత్వ శిక్షణ

చదువులకీ... నైపుణ్యానికీ మధ్య దూరం పెరుగుతున్న నేపథ్యంలో యువతలో నైపుణ్యం పెంచి సరైన మార్గనిర్ధేశం చేసే మహాప్రయత్నంలో ఉంది చంద్రన్న ప్రభుత్వం. నైపుణ్యాభివృద్ధి ద్వారా నవ్యాంధ్రకి యువరక్తాన్ని ఎక్కించాలని చూస్తోంది.



యువతలో నైపుణ్యం పెంచేందుకు సమగ్ర ప్రణాళికతో ముందడుగు వేయడానికి యువజన సేవలు, క్రీడలు, నైపుణ్య శిక్షణ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఫలితంగా ఉద్యోగ కల్పనకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం 'మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్' కార్యక్రమం చేపట్టింది.

రాష్ట్రంలో మానవ వనరుల వికాసానికి వృత్తి నైపుణ్యం ఇచ్చే కోర్సులకు కార్పొరేట్ కంపెనీలు, జాతీయ సంస్థల సహకారాన్ని కూడా ఏపీ ప్రభుత్వం తీసుకొంటోంది. గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఓఎన్‌జీసీ కంపెనీలు సైతం తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వానికి హామీ ఇచ్చాయి.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి మేనిఫెస్టోలో చెప్పిన విధంగా మొదలుపెట్టిన ఏడు మిషన్‌లలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ స్థాపించి ప్రస్తుత బడ్జెట్ లో రూ. 700 కోట్లు కేటాయించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 17 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న కేంద్రాలకి గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా (గెయిల్), మైక్రోసాఫ్ట్, సీమెన్స్, విప్రో వంటి ఎన్నో దిగ్గజ సంస్థలు సహకారం అందిస్తున్నాయి.

స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ స్థాపన

బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, లైబ్రరీలు, కాలేజీలలో ఉచిత 'వైఫై' సౌకర్యం కల్పించే దిశగా చర్యలు చేపట్టారు. డిజిటల్ ఇండియా ప్రామాణికంగా రాష్ట్ర ఫైబర్ నెట్‌వర్క్ స్థాపించనున్నారు. ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు కలుగుతాయి. ఇంజనీరింగ్ విద్యార్థుల్ని భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 'స్టార్టప్, బూట్ క్యాంప్' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. వీటికి రూ. 1000 కోట్ల మూలధనాన్ని సమకూర్చడంతోపాటు ప్రైవేటు వెంచర్ కేపిటల్ సంస్థల ద్వారా పెట్టుబడులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఏపీలోని 103 డిగ్రీ కళాశాలను ఇందులో భాగస్వామ్యం చేయనుంది. సాంకేతిక రంగంలో ఇంక్యుబేషన్ సెంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతి ఇంజనీరింగ్ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, యూప్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. నెల రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన స్టార్టప్ కార్యక్రమంలో 98 కళాశాలలకు చెందిన 650 మంది విద్యార్థులు పాల్గొని 3 వేల అప్లికేషన్లు అభివృద్ధి చేశారు. ఇప్పటికే విజయవాడలో 17 నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించగా, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలన్నింటిలో 1 గిగాబైట్ నుంచి 2 గిగాబైట్ల వైఫై సౌకర్యాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

2022 నాటికి నైపుణ్యాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్‌ను భారతదేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక రూపొందించింది. వచ్చే పదేళ్లలో 2 కోట్ల మందికి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. ఆంధ్రప్రదేశ్ లో స్కిల్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ ఇన్నోవేషన్ శాఖను కొత్తగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

– బండారుపల్లి మురళి, ఎంఎల్‌ఓ
యువజనసేవలు, నైపుణ్య, క్రీడల శాఖ

అక్రమార్కుల ఆటకట్టు



- ఆర్థిక మోసగాళ్ల ఆస్తుల జప్తుకు బిల్లు
- ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి ద్వారా కూడబెట్టుకున్న ఆస్తుల స్వాధీనానికి ప్రత్యేక న్యాయస్థానాల చట్టం
- ఈ రెండు కఠిన చట్టాల ద్వారా అవినీతికి జైలు శిక్షతో పాటు ఆస్తుల స్వాధీనానికి వీలు

ప్రభుత్వాధినేత ఎంత నిజాయితీపరుడైనా, యంత్రాంగం ఎంత చిత్తశుద్ధితో పనిచేసినా, కడివెడు పాలని ఒక్క విషపుచుక్క విరిచేసినట్టు, ఒక్క ఆర్థికనేరం వ్యవస్థని అస్తవ్యస్తం చేస్తుంది. ఇటుకమీద ఇటుక పేర్చినట్టు కష్టపడి సాధించిన అభివృద్ధి మొత్తాన్నీ ఒక్క గాలివాన ఊడ్చేసినట్టు చేస్తున్న ఆర్థిక నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని సంకల్పించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. అసమానతల వల్ల పేదలు అత్యధికం ఉన్న సమాజంలో, ఆర్థిక నేరస్థుల వల్ల ఆ అంతరాలు మరింత పెరిగి ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టేస్తాయని ఇటీవల న్యాయస్థానాలు కూడా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. అటువంటి ఘరానా ఆర్థిక మోసగాళ్ల ఆటలను అరికట్టేందుకు ఆయన నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు విప్లవాత్మకమైన చట్టాలను రూపొందించింది. ఇటీవల ముగిసిన అసెంబ్లీ సమావేశాల్లో ఆ రెండు కీలక చట్టాలకు ఆమోదం తెలిపింది.

ఈ రెండు చట్టాలూ అవినీతిని అరికట్టడానికి, అక్రమంగా సంపాదించిన ఆస్తులను స్వాధీనం చేసుకోడానికి వీలు కల్పిస్తున్నాయి. జనం దగ్గర డిపాజిట్లు సేకరించి, బోర్డు తిప్పేసే సంస్థలకు జైలు శిక్షతో పాటు, యాజమాన్యాల ఆస్తులను ప్రభుత్వ పరం చేయడానికి, అలాగే అవినీతి ద్వారా కూడబెట్టిన అక్రమాస్తులను స్వాధీనం చేసుకొని, ఆ కేసులను సత్వరమే విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయడానికి ఈ రెండు కఠిన చట్టాలు ప్రభుత్వానికి అధికారాలు దఖలు పరుస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవినీతి,అక్రమార్కుల భరతం పట్టేందుకు సాదా, సీదా చట్టాలు సరిపోవు అని గ్రహించింది. ఇందుకు పదునైన చట్టాలు ఉండాలని సంకల్పించింది.

కొరగాని చట్టాలు తమను ఏమి చెయ్యలేవన్న ధిలాసాతో అవినీతిపరులు చెలరేగిపోతున్న వేళ

ఏ ఆర్థిక సంస్థ అయినా ప్రజల డిపాజిట్లు తిరిగి చెల్లించలేని స్థితిలో ఉందని ప్రభుత్వం భావిస్తే ఆ సంస్థ ఆస్తులతో పాటు, లబ్ది పొందినవారు, లేదంటే అప్పులు తీసుకొని తిరిగి చెల్లించని వారి వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారాన్ని ప్రత్యేక న్యాయస్థానాలకు కట్టబెట్టారు. ఇలా జప్తు చేసిన ఆస్తులను న్యాయస్థానం ఏడాది లోపు విక్రయించి బాధితులకు డబ్బు తిరిగి చెల్లించే విధంగా బిల్లు రూపొందించారు.

అటవీ,కస్టమ్స్,స్మగ్లింగ్ వంటి చట్టాల తరహాలో సత్వర విచారణకు, అక్రమాస్తుల సత్వర స్వాధీనానికి కొత్త బిల్లుల్లో ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇచ్చింది.

ఇష్టానుసారం ప్రజాధనం దోపిడి చేసిన వారు ఆ సంపద అండతోనే కోట్లు వెదజల్లి ఖరీదైనా లాయర్లను పెట్టుకొని ఏళ్లకు ఏళ్ళు సాగదీస్తూ న్యాయవ్యవస్థనే అపహాస్యం చేస్తున్న వైనం ఇవాళ మనం చూస్తున్నాం. అవినీతి నిరోధక చట్టం కింద కేసులు పూర్తి అయ్యేందుకు ఇప్పుడు 8 ఏళ్ళకు పైగా సమయం పడుతుందని, ఇకపై 2 ఏళ్లలో విచారణ ముగించాలంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన చట్ట సవరణ ప్రతిపాదన కంటే ఏపీ ప్రభుత్వం శాసనసభలో ప్రతిపాదించిన ఆస్తుల సత్వర స్వాధీన బిల్లే మెరుగ్గా వుంది. చట్ట పరిధిలో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు, ప్రజా ప్రతినిధులు వుండటం కొత్త చట్టంపై ఆశలు మెండుగా కనిపిస్తున్నాయి.

అక్రమాస్తుల జప్తు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల మదుపుదారుల పరిరక్షణ 1999 కి సవరణలు చేస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు ఏపీ శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ చట్టం అమలులోకి వస్తే రాష్ట్రంలో కొత్తగా ఆర్థిక సంస్థలు ఏర్పాటు చేసేవారు వారంలో తమ సంస్థ చేయబోయే వ్యాపార వివరాలు సంబంధిత జిల్లా కలెక్టర్, ఎస్పీకి పూర్తిస్థాయి నివేదిక అందించాలి. ప్రతి మూడు నెలలకొకసారి వారి వ్యాపార కార్యకలాపాల నివేదికలను ఉన్నతాధికారులకు అందించాలి. నిర్దేశిత గడువు లోపు త్రైమాసిక నివేదికలు అందించని సంస్థలకి రూ.50 వేల జరిమానా విధిస్తారు. ధరావత్తు తిరిగి చెల్లించకపోయినా, చెప్పినట్లు వడ్డీ ఇవ్వకపోయినా ప్రమోటర్ భాగస్వామి, డైరెక్టర్, మేనేజర్‌తో పాటు ఆ వ్యవహారాల్లో పాలు పంచుకున్న ఉద్యోగులు అందరూ బాధ్యత వహించాల్సి వుంటుంది. అలాంటివారికి గరిష్టంగా పదేళ్ల జైలు శిక్ష,5 లక్షల జరిమానా విధిస్తారు. నిందితులపై నాన్-బెయిలబుల్ కేసు నమోదు చేస్తారు. ఎవరైనా బెయిల్ కోసం దరఖాస్తు చేసుకుంటే దానిపై పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు విన్నాకే న్యాయస్థానం నిర్ణయం వెలువరించాల్సి ఉంటుంది. ఏ ఆర్థిక సంస్థ అయినా ప్రజల డిపాజిట్లు తిరిగి చెల్లించలేని స్థితిలో ఉందని ప్రభుత్వం భావిస్తే ఆ సంస్థ ఆస్తులతో పాటు, లబ్ది పొందినవారు, లేదంటే అప్పులు తీసుకొని తిరిగి చెల్లించని వారి వ్యక్తిగత ఆస్తులను స్వాధీనం చేసుకునే అధికారాన్ని ప్రత్యేక న్యాయస్థానాలకు కట్టబెట్టారు. ఇలా జప్తు చేసిన ఆస్తులను న్యాయస్థానం ఏడాది లోపు విక్రయించి బాధితులకు డబ్బు తిరిగి చెల్లించే విధంగా బిల్లు రూపొందించారు.

అవినీతి, అక్రమాస్తులు సత్వర స్వాధీనం

ఇక, రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రెండో బిల్లు కూడా అవినీతికి పాల్పడే అక్రమార్కులకు కళ్లెం వేయనుంది. ప్రజా సేవకుల పరిధిలోకి వచ్చే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రజా ప్రతినిధులు అవినీతి చర్యలు ద్వారా ఆస్తుల సంపాదించిన వారిపై వున్న కేసుల్లో నిర్ధారణ జరిగిన తర్వాతే వాటిని జప్తు చేసే అధికారం ప్రభుత్వానికి వుంది. కానీ ప్రభుత్వం శాసనసభలో ఆమోదించిన బిల్లులో ప్రత్యేక న్యాయస్థాన చట్టం ద్వారా అవినీతిపరుల ఆస్తుల జప్తు ప్రక్రియ వేగవంతం కానుంది. ఇటువంటి కేసుల కోసం నియమించే చట్టబద్ధ అధికారి ఆధ్వర్యంలోనే ఈ ప్రక్రియ సాగుతుంది. అవినీతి ద్వారా సంపాదించిన ఆస్తులను గుర్తించి నేరారోపణకు గురైన వ్యక్తికి చట్టబద్ధ అధికారి నోటీసు జారీ చేస్తారు. 30 రోజుల్లోగా అవి అవినీతి ద్వారా వచ్చిన ఆస్తులు కాదని నిరూపించుకోవాల్సి వుంటుంది. నిరూపించుకోలేని పక్షంలో వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకునే అధికారం వుంటుంది. నోటీసు జారీ చేసిన తరువాత ఆ ఆస్తులను మరొకరికి బదలాయించడం కానీ,విక్రయించటం కాని చెల్లదని ప్రత్యేక న్యాయ స్థానాల చట్టం స్పష్టం చేస్తుంది. గుర్తించిన ఆస్తుల్లో కొంత మేరకే అవినీతి ద్వారా కూడబెట్టినవి అని తేలితే ఆ ఆస్తులను ఆమేరకే స్వాధీనం చేసుకుంటారు. ఈ కేసులను విచారించేందుకు ప్రత్యేక న్యాయస్థానాలను సెషన్స్ జడ్జి అధ్యక్షతన ఏర్పాటు చేయనున్నారు. స్వాధీనం చేసుకున్నా ఆస్తులను రాష్ట్ర,ప్రజా సంక్షేమం కోసం వినియోగించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభకు తెలిపింది. అవినీతి మద గజాల్ని అదుపులో వుంచడానికి 2006 లో బీహార్, 2007 లో ఒడిశా ప్రభుత్వాలు తెచ్చాయి. అదే కోవలో ఏపీ ప్రభుత్వం అవినీతి కేసుల సత్వర విచారణకు, అక్రమార్కులకు జైలుశిక్షతో పాటు వారు సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విధంగా చట్టం తేవడం అభినందనీయం.



నీరుకొండ ప్రసాద్

అవినీతిపై యుద్ధంలో ఆదర్శ రాజ్యాలు

పాలనా సంస్కరణలబాటలో ప్రపంచంలోని వివిధ దేశాలు చెప్పుకోదగిన విధంగా ముందడుగు వేస్తున్నాయి. అక్రమార్కుల కట్టడిలో బంగ్లాదేశ్ నిర్మాణాత్మకంగా స్పందిస్తోంది. అవినీతి వ్యతిరేక మిషన్ ఏర్పాటు చెయ్యడంతో పాటు, క్షేత్రస్థాయిలో అవినీతిపరుల పని పట్టేందుకు క్రియాశీల కమిటీలను ఆ దేశం ఏర్పాటుచేసింది.. అవినీతి వ్యతిరేక సమాచారం అందించే వారిని కాపాడేందుకు ప్రజావేగుల రక్షణ చట్టం తీసుకు వచ్చారు.

అవినీతిని ఎలా నిరోధించాలో, నైతిక నిబద్ధతకు కట్టుబడి ఎలా మెలగాలో తెలియ చెబుతూ తమ దేశంలోని ప్రైవేటు ప్రభుత్వ ఉద్యోగులకు జపాన్ ప్రభుత్వం కొన్నేళ్ళుగా పెద్దఎత్తున శిక్షణ ఇస్తోంది. ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగుల నైతిక వర్తనను అంచనా వేసేందుకు దక్షిణ కొరియా కొత్త పద్ధతులు ముందుకు తీసుకువచ్చింది. అవినీతిని నిర్మూలించి సుపరిపాలనకు బాటలు పరిచే క్రమంలో చిన్న దేశం అయిన భూటాన్ సైతం రాజీలేని పోరాటం చేస్తోంది. ప్రభుత్వ కాంట్రాక్టులు చేపట్టదలచిన వారు తమ ఆస్తులను తప్పనిసరిగా వెల్లడించాల్సిందేనంటూ ఆ దేశ చట్టం తీసుకువచ్చింది. ఆర్థిక నేరాలకు పాల్పడినవారిని అత్యంత కఠినంగా శిక్షించడం ద్వారా హాంగ్‌కాంగ్ పరిశుద్ధ సమాజ స్థాపన దిశగా ముందుకు వెళుతోంది. అడుగడుగున అవినీతి పెరిగిపోయిన దేశాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. అజర్ బైజాన్, కాంబోడియా, ఇండోనేషియా వంటి దేశాల వైపు విదేశీ పెట్టుబడుదారులు కన్నెత్తి చూడకపోవడానికి అక్కడి అవినీతి పాలనే కారణం. న్యూజిల్యాండ్, డెన్మార్క్, ఫిన్లాండ్, స్వీడన్ వంటి దేశాలు కొన్నేళ్ళుగా అవినీతి రహిత దేశాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి. వ్యవస్థలను పునర్నిర్మించుకునే క్రమంలో ప్రజా పునాదిని విస్తరించుకుంటూ వెళ్ళడమే ఆ దేశాల విజయ రహస్యం.

❖

అసెంబ్లీ స్థానాలు పెంపు ప్రక్రియ ఎప్పుడు?



విభజన చట్టంలో పేర్కొన్న విధంగా శాసన సభలో ఎమ్మెల్యే స్థానాల పెంపు ప్రక్రియ త్వరలో మొదలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అసెంబ్లీ స్థానాలను ప్రస్తుతమున్న 175 నుంచి 225 కు పెంచే కసరత్తు 2018 నాటికి పూర్తయితేనే, 2019 ఎన్నికలకు ఈ నిర్ణయం అమలవుతుంది.

హడావుడిగా, అధ్యయనం లేకుండా జరిగిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన వల్ల కలిగిన అనేక ఇబ్బందుల్లో శాసన సభ, మండలి స్థానాల సంఖ్య పెంపుదల కూడా ఒకటి. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టంలో సెక్షన్ 26లో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్థానాల సంఖ్యను 175 నుండి 225కు, అలాగే తెలంగాణాలో 119 నుండి 153కు పెంచే విధంగా నిర్దేశించారు. అయితే, దీనికి సంబంధించిన కసరత్తు ఇంకా మందకొడిగానే ఉంది.

చట్టంలో పొందుపరిచిన అంశాలు, తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీల వైఖరిని బట్టి చూస్తే పెంపుదల అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. సీట్ల పెంపుతో పాటు నియోజకవర్గాల పునర్విభజనకు శ్రీకారం చుడుతూ భారత ఎన్నికల సంఘం 2014 జూన్‌లో కేంద్ర హోంశాఖకు లేఖ పంపింది. ఈ ప్రక్రియ అమలుకు ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని సెక్షన్ 26లో కొన్ని అడ్డంకులు ఉన్నందున వాటిని సవరించాలని ఎన్నికల సంఘం ఈ లేఖలో కోరింది.

తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర విభజన బిల్లులో ఇచ్చిన హామీల అమలుకు ప్రధానితో జరిగిన సమావేశంలో అసెంబ్లీ సీట్ల సంఖ్య గురించి

2011 జనాభా గణాంకాల ప్రకారం నియోజక వర్గాల పెంపు ప్రతిపాదనలు

జిల్లా	అర్హత ఉన్న స్థానాలు	ప్రస్తుత నియోజకవర్గాలు	పెరిగే స్థానాలు
శ్రీకాకుళం	13	10	3
విజయనగరం	11	9	2
విశాఖపట్నం	19	15	4
తూర్పుగోదావరి	24	19	5
పశ్చిమగోదావరి	19	15	4
కృష్ణా	21	16	5
గుంటూరు	22	17	5
ప్రకాశం	15	12	3
నెల్లూరు	13	10	3
కడప	13	10	3
కర్నూలు	18	14	4
అనంతపురం	18	14	4
చిత్తూరు	19	14	5
మొత్తం	**225**	**175**	**50**
తెలంగాణ			
అదిలాబాద్	12	10	2
నిజామబాద్	12	9	3
కరీంనగర్	17	13	4
మెదక్	13	10	3
రంగారెడ్డి	18	14	4
హైదరాబాద్	19	15	4
మహబూబ్‌నగర్	17	14	3
నల్గొండ	16	12	4
వరంగల్లు	16	12	4
ఖమ్మం	13	10	3
మొత్తం	**153**	**119**	**34**

కూడా లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శాసన సభలో చేసిన ప్రకటనలో కూడా పొందుపరిచారు. లోక్‌సభలో విభజన బిల్లు సవరణలపై చర్చ సందర్భంగా టిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత బి వినోద్‌కుమార్ కేంద్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ సీట్ల పెంపు ప్రక్రియను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కేంద్ర హోంశాఖ వినోద్‌కుమార్‌కు రాసిన లేఖలో 2026 సంవత్సరం వరకు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాల సంఖ్యలో మార్పులకు వీలు కాదని తెలిపారు.

న్యాయ నిపుణులు మాత్రం అత్యంత శక్తివంతమైన ఆర్టికల్ 3 క్రింద రూపొందించిన రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 26 (1)లో Subject to the Provisions of Article 170అనే పదబంధాన్ని not withstanding the provisions of Article 170 గా విభజన చట్టాన్ని సవరణ చేస్తే సరిపోతుందని, అప్పుడు ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేదని తెలియజేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో 50 స్థానాలే ఉండగా, విభజన బిల్లులో వాటిని 58గా పెంచారు. వాటి కోసం కేంద్రం చట్ట సవరణ తెచ్చి, ఈ పెంపును అమలు చేసింది. కేవలం 8 మంది ఎమ్మెల్సీల కోసం చట్ట సవరణ చేసిన నేపథ్యంలో, 50 అసెంబ్లీ స్థానాలు పెంపు, ఎస్సీ ఎస్టీల సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఇమిడి ఉన్న ఈ ప్రక్రియను తక్షణమే అమలు చేయాలనే డిమాండ్ రాజకీయ పార్టీల నుండి వస్తోంది. ఇందుకు కేంద్రం కూడా సూత్రప్రాయంగా అంగీకరించినట్లు సమాచారం.

రానున్న పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో అవసరమైన చట్ట సవరణలు చేసి, సీట్ల పెంపు ప్రక్రియ ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకసారి సవరణ పూర్తి అయిన తరువాత ప్రక్రియ మొత్తం ఎన్నికల సంఘం చేతిలో ఉంటుంది. వారు దానిని 9 నుండి 12 నెలల్లో పూర్తి చేస్తారు. ఏదేమైనా పునర్విభజన 2018 మార్చి నాటికి పూర్తయితేనే, 2019 ఎన్నికల్లో స్థానాల పెంపు నిర్ణయం అమలవుతుంది.

పెరగనున్న అసెంబ్లీ స్థానాల సంఖ్యను ఈ విధంగా చేస్తారు:

ఆంధ్రప్రదేశ్ జనాభా మొత్తం 49386799 (నాలుగు కోట్ల తొంభై మూడు లక్షల ఎనభై ఆరు వేల ఏడువందల తొంభై తొమ్మిది) ని అసెంబ్లీ సంఖ్య 225తో భాగిస్తే వచ్చే 2,19,496 (రెండు లక్షల పంధొమ్మిది వేల నాలుగవందల తొంభై ఆరు) రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గ సగటు జనాభాగా ఉంటుంది.

జిల్లాల్లో స్థానాల సంఖ్య ఎలా వస్తుందంటే ఉదా:- గుంటూరు జిల్లా మొత్తం జనాభా 48,87,813ని నియోజకవర్గ సగటు జనాభా 2,19,496తో భాగిస్తే 22.26గా వస్తుంది. అంటే గుంటూరు జిల్లాలో మొత్తం సీట్ల సంఖ్య 22 అవుతుంది. ఇప్పుడున్న 17 స్థానాలకు 5 సీట్లు అదనంగా రానున్నాయి. ఆయా రాష్ట్రాల్లో ఎస్సీ, ఎస్టీ లోక్‌సభ స్థానాల సంఖ్యలో మార్పు ఉండదు. కాని మొత్తం లోకసభ స్థానాల సరిహద్దులు ఎంతోకొంత మారే అవకాశం ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ స్థానాల సంఖ్య ఆయా రాష్ట్రం, జిల్లాలలో వారి జనాభా దామాషా ప్రకారం నిర్ణయిస్తారు.



ఇనగంటి రవికుమార్

అవార్డులు - రివార్డులు

- ఎన్.జి.రంగా స్మారక పురస్కారాన్ని తమిళనాడు గవర్నర్ రోశయ్యకు ప్రకటించారు.
- ప్రముఖ పాత్రికేయుడు మార్క్ టులీకి త్రిపురనేని గోపీచంద్ జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేశారు.
- రక్షణశాఖ మంత్రి శాస్త్రీయ సలహాదారు, డీఆర్‌డీవోకు చెందిన రీసెర్చ్ సెంటర్ ఇమారత్ డైరెక్టర్ డాక్టర్ జి.సతీష్ రెడ్డికి లండన్ కు చెందిన ప్రతిష్టాత్మక ఏరోనాటికల్ సొసైటీ సిల్వర్ మెడల్ లభించింది. భారత్ నుంచి పని చేస్తున్న శాస్త్రవేత్తలకు ఈ పురస్కారం దక్కడం ఇదే మొదటి సారి.
- ప్రతిష్టాత్మక బెజవాడ గోపాలరెడ్డి స్మారక పురస్కారాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త జేఎస్‌రెడ్డికి ప్రదానం చేశారు.
- పులిట్జర్ పురస్కార గ్రహీత ఝుంపాలాహిరికి అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రతిష్టాత్మక నేషనల్ హ్యూమానిటీస్ పురస్కారాన్ని ప్రదానం చేశారు.
- సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజను మహాకవి కాళోజీ స్మారక పురస్కారానికి ఎంపిక చేశారు.
- పండిట్ హరిప్రసాద్ చౌరాసియాకు 2015 సంవత్సరానికి గాను కొప్పరపు పురస్కారాన్ని ప్రకటించారు.
- ప్రముఖ సాహితీవేత్త డా.వేదగిరి రాంబాబుకు గురజాడ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

అంతర్జాతీయం

- ఆసియా పసిఫిక్ ప్రాంతంలో విపత్తు ముప్పు నిర్వహణకు సంబంధించి ఐరాస ఆర్థిక, సామాజిక కమిషన్‌తో భారత్ భాగస్వామ్య ఒప్పందాన్ని కుదు-ర్చుకుంది. హిందూ మహాసముద్రం, ఆగ్నేయాసియా దేశాల్లోని తీర ప్రాంతంలో తలెత్తే సునామీ, వరదలు, తుఫాన్లు వంటి విపత్తులపై హెచ్చరిక వ్యవస్థలను బలోపేతం చేయడం దీని ఉద్దేశం.
- శిక్షణ, సామర్థ్యాల పెంపు, సరళీకృత వ్యాపార విధానాలు, ఆకర్షణీయ నగరాల అభివృద్ధి తదితర అంశాలలో కలిసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్, సింగపూర్ ప్రభుత్వాలు నిర్ణయించాయి.
- సిరియా తదితర దేశాల నుంచి వెల్లువలా వస్తున్న శరణార్థులకు తమ దేశంలో ఆశ్రయం, వసతులు కల్పించడం కోసం వచ్చే ఏడాది అదనంగా మరో 600 కోట్ల యూరోలు (రూ. 7500 కోట్లు) కేటాయిస్తున్నట్టు జర్మనీ ప్రకటించింది.
- నేపాల్ పూర్తిస్థాయి లౌకిక రాజ్యాంగంగా ఏర్పడింది.
- కనీసం పది వేల మంది సిరియా శరణార్థులకు వచ్చే ఏడాదిలో అమెరికా ఆశ్రయమివ్వనుంది. ఈ దిశగా అమెరికా సన్నాహాలు ప్రారంభించింది.
- సెంట్రల్ చైనాలోని రహదారిపై ఆ దేశం డ్రైవరు రహిత బస్సును విజయవంతంగా పరీక్షించింది. కెమెరాలు, రాడార్, చోదన వ్యవస్థల ఆధారంగా ఈ బస్సు నడుస్తుంది.
- సింగపూర్ సాధారణ ఎన్నికల్లో అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ ఘన విజయం సాధించింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ పార్టీ విజయం సాధించడం ఇది పన్నెండవ సారి.

జాతీయం

- భారత సైన్యం అమ్ముల పొదిలో 'ధనుష్' చేరనుంది. కోల్‌కతాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డులో రూపుదిద్దుకున్న ఈ స్వదేశీ శతఘ్ని 155 మిల్లీమీటర్ల, 45 క్యాలిబర్ లతో 38 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. ఎలక్ట్రానిక్ గన్‌లేయింగ్, సైటింగ్ వంటి అత్యాధునిక వ్యవస్థలు దీనిలో ఉన్నాయి.
- సచిన్ టెండూల్కర్ దత్తత తీసుకున్న శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని పుట్టంరాజుకండ్రిగ గ్రామానికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.
- రైల్వే ప్లాట్‌ఫాం, నెలవారీ ప్రయాణ టిక్కెట్ల జారీలో కాగితాన్ని ఉపయోగించకుండా ఉండేందుకు మొబైల్ ఆధారిత అప్లికేషన్ ను త్వరలో విడుదల చేయనున్నారు.
- అందరికీ ఇళ్ళు పథకంలో భాగంగా పట్టణ పేదలకు ఇళ్ళు నిర్మించి ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్‌లో 40 నగరాలు, పట్టణాలతో కూడిన జాబితాకు కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ పేదరిక నిర్మూలన శాఖ ఆమోదం తెలిపింది.
- సొంత ఆస్పత్రి లేకుండానే వైద్య కళాశాలల స్థాపనకు వీలు కల్పిస్తూ కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. అయితే అలా ఏర్పాటయ్యే కళాశాలలు, ఆస్పత్రులలో ఒప్పందం చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వ ఆస్పత్రులతోనూ, ప్రయివేటు కళాశాలలు ప్రయివేటు ఆస్పత్రులతోనూ అవగాహన ఒప్పందం కుదుర్చుకోవాల్సి ఉంటుంది.
- రాయితీ లేని వంట గ్యాస్ ధరను (14.2 కిలోల సిలిండర్) 25.50 రూపాయలు తగ్గించారు. ఈ మేరకు చమురు కంపెనీలు ప్రకటించాయి.
- స్వాతంత్ర్య సమరయోధులతో పాటు రామాయణం, మహాభారతంపై తపాలా బిళ్ళలను విడుదల చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.
- మంజూరైన సెలవు కాలానికి మించి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌వోఎస్ అధికారులు తమకు అప్పగించిన పనులు, విద్యా సెలవుపై అనధికారికంగా విదేశాల్లో ఉంటే అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కేంద్రం నిర్ణయించింది.
- ఇంధన సంరక్షణ చర్యల్లో భాగంగా వచ్చే ఒకటి, రెండేళ్ళలో దేశ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది.
- జీశాట్6 ఉపగ్రహం విజయవంతంగా తన కక్ష్యలోకి ప్రవేశించిందని ఇస్రో ప్రకటించింది.
- విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకొచ్చిన తర్వాత మన దేశంలో నిర్వహించే అర్హత పరీక్షలో తప్పనిసరిగా ఉత్తీర్ణులవ్వాల్సి ఉంటుందని భారత వైద్య మండలి మార్గదర్శకాలు జారీ చేసింది. విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసిన విద్యార్థులు మండలి నిర్వహించే విదేశీ వైద్య విద్య పరీక్ష ఎఫ్ఎంజీఈలో తప్పనిసరిగా ఉత్తీర్ణులవ్వాల్సి ఉంటుంది.

రాష్ట్రీయం

- ఆంధ్రప్రదేశ్‌లో రూ.10 కోట్లతో రహదారి భద్రత నిధిని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.
- పాఠశాల విద్యలో కొత్త విధానం అమలుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులకు 80 శాతం మార్కులను థియరీ పరీక్షలు, 20 శాతల మార్కులను నిర్మాణాత్మక మూల్యాంకనం ద్వారా కేటాయించనున్నారు. వార్షిక పరీక్షలో 27 మార్కులు పొందితే ఉత్తీర్ణత సాధించినట్లు గుర్తిస్తారు. హిందీకి మినహా ప్రతి సబ్జెక్టుకు రెండు పరీక్షలను 40 మార్కుల చొప్పున నిర్వహిస్తారు. ప్రశ్న పత్రాలను రాష్ట్ర స్థాయిలో రూపొందిస్తారు. సమాధాన పత్రాలను పొరుగు పాఠశాలలకు పంపి మూల్యాంకనం చేయిస్తారు.
- ఆంధ్ర ప్రదేశ్‌లో శిరస్త్రాణం (హెల్మెట్) కొంటేనే ద్విచక్ర వాహనాలకు రిజిస్ట్రేషన్ చేయాలని రవాణా శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు డీలర్లు వాహనంతో పాటు విధిగా హెల్మెట్లు విక్రయించాల్సిందేనని స్పష్టం చేసింది.
- ఏపీలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థ పటిష్టతకు కేంద్ర ప్రభుత్వం సమీకృత విద్యుత్ అభివృద్ధి పథకం, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన కింద మొత్తం రూ. 814.77 కోట్లను మంజూరు చేసింది.
- సుబాబుల్‌పై పన్నును తగ్గిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకూ ఉన్న వ్యాట్ ను 14.5 శాతం నుంచి 5శాతానికి తగ్గించింది.
- విద్యార్థినులను వేధింపుల నుంచి రక్షించడానికి అభయం యాప్, 'ఐక్లిక్' యంత్రాలను విశ్వవిద్యాలయాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.
- విజయవాడ, విశాఖ నగరాల్లో మెట్రోరైలు వ్యవస్థల నిర్మాణ బాధ్యతలను ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

ప్రకటించింది.

- రాజధాని అమరావతి పరిధిలోని రోడ్లపై కొత్త వంతెనలు రూపుదిద్దుకోనున్నాయి. పలు వాగులపై ప్రమాదకరంగా మారిన లోలెవెల్ చప్టాలు, శిథిల వంతెనల స్థానంలో హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది.
- మార్కెట్ కమిటీల నుంచి ఏటా చెల్లించే మొత్తాన్ని పది శాతం నుంచి 25 శాతానికి పెంచుతూ మార్కెట్ చట్టం సవరణ బిల్లును శాసన సభ ఆమోదించింది.
- ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రత్యేక గీతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేయిస్తోంది. చారిత్రక ప్రాధాన్యం ఉన్న అమరావతి పేరు, అక్కడి సాంస్కృతిక వైభవాన్ని గుర్తు చేస్తూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషిని తెలియ చేసేలా గీతం ఉండబోతోంది.
- ఏపీలో శ్రీరాముని కల్యాణోత్సవం నిర్వహించే కడప జిల్లాలోని ఒంటిమిట్ట కోదండ రామాలయం తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలోకి మార్చారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.
- ఆంధ్రప్రదేశ్‌లో వివిధ శాఖల్లో అమలవుతున్న ఈ–కార్యాలయం విధానం పోలీసు శాఖలో కూడా రానుంది. ప్రయోగాత్మకంగా అమలవుతున్న పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ విధానం సత్ఫలితాలు ఇస్తుండడంతో త్వరలో రాష్ట్రంలోని మిగతా పోలీసు యూనిట్లలోనూ దీనిని ప్రవేశ పెట్టాలని నిర్ణయించారు.
- విజయనగరం జిల్లాలోని తోటపల్లి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుకు స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న పేరు నిర్ణయించారు.
- ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్యమైన ఆలయాల్లో భక్తులకు ఉచితంగా అన్నదానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటి వరకూ దీనిని ఏడు దేవాలయాల్లో నిర్వహిస్తుండగా, ప్రస్తుతం దీని పరిధిని 150 దేవాలయాలకు పెంచుతూ నిర్ణయించారు.
- విజయవాడ నుంచి ఆర్టీసి పాలనాపరమైన సేవలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు విజయవాడకు తరలిన తొలి కార్పొరేషన్‌గా పేరు నమోదు చేసుకుంది.
- రాష్ట్రంలో అన్న సంజీవని ఫుడ్ క్యాంటీన్లు త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
- స్థానిక ప్రజా ప్రతినిధుల గౌరవ వేతనాలు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసి సభ్యులతో సహా మండల పరిషత్ చైర్మన్, జిల్లా పరిషత్ చైర్మన్లకు అక్టోబరు నుంచి పెంచిన జీతాలు అందజేస్తారు.
- సోమశిల స్వర్ణముఖి లింక్ కాల్వకు మంగళం పాడాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగు వేల హెక్టార్లలో ఆక్వా సాగు విస్తరణ చేపట్టనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

వార్తలు.. విశేషాలు;

- భారత క్రికెట్‌కు దశ, దిశ చూపించిన దార్శనికుడు, బీసీసిఐతో పాటు అంతర్జాతీయ క్రికెట్ మండలిని కూడా ఆర్థికంగా పరిపుష్టి చేసిన పాలకుడు జగ్మోహన్ దాల్మియా గుండెపోటుతో కన్నుమూశారు.
- విరసం సభ్యుడు, పౌరహక్కుల సంఘం ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షుడు కృష్ణంశెట్టి కనకయ్య (79) గుండెపోటుతో మరణించారు.
- 'విక్రమార్కుడి లవ్‌స్టోరీ' చిత్ర దర్శకుడు ఎంజీవీ ప్రసాద్ విశాఖ పట్నంలో గుండెపోటుతో కన్నుమూశారు.

అక్టోబరు నెలలో ముఖ్యమైన రోజులు;

రఘుపతి వెంకట రత్నం జయంతి	1
మహాత్మా గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి	2
వరల్డ్ హేబిటేషన్ డే	3
ప్రపంచ జంతు సంరక్షణా దినం	4
ప్రపంచ పోస్టాఫీసు దినోత్సవం	8
జాతీయ తపాలా దినోత్సవం	10
వరల్డ్ స్టాండర్డ్స్ డే	14
ప్రపంచ అంధుల సహకార దినోత్సవం, అబ్దుల్ కలామ్ జయంతి	15
ప్రపంచ ఆహార దినోత్సవం	16
అంతర్జాతీయ పొదుపు దినోత్సవం	30

- మతిమరుపు, మాటలు అర్థం కాకపోవడం, ఆహారం తీసుకోకపోవడం వంటి లక్షణాలతో బాధపడేవారికి ద్రాక్ష, చాక్లెట్లు తగు మోతాదులో రెడ్ వైన్ ఉపశమనం కలిగిస్తాయని లండన్‌కు చెందిన పరిశోధన బృందం కనుగొంది.
- మారిషస్‌లో 108 అడుగుల శ్రీవేంకటేశ్వర స్వామివారి విగ్రహ ఏర్పాటుకు అక్కడి హరిహర దేవస్థానం నడుం బిగించింది.
- చెన్నై కి సమీపంలో తిరుమల తిరుపతి దేవస్థానం తరపున శ్రీవారి దివ్య క్షేత్రం నిర్మాణానికి రంగం సిద్ధమవుతోంది. మహాబలిపురానికి 10 కిలోమీటర్ల దూరంలో ఈసీఆర్ రోడ్డులో సముద్రానికి అభిముఖంగా 33 ఎకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మించనున్నారు.
- గోవా మాజీ ముఖ్యమంత్రి విల్‌ఫ్రెడ్ డిసౌజా(88) గుండెపోటుతో మరణించారు. వైద్య వృత్తి నుంచి రాజకీయాల్లోకి వచ్చిన డిసౌజా మూడు సార్లు గోవా ముఖ్యమంత్రి పదవిని నిర్వహించారు.
- భారతీయ సంతతికి చెందిన 12 ఏళ్ళ బాలిక మెన్సా ఐక్యూ పరీక్షలో 162 స్కోరు సాధించింది. ఈ క్రమంలో ఆమె ఆల్బర్ట్ ఐన్ స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లను అధిగమించింది.
- స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్సీ త్రిపురాన రాఘవదాసు (95) హైదరాబాద్‌లో కన్నుమూశారు.

క్రీడలు

- సుశాంత్ చిపలకట్టి స్మారక అంతర్జాతీయ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్‌లో గద్దె రుత్విక శివాని విజేతగా నిలిచింది.
- ఆస్ట్రేలియా సీనియర్ ఆల్ రౌండర్ షేన్ వాట్సన్ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించాడు.
- భారత స్క్వాష్ మేటి క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఎన్ఎస్పీ ఓపెన్ టోర్నమెంట్ టైటిల్‌ను చేజిక్కించుకుంది.
- భారత యువ షూటర్ అపూర్వి ప్రపంచ కప్ షూటింగ్‌లో రజత పతకం సాధించింది.
- ఆసియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత బాక్సర్ వికాస్ క్రిషన్ రజత పతకం సాధించాడు.
- ఏకంగా 22 ఏళ్ళ సుదీర్ఘ విరామం తర్వాత శ్రీలంకలో భారత్ జట్టు సిరీస్‌ను సాధించింది. విదేశాల్లో నాలుగేళ్ళ తర్వాత గెలిచిన సిరీస్ ఇది. కోహ్లికి కెప్టెన్‌గా ఇదే తొలి సిరీస్ విజయం కావడం మరో విశేషం.
- లియాండర్ పేస్, మార్టినా హింగిస్ జంట యుఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ ను సాధించింది. ఈ విజయంతో ఓపెన్ శకంలో అత్యధిక మిక్స్‌డ్ డబుల్స్ గ్రాండ్‌స్లామ్‌లు గెలిచిన ఆటగాడిగా పేస్ చరిత్ర సృష్టించాడు.
- యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిల్‌ను సానియా మీర్జా, మార్టినా హింగిస్ జోడి గెలుచుకుంది.
- టాప్ సీడింగ్ హోదాకు తగ్గట్టు రాణించిన సుమీత్ రెడ్డి , మనూ అత్రి (భారత్) ద్వయం బెల్జియం ఓపెన్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంటులో విజేతగా నిలిచింది.
- యుఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ ను ఫ్లావిటా పెనెట్టా (ఇటలీ) సాధించింది. ఈ క్రమంలో రూ.21కోట్ల 86 లక్షల ప్రైజ్ మనీ సాధించింది. అలాగే మెన్స్ సింగిల్స్ టైటిల్‌ను నొవాక్ జకోవిక్ చేజిక్కించుకున్నారు.



దాసరి దుర్గాప్రసాద్

రేపటి ప్రపంచ పర్యాటక విడిది

నవ్యాంధ్ర



విజయవాడలో టూరిజం మిషన్‌ను ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి. పక్కన, శాసనమండలి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ప్రణాళిక మండలి ఉపాధ్యక్షుడు చెరుకూరి కుటుంబరావు, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్.

శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు జిల్లా తడ వరకు 974 కిలోమీటర్ల పొడవునా నవ్యాంధ్ర వెండి పరికిణీ అంచులా మెరిసే ఆంధ్రా సముద్ర తీరం– దేశంలో గుజరాత్ తర్వాత అతి పెద్దది. ఆ సుందర సముద్ర తీరమే పర్యాటక రంగంలో ఆంధ్రప్రదేశ్ సుస్థిర ప్రగతికి రేపటి విడిది కానుంది. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జిఎస్‌డిపి)కి 7 శాతం మాత్రమే పర్యాటకరంగం సమకూరుస్తోంది. దీన్ని 18 శాతానికి పెంచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకుంది. దానితో పాటు, తిరుపతి, విశాఖ, విజయవాడ లాంటి నగరాలను వివిధ థీమ్స్ తో కూడిన పర్యాటక నగరాలుగా అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం ఇటీవల ఇన్వెస్టిమెంట్ ఫ్రెండ్లీ పాలసీ– 'టూరిజం మిషన్ – టూరిజం పాలసీ'ని రూపొందించి, సెప్టెంబర్ 14న విజయవాడలో ఆవిష్కరించింది.

టూరిజం హబ్‌గా నవ్యాంధ్ర

ఇన్వెస్టర్ల సహకారంతో మౌలిక సదుపాయాలను కల్పించి టూరిజం హబ్‌గా రాష్ట్రాన్ని నిలుపనుంది. ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీల మినహాయింపు, సర్వీస్ టాక్స్ మినహాయింపు వంటి ఆకర్షణలెన్నో టూరిజం కొత్త పాలసీలో వున్నాయి. పర్యాటక, ఆతిథ్యరంగంలో రానున్న ఐదేళ్లలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని టూరిజంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ అంచనా వేస్తున్నారు. రూ. 10 వేల కోట్ల విలువైన పెట్టుబడి అంచనాల్లో ఇప్పటికే రూ.5748 కోట్ల విలువైన ప్రాజెక్టులు గుర్తించారు. ప్రభుత్వం ఫెసిలిటేటర్ పాత్ర వహిస్తుంది. అవసరమైన వనరులు, ప్రోత్సాహకాలు అన్నీ అందిస్తుంది. ఈ రంగంలో రూ.855 కోట్లు పీపీపీ ప్రాజెక్టులు రానున్నాయి. రానున్న 3 నెలల్లో పూర్తియ్యే రూ.830 కోట్ల విలువైన ప్రొవిజనల్ రిజిస్ట్రేషన్స్ ఇవాళ జరిగాయి. 680 ప్రాజెక్టులు, 9 థీమ్స్ మీద ఎంఓయూలు (ఒప్పందాలు) జరిగాయి. పర్యాటకరంగంలో దిగ్గజాలుగా వున్న ప్రముఖ సంస్థలు ఎన్నో ఎంవోయూలు చేసుకుంటున్నాయి. ఆతిథ్య రంగంలో పెద్ద సంస్థలైన తాజ్, ఒబెరాయ్, గేట్ వే, లీలా, ఐటీసీ ఒప్పందాలతో సిద్ధమయ్యాయి. ఐటీసీ కంపెనీ గుంటూరు జిల్లాలో రూ.150 కోట్లతో హోటల్ నిర్మించడానికి, విశాఖలో మరో రూ. 140 కోట్లతో ఇంకో ఐదు నక్షత్రాల హోటల్ కట్టడానికీ నిర్ణయించింది.

పర్యాటకం పేరెత్తితే మలబారు తీరాల కేరళ అనో, పడమటి కనుమల స్వర్గధామం గోవా అనో అనేస్తారు. కానీ, మన ఆంధ్రప్రదేశ్ ఆ రెండిటి మేలు కలయిక. కేరళలో వున్న బ్యాక్ వాటర్, గ్రీనరీ మనకీ వున్నాయి. గోవాలో వున్న బీచ్ అందాలు మనకు లేవా? అయినా గత పదేళ్లలో ఈ రంగం తీవ్రంగా నిర్లక్ష్యానికి గురయ్యింది. గోదావరిలో ఎక్కువ

2050 నాటికి ప్రపంచ పర్యాటక విడిదిగా ఏపీ

ఇవాళ రూ. 830 కోట్ల విలువైన రిజిస్ట్రేషన్స్, రూ.3845 కోట్ల విలువైన ఎంవోయూలు చేసుకోవడం చారిత్రాత్మకం. ఇది టూరిస్టు ప్రమోషనో, ఇండస్ట్రీస్ ప్రమోషనో అర్థం కానంత అద్భుతంగా ఇవాళ ఎంవోయూలు జరిగాయి. టూరిజం ప్రమోట్ చేయాలన్నది ఇప్పటి సంకల్పం కాదు, గతంలో నేను సీయంగా వున్నప్పుడే ఐటీ తర్వాత దీన్ని ప్రాధాన్యరంగంగా తీసుకున్నాను. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్‌తో అభివృద్ధి చేయాలి. అన్నీ ప్రభుత్వమే చేయలేదు. ప్రభుత్వం ఫెసిలిటేటర్‌గా వుంటుంది. పెట్టుబడిదారులకు ఇది అడ్వాంటేజ్. సర్వీస్ సెక్టారులో స్కిల్ డెవలప్‌మెంటు అవసరం వుంది. ఇక్కడ దొరికే వెరైటీ ఫుడ్ మరెక్కడా దొరకదు. ఇవాళ జరిగిన ఎంవోయూలు, ప్రొవిజనల్ సర్టిఫికేట్లతోనే వదిలిపెట్టను. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యే వరకు వెంటపడతాను. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పెట్టుబడిదారులకు వున్న మరో ముఖ్యమైన అడ్వాంటేజి. 2050 నాటికి బెస్ట్ డెస్టినేషన్ స్టేట్‌గా తయారు కావాలన్నదే విజన్ డాక్యుమెంట్. సర్వీస్ సెక్టారులోనే మ్యాగ్జిమమ్ ఎకానమీ, మ్యాగ్జిమమ్ ఎంప్లాయిమెంటు, మ్యాగిమమ్ వెల్త్ వస్తాయి. కృష్ణానదీ అందాల్ని ఉదయం 6, 7 గంటల సమయంలో వెళ్లి చూడండి. రండి, మాతో భాగస్వాములవ్వండి. మేము ఫెసిలిటేట్ చేస్తాం. అంతర్జాతీయ ప్రమాణాలతో టూరిజంలో ఏపీని అగ్రగామిగా మార్చుదాం. గ్రీన్ అండ్ ల్యాండ్ స్కేపింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నాం. బెస్టు ఆర్కిటెక్ట్స్ ఎక్కడున్నా తీసుకొచ్చి మన నగరాల్ని, ఊళ్లని స్మార్ట్ ఊళ్లుగా మార్చుకుందాం.

– ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

విస్తీర్ణంలో సుందరమైన లంకభూములు వున్నాయి. కృష్ణానది తీరం లాంటి సుందరమైన ప్రదేశం ఎక్కడా కనిపించదు. సుదీర్ఘమైన కోస్తాతీరం మనకే సొంతం. మన ప్రజలు ప్రశాంతమైన జీవనాన్ని ఇష్టపడతారు. సౌత్ ఈస్ట్ ఆసియాకు ఇది ముఖద్వారం. డీప్ వాటర్ పోర్టులు మనకు అదనపు ఆకర్షణ. ఏపీలో నీటికి కొరత లేదు. లండన్, ప్యారిస్, గౌహతి మాత్రమే నదీనగరాలుగా వున్నాయి.

పర్యాటకరంగమే ఆర్థికాభివృద్ధికి ఇరుసు

పర్యాటకరంగం ఒక విభాగం కాదు. ఆర్థికాభివృద్ధికి ఇరుసువంటిది. పర్యాటక రంగం రాష్ట్రానికి ఒక గ్రోత్‌ఇంజన్‌గా మారుతుంది. పర్యాటకరంగం అభివృద్ధికి ఎన్నో సానుకూల అంశాలున్నాయి. ఇందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు కల్పించింది. అన్నింటికీ మించి నవ్యతతో ముందడుగు వేసే నారా చంద్రబాబు నాయుడి నేతృత్వం రాష్ట్రానికి వుంది సందర్భంగా మాట్లాడిన రాష్ట్రప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ అన్నారు.

ప్రొవిజనల్ సర్టిఫికెట్లు తీసుకున్న సంస్థలివి

- బుద్ధ బీచ్ రిసార్టు చీరాలలో రూ. 40 కోట్ల పెట్టుబడితో బీచ్ రిసార్టు ప్రాజెక్టు
- గోల్డెన్ శాండ్ – బీచ్ రిసార్ట్– బాపట్లలో రూ. 40 కోట్లు
- సీ వ్యాలీ – రూ. 15 కోట్లతో విజయవాడలో ఫైవ్ స్టార్ హోటల్
- పీస్ హోటల్స్ – రాజమండ్రిలో రూ. 150 కోట్లు
- సాయి విఘ్నేష్ హోటల్– విజయవాడలో రూ. 100 కోట్లు
- కేఈఐ రాజమహేంద్రిలో రూ. 20 కోట్లతో 3స్టార్ హోటల్
- మినీ హోటల్స్ రూ. 17.5 కోట్లతో ఏపీలో 3 స్టార్ హోటల్
- ఎంఎస్ ఆర్ కే రిక్రియేషన్ రూ.13 కోట్లు– తూర్పుగోదావరి జిల్లా
- త్రివిక్ హోటల్ రూ. 40 కోట్లు– రాజమండ్రి రీజియన్
- సాయి హాస్పిటాలిటీ రూ. 1.85 కోట్లు–నెల్లూరు
- యూనియన్ ఈస్ట్– సామర్లకోటలో వే సైడ్ ఎమినిటీస్
- ఛాంపియన్ యాట్ క్లబ్ – అమరావతి, భవాని ఐలాండ్‌లో రూ.113 కోట్లు
- స్కై చాపర్స్– సీ ప్లేన్ సర్వీసెస్–రూ.300 కోట్లు
- చంద్ర మెరైన్ – రివర్ క్రూయిజ్ – పట్టిసీమలో.రూ.0.85 కోట్లు
- పున్నమి – పట్టిసీమ, భీమునిపట్నంలలో..
- అరకులో క్రీసెంట్ అడ్వెంచర్స్ రూ.1.2 కోట్లు
- లివిన్ అడ్వెంచర్స్ రూ.10 కోట్లు అరకు, ఇతర ప్రాంతాల్లో..
- శ్రీసిటీ సందీప్ – పులికాట్ లేక్
- క్రాఫ్ట్ మెన్ రియాలిటీ– యాంఫీబియస్ బోట్ సర్వీసెస్ రూ.8 కోట్లు
- ఫ్రీకౌట్స్ అడ్వంచర్ సొల్యూషన్స్ – అరకు, భవానీద్వీపం, కర్నూలులో 13 వెరైటీల అడ్వెంచర్ ప్రాజెక్టులు
- ఇక్వాస్ ప్రాజెక్ట్

ఎంవోయూలు చేసుకున్న వారి వివరాలు

- సీఐఐ సురేశ్ చిట్టూరితో ఎంవోయూ
- ఏపీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ భాస్కరరావు
- ఒబెరాయ్ గ్రూపుతో 5 స్టార్ హోటల్స్ ఏపీలో..
- ఎకార్ హెటల్స్ అండ్ సీ వ్యాలీ రిసార్ట్స్ రూ.385 కోట్లు హోటళ్లు కన్వెన్షన్ సెంటర్లు విశాఖ, తిరుపతి, విజయవాడ
- ఐటీసీ లిమిటెడ్ 2 ఫైవ్ స్టార్ హోటళ్లు రూ. 290 కోట్లు – విశాఖ, గుంటూరులో
- తాజ్ గేట్ వే హోటల్ రూ. 200 కోట్లు – అమరావతిలో..
- హోటల్ లీలా వెంచర్ లిమిటెడ్ 5 స్టార్ హోటల్
- కార్ల్‌సన్ రిజెడార్ గ్రూపు 5 స్టార్ ఏపీలో
- ఎస్ ఎల్ గ్రూపు ఇంటిగ్రేటెడ్ రిసార్ట్స్ రూ.1000 కోట్లు
- మహేంద్ర హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఏపీలో రిసార్ట్స్
- స్టెర్లింగ్ హాలిడే రిసార్ట్స్ అరకు, మైపాడు, భవానీ ఐలాండ్ సూర్యలంక రూ.120 కోట్లు
- జీఆర్ టీ గ్రాండ్ హోటల్ కాకినాడలో రూ. 45 కోట్లు
- విజయవాడ, శ్రీసిటీలో ఎం అండ్ ఎం
- ప్రగతి గ్రీన్ మెడోస్ రూ. 300 కోట్లు– విశాఖలో బయో డైవర్సిటీ థీమ్ పార్క్
- కావేరీ రిట్రీట్స్ అండ్ రిసార్ట్ రూ.150 కోట్లు
- థామస్ రిసార్ట్స్ బ్యాక్ వాటర్ రిసార్ట్స్ ఈస్ట్ గోదావరి, విశాఖల్లో రూ.85 కోట్లు
- వండర్లా హాలీడే అమ్యూజ్ మెంటు పార్కు ఏపీలో
- రూ.150 కోట్లతో నార్త్ ఈస్ట్ ఇన్ ఫ్రా జల విహార్
- స్విస్ సోలార్ టెక్నాలజీ కన్సోర్టియం ఆక్వా పార్క్ రిషికొండ
- ఎస్ పీ ఐ సినిమాస్ రూ. 510 కోట్లతో 14 చోట్ల కన్వెన్షన్ సెంటర్లు
- ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్ యాక్టివిటీస్ రూ. 50 కోట్లతో విశాఖలో అడ్వెంచర్ స్పోర్ట్స్
- ట్రూజెట్ మేఘా ఎయిర్ వేస్ – ఎయిర్ లైన్స్ సర్వీసెస్, డెస్టినేషన్ అండ్ ప్యాకేజెస్‌లో జాయింట్ వెంచర్
- స్పైస్ జెట్ – ఎయిర్ లైన్స్ సర్వీసెస్, డెస్టినేషన్ అండ్ ప్యాకేజెస్‌లో జాయింట్ వెంచర్
- పవన్ హన్స్ హెలీ టూర్స్ సర్వీసెస్
- మేరు క్యాబ్స్ –రేడియో క్యాబ్ సర్వీసెస్, డెస్టినేషన్ అండ్ ప్యాకేజెస్‌లో జాయింట్ వెంచర్
- ఓలా క్యాబ్స్
- అని టెక్నాలజీస్
- ఇబిబో ఆన్ లైన్ బుకింగ్ సర్వీసెస్
- మేక్ మై ట్రిప్ ఆన్‌లైన్ బుకింగ్ సర్వీసెస్
- థామస్ కుక్ ఇండియా ఆన్ లైన్ బుకింగ్ సర్వీసెస్
- సీఐఐ
- జెట్ ఎయిర్ వేస్

❖

సింగపూర్ ఐఎస్ఏఎస్ సదస్సులో

చంద్రబాబు ప్రసంగానికి అపూర్వ స్పందన



సింగపూర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏసియన్ స్టడీస్ (ఐఎస్ఏఎస్) సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు

మాది కొత్త రాష్ట్రం. ఏడాది 3 నెలల శిశువు. ఎంతో జాగ్రత్తగా సంరక్షించాల్సి వుంది. అన్ని విధాలుగా అభివృద్ధి చేయాల్సి వుంది. ఈ కృషిలో పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, మీ అందరి సహకారం కావాలి. సింగపూర్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సౌత్ ఏసియన్ స్టడీస్ (ఐఎస్ఏఎస్) సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞాపన ఇది.

అంబాసిడర్ గోపీనాథ్ పిళ్లై స్వాగతం పలుకుతూ.. కేవలం 4 రోజుల ముందు ఈ సమావేశం ఖరారైందని, అయినా అద్భుత స్పందన రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సింగపూర్లో చంద్రబాబుకు వున్న ఆదరణ దీని ద్వారా మరోసారి రుజువైందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఇండియాలో ఐటీ రంగం విస్తరణకు చంద్రబాబు ఎనలేని కృషి చేశారని, సైబరాబాద్ పేరుతో ఒక నగరాన్ని నిర్మించారని గుర్తు చేశారు. ప్రస్తుతం కొత్త రాజధాని అమరావతి నిర్మాణంలో దృష్టి సారించారని, ఆంధ్రప్రదేశ్ సహజ వనరులుతో పాటు మానవ వనరులలో కూడా సుసంపన్న రాష్ట్రంగా పేర్కొన్నారు. వచ్చే ఏడాది నిర్వహించే 'సౌత్ ఏసియా డయాస్పోరా మీట్'కు ఆహ్వానిత రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని తెలిపారు. భారత్ నుంచి మరొక రాష్ట్రం, పాకిస్తాన్ నుంచి మరొక రాష్ట్రానికి ఈ పెట్టుబడిదారుల సదస్సుకు ఆహ్వానం వుందన్నారు.

గతంలో సమర్ధ నాయకత్వ లోపం భారతదేశాభివృద్ధికి అడ్డుకట్ట వేసిందని, ప్రస్తుతం దేశంలో సుస్థిర, సమర్ధ నాయకత్వం వుందన్నారు. రాజధాని లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని, అయినా తాను నిరాశ చెందలేదన్నారు. గతంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు సింగపూర్ వచ్చానని, ఈ పర్యాయం కొత్త రాజధాని అమరావతి నగర నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరేందుకు వచ్చానని చంద్రబాబు వివరించారు. ఇప్పటికే మాస్టర్ ప్లాన్ అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, రాజధాని నిర్మాణంలో కూడా భాగస్వాములు అవుతారన్న విశ్వాసం వెలిబుచ్చారు.

విజయవాడ కేంద్రంగా తాను ప్రభుత్వ కార్యకలాపాలు ఆరంభించిన తరువాత ఎయిర్ ట్రాఫిక్ 100% పెరిగిన విషయం ప్రస్తావించారు. రానున్న కొద్ది నెలల్లో 200% పెరుగుతుందన్న విశ్వాసాన్ని వక్తం చేశారు. వర్తక, వాణిజ్యాలను భవిష్యత్తులో మరింత సులభతరం చేస్తామన్నారు. లీక్వాన్ యూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీతో ఎంఓయూ చేసుకున్నామని, మేలైన పారిశ్రామిక సంబంధాలున్నాయని, కార్మిక అశాంతి అనేది మచ్చుకు కూడా లేదని చెప్పారు. భారత దేశానికి ఇది ఉజ్వల సమయమని, అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన వుంటుందన్నారు. ఆప్టికల్ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటినీ కలపనున్నట్లు తెలిపారు. ' మీలో ప్రతి ఒక్కరూ ఒక కొత్త ప్రాజెక్టుతో ఆంధ్రప్రదేశ్ కు రండి, పెట్టుబడులు పెట్టండి'

ముఖ్యమంత్రి ప్రసంగానికి సింగపూర్ పారిశ్రామికవేత్తలు ముగ్ధులయ్యారు. ఆయన ప్రసంగం, ఆ తర్వాత ప్రశ్న, జవాబులు కూడా ఎంతో ఉల్లాసకర వాతావరణంలో జరిగాయి. చంద్రబాబు నాయుడి కార్యక్రమం గురించి ముందే తెలియక పోయినా, చాలామంది సమావేశానికి రావడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ఉన్న ఆదరణకు నిదర్శనం అని సింగపూర్ అంబాసిడర్ గోపినాథ్ పిళ్ళై అన్నారు.

అని ముఖ్యమంత్రి ఈ సదస్సులో పాల్గొన్న వారిని ఆహ్వానించారు.

విజయవాడ కేంద్రంగా తాను ప్రభుత్వ కార్యకలాపాలు ఆరంభించిన తరువాత ఎయిర్ ట్రాఫిక్ 100% పెరిగిన విషయం ప్రస్తావించారు. రానున్న కొద్ది నెలల్లో 200% పెరుగుతుందన్న విశ్వాసాన్ని వక్తం చేశారు. వర్తక, వాణిజ్యాలను భవిష్యత్తులో మరింత సులభతరం చేస్తామన్నారు. లీక్వాన్ యూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీతో ఎం.ఓ.యూ చేసుకున్నామని, మేలైన పారిశ్రామిక సంబంధాలున్నాయని, కార్మిక అశాంతి అనేది మచ్చుకు కూడా లేదని చెప్పారు. భారత దేశానికి ఇది ఉజ్వల సమయమని, అందులో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన వుంటుందన్నారు.

ప్రశ్నలు-జవాబులు

ఆర్థికాభివృద్ధికి జరిగే ప్రయత్నాలకు ప్రజాస్వామ్య పద్ధతులు ఆటంకం కల్పిస్తాయని మీరు భావిస్తారా? కొత్త రాష్ట్రంలో అభివృద్ధిని రాజకీయాలు అడ్డుకోవని మీరు హామీ ఇవ్వగలరా?

జవాబు: అదంతా నాయకత్వ సామర్థ్యంపై ఆధారపడి వుంటుంది. ముందుకు నడిపించే నాయకత్వం వుండాలి. ప్రస్తుతం మా దగ్గర సుస్థిర నాయకత్వం వుంది. ఉదాహరణకు గత ప్రభుత్వం భూసేకరణ చట్టం తెచ్చింది. దానివల్ల భూసేకరణ అసాధ్యంగా మారింది. ప్రస్తుత ప్రభుత్వం అందులో మార్పులు తేవటానికి ప్రయత్నించినా సాధ్యం కాలేదు. కానీ నేను భూ సమీకరణకు వెళ్లాను. ప్రజలు నా పిలుపునకు అద్భుతంగా స్పందించారు. భవిష్యత్తులో మంచి విలువ వస్తుందన్న ఆశతో 33 వేల ఎకరాలు ఉచితంగా ప్రభుత్వానికి అందజేశారు. గందరగోళం సృష్టిద్దామని ప్రతిపక్షం ప్రయత్నించినా ప్రజలు వారి మాట వినలేదు. ప్రజాస్వామ్యంలో వుండి కూడా మేము దీన్ని చేయగలిగాం.

ఆంధ్రప్రదేశ్ లో స్టార్టప్‌లకు ఏ విధమైన తోడ్పాటు అందిస్తారు?

జవాబు: గతంలో తొమ్మిదేళ్ల నా పరిపాలనలో ఎంటర్‌ప్రెన్యూర్లుకు మంచి ప్రోత్సాహాన్ని అందజేశాను. ప్రస్తుతం చిన్న కంపెనీలను ప్రోత్సహించాలన్నదే నా లక్ష్యం. ఇప్పటికే స్టార్టప్ విలేజిని మేము ప్రారంభించాం. 'వెంచర్ క్యాపిటల్ ఫండ్' ప్రారంభించాలని అనుకుంటున్నాం. 'ఇంక్యుబేషన్ సెంటర్' ఏర్పాటు చేశాం.

ప్రాజెక్టులకు త్వరితగతిన అనుమతులివ్వటంలో పర్యావరణ అంశాలను ఏవిధంగా సమతుల్యం చేస్తున్నారు? ఇంత స్వల్ప సమయంలో ఏవిధంగా పర్యావరణంపై వాటి ప్రభావాన్ని అంచనా వేయగలరు?

జవాబు: పర్యావరణ ప్రభావం అంచనాకు అన్ని ప్రామాణికాలను పాటిస్తున్నాం. మిగిలిన సాధారణ అనుమతులన్నీ 21 రోజుల్లోపే ఇస్తున్నాం. భారీ ఎత్తున వనమహోత్సవాలు నిర్వహిస్తున్నాం. 'నీరు-చెట్టు' కార్యక్రమం ద్వారా జలసంరక్షణ, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాం.

భారత్ నుంచి ప్రత్యేకించి ఏపీ నుంచి విద్యార్థులు పెద్దఎత్తున విదేశాలకు వెళుతున్నారు. వారిని ఆంధ్రప్రదేశ్‌లోనే వుండేలా ఎటువంటి చర్యలు చేపట్టారు? అమరావతిలో పరిశోధనా రంగం ప్రత్యేకించి బయో ఇంజనీరింగ్‌ను ప్రోత్సహించేందుకు ఏం చేయబోతున్నారు?

జవాబు: ఆంధ్రప్రదేశ్‌ను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది నా సంకల్పం. ఉమ్మడి రాష్ట్రంలో 30 ఇంజనీరింగ్ కళాశాలుంటే, ఆ సంఖ్యను 300 కు పెంచాను. ఈరోజు ఏ దేశంలో చూసినా తెలుగువారే కన్పిస్తున్నారంటే అదంతా నా హయాంలో చేపట్టిన అభివృద్ధి ఫలితమే. ఐటి తర్వాత బయో టెక్నాలజీపైనే దృష్టి పెట్టాను.

నేనొక ఎంటర్‌ప్రెన్యూర్‌ను. ఏపీలో నాకొక పరిశ్రమ వుంది. గత ఐదేళ్లుగా విద్యుత్తు కొరతతో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం. మీరు అధికారంలోకి వచ్చిన కొద్దినెలలలోనే విద్యుత్ కోతలు అంతర్థానం అయ్యాయి. ఏపీలో కొత్త ప్రభుత్వ పనితీరుకు నా అనుభవమే నిదర్శనం...

జవాబు: అధికారంలోకి రాగానే ప్రధానంగా నా దృష్టి విద్యుత్ రంగంపైనే పెట్టాను. ప్రస్తుతం విద్యుత్ ప్రసార, పంపిణీ నష్టాలను 10.4% కు తగ్గించాను. త్వరలోనే సింగిల్ డిజిట్ కు తెస్తాం. శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత ప్రతిభావంతంగా వినియోగించుకుంటున్నాం. 43 లక్షల మందికి ఇస్తున్న పెన్షన్లను కూడా టెక్నాలజీ వినియోగించి అందజేస్తున్నాం. అదేవిధంగా పౌర సరఫరాల వ్యవస్థలో ఇ-పాస్‌ను ప్రవేశపెట్టాం. ఏడాదికి రూ.1000 కోట్ల ప్రజాధనం సద్వినియోగం చేస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ లోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు మీరు ఆధారం. వారికున్న బలం మీరే. మీ ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి. విపత్తులను అధిగమించటంలో మీకున్న నైపుణ్యం అపారం. దానిపై మీరొక పుస్తకం రాస్తే ఆ విజ్ఞానాన్ని పదిమందికి పంచినవారు అవుతారు.

జవాబు: విపత్తుల నిర్వహణపై ఒక మాన్యువల్ ను తెస్తున్నాం. ఎప్పుడెప్పుడు ఎటువంటి విపత్తులు వాటిల్లాయి? వాటిని ఏ విధంగా అధిగమించామో సవివరంగా అందులో పొందుపరుస్తాం. హుద్ హుద్ తుఫాను సందర్భంగా ఎటువంటి సహాయక చర్యలు తీసుకున్నామో ప్రపంచమంతా చూసింది. తుఫాన్ ను జయించామంటూ విశాఖ ప్రజలు అపూర్వ స్పందన చూపారు.

ఆంధ్రప్రదేశ్ లో గొప్ప విశ్వవిద్యాలయాలు నెలకొల్పేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: పలు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాలతో నెట్ వర్కింగ్ లో వున్నాం. అక్కడి ఫ్యాకల్టీ మెంబర్స్ ని విజిటింగ్ ప్రొఫెసర్లుగా ఆహ్వానిస్తున్నాం. స్పోర్ట్సు యూనివర్శిటీ, ఎనర్జీ యూనివర్శిటీ, ఆక్వా యూనివర్శిటీ తదితర విశ్వవిద్యాలయాలను నెలకొల్పనున్నాం. విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన అనేక విద్యాసంస్థలను ఇప్పటికే ప్రారంభించాం.

ఎంతమంది సెక్యూరిటీ గార్డులు మీకు ఇక్కడ వున్నారు?

జవాబు: సింగపూర్ లో పోలీసింగ్ కనిపిస్తుంది కానీ పోలీసులు ఎక్కడా కనపడరు. కానీ భారతదేశంలో పోలీసులు కనిపిస్తారు. పోలీసింగ్ కన్పించదు. ఇక్కడ నాకు రక్షణ అవసరం లేదు. ఎందుకంటే ఇది సురక్షిత ప్రాంతం కాబట్టి. కానీ భారతదేశంలో మాత్రం సెక్యూరిటీ అనేది కంపల్సరీగా మారింది.

ఏపీలోని పాఠశాలల్లో విద్యాబోధనలో, వృత్తి శిక్షణలో నాణ్యత పెంచేందుకు మీ ప్రణాళిక ఏమిటి?

జవాబు: భారతదేశంలో పెద్ద సవాలు అదే. నైపుణ్యాలను మెరుగుపర్చాల్సి వుంది. సామర్థ్యాన్ని పెంపొందించాల్సి వుంది. మన అనుభవాలు స్ఫూర్తిదాయకంగా వుంటే ఇతరులు వాటిని అనుసరిస్తారు.

ఆంధ్రప్రదేశ్ వారసత్వ సంపద పరిరక్షణకు మీరు చేస్తున్న కృషి ఏమిటి?

జవాబు: రాష్ట్రంలో వారసత్వ సంపద పరిరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాం. అన్ని హెరిటేజ్ సైట్స్ ను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తున్నాం.

❖

కోలుకునేటప్పుడు దెబ్బకొట్టకండి

రాష్ట్రం 16 నెలల పసికందు, దీనిని సాకడంలో ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇప్పుడిప్పుడే నిలబడే పరిస్థితి వచ్చింది, ఇంకా నడిచే పరిస్థితి రాలేదు. కోలుకునేటప్పుడు దెబ్బకొట్టకండి, అభివృద్ధికి అందరూ సహకరించండి. విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞాపన ఇది.

సీఎం మాట్లాడుతూ సమస్యలుంటే తప్ప కొన్ని పార్టీలకు మనుగడ లేదని, వాటి మనుగడ కోసం రాష్ట్రాన్ని, ప్రజలను సమస్యలతో సతమతం చేయాలని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధిని అడ్డుకుంటే మంచిది కాదని హెచ్చరించారు. ఇందులో రాజీపడే ప్రసక్తే లేదంటూ అరాచకాలకు పాల్పడితే అణిచివేస్తానన్నారు. రాష్ట్రం ప్రశాంతంగా లేకపోతే పెట్టుబడులు రావని, ఉపాధి అవకాశాలు పెరగవని, టూరిజం అభివృద్ధి చెందదని తెలిపారు. రాష్ట్రం అనేక ఇబ్బందులలో ఉన్నప్పుడు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దని ప్రతిపక్ష పార్టీలకు విజ్ఞప్తి చేశారు. వారికి పరపతి ఉంటే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి చెప్పి మరిన్ని నిధులు రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు. ఢిల్లీ వెళ్లి ప్రత్యేకహోదా కావాలని ఏనాడూ అడగని వారు ప్రస్తుతం రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

రాజధాని రాకుండా అడ్డుకున్నారు, రాజధాని నిర్ణయం ప్రకటన చేయకుండా అడ్డంపడాలని చూశారు, ల్యాండ్ పూలింగ్‌ను అడ్డుకోవాలని ప్రయత్నించారు, రైతులను రెచ్చగొట్టే దుర్మార్గానికి వడిగట్టారు, అయినా ప్రజలు విజ్ఞులు కాబట్టి వారి పన్నాగాలు పనిచేయలేదన్నారు.

రాష్ట్రంలో చేసిన మంచిని అభినందించాలి, మనకు కావలసినవి కేంద్రాన్ని అడిగి తెచ్చుకోవాలి అంటూ అటు అభివృద్ధి, ఇటు సంక్షేమానికి చేపట్టిన చర్యలను వివరించారు. 15 నెలల్లో రూ.8500 కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులపై ఖర్చు చేశామన్నారు. 11 విద్యాసంస్థలను ప్రారంభించామని, 7 సంస్థలను అదనంగా మంజూరు చేయించామని తెలిపారు. కేంద్రం నుంచి ఇప్పటికే రూ.4300 కోట్లు

పోర్టు రైతులకు అమరావతి తరహా ప్యాకేజీ

మచిలీపట్నం పోర్టు నిర్మాణంలో భూములను ఇచ్చే రైతులకు రాజధాని నిర్మాణం కోసం భూములు ఇచ్చిన తరహాలోనే మంచి ప్యాకేజీ ఇవ్వడం జరుగుతుందని, రైతులకు హాని కలిగించే ఏ రకమైన చర్యలను ఈ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. అందరూ కూర్చుని, మాట్లాడుకుని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా ఆమోదయోగ్య పరిష్కారం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న మచిలీపట్నం పోర్టు నిర్మాణం కృష్ణాజిల్లా ప్రజల కోరికమేరకే త్వరితగతిన చేపట్టాడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు. మచిలీపట్నం పోర్టు సిటీని ఒక మెగా ఇండస్ట్రియల్ సిటీగా మార్చాలనే పట్టుదలతో రాష్ట్రప్రభుత్వం ఉందని, దీనివల్ల అన్నివర్గాల వారికి ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. కాబట్టి భూసేకరణ గురించి రైతులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, అన్ని వర్గాలవారికి న్యాయం చేస్తామని సీఎం విజ్ఞప్తి చేశారు.

చిత్తూరు జిల్లాలో 'బ్రిటానియా' ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్

రూ.125 కోట్ల పెట్టుబడి

బ్రిటానియా ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్‌లో ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేయనుంది. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో భేటీ అయిన బ్రిటానియా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ బెర్రీ చిత్తూరు జిల్లాలో ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటుచేయడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. రూ.125 కోట్లతో ఏర్పాటుచేయనున్న యూనిట్ తొలిదశ నిర్మాణాన్ని వచ్చే ఏడాది చివరిలోగా ఆరంభిస్తామని ఆయన ప్రకటించారు. చెన్నయ్, బెంగళూరు మార్కెట్ అవసరాలను తీర్చేందుకు అనువైన ప్రదేశం కోసం అన్వేషిస్తున్నామని బెర్రీ చెప్పగానే, చిత్తూరు జిల్లానే అందుకు తగినదని ముఖ్యమంత్రి సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో వున్న వనరులు, అవకాశాల గురించి ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపై ప్రభుత్వం పూర్తిగా దృష్టి పెట్టిందని, ఉద్యాన పంటలు, ఫిషరీస్, పశుగణాభివృద్ధి, డెయిరీ, పౌల్ట్రీ రంగాలలో 24 శాతం వృద్ధి రేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. 2014-15లో ఆయారంగాలలో రూ.1.43 లక్షల కోట్లు వున్న ఉత్పత్తుల విలువను 2015-16 నాటికి రూ.1.87 లక్షల కోట్లకు పెంచేందుకు మిషన్‌మోడ్‌తో పనిచేస్తున్నట్టు చెప్పారు. డెయిరీ రంగంలో కూడా విస్తృత అవకాశాలు వున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌లో స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తున్నామన్న ముఖ్యమంత్రి, డెయిరీ రంగంలో వీరి సేవలను మరింత సమర్థంగా వినియోగించుకుంటున్నామన్నారు. పశుగ్రాసం పెంచేందుకు సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని, గ్రాసానికి తగినట్టుగా దిగుబడి తీసుకొచ్చే బాధ్యతలను డ్వాక్రా మహిళలకు అప్పగిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రం అనేక ఇబ్బందులలో ఉన్నప్పుడు ప్రజల జీవితాలతో చెలగాటం ఆడవద్దని ప్రతిపక్ష పార్టీలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. వారికి పరపతి ఉంటే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి చెప్పి మరిన్ని నిధులు రాష్ట్రానికి వచ్చేలా చూడాలన్నారు

తెచ్చామన్నారు. 13వ ఆర్థిక సంఘం నిధులను కూడా తెచ్చిన విషయం కూడా గుర్తుచేశారు. 20 రోజులలో 50000 ఎకరాల అటవీ భూమి డీ నోటిఫై చేసేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. ప్రధాని అమెరికా నుంచి రాగానే విభజన చట్టంలోని మిగిలిన అంశాలను కూడా అమలు చేసేలా చూస్తామన్నారు.

రూ.24 వేల కోట్ల రుణ ఉపశమనం రైతులకు కల్గించామని, గతంలో ఎరువులు అడిగితే లాఠీ చార్జీలు, పవర్ హాలీడేలు ఉండేవని ప్రస్తుతం అవి మచ్చుకు కూడా లేవన్నారు. స్తోమతకు మించి పెట్టుబడులు పెట్టవద్దని, శక్తిని మించి కవులుకు తీసుకోవద్దని, అప్పుల పాలు కావద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలంటూ, వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకు అనేక చర్యలు చేపట్టిన విషయం గుర్తు చేశారు. మన రాష్ట్రంలో నదుల అనుసంధానంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది అన్నారు. కృష్ణా, గోదావరి పవిత్ర సంగమం దేశానికి మనం అందించిన కానుకగా పేర్కోన్నారు. కృష్ణా-పెన్నా అనుసంధానానికి డీపిఆర్ తయారు చేయమని చెప్పామన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎవరిలోనూ అధైర్యం అనేది మచ్చుకు కూడా కనిపించ రాదన్నారు. నదుల అనుసంధానం, మొదటి క్వార్టర్ లో 9.72% వృద్ధి, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే 2వ ర్యాంక్ సాధించడం మన విజయాలుగా పేర్కోన్నారు.

ఉచితంగా మాస్టర్ ప్లాన్ రూపోందించినందుకు సింగపూర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపామన్నారు. మాస్టర్ డెవెలపర్ ఎంపికలో స్విస్ ఛాలెంజిలో భాగస్వాములు కావాలని కోరినట్లు చెప్పారు. అమరావతి డెవలెప్‌మెంట్ కార్పోరెషన్, సీఆర్ డీఎ, మేనేజ్‌మెంట్ కన్సల్‌టెంట్‌ల ద్వారా పకడ్బందీగా రాజధాని నిర్మాణానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నిర్ధిష్టకాల వ్యవధిలో అమరావతిని మెగా సిటిగా అభివృద్ధి చేస్తామన్నారు. శంకుస్థాపనకు ఇంకా 25 రోజులే ఉందంటూ రాజధాని నిర్మాణంలో ప్రతి ఒక్కరు అనుసంధానం కావాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ లో 5 ప్రపంచస్థాయి ఇంక్యుబేటర్లు

భారతదేశంలో స్టార్టప్‌లను నెలకొల్పడంలో భాగంగా, పెట్టుబడులను పెట్టేందుకు అనేక సంస్థలు ఉత్సుకత చూపుతున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్లోబల్ స్టార్టప్ మ్యాప్ లో తనస్థానాన్ని దృఢ పర్చుకునే ప్రయత్నాలను ఉధృతం చేసింది. అందులో భాగంగానే అంతర్జాతీయ స్థాయి టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్లు (టీ.బీ.ఐ) ను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్‌లో ప్రోత్సహించేందుకు ఇంటిగ్రేటెడ్ రిస్క్ గ్యారంటీ స్కీమ్‌ను ఇటీవలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. ఈ పథకం కింద రూ.750 కోట్ల వ్యయంతో 5 అంతర్జాతీయ స్థాయి ఇంక్యుబేటర్లను నెలకొల్పేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రణాళికలను రూపొందించింది. ఈ పథకాన్ని పీపీపీ పద్దతిలో అమలు చేయడంతోపాటుగా, ఇంక్యుబేటర్ల స్థాపన, మౌలిక వసతుల కల్పన, సీడ్ ఫండింగ్ అన్నింటినీ ఏక గవాక్షం కిందకు తెచ్చి, స్నేహపూరిత వాతావరణం నెలకొల్పడం ద్వారా త్వరితగతిన అనుమతులను ఇచ్చి ఎటువంటి జాప్యం జరగకుండా చూస్తారు.

ఏడాదిన్నర లోగా కాకినాడ ఎల్.ఎన్.జి టెర్మినల్ నిర్మాణం పూర్తి

-ముఖ్యమంత్రి చంద్రబాబు

ఇంధన రంగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఓ ముందడుగు వేసింది. రాష్ట్ర ఉజ్వల భవితకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిలో మరో మైలురాయి ఇది. కాకినాడ డీప్ సీ వాటర్ పోర్టులో ఎల్ ఎన్ జీ టెర్మినల్ ఏర్పాటు కల త్వరలో సాకారం కానుంది. శుక్రవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఈ దిశగా రెండు అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఏపీ గ్యాస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్, గెయిల్, ఇంజిలు ఈ ఎంఓయూలు చేసుకున్నాయి. ఈ టెర్మినల్ లో ఆంధ్రప్రదేశ్ గ్యాస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు 42 శాతం వాటా లభిస్తుంది. షెల్, ఇంజి, గెయిల్ కు 52 శాతం వాటా దక్కుతుంది. రోజువారీ 15 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ ను ఈ టెర్మినల్ హ్యాండ్లింగ్ చేస్తుంది.

మొదటి ఒప్పందం టెర్మినల్ ఎగ్రిమెంట్ కంపెనీ ఏపీజీడీసీ మధ్య, జీడీఎఫ్, సూయిజ్, షెల్ మధ్య కుదిరింది. టెర్మినల్ అభివృద్ధి, నిర్వహణను ఈ కంపెనీలు చూడాల్సి వుంది. రెండో ఎంఓయూ గెయిల్, జీడీఎఫ్, సూయిజ్,షెల్ కంపెనీల మధ్య కుదిరింది. దీని ప్రకారం ఈ కంపెనీలు రీగ్యాసిఫైడ్ మార్కెటింగ్ వ్యవహారాలను చూడాల్సి వుంటుంది. ఏడాదికి 5 మిలియన్ టన్నుల కెపాసిటీతో నిర్వహిస్తారు. అత్యధిక డిమాండ్ వున్న సమయంలో రెట్టింపు సామర్థ్యంతో ఈ టెర్మినల్ పనిచేస్తుంది.

పబ్లిక్, ప్రైవేటు భాగస్వామ్యంలో దేశంలో నిర్మితమవుతున్న అత్యంత భారీ ప్రాజెక్టుగా కాకినాడ ఎల్ఎన్‌జి టెర్మినల్ రికార్డు సృష్టించనున్నది. హోప్ ఐలెండ్, బ్రేక్ వాటర్ తదితర ప్రకృతి సిద్ధ అనుకూలాంశాలతో కాకినాడలో ఎల్.ఎన్.జి టెర్మినల్ కల సాకారం కానున్నది. ప్రపంచంలోనే అత్యుత్తమ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ టెర్మినల్ 18 నెలల కాలంలో నిర్మాణం పూర్తిచేసుకుంటుందని ముఖ్యమంత్రి అన్నారు.

పరిశ్రమల రంగం

- నవ్యాంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధిని లక్ష్యించిన విజన్ 2029 సాధనకి పారిశ్రామిక రంగమే ప్రధాన చోదకశక్తి.
- గత దశాబ్దిలో (స్థిర ధరవరల మధ్య) రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తిలో 23 శాతం సాధించిందీ రంగం.
- గత ఆర్థిక సంవత్సరం (2014- 15)లో స్థూల జాతీయోత్పత్తి (జీడిపి)లో రాష్ట్రం నుంచి తన వంతుగా 20 శాతం (రూ. 1.07 లక్షల కోట్లు) అందించిన రంగం.
- ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 1.24 లక్షల కోట్లు అందించడం ద్వారా 15.87 వృద్ధిరేటు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న రంగం.
- 2004-05 మరియు 2014-15లో నిర్మాణ రంగం శరవేగంతో అభివృద్ధి పథంవైపు బాటలు వేస్తూ 17.8శాతం వార్షిక సమ్మిళిత వృద్ధి రేటు (సీఏజీఆర్) ని సాధించగలిగింది.
- గనులు, ఖనిజాభివృద్ధి రంగం 16.5శాతం వృద్ధిరేటును సాధించగలిగింది.
- 2005-06 నుంచి 2014-15 వరకు పరిశ్రమల రంగం 11శాతం మేరకు సీఏజీఆర్ సాధించగలిగింది.
- 2020 నాటికి రాష్ట్రంలో పరిశ్రమల రంగం రాష్ట్ర జీడిపిలో 25శాతం వృద్ధిరేటును సాధించ వచ్చని అంచనా.
- 2029నాటికి వృద్ధిరేటు లక్ష్యం 30శాతం.

పరిశ్రమలు

2013-14 = రూ.98,097 కోట్లు
2014-15 = రూ.1,07,224కోట్లు
2015-16 = రూ.1,24,240కోట్లు

నిర్మాణరంగం

2013-14 = రూ.39,349కోట్లు
2014-15 = రూ.43,159కోట్లు
2015-16 = రూ.50,007కోట్లు

ఉత్పాదక రంగం(రిజిష్టర్డు)

2013-14 = రూ.29,360కోట్లు
2014-15 = రూ.31,893కోట్లు
2015-16 = రూ.36,955కోట్లు

ఉత్పాదక రంగం(అన్ రిజిష్టర్డు)

2013-14 = రూ.12,210కోట్లు
2014-15 = రూ.13,865కోట్లు
2015-16 = రూ.16,065కోట్లు

విద్యుత్, గ్యాస్ మరియు నీటిసరఫరా


2015-16 = రూ. 10,598కోట్లు

చిన్నతరహా ఖనిజ సంపద


2015-16 = రూ.7,284కోట్లు

భారీ తరహా ఖనిజసంపద

2015-16 = రూ.3,331కోట్లు



ప్రగతి పథంలో ఏపీ



ఆటుపోట్ల నడుమ ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌ని కొద్దికాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెట్టారు. విభజన గాయాలతో కుదేలైన రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారు.

దీనికి తాజా ఉదాహరణ స్థూల రాష్ట్ర ఉత్పత్తి వృద్ధిరేటు జాతీయ సగటున మించడమే. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ స్థూల ఉత్పత్తి వృద్ధిరేటు 7.1 శాతంగా నమోదు కాగా ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు 9.72 శాతంగా నమోదు అయింది. 2004-05 నాటి స్థిర ధరల ప్రకారం తొలి త్రైమాసికంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రూ.58,193 కోట్లు ఉండొచ్చని అంచనా వేశారు. గత ఏడాది ఇదే సమయంలో నమోదు అయిన రూ.53,038 కోట్లతో పోలిస్తే ఇందులో 9.72 శాతం వృద్ధి కనిపిస్తుంది.

వ్యవసాయం,అనుబంధ రంగాల స్థూల ఉత్పత్తులు 9,854 కోట్లు . గత ఏడాది నమోదు అయింది రూ.8.758 కోట్లు. ఇందులో 12.52 శాతం వృద్ధి కనిపిస్తుంది. తొలి 3 మాసాల్లో వ్యవసాయం, ఉద్యాన పంటల దిగుబడి ఏమీ లేనందున ఈ రెండు రంగాల స్థూల ఉత్పత్తి సున్నాగా చూపించారు. పలు పశుసంవర్ధక రంగంలో పాలు, మాంసం, గుడ్లు తదితర విభాగాల్లో వృద్ధిరేటు 11.29 శాతం. మత్స్య రంగ వృద్ధి 11.44 శాతం. గత ఏడాది కంటే ఇది తక్కువ. 2014-15 లో సముద్రంలో చేపల వేటపై నిషేధం 30 రోజులు వుండగా ఈ ఏడాది 45 రోజులు విధించడమే కారణం అంటున్నారు.

అటవీ, కలప రంగాల్లో 25,50% గణనీయమైన వృద్ధి కనిపించింది. ఎర్ర చందనం అమ్మకాలు ఎందుకు కారణంగా విశ్లేషించారు. పారిశ్రామిక రంగం తొలి త్రైమాసికంలో ఈ రంగం స్థూల ఉత్పత్తి పరిమాణం రూ. 15,834 కోట్లుగా తేలింది. గత ఏడాది వచ్చిన రూ.14,771 కోట్లతో పోలిస్తే ఇది 7.19 శాతం అధికం. మైనింగ్ క్వారీ విభాగాల్లో మాత్రం 7.44 శాతం మేర తగ్గింది. సహజ వాయువు మైకా లాంటి ప్రధాన ఖనిజాలు, కంకర, కలర్ గ్రానైట్ లాంటి చిన్న ఖనిజాల ఉత్పత్తి తగ్గడమే కారణం. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా రంగాల్లో 9.70 శాతం నిర్మాణ రంగంలో 8.47 శాతం వృద్ధిరేటు నమోదు అయింది. తయారీ రంగంలో 8.10 శాతం వృద్ధి కనిపించింది. సేవల రంగం పరిస్థితి మెరుగ్గా ఉంది గత ఏడాది నమోదు అయిన రూ.29,509 కోట్ల స్థూల ఉత్పత్తిలో పోలిస్తే ఈ ఏడాది రూ. 32,505 కోట్లకు చేరింది. తొలి త్రైమాసికంలో 10.15 వృద్ధిరేటు సాధించింది. వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్ల విభాగంలో 9.26 శాతం, రవాణా రంగంలో 20.01 శాతం, స్థిరాస్తి, సొంత ఇళ్లు, వ్యాపార సేవల రంగంలో వృద్ధి 4.52 శాతం, ప్రజా పరిపాలనలో 6.76 శాతం, ఇతర సేవల్లో 5.72 శాతం, బ్యాంకింగ్, భీమా రంగాల స్థూల ఉత్పత్తిలో 7.6 శాతం వృద్ధి కనిపిస్తోంది..

ఈ ఏడాది మొదటి త్రైమాసికంగా ఆంధ్రప్రదేశ్ వృద్ధిరేటు 9.72 శాతానికి చేరిందని ఇది జాతీయ సగటు కంటే 2 శాతం అధికం అని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు వెల్లడించారు.

❖

తొలి త్రైమాసిక వృద్ధిరేటు వివరాలు రూ. కోట్లలో

రంగం	2013-14	2014-15		2015-16			
	తొ!!త్రై	వాస్తవం	వృద్ధి	లక్ష్యం	లక్ష్య వృద్ధి%	జీవిఏ	జీవిఏవృద్ధి
వ్యవసాయం	7,45314	7,758	17.43	9,502	9.19%	9,954	12.52%
పారిశ్రామికం	209	14,711	3.96	15,946	7.96%	15,834	7.10
సేవలు	27,719	29,508	6.46	33,064	12.05	32506	10.15
మొత్తం	49,386	53,033	7.33	58,573	10.44	58,198	9.72

తొలి త్రైమాసికంలో జాతీయ స్థాయి వృద్ధి గణాంకాలు (2011-12 స్థిర ధరల ఆదరంగా రూ. కోట్లలో)

రంగం	స్థూల జాతీయ ఉత్పత్తి			గత సంవత్సరాలతో పోలిస్తే వృద్ధిరేటు	
	2013-14	2014-15	2015-16	2014-15	2015-16
వ్యవసాయం	3,50,062	3,59,358	3,66,124	2.6	1.9
పారిశ్రామికం	7,21,740	7,77,070	8,27,660	7.7	6.5
సేవలు	11,71507	12,73,442	18,86,271	8.7	8.9
మొత్తం	22,43,380	24,09,770	25,90,770	7.4	7.1




ఉషాజ్యోతి బంధం

అంత దూరదేశం నుంచీ వినిపిస్తోంది. ఆమెలో కూడా నా రక్తమేనా పొంగింది...

రేష్మా మళ్ళీ మళ్ళీ పాడుతోంది... నా జతగా

“బిచ్ డే అభీ తో హం బస్ కల్ పర్ సూ

జియూంగీ మై కైసే ఇస్ హాల్ మే భర్ సూ”

’నువ్వు నీ ముఖం కనబరచక పోతే, నన్నింత ఎడం చేసి వదిలేస్తే ఈ సుదీర్ఘ వర్ష ఘడియల్ని ఎలా గడపగలనో తెలీదు’

– అదేంటి రేష్మాకి చలం బదులు పలుకుతున్నాడు. ఏ ఊర్ధ్వ లోకాల నుండి చూస్తున్నారిద్దరూ!! ఇంత నిశబ్ధంగా పగిలిన గుండె చప్పుడంత పైకెలా విన్పించిందో.

కొన్ని పరిచయాలు ఎంత చిత్రంగా కలుగుతాయో ఏ ఉపోద్ఘాతాలూ లేకుండా...

అసలిలా జరిగే అవకాశమే లేదే. అన్నాళ్లుగా చూస్తున్నా ఎందుకు మాట్లాడ లేదో. ప్రయాణం చివర్లో పేరడిగినట్టు, అతడు ఇక ఊరొదిలి వెళ్లిపోతాడనగా... ఆ రోజెందుకో నిభాయించుకోలేక అడిగాను... “పెళ్లైందా...”

నవ్వాడు...

ఆ పడటం పడటం ఇక లేవలేదు... మరి.

ఎవరనుకొని ఇంత చనువు? అదే ఆడిగాను..

’మనసుకి దగ్గరగా అనిపించావు’

అయిపోయింది... మంచుముద్ద కరిగిపోయింది.

అన్ని రోజుల్లాంటి సాయంత్రమే కాదూ అది! కానీ కొన్ని నెలలుగా పరిచయమున్న గొంతు కాదది ....ఎందుకంత బరువు...మాటల్లో ఏంటా తడి??

“అరే ఏమీకాదు...అందరి జీవితాల్లో జరిగేదే!! ఏంటది చిన్నపిల్లాడిలా?? ఇందులో నీ తప్పు ఏమన్నా

వుందా!! మనుషులు జీవితాల్లోకి వస్తుంటారు..పోతుంటారు... యూ డిసర్వ్ ది బెస్ట్. బెస్ట్ యెట్ టు కమ్!!”

తెలిసిన ఓదార్పు మాటలన్నీ వాడేశాను...

తన మనసు తేలిక పరుస్తున్నానా? నా మనసు తేలకవుతోందా? ఒక పక్క బాధ...మరో పక్క తెలియని రిలీఫ్....

అరే అన్నేళ్ల పరిచయం... ఆ మాత్రం అర్థం చేసుకోలేకపోతుంది అతణ్ణి. ఎట్లా కాదనుకోవాలన్పిస్తుంది... ఈ మనిషిని. ఏ వ్యక్తిలోనైనా కోరదగింది ఇంతకంటే ఏముంటుందో తోచలేదు.

“సరే.. ఊరికే అలా రూమ్ లో ఒంటరిగా కూర్చొని వుండకు. బయటికెళ్ళిరా కాస్త రిలాక్సడ్ గా వుంటుంది... నేనా? నేనెలా వస్తాను? నేనెందుకు?

....

‘సరే!! విల్ గో ఔట్ ఫర్ డిన్నర్.... యా విల్ పిక్ యూ అప్”

మన్మథుడి పూల రథసారధిని నేను!

ఏంటిది? ఇంతకు ముందెప్పుడూ తెలియదే...వేల మంది తిరిగే రద్దీ రోడ్డు వున్నట్టుండి మా ఊరి మల్లె తోటలా మారిపోయింది! ఈ ట్రాఫిక్ గొడవా....మనుషులూ...అరుపులు ఎక్కడికి పోయాయి!!

‘...ఈ అనుభవం మరలా రానిది... ఆనంద రాగం...’

అయ్యో ఏంటిది? బుద్ది గోలపెట్టింది... నువ్వొచ్చిందెందుకు చేసేదేంటి ? మరి అతనో ? సాయంత్రం కనబడ్డ బాధ తీవ్రత లేదే! హాయిగానే వున్నాడు.

అదంతా అబద్ధమైతే ఎంత బావుండు. ఆ మాటే ఎత్తలేదు... పోన్లెద్దు....ఇంత

సంతోషం ఇది వరకెప్పుడూలేదు... ఏదైతే అదవుతుంది.. వూరుకో కదా! తనకి కూడా నాలాగే అన్పిస్తుందా?? ఏమనుకుంటున్నాడు? ఎందుకలా చూస్తున్నాడు... నా మనసుని చదివేస్తున్నట్టు.... తెలిసిపోయిందా? ఎంత అవమానం... ఇప్పుడేంటి చెయ్యటం... తన బాధంతా విని చివరికి ఇదా నేను చేయటం....గిల్టీ ఫీలింగ్ తో చచ్చిపోయాను.

మరి నా సంగతి సరే....

అతనేంటి మళ్ళీ ఎప్పుడొస్తావంటాడు...? మతికానీ పోయిందా!

ఆ రోడ్డు చివరే ప్రపంచం అంతమైపోయిందేంటి, అతడెళ్ళిపోయాక. అంత భారమైన రాత్రి ఎలా తెల్లారిందో...

వస్తువుకైనా, వ్యక్తికైనా మనసు చూపే తూగు ఎంత మార్చేస్తుంది, ఆ విలువని!

ఫోన్ అంత ప్రియమైన వస్తువులా ఎప్పుడు మారిపోయిందో బుజ్జిముండ? ఎన్ని మాటలు నేర్చింది. ఇదివరకెవ్వరూ చెప్పనివా ఆ మాటలు. ఈ దారినే నడిచింది ఎన్ని వందల రోజులు...

కానీ ఇప్పుడవి పలికేది ఎవరి నోట

అల్లాసాని వెంటపడ్డాడు... "అలేఖ్యా తనూ విలాసుదై" అంటూ.

నిజంగా ప్రవరుడే అవుననుంటే ఏమయ్యేదో వరూధిని.

మరి ఆమె? అతడి జీవితం నుంచి పూర్తిగా వెళ్లనే లేదే. ఎలా చూడలేకపోయాను నిజాన్ని...

నీటి మీద ఎంత అందంగా రాసుకున్నా జీవితాన్ని... వద్దు వద్దనుకుంటూ ఎంతలా వెళ్ళిపోయాను అతని జీవితంలోకి... ఎంత కన్వీనెంట్ గా మోసం చేసుకున్నాం ఒక్కనొకళ్ళం.....

"హలో!"

"చెప్పు"

ఎంత ఆత్రంగా వున్నా ఏదో వెనక్కు లాగుతోంది.

"వెళ్లిపోతాగా.... కొద్ది రోజుల్లో"

"అవును.. అందుకే రానంటున్నా.."

"నాలుగు రోజులైనా నాతో ఉండకూడదా..."

"లేదు రాలేను"

"ఆ మాత్రం స్నేహం లేదూ! మన మధ్య.."

ఎంత ఆత్రం వెళ్లాలని..

కానీ, తర్వాత....

నీతో వుంటే ఏదో శాంతిగా ఉంది మనసుకి

భయం... సంశయం

ప్రేమ... ప్రణయావేశం


ఏది మిగులుతుంది?

ఆషాఢ గాఢచ్ఛాయలు... వెన్నెల రాత్రులు

సాహిత్యమే సగం చెడగొట్టింది జీవితాన్ని...

తెలియదూ, మా కథ మెదలవ్వక ముందే ముగిసిపోయిందని..

"అమ్మా నేనూ కలిసి పొలానికి వెళ్ళే వాళ్ళం సెలవుల్లో... తనని కూర్చోబెట్టి గడ్డి మోపు కడుతుంటే 'ఇంత ప్రేమగా, దగ్గరగా వుండకు నాన్నా... నువ్వెళ్ళిపోయాక కష్టంగా ఉంటుంది మనసుకి' అంది



రచయిత కె ఎన్ వై పతంజలి రచనల మీద హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్ డి చేస్తున్న ఉషాజ్యోతి బంధం తొలి కథ ఇది. తొలి రచన అంటే ఏది? మొదటి కథ అచ్చైన తేదినా? తొలి చిత్తు ప్రతిని చింపి బుట్ట దాఖలు చేసిన సందర్భమా? అంతకుముందు కథాబీజం మెదడులో మొలకెత్తిన క్షణమా? జవాబు కష్టమే, ముఖ్యంగా ఉషాజ్యోతి నుంచి రానున్న మంచి రచనలకి ఒక మంచి ప్రామిస్ వంటి ఈ కథ 'నువ్వే'ని చూస్తుంటే...

అమ్మ" అనే ఆ తడికళ్ళు చూస్తే మన వశంలో ఉండదు కాని ప్రపంచమంతా ధారాదత్తం చేసేద్దాం అనిపించదా ఆ క్షణం... మరి నా చిన్న మనసెంత ? బాధకీ, సంతోషానికీ, అనుభూతికీ?

ఉద్వేగం ఏదైనా దానికి రంగూ రుచి వాసనా వుండదంటూ రాసారెవరో. కానీ అది నిజంగా నిజం కాదేమో!! అతనొచ్చాక నా జీవితమంతా నీలం రంగులోకి మారిపోలేదూ! ప్రపంచమంతా ఆ లేత నీలి, ఊదారంగుల్లో కాదా కన్పించేది ఇప్పుడు నాకు...

ఈ బాజిపూల వాసన కాదా.... ఆ రోజు సాయంత్రాన్ని నాలో మోసుకొని తిరిగేది. ఆ క్షణాలేవి అబద్ధంకాదుగా. అది కలే కాని... తెల్లవారే అది కలిగించిన అనుభూతి కూడా కలేనా? అది అబద్ధం అంటే ఎలా నమ్మటం, నా రక్తంలో పరుగు నిజం కాదంటే?

ఏంటి ? ఎందుకు? ఏమైంది? ఎక్కడికి? అంత పరాయిదాన్నా? ఎప్పుడెళ్తావు? ఏంటంత కష్టం? ఆ మాత్రం పంచుకోలేవా? ప్లీజ్... భయపెట్టొద్దు.. చెప్పు....ఇలా వదిలేసి వెళ్ళకు....పిచ్చిపట్టేలా వుంది. ఏంటంత ప్రమాదం? నేను రానా? మరేంటి?

మర్నాడు పొద్దుట తన మోహం చూడాగానే దు:ఖం పొంగుకొచ్చింది. మనసులో పెట్టుకోవాలి ఏ కష్టానికీ అందకుండా. ఎంత తపన? ఎంత దు:ఖంభారం...

అంతకు ముందు ఆనందం అంతా గడ్డకట్టుకుపోయింది ఆ సాయంత్రం! ఒక్క మాట పలకలేదు...ఈ వయసులో ఏంటీ కష్టం!! నన్ను దూరం వుంచడానికే ఈ కథ చెప్పడా అన్పించింది రాత్రి...

కానీ ఈ పొద్దు అది నిజంగా కథే అయితే ఎంత బావుండు...గట్టిగా కోరుకుంది మనసు.

ఏమన్నాడు డాక్టర్ ? ఏం చేస్తావు ? ఎప్పుడు బయలుదేరుతావ్....మళ్ళీ వస్తావా? కనిపిస్తావా ఇంకెప్పుడైనా? పలుకుతావా అక్కడికెళ్ళాక?

ఆ కొద్ది క్షణాల్లో వేల ప్రశ్నలు..

.ఏడుపొస్తోంది... భయం...ఏదీ తెలియటం లేదు...

ఎంత తెలిసినా కూడా కొన్ని కొన్ని ప్రభావాల నుండి మనుషులు బయటపడలేరు. వుయ్ ఆర్ హ్యూమన్!! దాటి రాలేని హద్దులున్నాయి మనమధ్య. మనం నడిచొచ్చిన దారి మూసుకుపోయింది. వెనక్కి తిరిగీ వెళ్ళలేం? ముందుకు కలిసీ నడవలేం.. ఇక్కడ ఆగిపోవల్సిందే..

ఆగాడు అతను...

పాత మాటలే... కొన్ని లక్షల సార్లు అనుకున్నాం. అర్థం కొత్తగా తెలుస్తోంది... అతడన్న ప్రతి మాటా సత్యం...అన్యభావం లేదు. నమ్మాను.. అతణ్ణి త్రికరణశుద్ధిగా.

ముందు తెలియదా నాకు ? ఎప్పటికైనా వెళ్ళిపోయేవాడేనని! అంతటి ఆకర్షణ కృష్ణబలంలా లాగుతుంటే తమాయించుకోలేకపోయానా?? ఈ దారిన నేను ఒంటరి కాదుగా? వేల యేళ్ళ ప్రేమికుల వియోగం పలికిందాక్షణం నా గుండెలో.

తనెళ్ళిపోయే క్షణానికే తెలిసినా ? ఎందుకు చెప్పలేకపోయాను? చెప్పి అతడిని ఆపాలని కూడా ఎందుకనుకోలేదు? ఎలా సర్వైవ్ అయ్యాను... అంత ధైర్యం ... మొండితనం ఎందుకు? ఎలాగైనా అతడికి దగ్గరగా వుందామనుకున్నానా? ఎందుకు కాదనుకోలేకపోయాను?? అన్ని ప్రశ్నలూ నా బుజ్జి తండ్రి దగ్గరే ఆగిపోయాయి...వాడే నా అన్ని ప్రశ్నలకీ జవాబు... వాడిరూపంలో నా ప్రేమని సజీవంగా నిలుపుకున్నాను. ప్రతి పరిచయం తప్పకుండా ఏదో రూపు తీసుకోవాలనేముంది. ప్రతి కలయికా చివరంటా మిగులుతుందని ఆశేది? కలిసుంటేనే జీవితం... పెళ్లే పర్యవసానం– ఇలాంటి మూసల్లో ఒదగని కథలూ వుంటాయి, నాలాంటి వాళ్ళకి–

చిన్నప్పుడు అక్షరాలు ముత్యాల్లా ఉండాలని చెవి మెలేసినా నా కొక్కిరాయి రాతే అందంగా అనిపించి మురిసిపోయేదాన్ని. జీవితం కూడా అదే చేత్తో కదా రాసుకున్నాను...

గజిబిజిగా వుంటే మాత్రమేం....ఈ జీవితం నాది!

❖

చిత్రరథస్వామి



వాడ్రేవు సుందర్రావు

"చిత్రరథస్వామి సూర్యుడా?"

"అవును. చిత్రరథస్వామి తప్పక సూర్యుడే!" ఆ యువకుడి గొంతు గట్టిగా విన్పిస్తోంది.

"చిత్రరథస్వామి శివుడు," దృఢంగా పలికింది మరొక యువకుడి స్వరం.

"కాదు. చిత్రరథస్వామి సూర్యుడు."

"కాదు. చిత్రరథస్వామి శివుడు."

"కాదు. సూర్యుడు..."

"కాదు. శివుడు..."

"సూర్యుడు..."

"శివుడు..."

"కాదు..."

అడ్డూ ఆపూ లేకుండా, ఇద్దరు యువకుల మధ్య సాగుతున్న చర్చ అది. మాట్ల వేడిలో పడి, మంచి మర్యాదల్ని మరచిపోయారు ఆ ఇద్దరు యువకులూ.

జరుగుతున్న సన్నివేశాన్ని చూస్తూ నిలబడిపోయాడు సముద్రగుప్తుడు. గుప్తసామ్రాజ్య చక్రవర్తి సముద్రగుప్తుడు. ఉత్తరభారతదేశంలో మహాసామ్రాజ్యంగా కీర్తించబడుతున్న గుప్తసామ్రాజ్యంతో సంతృప్తి చెందక, దక్షిణభారతదేశాన్ని కూడా సంపూర్ణంగా సాధించాలని, మహాసైన్యసమేతుడై కదిలివచ్చాడు సముద్రగుప్తుడు.

లక్షల సంఖ్యలో, లెక్కకు మించిన గజాశ్వాలతో దక్షిణభారతం వైపు దండయాత్ర చేసిన గుప్తసైన్యానికి ఒక్కొక్క నగరమే వశమైపోయింది. ఒక్కొక్క స్వతంత్ర్యరాజ్యమే సామంత రాజ్యమయ్యింది.

అపారమైన ఆతడి సేనావాహినుల ముందు కోసలరాజైన మహేంద్రుడు ఓడిపోయాడు. మహాకాంతర పాలకుడైన వ్యాఘ్రరాజు లొంగిపోయాడు. ఎరడపల్లి రాజు దమనుడు, అవముక్త దేశాధిపతి నీలుడు, దేవరాష్ట్ర పాలకుడైన కుబేరుడు క్రమంగా సముద్రగుప్తుడి సైనికశక్తికి దాసోహమన్నారు.

అష్టాదశశక్తిపీఠాలలో ఒకటిగా వెలుగొందుతూ, పురూహుతికాదేవి కొలువై ఉన్న పాదగయాక్షేత్రమైన పిష్ఠపురం కూడా సముద్రగుప్తుడికి లొంగిపోయింది.

విజయోత్సాహంతో గుప్తసైన్యాలు క్రమంగా గోదావరిని దాటి, శాలంకాయన సామ్రాజ్య రాజధానియైన వేంగిపట్టణానికి చేరాయి.

అంతవరకూ యుద్ధాభిలాషతో, విజయకాంక్షతో, సామ్రాజ్యలోభావ్యసంగంతో ముందుకు సాగిన సముద్రగుప్త చక్రవర్తికి, వేంగి చేరేసరికి ఏదో తెలియని భీతికల్గింది. వేంగి చేరడంతోనే కాదు. అసలు గోదావరిని సమీపించినప్పుడే అంత గొప్ప వీరుడి గుండెలోనూ ఏదో అలజడి కన్పించింది.

అందుకే అతడు వేంగి చేరగానే యుద్ధానికి సిద్ధం కాలేదు. యుద్ధానికి ముందే అతడికి వేంగిని చూద్దామనిపించింది. ఎవరికీ చెప్పకుండా, ఎవరితోనూ మాట్లాడకుండా మారువేషంలో వేంగిలో ప్రవేశించాడు. శాలంకాయనుల ఇష్టదైవం చిత్రరథస్వామి. మారువేషం ధరించిన సముద్రగుప్తుడు, చిత్రరథస్వామికి నమస్కరించి గుడిమెట్లు దిగివస్తున్నప్పుడు, జరుగుతున్న సన్నివేశాన్ని చూశాడు.

చిత్రరథస్వామి శివుడా లేకపోతే సూర్యుడా అన్నది తెలుసుకోవాలన్న కుతూహలంతో మెట్లమీద నిలబడి జరుగుతున్న సన్నివేశాన్ని, సాగుతున్న వారి వాదనను చూశాడు.

తొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లు, వారివాదన క్రమంగా పెరిగి తుదకు ఘర్షణకు దారితీసింది. సరిగ్గా అదే సమయానికి అటువైపుగా వెడుతున్న ఓ పల్లకి ఆగింది. అందులో నుండి ఓ వ్యక్తి దిగి ముందుకొచ్చాడు.

అంతవరకూ ఘర్షణ పడుతున్న ఆ ఇద్దరు శిష్యులూ, పల్లకీ దిగిన వయోవృద్ధుడ్ని చూసి మౌనంగా నిలబడిపోయారు. ఆ వృద్ధుడే వేంగినగర విశ్వవిద్యాలయ కులపతి. జ్ఞానసాగరుడు అతడు.

అంతవరకూ వాదించుకొన్న యువకులు ఇద్దరూ ఆ వృద్ధుడి శిష్యులే.

"పరమపవిత్రమైన ఆ ఆలయప్రాంగణంలో ఏమిటయ్యా ఇది?" అనునయంగా ప్రశ్నించినా, వృద్ధుడి గొంతులో కోపం, బాధ ధ్వనించాయి.

"గురుదేవా! చిత్రరథస్వామి సూర్యుడు కదా" అంటూ అడిగాడు ఓ శిష్యుడు. అతడి మాట పూర్తికాకుండానే రెండవ శిష్యుడు అన్నాడు– "కాదు గురుదేవా ! చిత్రరథస్వామి శివుడు." వాదన మళ్ళీ మొదలయ్యింది.

"ఆగండి! ఏమిటీ పిచ్చితనం?" వృద్ధుడి కంఠం ఈ సారి కటువుగా విన్పించింది. "శిష్యులారా! ఏమిటి మీ మూర్ఖత్వం. నేడో, రేపో, మనపై దండయాత్ర చెయ్యబోతున్న సముద్రగుప్తుడి గురించి ఆలోచించడం మాని, అప్రస్తుతమైన ఈ అంశం గురించి చర్చిస్తున్నారేమిటి? ముంచుకొస్తున్న ప్రమాదాన్ని గుర్తించని మీ వంటి అజ్ఞానులు నా శిష్యులైనందుకు ఎంతో బాధపడుతున్నాను." వృద్ధుడి గొంతులో అంతులేని ఆగ్రహం కన్పించింది.

"క్షమించండి గురుదేవా! మా భావం అదికాదు. ఈ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కబళించి వేయడానికి, విరుచుకుపడుతున్న రాజ్యకాంక్షాపరుడైన సముద్రగుప్తుడ్ని రణరంగంలో పరమశివుడిలా విజృంభించి హతమొనర్చాలా లేక సూర్యభవానుడిలా మాడ్చిమసి చేయాలా అనేది మా ఆలోచన. దానికి చిత్రరథస్వామి స్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేయాలనుకొన్నామే కానీ అన్యథాకాదు. అయినా ఆపద ముంచుకొస్తున్న వేళ అప్రస్తుతమైన వాదవివాదాలతో కాలయాపన చేసినందుకు మమ్మల్ని మన్నించండి" – అంటూ శిష్యులిద్దరూ వృద్ధుడి పాదాలకు నమస్కరించారు.

శిష్యుల దేశభక్తికి వృద్ధుడి హృదయం పరవశించింది.

ప్రాచీనాంధ్ర పాలకులలో ప్రసిద్ధులు శాలంకాయనులు. విదేశీ యాత్రికుడైన టాలెమీ, తన రచనల్లో శాలంకాయనులను "సాలెంకీనాయ్" అని పేర్కొన్నాడు. మైసోలియా దేశంలో (కృష్ణా ప్రాంతం) బెన్‌గొరో (వేంగిపురం) ప్రాంతాన్ని శాలంకాయనులు పరిపాలించారని, టాలెమీ పేర్కొన్నాడు. శాలంకాయన అనేది గోత్రనామం. వీరిది వృషభలాంఛనం. నిజానికి శాలంకాయన అంటే "నంది" అని కూడా చెప్పకోవచ్చు. వీరు చిత్రరథస్వామి భక్తులు. చిత్రరథస్వామి శివుడా, సూర్యుడా అనేది ఒక చర్చనీయాంశం. క్రీ.శ. 320 ప్రాంతంలో శాలంకాయన ప్రభువు హస్తివర్మ తన ప్రరాక్రమంతో శాలంకాయన రాజ్యానికి సుస్థిరత్వం చేకూర్చాడు. ఉత్తర భారతదేశం నుండి, దక్షిణం వైపు దండయాత్ర సాగించి ఒక్కొక్క రాజ్యాన్నే ఆక్రమించిన గుప్తచక్రవర్తి సముద్రగుప్తుడి (క్రీ.శ. 345) అలహాబాద్ ప్రశస్తిలోని వైగేయక హస్తివర్మ– ఈతడే.

"నాయనా! మీ లక్ష్యం..." అని కర్తవ్యం ఉపదేశించబోతున్న తమ గురుదేవుడి మాట పూర్తి కాకుండానే, "సముద్రగుప్తుడి అంతమే మా లక్ష్యం" అంటూ శిష్యులు గట్టిగా అరిచారు. మారువేషంలో ఉన్న సముద్రగుప్తుడు ఇంక అక్కడ ఒక్కక్షణం కూడా నిలబడడానికి సాహిసించలేకపోయాడు.

పాదచారిగా వేంగినగర వీథుల్లో సాగుతున్న అతడి కంటికి మనోహరమైన ఒక దృశ్యం కన్పించింది. ఓ తల్లి తన నిండైన పాలిండ్లను తన కొడుకు నోటికి అందిస్తోంది. ఆ చిన్నారి బాలుడు ఆనందంతో తన కన్నతల్లి స్తన్యాలు గ్రోలుతున్నాడు. ఎంత అందంగా ఉంది ఆ దృశ్యం. నవమాసాలు మోసి, జన్మనిచ్చి, జన్మించిన ఆ శిశువుకు జీవితమిచ్చే స్త్రీమూర్తి భగవంతుడి సృష్టిలో ఎంత గొప్పది.

అలా సాగుతున్న సముద్రగుప్తుడి ఆలోచనపై ఎవరో కొరడాతో కొట్టినట్లు అన్పించింది. బిడ్డకు పాలిస్తున్న ఆ తల్లి అంటోంది కదా– "నాయనా ! తాగు. కడుపునిండా పాలు త్రాగు. ఇవి నీతల్లిపాలు మాత్రమే కాదు. ఆంధ్రుల పౌరుష ప్రతాపాలు రంగరించుకొన్నపాలు. ఈ జాతికోసం ప్రాణాలు అర్పించే వీరాధివీరుల కోసం, వీరత్వం రంగరించినపాలు. తండ్రీ! ఈ రోజు ఈ వీరతాక్షల్ని గ్రోలి, రేపటిరోజే కత్తిబట్టి కదనరంగానికి కురికి సముద్రగుప్తుడ్ని చీల్చి చెండాడాలి."

అది విన్న గుప్తచక్రవర్తి నిలువునా నీరైపోయాడు. క్షణం ఆగడం కూడా ఇష్టం లేక వడివడిగా అడుగులు వేశాడు.

ఎదురుగా కొందరు కుర్రాళ్ళు ఏదో ఆట ఆడుతున్నారు. గుప్త చక్రవర్తికి ఆ ఆట ఏమిటో అర్థం కాలేదు. కానీ, ఆడుతున్న పిల్లల కళ్ళలో కన్పించిన ఓ చిత్రమైన పట్టుదల అతడ్ని ఎంతో ఆకర్షించింది. అందుకే అలా ఎండలో నిలబడిపోయాడు. అది గోటీబిళ్ళ ఆట. కొంతమంది పిల్లలు ఓ వైపు నిలబడ్డారు. మరోవైపు ఓ కుర్రాడు ఓ చిన్న వెదురుముక్కను కొట్టడానికి చేతిలో ఓ కర్రతో నిలబడ్డాడు. ఆ కర్రతో, ఆ చిన్న వెదురుమొక్కను కొట్టడానికి ఎంతో ఏకాగ్రతతో ఆలోచిస్తున్నాడు. వాడి దృష్టి క్రమంగా తీక్షణమయ్యింది.

చక్రవర్తి వాడినే చూస్తున్నాడు. వాడికళ్ళలో కన్పించే ఏకాగ్రదృష్టిని అంతకన్నా ఏకాగ్రతతో పరికిస్తున్నాడు చక్రవర్తి. క్షణంలో వాడి దృష్టి ఆ కర్ర చివరన నిలచింది. లాగి ఒక్క దెబ్బ కొట్టాడు. కర్రముక్క ఎగిరిపోయింది. చక్రవర్తికి తనే స్వయంగా విజయాన్ని సాధించిన అనుభూతి కలిగింది. అయితే ఆ అనుభూతి క్షణం కూడా నిలబడలేదు.

"భళిరా! రామభద్రా! భళీ! ఈ రోజు ఇలా గురిచూసి గోటీబిళ్ళ కొట్టినట్టే, రేపు ఆ సముద్రగుప్తుడి తలకొట్టాలి," అంటున్న ఆ కుర్రాడి మాటలు విని, సముద్రగుప్తుడికి తలపైన పిడుగులు పడినట్లైంది. ఇంక అక్కడ ఉండలేక, వేగంగా మరోవైపు కదలిపోయాడు చక్రవర్తి.

అక్కడ కొంతమంది యువకులు ఉప్పుపట్టీ ఆడుతున్నారు. శత్రువుల సైనిక వ్యూహాలలో చొరబడి, చెర్రాడి విజయం సాధించడం ఆ ఆట లక్ష్యం. గుప్త సేనానులు ఎటువంటి వ్యూహాలు రచించగలరో, అటువంటివన్నీ రేఖా మాత్రంగా కన్పిస్తున్నాయి. గుప్తచక్రవర్తి తలఎత్తి దూరంగా చూస్తే, కొందరు యువకులు కోతికొమ్మచ్చి ఆడుతున్నారు. ఎంతటి ఎత్తైన కోటగోడనైనా లంఘించగల సామర్థ్యం సంపాదించుకోవడమే ఆ క్రీడా లక్ష్యం. క్రీడాకారులందరూ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. యుద్ధమంటే వారికి భయం లేనట్లుంది. యుద్ధరంగం కూడా వారికొక క్రీడావేదికేనేమో.



ఈ పాలా లెంతచేవెక్కించుకొన్నవో. గుండె
వ్రయ్య సముద్రగుప్తు డడలె
ఈ నేల పావిత్ర్యమెంత కుంభించెనో చిత్రరథ
స్వామి సేవలుకొనె....

ఈ పద్య పాదాలు – కవి సామ్రాట్ విశ్వనాథవారి 'ఆంధ్రప్రశస్తి' లోనివి. తాడేపల్లిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న కవి, గొప్ప నటులు, నాటక ప్రయోక్త వాడ్రేవు సుందర్రావు రచయితగా లబ్ధప్రతిష్టులే అయినా, ప్రచారానికి దూరంగా ఉండే స్వభావం. గొప్ప సాహితీవేత్తలైన వాడ్రేవు వీరలక్ష్మీదేవి, వాడ్రేవు చినవీరభద్రుడుల సోదరులు. 'ఆంధ్రప్రశస్తి' లోని పద్యాలు, చరిత్ర స్ఫూర్తిగా అల్లిన చిత్రరథస్వామి కథ ఆయన ప్రతిభకి నిదర్శనం.

సముద్రగుప్తుడి గుండె బరువెక్కింది. అంతులేని ఆలోచనలతో వేంగి నగర వీథుల్లో అస్థిమితంగా తిరుగాడాడు. ఓ వీథిలో తాలింఖానాలు నడుస్తున్నాయి. వస్తాదులు వంటికి నూనె పట్టించుకొని శరీరం నుండి చెమటలు ధారగా కారేలా వ్యాయామ శిక్షణ చేస్తున్నారు. మరో వీథిలో కమ్మర్లు ఇనుమును కాల్చి , కమ్మెచ్చులు తీసి, కత్తులు, కటార్లు కోస్తున్నారు. ఎర్రగా కాలిన ఇనుపబద్దీ మీద సుత్తితో కొడుతున్న ఓ శ్రామికుడు, సుత్తి దెబ్బ వేస్తున్నప్పుడల్లా ఉస్సురని నిట్టూరుస్తూ "సముద్రగుప్తా! చావు... చచ్చిపో..." అంటున్నాడు.

ఆంధ్రుల స్వాతంత్ర్య దీక్షచూసి, వారి గుండెలనిండా నిండి ఉన్న అఖండమైన ధైర్యం చూసి, ఖ్యాతివహించిన గుప్త చక్రవర్తి గుండె లయ తప్పింది. అతడి ధైర్యం అధైర్యంమయింది. ఆ రాత్రి అతడి పాలిట కాళరాత్రి అయ్యింది.

మరుసటిరోజు తెలతెలా తెల్లవారింది.

తిరుగులేని పరాక్రమంతో ఎన్నో రాజ్యాలను జయించిన సముద్రగుప్త చక్రవర్తి, వేంగినగర ప్రధాన ద్వారం ముందు సకలాయుధోపేతుడై, సమస్త సైన్యాలతో నిలబడ్డాడు.

యుద్ధానికి కాదు సుమా! స్నేహానికి; వెంగిపాలకుడైన హస్తివర్మతో స్నేహానికి.

చిత్రరథస్వామి సాక్షిగా వీరాధివీరులైన ఆంధ్రులకు స్నేహహస్తం అందించడానికి!

❖

తెలుగు జాతి కీర్తిపతాక

'వీరచక్ర' తాతా పోతురాజు

విర్రవీగిన పాకిస్తాన్‌కు గర్వభంగం చేసిన తెలుగు వీరుడు



అమెరికా నుంచి దిగుమతి చేసుకొన్న అధునాతన ఆయుధ సంపత్తి గర్వంతో పాకిస్తాన్ తొలి మిలటరీ డిక్టేటర్ ఫీల్డ్ మార్షల్ అయుబ్‌ఖాన్, భారత్‌తో యుద్ధానికి తలపడి ఇప్పటికి యాభై ఏళ్లు. మడమ తిప్పని భారత సైనికుల పోరాటపటిమతో పాకిస్తాన్ శృంగభంగమైంది. దాదాపు నాలుగు వేల సైనికుల్ని ఆ దేశం కోల్పోయింది. ఆయుధాల విషయానికొస్తే 400 యుద్ధట్యాంకులు ఎక్కువగా ధ్వంసమయ్యాయి. మిగిలినవి పట్టుపడ్డాయి. నలభై యుద్ధవిమానాలు కూలిపోయాయి. పాకిస్తాన్ సైనికదళాల మనోధైర్యం దిగజారిపోయింది. భారత్ విజయానికి చేరువవుతున్న వేళ, తాష్కెంట్ ఒప్పందంతో యుద్ధం అర్ధంతరంగా ఆగిపోయినా, ఇంతటి ఘనవిజయానికి కారణం భారత సైనికుల మొక్కవోని విజయదీక్ష, ప్రాణాలకు వెరవని సాహసం. 1965 నాటి ఆ యుద్ధంలో పాల్గొన్న తెలుగు బిడ్డలు ఎందరో ఉన్నారు. వారిలో భారత ప్రభుత్వంచే 'వీరచక్ర' అవార్డు పొందిన తాతా పోతురాజు దేశం గర్వించదగ్గ ఆంధ్రుడు. అరివీర భయంకరమని, శత్రుదుర్భేధ్యమని గొప్పలుపోయిన అమెరికన్ శాబర్‌జెట్ యుద్ధవిమానాన్ని నేలకూల్చి, పాకిస్తాన్ పీచమణచటానికి దారిచూపిన పోతురాజు సాహసానికీ యాభై ఏళ్లు. ప్రస్తుతం 74 ఏళ్ల వయసులో తెనాలిలో విశ్రాంత జీవితం గడుపుతున్నారు. పాకిస్తాన్ యుద్ధం, అందులో పోతురాజు సాహసం ఆనాటి ప్రజలకు ఒక జ్ఞాపకం. నేటి యువతకు స్ఫూర్తిదాయకం.

పేద రైతు కుటుంబం...

గుంటూరు జిల్లా తెనాలి డివిజనులో సముద్ర తీరానున్న నిజాంపట్నం గ్రామం పోతురాజు స్వస్థలం. తలిదండ్రులు లక్ష్మీదేవమ్మ, తాతా వీరయ్య. సాధారణ రైతుకుటుంబం. వీరికి అయిదుగురు కుమారులు, కుమార్తె. నాలుగో కుమారుడు పోతురాజు. 1940 డిసెంబరు 12న జన్మించాడు. పెద్ద కుటుంబం. అయిదెకరాల భూమి ఉంది. మరో ఇరవై ఎకరాలు కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసేవారు. అంత వ్యవసాయం చేసినా, ఆ కుటుంబానికి అస్తుబిస్తుగానే ఉండేది. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూ పోతురాజు ఎస్ఎస్ఎల్‌సీ (స్కూల్‌ఫైనల్) వరకు వచ్చాడు. చదువుకుంటే ఇంకా పై చదువులు చదివిద్దామని తండ్రి వీరయ్య ఆశ. పోతురాజుకేమో పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. అలాగని ఏం చేయాలో తెలియదు. ఇప్పట్లోలా ఆ రోజుల్లో లక్ష్యాల నిర్ణయం ఉండేది కాదు. అయితే పోతురాజు పెదనాన్న గారి ఇద్దరు కొడుకులు సైన్యంలో పనిచేశారు. పెద్దకొడుకు తాతా పెదసోమయ్య 1942లో రెండో ప్రపంచ యుద్ధంలో వీరమరణం పొందాడు. రెండో కొడుకు యుద్ధం తర్వాత తిరిగొచ్చాడు. యుద్ధం కోసం తీసుకున్న సైనికుల్ని ఆ తర్వాత తిప్పి పంపారు. వారి గురించి తెలిసిన పోతురాజు సైన్యంలో చేరి యుద్ధం చేయాలి అనుకుంటూ ఉండేవాడు.

మలుపు తిప్పిన పొలం పని...

ఒకరోజు తండ్రితోపాటు వేరుశెనక్కాయ పీకేందుకని పోతురాజు పొలం వెళ్లాడు. ఆరోజుతో తన జీవితం కొత్త మలుపు తీసుకోబోతుందని వెళ్లేముందు అతడికి తెలియదు. పొలం వెళ్లగానే నడుంవంచి పనిలోకి దిగారు. వేరుశెనగ పీకి ఆరబెట్టారు. అంతలో అటుగా వెళుతున్న బావాజీపాలెం సైనికులు అక్కడ ఆగారు.

నిజాంపట్నంకు పక్కనే బావాజీపాలెం గ్రామం ఉంది. ఆ గ్రామం నుంచి యువకులు పెద్దసంఖ్యలో సైన్యంలోకి వెళ్లారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న సైనికుల్లో ఆ గ్రామంనుంచి కూడా ఉన్నారు. ఆ స్ఫూర్తితో ఇంటికొకరు చొప్పున సైన్యంలో చేరుతూ వస్తున్నారు. పొలం దగ్గర ఆగి, వేరుశెనక్కాయలు అడిగి తీసుకున్న సైనికులను చూసిన పోతురాజు కుతూహలంతో వారితో మాట కలిపాడు. 'నేను మిలటరీలో చేరటానికి పనికొస్తానా?' అన్నది ముందుమాట. 'ఓ భేషుగ్గా పనికొస్తావు' అని సమాధానం రాగానే సంతోషమేసింది. మిలటరీలో చేరితే ఏం చేస్తారు? చేరటానికి ఎంతవరకు చదువుకోవాలి? అనే ప్రశ్నలతో ఆ విశేషాలను తెలుసుకొన్నాడు. వారు వెళ్లాక అటే చూస్తూ కాసేపు ఆలోచించిన పోతురాజుకు తానూ సైన్యంలో చేరి, శత్రుదేశాలతో యుద్ధం చేయాలనే కోరిక అప్పటికప్పుడు పుట్టి, బలీయంగా మారిపోయింది. అదేరోజు గుంటూరులో మిలటరీ సెలక్షన్స్ ఉన్నాయని కూడా సైనికుల మాటల్లో విన్నాడు. ఇకనేం వెళ్లి అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిశ్చయించుకున్నాడు. తండ్రితో చెబితే వద్దంటాడని చెప్పకుండా వెళ్లాలని అనుకున్నాడు. ఎండ పొద్దెక్కే వేళవుతున్నందున ఇంటికెళ్లి తండ్రికి భోజనం తీసుకొస్తానని చెప్పి బయలుదేరాడు. ఇంటికి వెళ్లకుండా నేరుగా గుంటూరు చేరుకున్నాడు. మధ్యాహ్నం ఒంటిగంటైంది. అప్పటికే అక్కడ బావాజీపాలెం కుర్రాళ్లు నలుగురు ఉన్నారు. వారిని చూడగానే ఆయనకు ఒంటరినన్న బెంగ తీరింది. అనుకున్నట్టుగానే మిలటరీ టెస్టులో సెలెక్టయ్యాడు. 'నిజానికి అపుడు నా వయసు 16 ఏళ్లు. వయసు సరిపోనందున 18 ఏళ్లుగా నమోదు చేసుకుంటున్నట్టు అక్కడ అధికారి చెప్పారు..నేను నవ్వేసి ఊరుకున్నాను' అని చెప్పారు పోతురాజు. మిలటరీలోకి తీసుకున్న అందరితోపాటు అదేరోజు సాయంత్రం రైలుకు పోతురాజును శిక్షణ నిమిత్తం నాసిక్ పంపారు. కాంప్ రోడ్డులోని ఆర్టిలరీలో శిక్షణనిచ్చారు. సెలక్షన్స్‌లో ఎంపిక కాని బావాజీపాలెం కుర్రోళ్ల ద్వారా అమ్మానాన్నకు పోతురాజు మిలటరీలోకి వెళ్లినట్టు తెలిసి, చాలా బాధపడ్డారు.

ఇష్టమైన సైన్యంలోకి సిపాయిగా...

1958లో ఈవిధంగా పోతురాజు తనకిష్టమైన సైన్యంలో ప్రవేశించాడు. అక్కడ నిర్వహించిన ప్రత్యేక పరీక్షలోనూ మంచి మార్కులు వచ్చాయి. దీనితో



ఆర్మీ చీఫ్ జనరల్ జే.ఎన్.చౌదరి వెంటబెట్టుకెళ్లి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి పరిచయం చేశారు. అక్కడ జరిగిన సన్నివేశం గురించి చెబుతూ, 'ఇందిరాగాంధీకి నన్ను పరిచయం చేసినపుడు తనకు ఆమె రెండు చేతులు జోడించి నమస్కరించినపుడు, 'హాత్ జోడ్ కే నమస్తే నహీ కర్‌తా! సోల్జర్ సెల్యూట్ కర్‌తా! నై తో షేక్‌హ్యాండ్ లేతా హై!' అని తాను వినమ్రంగా చెప్పానని పోతురాజు చెప్పారు. ఆ మాటలకు ఎంతో సంతోషించిన ప్రధాని ఇందిరాగాంధీ, 'ఓకే! మేరా బేటా బచ్చా! ఆప్ వీరజవాన్ హై! షేక్‌హ్యాండ్ దేతా హూ! అని షేక్‌హ్యాండ్ ఇచ్చినట్టు గతాన్ని గుర్తుచేసుకున్నారు.

'యాంటి ఎయిర్‌క్రాఫ్ట్ గన్' శిక్షణనిచ్చారు. యుద్ధ విమానాలకు సంబంధించిన శిక్షణ అది. ప్రపంచంలో ఏ విమానం సర్వీసులోకి వచ్చినా, దాని పేరు, వివరాలు, ఆకాశంలో విహరిస్తున్నపుడు ఎలా ఉంటుంది? వేగం ఎంత? ఏవిధంగా ఎటాక్ చేస్తుంది? అనే విషయాలను శిక్షణలో నేర్పారు. స్క్రీన్‌పై రకరకాల విమానాలను ప్రొజెక్ట్ చేసి వివిధ సందర్భాల్లో వాటి కదలికలను చూపుతూ, గుర్తించే 'స్పాటింగ్ టెస్ట్'లో పోతురాజుకు నూరుశాతం మార్కులు వచ్చాయి. వెంటనే 27 ఎయిర్ డిఫెన్స్ రెజిమెంట్‌లోకి తీసుకొన్నారు. 1960లో పోస్టింగ్ ఇచ్చారు. రెజిమెంట్‌లో నేనున్న 12వ నంబర్ బ్యాటరీ (రెజిమెంట్‌లో 64 గన్స్ ఉంటే, 18 గన్స్ కలిగిన విభాగాన్ని ఒక బ్యాటరీ అంటారు)కి ఢిల్లీలో పోస్టింగ్ ఇచ్చారు. అక్కడ ఏడాది డ్యూటీ తర్వాత జమ్మూకు పంపారు.

చైనా యుద్ధంలో దక్కని అవకాశం...

1962లో చైనా భారత్‌పై దాడిచేసినపుడు యుద్ధానికి అందరూ సన్నద్ధమైన వేళ, పోతురాజు ఉన్న 27 రెజిమెంట్, యుద్ధంలోకి వెళ్లేందుకు అంబాలా ఎయిర్‌ఫీల్డ్‌కు వచ్చింది. యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ గన్ అవసరం లేదని సైనికాధికారులు నిర్ణయించారు. కేవలం సీనియర్లనే యుద్ధంలోకి తీసుకొన్నారు. దీనితో తక్కువ సర్వీసు కలిగిన పోతురాజుకు ఆనాటి యుద్ధంలో పాల్గొనే అవకాశం లభించలేదు. 'నాకు చాలా బాధనిపించింది...సైన్యంలో చేరిందే యుద్ధం చేయాలని కదా! అవకాశం వచ్చాక వద్దంటే ఎలాగ? అనిపించింది. అయితే ఏం చేద్దాం...సుపీరియర్ల నిర్ణయం పాటించాల్సిందే. అందుచేతనే యుద్ధవిశేషాలను తెలుసుకొంటూ ఉద్విగ్నతతో గడిపాను అన్ని రోజులూ' అని చెప్పారు పోతురాజు.

యుద్ధం చేయాలని మొండికేసి... సాధించి..

ఆ తర్వాత మూడేళ్లకు, అంటే 1965 ఆగస్టు 14 నుంచి భారత సరిహద్దులో పాకిస్తాన్ కాల్పులు ఆరంభించటం, చిలికి చిలికి గాలివానలా తయారై యుద్ధానికి దారితీయడం తెలిసిందే. ఆ సమయంలో పోతురాజు జమ్మూలోని 'కాలిచక్'లోని క్యాంపులో ఉన్నారు. ఆర్మీ మెయిల్ సర్వీసు (కొరియర్)లో విధులు నిర్వర్తిస్తున్నారు. ఏడుగురు సైనికులున్న ఆ బృందానికి పోతురాజు కమాండర్. ఎయిర్‌క్రాఫ్ట్ దాడులు అంత తొందరగా ప్రారంభం కావని అధికారులు నమ్మకంతో ఉన్న సమయంలో సెప్టెంబరు ఒకటో తేదీ నుండి పాకిస్తాన్ ఎయిర్ ఎటాక్ చేయటానికి సిద్ధంగా ఉందని గూఢచార వర్గాల సమాచారంతో అంతా అప్రమత్తమయ్యారు.



శాబర్‌జెట్ దుర్భేద్యమైనదని, దానినెవరూ కూల్చలేరని పాకిస్తాన్ రేడియో అంతకు ముందురోజే గొప్పగా ప్రకటించింది. అలాంటిది కొద్ది గంటల వ్యవధిలోనే సాధారణ 40 ఎం.ఎం యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్‌తో అద్భుతమైన గురితో లక్ష్యాన్ని ఛేధించిన పోతురాజు అందరికీ స్ఫూర్తిని కలిగించాడని సైన్యాధికారులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు.

జమ్ము ఎయిర్‌ఫీల్డ్‌కు, తావి బ్రిడ్జికి ఎయిర్‌క్రాఫ్ట్ గన్స్ వెళ్లాయి. పోతురాజు గన్ కూడా వెళ్లింది. యుద్ధం చేయకుండా డాక్ సర్వీసులో కొనసాగేందుకు ఆయనకు మనసొప్పలేదు. రెజిమెంట్ కమాండర్‌ను కలిశాడు. తాను కూడా యుద్ధం చేయాల్సిందేనని పట్టుబట్టాడు. యుద్ధరంగంలోకి వెళతానని కచ్చితంగా ప్రకటించిన పోతురాజును చూసిన కమాండర్ కళ్లవెంట నీళ్లు జలజలా రాలాయి. 'యుద్ధం అంటే చంకల కింద ఉల్లిగడ్డలు పెట్టుకొని జ్వరం తెచ్చుకుంటున్న రోజుల్లో నీలాంటి ధైర్యసాహసాలు, దేశభక్తి కలిగిన సైనికులు ఈ దేశానికి ఎంతో అవసరం' అంటూ పోతురాజు భుజం తట్టిన కమాండర్, యుద్ధానికి వెళ్లేందుకు ఛార్జి తీసుకోమని ఆదేశించారు. అలా, పోట్లాడి మరీ యుద్ధంలో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారు పోతురాజు.

కీలకమైన తావి బ్రిడ్జి రక్షణలో...

దేశంలోని కీలకమైన పఠాన్‌కోట ఎయిర్‌ఫీల్, జమ్మూతావి బ్రిడ్జి, జమ్మూ ఎయిర్‌ఫీల్డ్, అకునూల్ బ్రిడ్జి, ఉధంపూర్ ఆమ్యేషన్ సెంటర్‌ను రక్షించటం 27 ఏడీ రెజిమెంటుకు ఇచ్చిన టాస్క్. 1965 సెప్టెంబరు ఒకటో తేదీన తావి బ్రిడ్జి రక్షణ డ్యూటీ అప్పగించారు. అది చాలా కీలకమైన రక్షణ బాధ్యత. రెండు పర్వత శిఖరాల మధ్య గల తావి నదిపై బ్రిడ్జిని కూల్చితే కాశ్మీర్‌లోకి రాకపోకలు బంద్ అవుతాయి. మళ్లీ బ్రిడ్జిని నిర్మించేలోగా కాశ్మీర్‌ను ఆక్రమించుకోవాలనేది పాకిస్తాన్ వ్యూహం. అందుకే అక్కడ ఎయిర్ ఎటాక్ అవకాశం ఉంటుందన్న భావనతో రక్షణ, ఎదురుదాడి వ్యూహరచన చేశారు. తొమ్మిది ఎయిర్ డిఫెన్స్ గన్స్ డిప్లాయ్ (నిర్ణయించిన ప్రదేశంలో సిద్ధం చేయటం) చేశారు. సదరు యుద్ధంలో పోతురాజు గన్‌కి జమ్మూలోని వైష్ణవదేవి గుడి ఉన్న కొండపై ఒక మూలన దిగువనుంచి సుమారు 2000 కిలోమీటర్ల ఎత్తులో పోస్టు దొరికింది. అక్కడ తన గన్‌ను డిప్లాయ్ చేశారు. ఆ గన్‌కు కమాండర్ పోతురాజు, మరో ఏడుగురు సిపాయిలున్నారు. ఛార్జి తీసుకొన్న కొద్దిసేపటికే పాక్ విమానాలు రెండు భూమి నుంచి అయిదువేల అడుగుల ఎత్తులో రౌండ్ వేసి వెళ్లాయి. దీనితో ప్రతి క్షణం అప్రమత్తంగా వ్యవహరించసాగారు.

గురితప్పని లక్ష్యంతో పేలిన పాక్ విమానం...

అనుకున్నట్టుగానే సెప్టెంబరు 5వ తేదీన ఉదయం ఆరున్నర గంటల సమయం...పక్షులు గూళ్లు విడిచి వెళుతున్న మసక వెలుతురు...శత్రుదేశమైన పాకిస్తాన్ యుద్ధవిమానాలు రెండు, పక్షుల్లాగ కొండలను చాటుచేసుకొని భారత భూభాగంలోకి దూసుకొస్తున్నాయి. శత్రుదుర్భేద్యంగా పేరుపడిన శాబర్‌జెట్ ఫైటర్ విమానాలవి. జమ్మూ-కాశ్మీర్‌లోని కీలకమైన తావి బ్రిడ్జిని ధ్వంసం చేయటం వాటి లక్ష్యమని అర్థమైపోయింది. అక్కడ శిఖరంపై నుంచి పోతురాజు ఎయిర్ క్రాఫ్ట్ గన్ భీకరంగా గర్జించింది. మూడువేల అడుగుల ఎత్తులో 1300 కిలోమీటర్ల వేగంతో వస్తున్న శాబర్‌జెట్ ఫట్‌మంటూ పేలిపోయింది. ఫర్లాంగు దూరంలోని సిటీలో పడింది. భారత జవాన్లు కేరింతలు కొట్టారు. విమానం పడిపోవటం చూసిన స్థానికులు 'హిందూస్థాన్ ఫౌజ్ కీ జై' అంటూ జయజయధ్వానాలతో కొండ ఎక్కి రాసాగారు. వారిని గమనించిన పోతురాజు, ట్రూపు కమాండర్ నిలువరించి, వెనక్కుపంపారు. తర్వాత పత్రికా విలేకరులు గన్ దగ్గరకు వచ్చి పోతురాజును అభినందించారు. 'ఎలా ఫీలవుతున్నారు?' అని అడిగిన ప్రశ్నకు, ' నా డ్యూటీ నేను చేశాను' అని మాత్రమే ఆ వీరసైనికుడు చెప్పారు.

స్ఫూర్తినిచ్చిన పోతురాజు సాహసం...

అమెరికా నుంచి దిగుమతి చేసుకొన్న అరివీర భయంకరంగా ప్రచారంలో ఉన్న అధునాతన శాబర్‌జెట్ విమానాలను, మన 1942 నాటి పాత, సాధారణ గన్‌లతో కూల్చటం సాధ్యం కాదనే అపనమ్మకంతో కొంత అధైర్యంగా ఉన్న నాటి భారత సైన్యానికి పోతురాజు గురితప్పకుండా లక్ష్యాన్ని ఛేధించటం ఎనలేని స్ఫూర్తినిచ్చింది. ఆ గన్స్‌ను ఎల్60 గన్స్ అంటారు. నిముషానికి 120 రౌండ్లు ఫైర్ చేస్తుంది. అయినా

ఆ గన్‌తోనే శాబర్‌జెట్‌ను కూల్చిన ఉత్సాహంతో అప్పటి 27 ఎయిర్ డిఫెన్స్ రెజిమెంట్ మొత్తం 12 పాక్ యుద్ధవిమానాలను కూల్చింది. ఇంతగా గురితప్పకుండా లక్ష్యాన్ని కొట్టటం వెనుక ఒక మీమాంస నడిచింది. అది చాలా ఆసక్తికరం , పోతురాజు సాహసానికి నిదర్శనం కూడా! ఉదయం 6.30 గంటల ప్రాంతంలో మసక వెలుతురులో పాకిస్తాన్ దిగుమతి చేసుకొన్న శాబర్‌జెట్ యుద్ధవిమానాలు రెండు, రాడార్లకు అందనంత తక్కువ ఎత్తులో దూసుకొస్తుండటాన్ని బైనాక్యులర్‌లో గమనించిన పోతురాజు ఉలిక్కిపడ్డాడు. కొండలను చాటుచేసుకుంటూ వస్తున్న ఆ విమానాల గురించి అప్పటికి ఎలాంటి వార్నింగూ రాలేదు. రాడార్ కమ్యూనికేషన్, వైర్‌లెస్ కమ్యూనికేషన్, ఓపీ కమ్యూనికేషన్ అని మూడురకాల సమాచార సాధనాలు గన్‌కు ఎటాచ్ అయి వుంటాయి.

ఎలాంటి సిగ్నల్స్ రాకపోవటంతో తానే కమాండర్‌ను సంప్రదించాడు. శాబర్‌జెట్‌ల గురించి సమాచారం లేదు. 'కచ్చితంగా గుర్తించగలిగితేనే కొట్టు...ఆ బాధ్యత నీదే' అన్న సమాధానం వచ్చింది. శిక్షణలో నేర్చుకొన్న పరిజ్ఞానంతో అప్పటికే వాటిని శాబర్‌జెట్ విమానాలుగా లీలగా పోల్చుకున్నాడు పోతురాజు. స్పష్టంగా కనిపెట్టేవరకు వేచివుండాలంటే, ఈలోగా తావి బ్రిడ్జిపైకి బాంబు దాడి జరిగే ప్రమాదం లేకపోలేదు. ఈలోగా మనమే దాడి చేస్తే, ఒకవేళ అది భారత్ విమానమైతే? ఆత్మహత్యా సదృశ్యమే! ఎందుకంటే, పాకిస్తాన్ శాబర్‌జెట్‌ను పోలిన భారత మిస్టిరియర్ విమానం యుద్ధంలో ఉంది. రెండింటినీ పోల్చటం చాలా కష్టం. అన్నదమ్ముల్లా ఉంటాయి. అందుకే మీమాంస ఏర్పడింది. శాబర్‌జెట్‌కు నోరు కొంచెం పెద్దగా ఉంటుంది. చివరకు అది పాకిస్తాన్

యుద్ధవిమానమేనని నూలువార మొగ్గు చూసిన మేధస్సునే నమ్మిన పోతురాజు ఫైరింగ్ ఓపెన్ చేశాడు. మొదటి శాబర్‌జెట్ కెనోపి (పైలట్ కూర్చుని నడిపే క్యాబిన్)పై గురితప్పకుండా పేలిన గుండుకు ఆ విమానం జమ్మూ సిటీలో ఫర్లాంగు దూరంలో కుప్పకూలిపోయింది. రెండో విమానం డైవ్ కొట్టి గన్ రేంజ్‌కు దూరంగా వెళ్లిపోయింది.

తాష్కెంట్ ఒప్పందంతో ఆగిన యుద్ధం..

శాబర్‌జెట్ దుర్భేధ్యమైనదని, దానినెవరూ కూల్చలేరని పాకిస్తాన్ రేడియో అంతకు ముందురోజే గొప్పగా ప్రకటించింది. అలాంటిది కొద్ది గంటల వ్యవధిలోనే సాధారణ 40 ఎం.ఎం యాంటీ ఎయిర్ క్రాఫ్ట్ గన్‌తో అద్భుతమైన గురితో లక్ష్యాన్ని ఛేధించిన పోతురాజు అందరికీ స్ఫూర్తిని కలిగించాడని సైన్యాధికారులు ఆయనను అభినందనలతో ముంచెత్తారు. అక్కడ్నుంచి భారత సేనలు విజృంభించాయి. పాక్ సేనలను కకావికలు చేస్తూ ఒక్కో ఏరియాను స్వాధీనం చేసుకొంటూ సియాల్‌కోట వరకు వెళ్లాయి. ఇన్‌ఫాంట్రి ట్రూప్స్ ఆర్టిలరి గన్స్ అడ్వాన్స్ అవుతున్నవాటిపై పాకిస్తాన్ యుద్ధవిమానాలు బాంబులు వేసి వారిని ముందుకు పోకుండా నిలువరిస్తున్నాయి. వాళ్లపై బాంబులు వేయకుండా కవరింగ్ ఫైరింగ్ ఇచ్చేందుకు పోతురాజు బ్యాటరీ వెళ్లి గన్స్ డిప్లాయ్ చేశారు. మరోవైపు లాహోర్ వరకు మన సేనలు వెళ్లాయి. ఒకవిధంగాపాకిస్తాన్ పూర్తిగా మన స్వాధీనంలోకి వచ్చిందని అనుకుంటున్న తరుణంలో తాష్కెంట్ ఒప్పందంతో యుద్ధం ఆగిపోయింది. మన సైన్యం వెనక్కు తిరిగి వచ్చేసింది. పాకిస్తాన్‌కు గర్వభంగం జరిగి పరాజయం అంచుకు వెళ్లిన ఆ సమయంలో అయూబ్‌ఖాన్ ప్రాధేయపడటంతో అమెరికా, రష్యాలు జోక్యం చేసుకుని చేసిన విజ్ఞప్తి కారణంగానే తాష్కెంట్ ఒప్పందానికి దారితీసిందని అప్పటివారు చెబుతుంటారు.

వరించిన 'వీరచక్ర' పురస్కారం..

శాబర్‌జెట్‌ను పోతురాజు కూల్చిన వైనం పత్రికల్లో ప్రముఖంగా రావటంతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు తెలుగు బిడ్డ సాహసం తెలిసొచ్చింది. సెప్టెంబరు 17 లేదా 18 తేదీన భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ నుంచి పోతురాజుకు 'వీరచక్ర' అవార్డును ప్రకటిస్తూ ఉత్తర్వులు కమాండింగ్ అధికారికి వచ్చాయి. ఈ ఆదేశాలను కమాండింగ్ అధికారి అందరికీ చదివి వినిపించి, పోతురాజు డిటాచ్‌మెంటులో ఉన్న అందరికీ శుభాకాంక్షలు చెప్పారు. మిగతా సైనికులు ఆరుగురికి పదోన్నతి కల్పించి సంతోషపెట్టారు. ఆ యుద్ధంలో 27- ఎయిర్ డిఫెన్స్ రెజిమెంట్ పాకిస్తాన్ యుద్ధవిమానాలను కూల్చి ప్రత్యేక ప్రశంసలందుకొంది.

ఆంధ్ర రాష్ట్రంలో 'వీరో'చిత సత్కారాలు..

అదే ఏడాది అక్టోబరు-నవంబరు నెలల్లో పోతురాజుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి



ప్రస్తుతం తెనాలిలో విశ్రాంత జీవితం గడుపుతున్న తాతా పోతురాజు

ఆహ్వానం లభించింది. దీనితో కమాండింగ్ అధికారి తనకు 40 రోజులు సెలవు మంజూరుచేశారు. సొంత రాష్ట్రానికి వచ్చిన వీరుడికి ఆ రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఢిల్లీ ప్లాట్‌పాం నుంచే మొదలైన సత్కారం ఆనాడు రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో కొనసాగింది. నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన సత్కారంలో ఆనాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర రాష్ట్రం సబ్‌ఏరియా కమాండ్ బ్రిగేడియర్ జి.ఎం.సయ్యద్, ఇతర మంత్రులు, హైదరాబాద్ కార్పొరేషను మేయరు సరోజిని పుల్లారెడ్డి సత్కరించారు. రాష్ట్రంలోని పలు ముఖ్యపట్టణాలన్నీ పోతురాజును గౌరవించుకుని మురిసిపోయాయి. అప్పట్లో ఒంగోలులో తనకు జరిగిన సన్మానాన్ని మరువలేనని పోతురాజు చెబుతారు. 'ఒక ట్రక్కుపైన ఎయిర్‌క్రాఫ్ట్ ఏర్పాటుచేసి, నన్ను కూర్చుండబెట్టి, వేలాది ప్రజల సమక్షంలో చేసిన ఊరేగింపు మరువలేని అనుభూతి'గా చెప్పారు. ఆ సన్మానాల అనంతరం తిరిగి వెళ్లి రెజిమెంటులో రిపోర్టు చేశాక, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు గౌరవించి ఇచ్చిన నగదు, ఖరీదైన బహుమతుల మొత్తాన్ని జాతీయ రక్షణనిధికి ఇచ్చేశారు పోతురాజు.

భారత రాష్ట్రపతిచే 'వీరచక్ర' ప్రదానం..

1966లో భారత రాష్ట్రపతి కార్యాలయం నుంచి వీరచక్ర మెడల్ అందుకోవటానికి ఆహ్వానం వచ్చింది. 1966 ఏప్రిల్ 21న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి చేతులమీదుగా పతకం ప్రదానం చేస్తారని అందులో పేర్కొన్నారు. పోతురాజు ఉన్న 27 ఎ.డి రెజిమెంటుకు రెండు వీరచక్ర అవార్డులు వచ్చాయి. ఆరోజు సాయంత్రం 5 గంటలకు రాష్ట్రపతి భవన్‌లోని దర్బారు హాలులో రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌చే పోతురాజుకు 'వీరచక్ర' మెడల్ బహూకరించారు. తర్వాత వెంటనే రాష్ట్రపతి నివాసభవనంలో విందుకు ఆహ్వానం లభించింది. ఆ సమయంలో రాష్ట్రపతి వ్యక్తిగత రక్షణ సిబ్బంది వచ్చి పోతురాజు ఎవరు? అని అడిగి మరీ అతడిని రాష్ట్రపతి వద్దకు తీసుకెళ్లారు. అక్కడకు వెళ్లి సెల్యూట్ చేయగానే, తన చెయ్యి పట్టుకుని తన పక్కనే కూర్చోబెట్టుకున్న రాష్ట్రపతి యుద్ధవిశేషాలను, శాబర్‌జెట్ కూల్చిన విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అన్నీ వివరంగా చెప్పిన మీదట ఎంతో సంతోషించి మరోసారి అభినందించారు. తర్వాత ఆర్మీ చీఫ్ జనరల్ జే.ఎన్.చౌదరి వెంటబెట్టుకెళ్లి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి పరిచయం చేశారు. అక్కడ జరిగిన సన్నివేశం గురించి చెబుతూ, 'ఇందిరాగాంధీకి నన్ను పరిచయం చేసినపుడు తనకు ఆమె రెండు చేతులు జోడించి నమస్కరించినపుడు, 'హాత్ జోడ్ కే నమస్తే నహీ కర్‌తా! సోల్జర్ సెల్యూట్ కర్‌తా! నై తో షేక్‌హ్యాండ్ లేతా హై!' అని తాను వినమ్రంగా చెప్పానని పోతురాజు చెప్పారు. ఆ మాటలకు ఎంతో సంతోషించిన ప్రధాని ఇందిరాగాంధీ, 'ఓకే! మేరా బేటా బచ్చూ! ఆప్ వీరజవాన్ హై! షేక్‌హ్యాండ్ దేతా హూ! అని షేక్‌హ్యాండ్ ఇచ్చినట్టు గతాన్ని గుర్తుచేసుకున్నారు.

వివాహం..బాధ్యతలు..ఉద్యోగ విరమణ..

తర్వాత కొంతకాలానికి అంటే 1967 జూన్ 23న కోటేశ్వరమ్మతో పోతురాజు వివాహం జరిగింది. 1971లో బంగ్లాదేశ్ విముక్తి కోసం జరిగిన యుద్ధంలోనూ పనిచేశారు. తర్వాత కుటుంబ బాధ్యతలు పెరిగాయి. తండ్రి మరణంతో మరిన్ని బాధ్యతలు తప్పలేదు. 17 సంవత్సరాల సర్వీసుతో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేయక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయి. చేసేదేమీ లేక తనకెంతో ఇష్టమైన సైన్యంలోంచి 1975 ఆగస్టు ఒకటో తేదీన హవల్దారుగా ఉద్యోగ విరమణ చేశారు. అప్పటికే పోతురాజు కుటుంబం తెనాలిలో స్థిరపడింది. రిటైరయ్యాక ఆంధ్రప్రదేశ్‌లో ఏపీయస్ ఆర్టీసీలో సెక్యూరిటీ సబ్ ఇనస్పెక్టరుగా చేరారు. ఆయనకు ముగ్గురు సంతానం. కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. దాదాపు మరో 23 ఏళ్లు ఆర్టీసీ సెక్యూరిటీలో గడిపి 1998 డిసెంబరు 31న చీఫ్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టరుగా రిటైరయ్యారు. అప్పట్నుంచి తెనాలిలోనే విశ్రాంత జీవితం గడుపుతున్నారు.

'వీరచక్ర' మధుర జ్ఞాపకం...

1965 యుద్ధం తర్వాత అమెరికా నుంచి వచ్చిన ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజినీర్లు, శాబర్‌జెట్‌ను ఎలా కూల్చగలిగావని పోతురాజును ప్రశ్నించి తెలుసుకున్నారు. 'అత్యంత శక్తివంతమైన ఆయుధాలను తాము తయారుచేస్తున్నా, వాటిని వినియోగించే టెక్నికల్ పవర్, ఆలోచనలు భారత సైనికుల దగ్గర ఉన్నాయి' అంటూ వారు మెచ్చుకున్నారని పోతురాజు గుర్తుచేసుకున్నారు.




బి.లక్ష్మీపార్వతి



తానెప్పుడూ అంతే దిక్కులన్నీ పగులగొట్టి పరుగున వచ్చిచేరతాడు
నదిలో తన రక్తాన్ని ప్రాణాన్నినింపి నిశ్శబ్దం పొంగే
ప్రవాహంలా చీకటి నంతా దాచుకొని ప్రవహిస్తాడు
సన్నజాజుల రాత్రులను పొదివి పట్టుకొని
తీరం అంచులదాకా ఎగిరి నక్షత్రాలకు మాలలై
చిక్కటి రాత్రులలో తడిచి వెన్నెల్లో ముద్దైన క్షణాలు
ఆకాశమంత దోసిట్లో తెచ్చి దాహాన్ని తీర్చి
గొంతులో తీయగా చేరిపోతాడు
దిగులు మేఘాలను చెదరగొట్టి
క్వెట్జల్ పక్షిలా ప్రత్యేకంగా మురిపిస్తాడు
వేసవిలో మొదట పూసిన మల్లెల మత్తులా చుట్టుకుంటాడు
కనుచూపుమేరలో కనిపించే సంతోషంలా
కనుదోయి చివరన వసంతంలా
బహుశా తన అద్భుత హృదయమే శ్వాసై కలై
నడిపిస్తుందేమో నను యిప్పటికీ



శ్రీసుధ మొదుగు
కింగ్స్టన్, జమైక



రాత్రంతా
ఏడుస్తూ ఉంది తను
ఇక, విలవిలలాడుతూ మూల్గుతూ,
వర్షపు రాత్రి గాలి నా చుట్టూతా

రాత్రంతా
ఊగిసలాడుతూ గోడలపై నీడలు.
తడచిన లతలు.
ఎక్కడో నీటి బొట్టు బొట్టు రాలుతూ
చేసే హృదయ విదారక శబ్దం.
బాల్కనీలో రాలిన ఆకులకుపైగా, సగం
ఒరిగిన గూటిలోంచి వెలికి వచ్చిన
లేత పక్షి రెక్క ఒకటి, తడచి ముద్దయ్యి

(ఎవరు చెప్పగలరు మరి
అది బ్రతికి ఉందో, లేదో?)

రాత్రంతా
ఏడుస్తూ ఉంది తను
ఇక, విలవిలలాడుతూ తన కనుల
అంచుల నుంచి ఒలికిన చుక్కలు
విరిగీ ఆవిరయ్యీ, తన చేతులు
రెండూ, రెండు అలసిన కాడలై నాలోకి
ఒరిగిపోతే

అంతటా ఒక నిశ్శబ్దం. అంతటా ఒక
నిస్సహాయత. అంతటా
ఒక హృదయ కంపన. దీపం పగిలిన
వాసన. అంతటా
పదునైన చీకటి చెమ్మ

రాత్రంతా
ఏడుస్తూ ఉంది తను
ఇక రాత్రంతా – నాలోనూ,
మూసుకున్న తన కళ్ళలోనూ, తనకు
పైగా
విసురుగా తిరిగే పంకా కిందుగా, ఏ
క్షణాన తెగుతుందో తెలియని సీతాకోక
ఒకటి
బయట పడే దారి తెలియక
విలవిలలాడుతో
అక్కడక్కడే ఎగురుతో, కొట్టుకులాడుతో
ఒక్కత్తే తపిస్తో



కె శ్రీకాంత్



మంచి దారి కోసం మంచి మాట

- అందరిలోనూ దైవాన్ని చూడగలిగితే, అదే దివ్యత్వం.
- అన్నిటినీ ప్రేమించగలిగితే, అదే జ్ఞానస్పర్శ.
- స్వార్థం, సంకుచితం ఎరుగని సువిశాల భూమిక ప్రేమ.
- మోక్షానికి అందరూ అర్హులే. కాకపోతే సాధనతో అర్హతను సాధించుకోవాలి.
- అంతా బ్రహ్మమైనపుడు అందరూ బ్రహ్మమే.
- వెలుగు మూలం వెలుగే. ఆ వెలుగు బయటా ఉన్నది, లోపలా ఉన్నది.
- దైవం, ప్రకృతి, పదార్థం, శక్తి.... ఏ పేరుతో అనుకున్నా ఉన్నదొకటే.
- తాత, తండ్రి, కొడుకు, భర్త, యజమాని, గురువు, శిష్యుడు, పరిచారకుడు, అన్న, మామ, వంటివి పురుషుడి పరంగా, తల్లి, చెల్లి, కూతురు... వంటివి స్త్రీ పరంగా అనేక స్థితులున్నా ఉన్న వ్యక్తి ఒక్కరే! తనువుతో ఏర్పడేవన్నీ బాంధవ్యాలు, అనుబంధాలు, తనువుతోనే తెల్లవారే కల్లలు. దీన్నంతటినీ పరచుకుని ఉన్నది ఆత్మే.
- ఆత్మైక స్థితిని అనుభవించాలేగానీ, ఆవిష్కరించలేం.
- దర్శించగలిగితే ఆత్మ తప్ప అన్యం లేదు. అంతా అదే అయినపుడు మరొకటి అంటూ లేదు.
- కనబడుతున్న దానిని ప్రపంచమని, కనబడనిదాన్ని దైవమనీ అంటున్నాం. కానీ వున్నదంతా దైవమే.
- తాడుకి రెండు కొసలున్నట్లు, విజ్ఞానం, ప్రజ్ఞానం ఉన్నయ్. రెండిటినీ సమన్వయం చేసుకోవటమే సాధన.
- కదిలేదంతా కనపడుతున్నది. కదిలించేది కనబడటం లేదు. కనబడటం లేదు కనుక, అది లేదనుకోరాదు. కనబడుతున్నదంతా శాశ్వతంగా ఉంటుందని అనుకోవటం అజ్ఞానమే.
- కడలిలోనే కెరటాలున్నయ్. అవి సముద్రం కంటే భిన్నం కావు. స్థితి, గతి, రూపం, నామం భిన్నంగా కనబడుతున్నయ్. అంతే!
- అసమత్వమే సృష్టి.
  వైరుధ్యమే ప్రకృతి.
  ఈ సత్యాన్ని గ్రహించగలిగితే, యాతనలుండవు.
- జరుగుతున్న దాన్ని అంగీకరించటం, సాక్షిగా ఉండగలగటం స్థిమితాన్నిస్తుంది. ఎదురీదటంలో అహంకారం, అలసట, నిర్వేదం, శ్రమ ఒదిగి ఉన్నయ్.
- ప్రతి సంఘటనలో దాగిన ఘటనను స్పష్టంగా అనుభవించగలిగితే, శాంతి సైతం కైవసమౌతుంది. కావలసిందల్లా హేతువును గుర్తించగలగటం.
- అహం స్ఫురణను పెంచుకోగలిగితే అహంకారం నశిస్తుంది.
- దేన్నో ఆశిస్తూ ధ్యానించకు. అంతరంగంలో శూన్యస్థితిని, అంటే నిర్వికార స్థితిని అనుభవించటం కోసం ధ్యానించాలి. అదే అసలైన పూర్ణస్థితి.
- తృప్తే సంపద, ఆనందం, శాంతి.
- పరిస్థితులు మంచివీ కావు. చెడ్డవీ కావు. అర్థం చేసుకోగలిగతే, అవి గురు స్వరూపాలే. వాస్తవాన్ని ఆవిష్కరించే అవకాశాలవి.
- ఆధ్యాత్మ భావంతో పెనవేసుకున్న వినయమే నిజమైన సాధన.
- కింద పడిపోతే ఏడవటం చూస్తాం. అదే ఆటలో పడిపోతే హాయిగా నవ్వుతూ మళ్ళీ ఆట మొదలు పెట్టడం సహజంగా జరిగిపోతుంది. జీవితాన్ని ఆటగా అనుకోగలిగితే కిందపడ్డా ఆనందమే.
- అన్నింటిలో ఏకత్వాన్ని చూడగలగటమే పరమానందం.
- పుట్టుకకీ, మరణానికి మధ్య తేడా లేదనుకోవటమే అమృతత్వం.
- ఏది సాధ్యమో అదే సాధన. శోధిస్తున్నంత సేపూ అసాధ్యంగా కనిపిస్తుంది. శోధన పూర్తై, ఫలితం దొరికినపుడు కలిగే పులకింతే ఒక ఆనందరేఖ.
- మతాలు సూచించిన మార్గాలన్నీ మంచివే. అర్థం చేసుకోవటం లోనూ, ఆచరించటంలోనూ ఉన్న అస్పష్టత వల్ల, అసమగ్రత వల్ల భేదం ఉన్నట్లనిపిస్తుంది.
- మతానికి ధర్మం ఉన్నది. ధర్మం మతాతీతం, దేశ కాలాతీతం. ధర్మంలోనే మిగిలిన మూడు పురుషార్థాలు ఇమిడి ఉన్నయ్.
- జీవుడి దంతా ప్రయత్నమే. అది కనిపిస్తుంది. దైవానిది ప్రేరణ. అది కనిపించదు. కానీ అదే సత్యం.
- సాధనలో ఒక స్థాయిని అందుకున్న తరుణంలో సాధకుడు తిరిగి వెనక్కి చూడకూడదు. ప్రాపంచిక ఆకర్షణలు ఎన్ని ఎదురైనా పతనం చెందకూడదు. అంతరంగ దర్శనానికై తీవ్ర ప్రయత్నం చేయాలి.
- స్వార్థం మానవ ప్రవృత్తిలో ఒక భాగం. దాన్ని అధిగమించే ప్రయత్నమే సాధన. స్వార్థాన్ని దాటగలిగితే మానవుడు తనలోని మాధవత్వాన్ని అనుభవంలోకి తెచ్చుకోగలడు.
- ఆధ్యాత్మ సాధన మన చేతుల్లోనే ఉన్నది. చేయగలిగినంత సాధన మనం చేయగలం. చేయలేనిది చేస్తామనటం అహంకారమే.
- అరిషడ్వర్గాలను జయించటం మాత్రమే కాదు. ఆరు రకాల వికారాలను సాధన ద్వారా, అనుభవం ద్వారా రూపాంతరీకరణం చేసుకోవాలి. కాలగమనంలో సాధనా తీవ్రతతో అవే తమ ప్రభావాన్ని తగ్గించుకుని, సరైన సమయంలో సమశక్తిగా అభివ్యక్తమౌతాయ్. వికృతి నుండి ప్రకృతి వైపు మరలటమే జరగవలసింది.
- విధి ఉన్నది! దాన్ని దాని పనిచెయ్యనిద్దాం. మన ప్రవృత్తి ద్వారా, జీవన విధానం ద్వారా, జీవన దృక్పథం ద్వారా, జీవన శైలి ద్వారా విధిని అనుసరిస్తూ అంగీకరించటమే మన విధి. కావలసిందల్లా సమన్వయమే, సంఘర్షణ కాదు.
- సర్వాత్మ భావనే, సర్వేశ్వర భావన! ఏది ఎట్లా జరగాలో అట్లాగే జరుగుతుంది! అన్ని పరిస్థితులనూ ఆకళింపు చేసుకోవాలి. అన్ని రూపాలూ ఆయనవే. అన్ని పేర్లూ ఆయనవే. అన్ని గుణాలూ ఆయనవే. భగవంతుడంటే ప్రత్యేకం కాదు. ఉన్నదంతా దైవమే!



వి.యస్.ఆర్. మూర్తి
ఆధ్యాత్మిక శాస్త్రవేత్త

సెల్యులాయిడ్ విప్లవం గూడవల్లి రామబ్రహ్మం!

1936లో – అంటే తెలుగు సినిమా పుట్టిన నాలుగో ఏట తొలి సాంఘిక చిత్రం వచ్చింది. దాని పేరు 'ప్రేమ విజయం'. విజయం పేరులోనే గాని సినిమా మాత్రం పూర్తిగా అపజయం పాలైంది. దాంతో నాటి సినిమా కంపెనీలు తారెత్తిపోయి, 'అమ్మో –సాంఘిక సినిమా వద్దు బాబో – పురాణకథలే మేలు 'అని పురాణ కథల్నే చూపిస్తున్న రోజుల్లో – సాహసించాడో దర్శకుడు. 'సారథి' పేరిట కొందరు జమిందార్లు కంపెనీ ఆరంభించి, రామబ్రహ్మానికి సారథ్యం అప్పచెప్పి మంచి సినిమా తియ్యాలని అడిగితే, విప్లవ భావాలు గల రామబ్రహ్మం గారు 'సాంఘికం తీసి చూపిస్తాను' అని, 'మాలపిల్ల'(1938) నిర్మించారు. తెలుగులో ఇది రెండో సాంఘికం, హిందీ, వంగ చిత్రాల స్ఫూర్తి, ప్రభావంతో కులాల మీద, అంటరాని తనం మీద వ్యతిరేకంగా, గాంధీగారి సిద్ధాంతాలు మీద నడిచే 'మాలపిల్ల' – అపూర్వ విజయం సాధించి, సారథి పతాకాన్ని పై తీసుకెళ్లి రెపరెపలాడించింది. ఒక సద్బ్రాహ్మణుడి పుత్రరత్నం మాలపిల్లని ప్రేమించి పెళ్లి చేసుకోవడం కథ. హరిజన దేవాలయ ప్రవేశాలు లేని రోజుల్లో ప్రవేశాలు చేయించిన కథ. బ్రిటిష్ పాలనలో దేశం నడుస్తున్న రోజుల్లో గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమం గురించి, చెప్పి చెప్పకుండా కథని నడిపించిన తీరు అద్భుతం! ఆ సినిమాని ఒక పక్క బ్రాహ్మణవర్గం తీవ్రంగా నిరసించింది; నిషేధానికి ఉద్యమించింది. ఇంకో వేపు గాంధి గారు హరిజనులుగా పిలిచిన మాలలు – 'మాలలో ఇంత గొప్పదనం వుందా' అని – వాళ్లు చెయ్యవలసిన పనులు చెయ్యకుండా సమ్మెలు ఆరంభించారు. ఆ సినిమా అలాంటి ప్రభావం చూపించింది. ఇంకా అది సాధించిన విజయం అసాధారణ విజయం! సినిమాలు అలా విప్లవాత్మక ధోరణిలో ఉండాలని దారి చూపించిన బ్రహ్మం– మొదట్లో పత్రికాధిపతి. తర్వాత సినిమారంగ ప్రవేశం చేసి, 'ద్రౌపదీవస్త్రాపహరణం'(1936), 'బాలయోగిని'(1937) చిత్రాల నిర్మాణంలో పాలుపంచుకుని ఆ అనుభవంతో సారథివారికి 'మాలపిల్ల' తీశారు. రెండో సినిమా విచిత్రం –జమిందారీ వ్యవస్థని ఎదుర్కొంటూ, వారి ధనంతోనే 'రైతుబిడ్డ' నిర్మించడం! 'దున్నే వాడిదే భూమి' – నినాదంతో, జమీందార్లు రైతులను పెట్టే హింసలతో తయారైంది ఆ సినిమా. సినిమాకి మంచి పేరు వచ్చినా, ప్రజలు హర్షించినా, తక్కిన జమీందార్లు పెట్టిన భయాలవల్ల సినిమా సరిగా నిలవలేకపోయింది. కొన్ని ఊళ్లలో, జమీందార్లు



థియేటర్ల మీద దాడి చేయించి, ప్రింట్లు తగలబెట్టించారు. కృష్ణా జిల్లాలో కొంత కాలం పాటు నిషేధానికి గురైంది. ఇదొక విప్లవం! రామబ్రహ్మం గారి భావాలు అలాంటివి. ఈ సినిమా తర్వాత సారథి సంస్థ సాహించలేక, నిర్మాణం ఆపితే, ఇంకో కంపెనీకి 'ఇల్లాలు' (1940) తీశారు రామబ్రహ్మం. అలాగే 'అపవాదు' (1941) తీశారు. భార్యని భర్త అనుమానించడం – అనే అంశాన్ని రామబ్రహ్మం ఈ సినిమాలో తొలిసారిగా చూపించారు. నాటినుంచి అలాంటి సినిమాలు ఎన్నో. 1943లో మళ్లీ సారథివారికి 'పంతులమ్మ' తీశారు. దీంట్లో మునిసిపాలిటీల మీద, కౌన్సిలర్ల మీద చురకలున్నాయి.

అపవాదు, ఇల్లాలు, పంతులమ్మ చిత్రాలు ఘన విజయాలు సాధించకపోయినా, అపఖ్యాతి తీసుకురాలేదు. అది – పురాణం నుంచి జానపదాలకు పయనిస్తున్నకాలం. కాల్పనిక కథలతో, ప్రజల్ని విస్మయపరుస్తూ వినోదపరుస్తున్న జానపదం తీస్తే –నష్టపోయిన సారథి పుంజుకోవచ్చునని, రామబ్రహం 'మాయలోకం' (1945) తీశారు. అంతకు ముందు సారథి వారికి తీసిన 'పత్ని' (1942) కూడా పరాజయం పొందింది. ఇది తమిళంలో ప్రాచుర్యం పొందిన 'శిలప్పాదికారం'అనబడే కణ్ణగి కథ. కె.యస్. ప్రకాశరావు (నేటి రాఘవేంద్రరావు తండ్రి) గారిని నాయకపాత్రలో చూపించారు రామబ్రహ్మం. తర్వాత తర్వాత తాను దర్శకుడిగా, నిర్మాతగా, స్టుడియో అధిపతిగా రాణించడానికి కారకులు రామబ్రహ్మం గారే అని ప్రకాశరావు గారు చెప్పేవారు. 'సీతారామజననం' (1944)లో రంగ ప్రవేశం చేసిన అక్కినేని నాగేశ్వరరావుకు 'మాయలోకం'లో రాకుమారుడి పాత్ర (హీరో) ఇచ్చి ప్రోత్సహించారు రామబ్రహ్మం గారు. ఆయన గురించి అక్కినేని వారు చెప్పినది: "ఆయనదంతా క్రమశిక్షణ. ఉదయం ఆఫీసులో రిహార్సల్సు. ఒంటిగంటకి గంట కొట్టేవారు. అందరూ భోజనాలకి రావాలి. 2 గంటల తర్వాత భోజనం ఉండదు. ఒక స్కూలు హెడ్మాస్టరులాగా వుండేవారు ఆయన. నన్ను ఎంతో ఆదరించారు. నాకు సంస్కారం నేర్పారు; చదువు నేర్పారు. కొడుకులాగా చూసుకుంటూ ఆయన ఇంట్లోనే పెట్టుకున్నారు. ఆయన దగ్గర నేను ఎన్నో ఎన్నో విషయాలు నేర్చుకున్నాను".

జాన పదులు పాడుకునే కాంబోజరాజుకథని తీసుకుని, 'మాయలోకం'గా సినిమా చేస్తే కాసులు కురిపించింది. రామబ్రహ్మంగారికి, పల్నాటి చరిత్రని చిత్రంగా తీయాలని, ఎప్పట్నుంచో ఆశ. వీలున్నప్పుడల్లా ఆ చరిత్రకి సంబంధించిన అంశాలు సేకరిస్తూనే వచ్చారు. అందులో కూడా సామాజిక సమస్యల్ని ఇమిడ్చారు. హరిజనుల చేత దేవాలయ ప్రవేశాలు చేయించారు. తానుగానే చిత్రం నిర్మించడానికి పథకాలు సిద్ధం చేసుకున్నారు; స్క్రీన్ ప్లే రాసుకున్నారు. షూటింగ్ ఆరంభించి ఒకే సెట్టు మీద పని పూర్తి చేసి, ఇహలోకం చాలించారు. బాలచంద్రుడు, యుద్ధానికి వెళ్లేముందు భార్య పురిగొల్పిన దృశ్యాలు ఆ సెట్లో చిత్రీకరించబడ్డాయి. రామబ్రహ్మం గారి మరణానంతరం, ఎల్.వి ప్రసాద్ గారు దర్శకత్వం చేపట్టి ఆ చిత్రం పూర్తి చేశారు.

సామాజిక దృక్పథంతో సినిమాలు తీయాలని ఊహించేవారు రామబ్రహ్మం. బసవరాజు అప్పారావు గారు రాసిన భావగీతాలను కొని, తన చిత్రాల్లో ఉపయోగించడం వల్ల – సినిమా పాటకి దారి దొరికినట్టయింది. రచయితలు ఆ ధోరణిలో కోయిల, వెన్నెల, చందమామ పదాల అమరికతో పాటలు రావడానికి ఆ పాటలు దోహదం చేశాయి. సముద్రాల రాఘవాచార్యగారినీ, కోసరాజు రాఘవయ్య చౌదరిగారినీ పరిచయం చేసిన ఘనతగల గూడవల్లి రామబ్రహ్మంగారి కాంస్య విగ్రహం విజయవాడ కూడలిలో దర్శనం ఇచ్చి, సామాజిక స్పృహని స్ఫురింపజేస్తుంటుంది.



రావి కొండలరావు




చక్కిలిగింత మోహన్
సొంతలాభం కొంత చూసుకొని
సమకాలీన కవిత విప్లవోద్యమంలో ఓ ప్రత్యేకతపై నీ వ్యాసం గ్రేట్
మేల్ షావనిస్టు పిగ్గరీ పై నీ క్రిటిసిజమ్ సుపర్బ్ సింప్లీ ఐ లవ్ ఇట్
'రాజ్యహింస, గృహహింస' తులనాత్మక పరిశీలన అదిరిందిలే... అద్దిరిం...
ధనాపేక్ష, లాభాపేక్షలతో మానవ జీవన విచ్ఛిత్తి విశ్లేషణ చాల డీప్‌గా...
ఆదివాసీలు, పట్టణపేదల దుర్భర జీవన స్థితి, నగర భోగలాలసత....
మనిద్దరి ఆలోచనలూ అంచనాలూ పక్కపక్కలోనే ఉన్నాయి గదా-
మనం జూబ్లీహిల్స్‌లో ఫైవ్ స్టార్ హోటల్లో ఎన్.జి.వో స్టార్ట్ చేసి
నెదర్లాండ్స్ ఫండింగ్‌తో యూరప్‌లో ఇక్కడా సెమినార్లు పెట్టేసి, హాయిగా...



బూమెరాంగ్

‘డామిట్! కథ అడ్డం తిరిగింది’ అనే డైలాగ్ తరుచూ వింటుంటారు కదూ, పిల్లలూ! గురజాడ అప్పారావు గారి ‘కన్యాశుల్కము’లో గిరీశం అంటాడు. ఏదైనా పని? పథకం?. లేదా ప్రయోగం బెడిసికొట్టి, దానిని తలపెట్టిన వారికే హానిచేస్తే అది ‘బూమెరాంగ్’ అయ్యింది అంటారు. నిజానికి బూమెరాంగ్ ఆదిమానవుడు ఉపయోగించిన ఒక గొప్ప సాంకేతిక పరికరం. జంతువులను, పక్షులను వేలాడటానికి ఉపయోగించిన త్రిభుజాకారపు కొయ్యబద్దని “బూమెరాంగ్” అంటారు. విసిరేసినపుడు అది లక్ష్యానికి తగలకపోతే, అది సుడి తిరుగుతూ మళ్లీ వేటగాడి దగ్గరకే చేరడం దాని ప్రత్యేకత.

దీని నిర్మాణంలో కాస్త వంపుతిరిగి వుండటం వల్ల, దీన్ని విసిరేసినపుడు ప్రతిసారీ తనదిశను మార్చుకుంటూ చివరికి విసిరేసిన చోటికే వచ్చి చేరుతుంది.



దారి కనుక్కోండి


చిన్నారి ‘చిత్రం’






ఎన్. రిత్విష కిరణ్
7వ తరగతి,
బెంగళూర్


చిన్నారుల పెయింటింగ్స్‌ను apchiefeditor@gmail.com కు ఈ మెయిల్ చేస్తే ప్రచురిస్తాం.



రంగులు వేయండి



చుక్కలు కలపండి



పరిష్కారం లేని సమస్యే వుండదు

మన జీవితాన్ని అమితంగా ప్రభావితం చేసేది, పూర్తిగా నిర్దేశించేది ఏమిటి? కేవలం మన ఆలోచనా ధోరణి. మన జీవితంలో ఎదురైన అనుభవాలను క్రోడీకరించుకుంటూ మన ఆలోచనలను నిరంతరం ఉన్నత పరచుకోవచ్చు. లేదా స్తబ్దంగా మిగిలిపోవచ్చు. లేదా ఒకే ఆలోచనలో చిక్కుకుపోయి అందులోనే గింగిరాలు తిరగవచ్చు. ఆత్మహత్యలకు ఒడిగట్టే వారెవరూ విస్తృతమైన రీతిలో ఆలోచించకుండా ఒకే రకమైన ఆలోచనకు బందీలవుతారు. ఒక యువకుడు గాఢంగా ప్రేమించిన యువతి అతనిని తిరస్కరిస్తుంది. దీనితో అతను విలవిల్లాడిపోతాడు. తన జీవితం, తన భవిష్యత్తు, చుట్టూ ఉన్న ప్రపంచం అంతా నిరర్థకంగా, ప్రయోజన శూన్యంగా అతనికి కనిపిస్తుంది. తన జీవితమే అర్థరహితమని గాఢంగా విశ్వసించడం ప్రారంభమైన తరువాత, ఏదో ఒక చిన్న సంఘటన, చిన్న వైఫల్యం, కొద్దిపాటి అవమానం ఆత్మహత్య భావనను రగిలిస్తాయి. ఈ ఆలోచన క్రమంగా వృద్ధి చెంది తన జీవితం నిరర్థకమన్న భావన రోజు రోజుకూ బలపడుతుంది. ఈ ఆలోచన బలోపేతమైన తరువాత, దాన్నుండి బయటపడడానికి అతను అసలు ప్రయత్నించడు. ఈ ఆలోచన నుండి బయటపడడం అనవసరమని, అసాధ్యమనిపిస్తుంది.

మనస్సును పూర్తిగా కుంచించుకొని ఒకే రకమైన ఆలోచనలతో బందీలైన వారు ఏ సమస్యనైనా ఎదుర్కొగల, పరిష్కరించగల అవకాశాలను చేజేతులా జారవిడుచుకొంటుంటారు. అసలీ ప్రపంచంలో పరిష్కారం లేని సమస్య అంటూ అసలువుండదు. పరిష్కారం లేకపోతే అది అసలు సమస్యేకాదు. ఏదైనా తీవ్ర సమస్యలు ఎదురైనప్పుడు అత్యధిక శాతం మంది ఆ సమస్యను గురించే పరిపరివిధాల ఆలోచిస్తారే తప్ప దానిని పరిష్కరించడం ఎలా సాధ్యపడుతుందో ఆలోచించరు.

సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పెద్ద కంపెనీలో పనిచేస్తుంది వసుంధర. ఆమెకు సుధీర్ అనే యువకునితో వివాహం జరిగింది. వివాహం జరిగిన కొద్ది నెలలకే రెండు కుటుంబాల మధ్య ఘర్షణపూరిత వాతావరణం నెలకొంది. వసుంధర తండ్రి ప్రభుత్వోద్యోగి. సుధీర్‌ది వ్యవసాయ కుటుంబం. తమ కుమార్తె వైవాహిక జీవితం ఇలా కల్లోల భరితం కావడాన్ని తట్టుకోలేక ఆమె తండ్రి, సుధీర్ తల్లిదండ్రులతో మాట్లాడి అన్ని వివాదాలను పరిష్కరిద్దామనే ఉద్దేశ్యంతో వాళ్ళింటికి వెళ్ళాడు. వాళ్ళు తీవ్రమైన రీతిలో తనను అవమానించడం ఆయన తట్టుకోలేకపోయాడు. తన జీవితంలో తననిలా దూషించిన వారెవ్వరూ లేరని ఆయన తల్లడిల్లిపోయాడు. ఆయన తన పలుకుబడిని వినియోగించి, వరకట్న వేధింపుల చట్టం ప్రకారం వారిపై కేసుపెట్టాడు. తమ గ్రామానికి పోలీసులు వచ్చి తమను అరెస్టు చేయడం సుధీర్ తల్లిదండ్రులకు తీవ్ర అవమానకరంగా అనిపించింది. ఇక ఒకరిపై ఒకరు విద్వేషాలను పెంచుకొన్నారు. అన్ని పనులు మానుకొని ఎదుటివారిని ఎలా ఇబ్బంది పెట్టాలని ఆలోచింపసాగారు.

సుధీర్ ఈ పరిమాణాలన్నీ తెలుసుకొని ఖిన్నుడయ్యాడు. ఒకనాడు నేరుగా వసుంధరను కలిశాడు. తమ తల్లిదండ్రులు వివాదాలను సృష్టించుకొని, ఆ వివాదాల్లో తమ వివాహాన్ని ఇరికించడం సరికాదన్న నిర్ణయానికి వారిద్దరూ వచ్చారు. ఇద్దరూ కలసి సుధీర్ ఇంటికి వెళ్ళారు. అతి కష్టం మీద అతని కుటుంబ సభ్యులను శాంతింపచేయగలిగారు. తరువాత వసుంధర ఇంటికి వెళ్ళి వాళ్ళ మనసులో పేరుకొన్న ఆగ్రహాన్ని వైదొలగించగలిగారు. పరిష్కారమే తమ ధ్యేయంగా వాళ్ళిద్దరూ విశ్వసించడం వలన వారి సమస్య పరిష్కారమైంది. వాళ్ళవాళ్ళ కుటుంబ సభ్యులు, ఇతర బంధువులు వారి సమస్యకు పరిష్కారం లేదని, విడిపోవడం నిశ్చయమని భావించారు. కాని ఆ సమస్యను వారెలా అధిగమించగలిగారు? ఏ సమస్యనైనా ఎలా పరిష్కరించాలని ఆలోచించితే, అందుకనువైన పరిష్కారం లభిస్తుంది. అందుకు భిన్నంగా సమస్యను గురించే ఆలోచిస్తుంటే, ఆ సమస్యే అన్ని వేపులకు విస్తరిస్తుంది.

ఈ సమాజంలో సహజంగా అందరికీ ఎదురయ్యే సమస్యలను గురించిన అవగాహన ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అలాగే వాటిని పరిష్కరించే మార్గాల పట్ల కూడా కొంత పరిజ్ఞానం అందరికీ ఉంటుంది. ఆయా పరిష్కారాల కోసం ప్రయత్నించిన తరువాత ఆశించిన ఫలితం కలుగకపోయే సరికి ఇక తమ సమస్యకు పరిష్కారం లేదన్న నిర్ణయానికి అందరూ వేగంగా వచ్చేస్తారు. పరిష్కారం లేదనుకొన్నప్పుడు సమస్యే విస్తరిస్తుంది. చుట్టుముడుతుంది. ఆలోచనలను స్తంభింపచేస్తుంది. అసలు తమకెదురైన సమస్యను సమగ్రంగా, సవ్యంగా అవగతం చేసుకోవడానికి చాలా మంది ప్రయత్నించరు. వసుంధర వివాహంలో తలెత్తిన సమస్య చాల చిన్నదిగా కనిపించవచ్చు. కాని ఆ సమస్య నేపథ్యంలో అనేక అంశాలు దాగి ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో నివసించే వారిలో, నగరాలలో ఉండేవారి పట్ల ఉండే సహజమైన అనుమానాలు, మగపిల్లవాడికి అధిక మొత్తంలో కట్నం ఇవ్వడం తమను గౌరవించడమని, బాగా చదువుకొని, ఉద్యోగాలు చేస్తున్న యువతులు భర్త కుటుంబ సభ్యులను లెక్కచేయరని, అలాగే కాలం చెల్లిన చట్టాలు, తమ వ్యక్తిగత గౌరవం దెబ్బతినడం, ప్రభుత్వ ఉద్యోగుల్లో సహజంగా ఉండే అహంభావం వారి వివాహంలో తలెత్తిన సమస్యను మరింత

జటిలం చేశాయి. ఆ సమస్యను పరిష్కరించాలంటే, ఆ సమస్యతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిలోను బలంగా తిష్టవేసిన తప్పు అభిప్రాయాలను సరిచేయాలి. సుధీర్, వసుంధరలు ఆ పనే చేశారు. వారి సమస్య అంతర్థానమైపోయింది.

అత్యధిక శాతం మందికి ప్రతి సమస్య తీవ్రంగానే కనిపిస్తుంది. అతి భయంకరంగా అనిపిస్తుంది. అందుకే దానిని ఎదుర్కోవడం తమకు అసాధ్యమని అందరూ తేలిగ్గా ఒక నిర్ణయానికి వచ్చేస్తుంటారు. సాంబయ్య చేపల వ్యాపారం చేసేవాడు. రైతుల దగ్గర నుండి చేపలుకొని కలకత్తా తీసుకువెళ్ళి అక్కడ అమ్మేవాడు. అక్కడ ఎంతో కాలం నుండి తనతో వ్యాపారం చేస్తూ, నిజాయితీగా డబ్బు చెల్లించే ఒక పెద్ద వ్యాపారి ఉన్నట్లుండి మరణించాడు. అతను సాంబయ్యకు దాదాపు నాలుగు కోట్లు ఇవ్వాలి. సాంబయ్య ఈ హఠాత్పరిణామానికి తల్లడిల్లిపోయాడు. అతని కుటుంబ సభ్యుల్ని కలిస్తే తమకేం తెలియదని, తామే దుఃఖంలో ఉన్నామని చెప్పారు. వారి వాలకం చూస్తే తనకు పైసా కూడా రాదని సాంబయ్యకు అనిపించింది. తిరిగి తన ప్రాంతానికెలా వెళ్ళాలి? రైతులకేం చెప్పాలి? లారీలకు లక్షల్లో చెల్లించాల్సిన కిరాయి బాకీలను ఎల్లా తీర్చాలి? వేటికీ సమాధానం తెలియదు. సాంబయ్య నిస్సహాయంగా తన గ్రామానికి తిరిగి వచ్చాడు. ఒక నెల రోజుల్లో రైతుల ఒత్తిడి బాగా పెరిగిపోయింది. రైతులందరూ ఇతని ఇంటి వద్దే కూర్చుని డబ్బులిచ్చేవరకూ కదలమని అనడమే కాకుండా, అతన్ని రకరకాలుగా దూషించడం ప్రారంభించారు. అతనిపై చేజేసుకోబోయారు. ఈ వేదనను తట్టుకోలేక ఆ రాత్రి సాంబయ్య తనకు ఆత్మహత్యే శరణ్యమని అతని భార్యతో అన్నాడు. ఆ మాట విని ఆమె తల్లడిల్లిపోయింది. "ఆ డబ్బు మనం వాడుకున్నామా? ఎవరికైనా మోసం చేశామా? మీరు చెప్పే మాటలను ఈ రైతులు పూర్తిగా నమ్మక ఇలా మనపై ఒత్తిడి తెస్తున్నారు. నా బంగారునగలు అమ్మి ఖర్చులు మీరే భరించి నలుగురు పెద్ద రైతులను లారీ యజమానులను కలకత్తా తీసుకువెళ్ళి అక్కడ అందరితో వీళ్ళు స్వయంగా మాట్లాడే ఏర్పాటు చేయండి" అని సలహా ఇచ్చింది. కొద్ది రోజుల్లోనే సాంబయ్య అందరినీ తీసుకువెళ్ళి, కలకత్తాలోని ఇతర వ్యాపారులతో, మృతుని కుటుంబ సభ్యులతో మాట్లాడించాడు. చనిపోయిన వ్యాపారి తరపువాళ్ళు కొంత డబ్బు ఇచ్చేందుకు అంగీకరించారు. అందరికీ సాంబయ్య నిజాయితీ అర్థం అయ్యింది. సాంబయ్యతో కలిసి తిరిగివచ్చే సమయంలోనే రైతులు, లారీ యజమానులు ఒక నిర్ణయానికి వచ్చారు. సాంబయ్య తిరిగి వ్యాపారం కొనసాగించాలి. అందుకు తగిన సహాయ సహకారాలు, పెట్టుబడి పూర్వంలాగానే తాము అందించాలి. ఇంతటి మార్పు ఎలా సాధ్యమయ్యింది? కేవలం ఆలోచనలో చిన్న మార్పు వలన సాధ్యమయ్యింది.



సి నరసింహారావు
మనోవైజ్ఞానిక విశ్లేషకులు

'నేతి' భారతం - 'నూనె' రామాయణం



నెయ్యి, నూనెల్ని స్నేహం అని పిలుస్తారు. మన పూర్వకవులు సరదాగా అనేవాళ్ళు ... పల్లెల్లో పాలు, పెరుగు, నెయ్యి బాగా దొరుకుతాయి కాబట్టి అక్కడ స్నేహం ఎక్కువగా ఉంటుంది. గ్రామాలలో లవణం దొరకదు కాబట్టి లావణ్యం - తక్కువగా ఉంటుంది... అని! పట్టణాల్లో లావణ్యం ఎక్కువ, స్నేహం తక్కువగా ఉంటాయని వేరే విడమరచ నవసరం లేదు. ఇప్పుడు పల్లెల్లో స్నేహం కూడా కరువుగానే ఉంది. గ్రామీణ వ్యవస్థను ధ్వంసం చేసుకోవటం మానవ తప్పిదాల్లోఒకటి.

ఈ యుగంలో నెయ్యి-నూనెలు నిషిద్ధ పదార్థాలుగా మారిపోయాయి. ఒకప్పుడు నేతికోసం అగ్రహారాలు అమ్ముకున్నా రంటారు. ఈ రోజుల్లో నెయ్యి, నూనెలకోసం శరీరాన్ని తాకట్టు పెట్టుకుంటున్నాం. కొవ్వు పెరగటానికి నెయ్యి, నూనెలది సమాన పాత్రే! ఒకరిది ఎక్కువాలేదు, ఇంకొకరిది తక్కువాలేదు. వ్యక్తులలో శరీర శ్రమ నశించి, సోమరితనం ఆవహించటం స్థూలకాయానికి మొదటి కారణం. కల్తీ నెయ్యి, నూనెల్ని వాడవలసి రావటం రెండో కారణం. నెయ్యి, నూనెలు

అతిగా వాడటం మూడవ కారణం..

స్వచ్ఛభారత్ అంటే రోడ్లు ఊడవటం అంటున్నారు గానీ, కల్తీలు లేని స్వచ్ఛమైన ఆహార పదార్థాల్ని దేశ ప్రజలకు అందించటం అనే నినాదాన్ని ఇవ్వ గలిగేటంతటి చొరవ నేతలకు లేదు. ప్రజలకు అంతటి భాగ్యం కూడా లేదు., పాలు, పాలు కావు–నెయ్యి, నెయ్యి కాదు. నూనె, నూనె కాదు. అన్నట్టుంది పరిస్థితి. ప్రకృతి సిద్ధంగా దొరికే తేనె, నీరులాంటివి కూడా కృత్రిమం అయి పోతున్నాయి. ఇప్పుడు మనకు దొరుకుతున్న తేనెకూ, నూనెకూ, నేతికీ వైద్య గ్రంథాల్లో చెప్పిన సుగుణాలు ఉన్నాయని నమ్మకంగా చెప్పలేం. కాబట్టి, నెయ్యి, నూనె వగైరాల వాడకం విషయంలో మనమే మారటం అవసరం. మనకు దొరుకుతున్నది ఆధారపడ తగినది కానప్పుడు, దాని వాడకాన్ని సాధ్యమైనంత కుదించుకో గలగటమే విజ్ఞత.

చల్ల కవ్వానికి బదులుగా కరెంట్ కవ్వాలను కనుగొన్నారు. తిరగలి మీద విసురుకునే పని లేకుండా మిక్సీలు అందించారు. రోట్లో వేసి రుబ్బుకునే పని లేకుండా పిండి “రుబ్బింగు” మిషను అందించారు. కానీ వేరుశనగ పప్పులు, ఆవాలు, నువ్వులు, ఆముదం గింజలు, పొద్దుతిరుగుడు పూల గింజల్లాంటివి వేసి ఇంట్లోనే నూనె పిండుకునే యంత్రాన్ని జన సామాన్యానికి అందించ లేక పోయారు శాస్త్ర వేత్తలు. అందువలన దేశంలో కల్తీ నూనెల వ్యాపారం బరితెగించింది. నెయ్యి గురించి చెప్పనే అవసరం లేదు. నేతిని మనిషి కల్తీ చేయగలడు గానీ సృష్టించలేడని ఇన్నాళ్ళూ అనుకున్నాం. కానీ, నెయ్యేనని మనల్ని భ్రమింపచేయగల నేతిప్రవీణులు కూడా ఉన్నారని ఋజువైపోయింది.

పెరుగు మీద మీగడ లోంచి వెన్నతీసి, నేతిని ఇంట్లోనే కాచుకుందామని తెలుగు తల్లులు అనుకుంటారు. కానీ, పాలలో కలిసే కల్తీలు ఈ ఆశని కూడా చంపేస్తున్నాయి. “మా కంపెనీవి స్వచ్ఛమైన పాలు” అని, మా పాలలో ‘పాపాలు’ కలపలేదనీ అన్ని పాల కంపెనీలూ ప్రకటన లిస్తున్నాయంటే మోసం జరుగుతోందని పరోక్షంగా అంగీకరిస్తున్నట్టే లెక్క! పాలలో స్వచ్ఛత గురించి మనం అనుమానించాలనే అర్థం. స్వచ్ఛత లేని పాలలోంచి మంచి నెయ్యి ఎలా తెచ్చుకోగలం...?

భార్యా భర్తా ఇద్దరు పిల్లలున్న ఒక ఇంట్లో నెలకి 18 లేక 20 కిలోల బియ్యం సరిపోతా యనుకుంటే, కనీసం ఆరు కిలో ప్యాకెట్లు నూనె కొంటున్నారు. అది కాక, అదనంగా పచ్చళ్ళు వగైరా తినేప్పుడు చేతి మీద వేసుకునేందుకు నూనె, ఊరగాయల ద్వారా వెళ్ళే నూనె, బజారు నుండి తెచ్చుకునే బజ్జీలు, పునుగుల ద్వారా వెళ్ళే నూనె ఇవన్నీ కలిపితే మరో రెండు కిలోల నూనె అదనంగా మన పొట్టలోకి చేరుతుంది. అంటే, 18 లేక 20 కిలోల బియ్యానికి షుమారుగా 9–10 కిలోల నూనెని వాడ్తున్నాం. అంటే అన్నంలో ఇంచు మించు సగం నూనె పోసుకుంటున్నాం అన్నమాట. నూనె రామాయణం నేతి భారతానికన్నా పెద్ద సినిమా చూపిస్తోంది మనకి. గమనించారా?

ప్రొద్దున, మధ్యాన్నం, రాత్రి పూటల్లో నెయ్యి పేరుని తలవ కూడదని ఓ పెద్దాయన అన్నాడు. అంటే నేతిని మన గుమ్మం ఎక్కనివ్వ కూడదన్నమాట! కానీ, ఈ ఆరోగ్య స్పృహ పరోక్షంగా “వీరనూనె వాదా”నికి దారి తీస్తోంది. “నెయ్యి అనేది జంతు సంబంధమైన కొవ్వు. అందువలన అది మనిషిలో కొవ్వుని త్వరగా పెంచుతుంది. నూనె వృక్ష సంబంధ మైన కొవ్వు. అది మనిషి కొవ్వుగా మారేందుకు కొంత సమయం పడ్తుంది. కాబట్టి, నూనె నెయ్యంత చెడ్డది కాదు...” అని ఒక వాదన ఉంది. ఈ వాదనలో నేతి అపకారాని కన్నా నూనె అపకారం ఆలశ్యం అవటమే తప్ప నూనె మంచి ఏమీ లేదన్నమాట. నెయ్యి వ్యతిరేక ప్రచారం అనేది ఇలా నూనె అనుకూల ప్రచారానికి దారి తీయ కూడదు. ‘నూనె వరద’ కట్టేలా కూరలు, వేపుళ్ళూ, ఊరగాయలూ తింటూ, నేతిని మాత్రమే మానాలనటం వీర నూనె వాదం! మనమీద జాలిపడి కల్తీ దారుడు నూనెలో తక్కువగానూ, నేతిలో ఎక్కువగానూ కల్తీ కలుపుతాడనేది అపోహ.

నేతిని కొన్ని చుక్కలు వేసుకుంటే సరి పోతుంది. నూనెని గరిటలతో పోసుకోవాల్సి వస్తుంది. ఈ తేడాని కూడా గమనించాలి. మార్కెట్లో రిఫైండ్ నూనె మాత్రమే ప్యాకింగుల్లో దొరుకుతోంది. మనం కూడా కూరలో నూనె వేయటం మానేసి, ఏకంగా నూనెలోనే కూరని వేసి వండుకుని తింటూ, నేతి చుక్క మాత్రం తగల నీయకుండా అపారమైన ఆరోగ్య స్పృహని ప్రదర్శిస్తున్నాం.

గోధుమ తినే వారి కన్నా, వరి అన్నం తినేవాళ్ళకి ఆహారంలో నెయ్యి వాడకం ఎక్కువగా ఉంటుంది. అందులో తమిళ, కన్నడీగుల కన్నా తెలుగువాళ్ళకు నెయ్యి మహాప్రాణం. మనది ఉష్ణమండలం కాబట్టి, నెయ్యి అవసరం కూడా ఉందిక్కడ! పాశ్చాత్యులు వెన్న, జున్ను ఎక్కువగా తింటారు. మనకన్నా పాల ఉత్పత్తి వాళ్ళకుఎక్కువ కాబట్టి, వెన్న వాడకం కూడా వాళ్ళకి ఎక్కువే!

అన్నంలో నేతిని అభిఘరించి తినాలని ఆయుర్వేద శాస్త్రం చెప్తుంది. అంటే నాలుగైదు చుక్కలు వేసుకోవాలనే గానీ, ఎత్తి గిన్నెడు వంచుకోవాలని కాదు. అయినా శరీర శ్రమ ఉన్నవాడికే అలా తినే హక్కు ఉంది. కష్టజీవులకు ఉచితంగా నెయ్యి, నూనె ఇచ్చినా తప్పులేదు. తెల్లకాలరు వాళ్ళు స్వీయ నియంత్రణ పాటించాల్సిందే!

పరిమితంగా వాడితే నెయ్యి చలవ చేస్తుంది. నూనె వేడి చేస్తుంది. నెయ్యి ఆమ్లాలను తగ్గిస్తుంది. నూనె పెంచుతుంది. పులుపు కారాలు కలిసిన ఆహార పదార్థాలను నెయ్యి సౌమ్య పరుస్తుంది. నూనె మరింత ఇరిటేషన్ కలిగించేదిగా మారుస్తుంది. ఆవకాయ లేదా గోంగూర పచ్చడి కలుపుకుని తినేప్పుడు నెయ్యి లేదా వెన్నతో తింటే వాటివలన కలిగే చెడుని తగ్గిస్తుంది. నూనె ఆ చెడుని పెంచుతుంది. నెయ్యి వాతపు నొప్పులను తగ్గిస్తుంది. నూనె వాత దోషం పెరిగేలా చేస్తుంది. నెయ్యి జీర్ణశక్తిని పెంచి, తిన్నది అరిగేలా చేస్తుంది. నూనె దప్పికని, భుక్తాయాసాన్నీ కలిగిస్తుంది. ఇవన్నీ మంచి లక్షణాలే! మంచి నెయ్యి దొరికినప్పుడు!

పిల్లలకు, వృద్ధులకు నెయ్యి తగినంతగా అందించటం అవసరం కూడా! జంతువుల కొవ్వు కలిసిన నూడుల్స్, ఖరీదైన చాక్లేట్లు, వేపుడు కూరలు వగైరా కొవ్వును కలిగించే వాటిని పిల్లలకు తెచ్చి పెట్టి తాము నాగరికులం అనుకునే తల్లిదండ్రులు, పిల్లల్లో స్థూల కాయం వస్తోందనో, వస్తుందనో నెయ్యి వాడకం మానేస్తున్నారు. ఇదొక విచిత్రమైన ఆలోచన విధానం. పిల్లల్లో స్థూలకాయం రావటానికి వాళ్ళను ఆటపాటలు లేకుండా పెంచటం, వాళ్లకు కొవ్వు పదార్థాలు పెట్టటం అసలు కారణాలు.పిల్లలకు మంచి నెయ్యి పెట్టటమే ఆరోగ్యదాయకం.



డా. జి వి పూర్ణచందు

ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు, సాహితీ వేత్త, పరిశోధకులు

ఓషధుల గుట్టూ.. చెంచీత పట్టూ!









1995 ఫిబ్రవరి 15. ఆ రోజున నేను కర్నూలు జిల్లాలోని రోళ్ళపెంట మీదుగా బైర్లూటి వెడుతున్నాను. దారిలో ఒక చెంచు పెద్దాయన కొంచెం తూలుతూ– పిడికెడు లావూ, జానెడు పొడవూ ఉన్న ఏదో దుంప తింటూ, చెయ్యి ఊపుతూ జీపుకి అడ్డంగా నిలబడ్డాడు. బండి ఆపి అతన్ని మాటల్లోకి దించాను. అతని పేరు నాగన్న. తింటున్నది ఉడకేసిన చెంచు గడ్డ. గూడెంలో తనూ, మరికొందరు ముసలోళ్ళు మాత్రమే ఉన్నారట. మిగతావాళ్ళు–ఉదయమే చెంచు గడ్డల్ని తవ్వి తెచ్చుకోడానికి తొలికర్రల్నీ, గడ్డపారల్నీ వెదురు బుట్టల్నీ తీసుకుని అడివిలోకి వెళ్ళిపోయారట.

చెంచుగడ్డలు భూమి లోపల బాగా ఊరిన తరువాత, జనవరి నెలకల్లా వాటి తీగలు యెండిపోతాయి. ఎండిన తీగల ఆసరాతో దుంపలు ఎక్కడ ఉన్నాయో పసికట్టి, వాటిని తవ్వుకోడం అనే ప్రక్రియ అన్ని ప్రాంతాల గిరిజనులలోను అనాదినుంచీ వస్తున్నదే! 'తీగ కుడి వైపుకు చుట్టుకుందా? లేక ఎడమవైపుకు చుట్టుకుందా?' అనేదాన్ని బట్టి కూడా ఏ రకం దుంప భూమిలోపల దాగిఉందో గిరిజనులందరూ తెలుసుకోగలరు.

పోతే.. నాగన్న తిండికి చాల కష్టంగా ఉందనీ, బియ్యం దొరకనప్పుడు చెంచుగడ్డల్నే ఏడాది పొడుగునా సర్దుకు తింటామని చెబుతూనే– 'తిను సామీ తిను' అంటూ తను అప్పటివరకు తింటున్న (ఎంగిలి చేసిన) దుంపనే నా చేతిలో పెట్టడానికి ప్రయత్నించాడు. నేను ససేమిరా ఒప్పుకోకపోవడంతో, నా నోటిదగ్గర దాన్ని బలవంతంగా పెట్టి 'తినూ, తినూ' అని "కాళహస్తిలో కన్నప్ప– వేటాడి తెచ్చిన 'ఏటకూర'ను తినమని శివలింగాన్ని బతిమాలినట్లు"– ఒక మాదిరి బల ప్రయోగం చేశాడు. దానితో నా మనస్సు మెత్తబడింది. కనులు ఆర్ద్రమయ్యాయి! దుంపను కాస్తంత కొరికి తిని, ' నాగన్నా! నాకన్న నీకే ఇది అవసరం. నువ్వే తిను' అని అతన్ని బతిమాలవలసివచ్చింది! తరువాత నాగన్నతో మరి కాస్సేపు గడిపి, అతనికి 'రాం! రాం! చెప్పి బైర్లూటి వైపు ప్రయాణం కొనసాగించాను.

అదే రోజున నేను బైర్లూటికి ఆనుకుని ఉన్న నాగలూటిగూడెం అడవిలోకి వెళ్ళాను. ఈ ప్రాంతం నల్లమల కొండల్లో ఉంది కదా, సహజంగానే ఇక్కడ చెంచువారు ఎక్కువ. కనుక, కాస్త లోపలికి వెళ్ళేసరికే ఇద్దరు చెంచీతలు తారసపడ్డారు. తమాషా ఏమిటంటే– ఇద్దరి పేరూ నాగమ్మే! వారిద్దరూ తల్లీకూతుళ్ళట. తల్లి పేరు బంగి నాగమ్మ, కూతురు జల్లి నాగమ్మ. కూతుర్ని చిన్న నాగమ్మ అనీ పిలుస్తారట. ఇద్దరూ అడవిలో దొరికే వనంత్రాలతో రోగాలను తగ్గిస్తారట. 'నాగమ్మ ద్వయం' యొక్క మూలికా విజ్ఞానం ఎంత గొప్పదో బేరీజు వెయ్యడానికి వీలుగా వారు చెప్పిన ఔషధ యోగాలు మచ్చుకి కొన్నిటిని ఇక్కడ ఇస్తాను.

పిల్లలు పుట్టడానికి: 50 గ్రాముల మేకలాకు తీగ (భూచక్ర గడ్డ: శాస్త్రీయ నామము: Maerua arenaria) పచ్చి ఆకులకు ఒక రేక ఎల్లుల్లి, ఒక గ్రాము మిరియాలు వేసి మెత్తగా నూరి, ముట్టు అయిన రోజున తినిపించాలి.

పిల్లలు పుట్టకుండా: 100 గ్రాముల బట్టగనం చెట్టు (Mitragyna parvifolia) చెక్క (పట్ట) ను మెత్తగా దంచి, రెండు కప్పుల నీళ్ళు చేర్చి, రసం తియ్యాలి. ఈ రసంలో అయిదు గ్రాముల చొప్పున ఎల్లుల్లి, జీలకర్ర, వాయు మిరాలు (Embelia tsjeriam-cottam), చెట్టు లక్క(బూసి చెట్టు కొమ్మలపై పెరిగిన లక్క) వేసి, ఒక పొంగు వచ్చేవరకు మరిగించి దించాలి. ఆ కషాయాన్ని మూడు భాగాలు చేసి, కానుపు అయిన మర్నాడు ఉదయం రెండు భాగాలు, రాత్రి మిగిలిన ఒక భాగం తాగించాలి. ఇలా మూడు రోజులు చేస్తే గర్భం దాల్చరు.

తెల్లచీర (తెల్లబట్ట) తగ్గడానికి: 10 గ్రాముల అడింపత్తి మొక్క (Azanza lampas) గింజలు, రెండున్నర గ్రాముల చొప్పున ఎల్లుల్లి, నల్ల మిరాలు కలిపి నూరి ముద్దచేసి, పరగడుపున, వరుసగా రెండు రోజులు మింగించాలి. మింగడానికి ఇబ్బందయితే– 50 మిల్లీలీటర్ల నీళ్ళలో కలిపి తాగించాలి.

ఎర్రచీర (ఎర్రబట్ట) తగ్గడానికి : 15 గ్రాముల ఎర్ర చెరుగులాకు మొక్క / నక్క పెంటిగడ్డ (Lepidagathis species) పచ్చి ఆకులకు రెండున్నర గ్రాముల చొప్పున మిరియాలు, ఎల్లిపాయ కలిపి నూరి, ముట్టు అయిన రోజున మింగించాలి.

ముట్టు నొప్పి తగ్గడానికి: గుప్పెడు కాకరాకులో రెండున్నర గ్రాములు చొప్పున మిరియాలూ ఎల్లిపాయ కలిపి ముద్దగా నూరి, మింగించాలి. ఒకసారి చాలు.

నారి పుండు తగ్గడానికి: మోతుకు (మోదుగ చెట్టు: Butea monosperma)పూలు మెత్తగా నూరి, నారి పుండుపై వేసి కట్టు కడితే, నారి పురుగు (Thread-worm) బయటకు వచ్చేసి పుండు మానిపోతుంది.

పిల్లల వాంతులు కట్టడానికి: ఒక ఉగ్గు గిన్నెడు ఎలక చెట్టు(వెలగ చెట్టు: Limonia acidissima) ఆకు రసం తాగిస్తే, పిల్లల వాంతులు తగ్గుతాయి.

పుట్టిన బిడ్డ సన్నగా అయిపోతే : పురుడాకు మొక్క (చేకుర్తి ఆకు మొక్క: Cadaba fruticosa) ఆకూ, పసుపుకొమ్మూ కలిపి మెత్తగా నూరి వొంటికి రాయాలి.

సెగ గడ్డలు అణిగిపోడానికి: అడివి నక్కెర చెట్టు(Ximenia americana) ఆకు నూరి, ఉడకబెట్టి, గడ్డకు కట్టాలి. (గింజలు పచ్చివిగాని, కాల్చుకుని గాని తినవచ్చు. పచ్చడి కూడ చేసుకోవచ్చు).

కొరుకుడు పుండ్లకు: ఆడవారికైనా మగవారికైన 'కొరుకుడు పుండ్లు (వి.డి. / సవాయి రోగం)' వస్తే– గట్టు గొరిమిడి మొక్క (ముళ్ళ గోరింట: Barleria prionitis) ఆకులతోబాటు కొద్దిగా ఉప్పుకల్లు వేసి మెత్తగా నూరి, కొరుకుడు వ్యాధి ఉన్న అంగాలకు రాయాలి.

తిక్క కుక్క కరిస్తే: నల్లేరు కాడ(Cissus quadrangularis), పసుపుకొమ్మూ కలిపి నూరి, పిచ్చి కుక్క కరిచిన చోట పెట్టి కట్టు కట్టాలి. కట్టును ప్రతిరోజు మార్చాలి. మామూలు కుక్క కాటుకూ ఇదే వైద్యం.


కంట్లో పొర కోసెయ్యడానికి (కరిగిపోడానికి) : పొడపత్రం తీగ (పొడపత్రి: + ymnema sylvestre) ఆకులో పిసరంత ఉప్పుగడ్డ కలిపి, బాగా నలిపి, పిండితే వచ్చే రసాన్ని కంటిచుక్కలుగా – రాత్రి పడుకునే ముందు ఒకసారి, మరుసటి ఉదయం లేవగానే మరోసారి వెయ్యాలి.

ఇలా, అనేక అద్భుత యోగాలు చెంచీతల దగ్గర ఉన్నాయి. ఇది 'శాంపిల్' మాత్రమే! మూలికా పరిశోధనలు చేసేవారికి నాగలూటిగూడెం ఓ తరగని గని! దగ్గర్లోనే ఉన్న రోళ్ళపెంట కూడా! ఐతే, నాదో సూచన. 'మానిందే మందు!' అన్నది గిరిజన వైద్య తత్వము. గిరిజన మూలికా విజ్ఞానాన్ని పూర్తిగా వాడుకలోకి తేవాలంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ (who) వారు నిర్దేశించిన పద్ధతిలో పరిశోధనలు జరగాలి. అప్పుడే ఈ వైద్యం అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశం కలుగుతుంది.

గిరిజన వైద్యం ఈ మాత్రమైనా వెలుగులోకి రావడానికి కారణం? ప్రాంతీయ వైద్య విధానాల గొప్పదనాన్ని, అవసరాన్ని అయిదారు దశాబ్దాలుగా ప్రచారం చేస్తున్న ప్రపంచ ఆరోగ్య సంస్థే !



కొప్పుల హేమాద్రి



చిత్రకారుడు: వి. వెంకట రమణ, విశాఖపట్నం.

గాంధీ మతము

సీ. బడుగు పేదలకు సుభద్రంబు గూర్చుటే
ధీలలితంబు, గాంధీ మతంబు!
కులమత వర్గాల క్రుళ్ళును ద్రోయుటే
దివ్యభావంబు, గాంధీమతంబు!
పల్లెపట్టులకు సౌభాగ్యంబు నొసగుటే
దీప్తి మతంబు, గాంధీ మతంబు!
స్వాతంత్ర్య ఫలములు సమముగా పంచుటే
ధీరకార్యంబు, గాంధీమతంబు!
తే.గీ. కూడు గుడ్డయు నిలువను గూడునొసగి
దీనులకు సాయపడుట గాంధీమతంబు!
దుక్కిదున్ను కర్షకులకు తోడునీడగా
మెలంగుట నిజమైన గాంధిమతము!

– ఎం.పి. జాన్, దుర్గి, గుంటూరు

మహాత్ముడు

బోసినవ్వులు... బోడిగుండు
కండ్లజోడు... కాళ్ళజోడు
చేతికర్ర ... చేతి పుస్తకం
మొలన సంచి ... మెడన తుండు
మొలకు దోపిన గడియారం ... మనకు దొరికిన బంగారం
ఏమంటారు!?

– శిడగం దొరయ్య, ఏలేశ్వరం

గాంధీజీ జీవనం

ప్రపంచ మానవాళికి ఒక శాంతి సందేశం
గాంధీజీ జీవనం
సమస్త జనులకు ఆదర్శం
గాంధీజీ వేసిన ప్రతి అడుగు
భరత జాతి పరపీడన విముక్తికి అంకురం
గాంధీజీ జీవితం నేటి పాలకులకు కావాలి ఆచరణీయం
స్వార్థ రహితం ఆయన విధానం
సమాజ హితం ఆయన సిద్ధాంతం
సమున్నత లక్ష్యం వైపే ఆయన గమ్యం
సమసమాజ స్థాపనే ఆయన ఆశయం
ఇవే గాంధీజీ నమ్మిన సూత్రాలు
దేశ ప్రతిష్ఠత పెంపుకు ఆయన చేసిన కృషి అజరామరం
మహాత్మునిగా మానవతావాదిగా
భారత ప్రజ మరువదు ఆయన త్యాగం
ఆయన మార్గం అనితర సాధ్యం...

– మల్లి మాలకొండయ్య, కందుకూరు

అడవి చాంతిసిరి నాగార్జున కొండ ప్రాకృత శాసనం

(క్రీ.పూ.3 వ శతాబ్ది)



Āyaka pillar inscription of the regin of Siri Virapurisadata

ఆదిమానవుని అడుగు జాడలతోపాటు అన్ని చారిత్రక యుగాలకు ఆలవాలమైన నాగార్జున కొండ క్రీ.శ. 2వ శతాబ్దిలో విజయపురిగా పిలువబడింది. క్రీ.శ 3వ శతాబ్దిలో ఇక్ష్వాకుల రాజధానిగా విలసిల్లిన విజయపురి, శాసనాల్లో శ్రీ పర్వత విజయపురిగా పేర్కొనబడింది. ఇక్ష్వాకు రాజులు వైదిక మతాన్ని ఆదరించి శివునికి, కార్తికేయునికి, కుబేరునికి ఆలయాలు నిర్మించగా, రాణీవాసపు స్త్రీలు మాత్రం వైదికేతర మతమైన బౌద్ధాన్ని అవలంబించారు. దాదాపు 30కి పైగా బౌద్ధారామాలలో అనేక స్థూప, చైత్య, శిలామండప, విహారాలను నిర్మించి, అమరావతీ శిల్ప కళను పోషించారు. బుద్ధ ధాతువులపై మహా చైత్యాన్ని నిర్మించి, కృష్ణా లోయలో బౌద్ధ ధర్మ ప్రచారానికి చేయూతనిచ్చారు. ఇక్కడున్న విద్యాలయంలో చైనా, గాంధార, కాంభోజ, సింహళం మొదలైన 14 దేశాల ధర్మానుయాయులు, ఉన్నత ధార్మిక విద్యనభ్యసించారు. మాధ్యమిక, శూన్యవాదాలను ప్రబోధించి, శూన్యతాసప్తతి, మూలమాధ్యమిక కారిక, ప్రజ్ఞా పారమిత శాస్త్రాలను రాసిన ఆచార్య నాగార్జునుడు ఇక్కడే ఉండటాన ఈ కొండకు నాగార్జున కొండ అని పేరొచ్చింది. ఇక్కడ జరిపిన తవ్వకాల్లో పురావస్తువులతో పాటు 90 వరకూ ప్రాకృత శాసనాలు దొరికాయి. వాటిలో ఒకటైన అడవి శాంతి సిరి శాసనాన్ని కింద ఇవ్వడమైంది. అప్పటి లిపి, భాషలకు అద్దంపడుతున్న ఈ శాసనం, ఎపిగ్రాఫియా ఇండికా–20 (1929–30) లో ప్రచురించబడింది.

అడవి శాంతిసిరి ఆయక స్థంభశాసనం

శాసనపాఠం: సిధం మహరాజస అ సమేధయాజిస అనేక హిరణ్ణ కోటిగొ సత సహస బల సల సహస పదాయిస సవధేసు అపతిహిత సంక పస వాసి ఠీపు తన ఇ ఖాకుస సిరిచాంత మూలస దుహుతా రణ్ణ సిరివీరపురిస ద తస భగిని మహాసేనాపతి స మహా తలవరస మహాదండనాయకస ధనకానం ఖంద విశాఖమ్నకస భయా మహా తలవరి అడవి చాతిసిరి అపనొ ఉభయ కులం పరినామే(తు)అతనొచ ఉభయ లోక హిత సుఖావహతనాయ భగువతొ సమ్మాసంబుధ సధాతు వర పరిగ హీత సమహా చేతియె ఇమం కంభం పతిధాపంతతి రణ్ణొ సిరి వీరపురి సద తస సంవ 6 వాప 6 దివ 10.

సిద్ధం! అనేక అశ్వమేధ యాగాలు చేసి, కోట్ల వెండి నాణేలను నాగళ్లను దానం చేసిన, వాసిష్టీ పుత్ర ఇక్ష్వాకు సిరిచాంతమూలుని కుమార్తె, సిరివెరపురి సదతుని సోదరి, ధనిక కుటుంబానికి చెందిన మహాసేనాపతి, మహాతలవర, మహాదండనాయక ఖంద విశాఖమ్నకుని భార్య అయిన మహా తలవరి అడవి శాంతిసిరి, పుట్టింటికి, మెట్టినింటికీ, ఈ లోకంలోనూ, పరలోకంలోనూ, హితమూ, సుఖమూ కలగాలని, భగవానుడైన సమ్మాసం బుద్ధుని శ్రేష్టధాతువులపైన నిర్మించిన మహా చైత్య(ఆయక) స్థంభాన్ని శ్రీవీరపురి సదతుని ఆరోపాలనా సంవత్సరం వర్షాకాలం, ఆరోపక్షం, పదోరోజున ప్రతిష్టించింది.



డా ఈమని శివనాగిరెడ్డి – స్థపతి

వెండితెర వెనుక

సహజమైన హాస్యం

సినిమాల్లో చూపే హాస్యం నిజజీవితంలోని సంఘటనల ప్రేరణతో వచ్చినదైతే – అది సహజంగా, ఆహ్లాదకరంగా ఉంటుంది. కృతకంగా రూపొందించినదైతే ఎబ్బెట్టుగా ఉంటుంది. అభిరుచిగల రచయితలు, సినిమా దర్శకులు వీలైనంతవరకూ – నిజజీవితానికి దగ్గరగా ఉండే హాస్యానికే మొగ్గుచూపుతారు. ప్రముఖ రచయిత ధనికొండ హనుమంతరావు ఒకసారి తమ మిత్రులు, 'విజయా'ధినేతలు నాగిరెడ్డి – చక్రపాణిలలో ఒకరైన చక్రపాణి గారిని కలుసుకోవడానికి వచ్చి, మాటల సందర్భంలో తను చూసిన ఒక సంఘటన గురించి చెప్పారు. ఆయన తెనాలిలో ఒక నాటక ప్రదర్శనకు వెళ్లినప్పుడు ఓ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆ నాటకం చూడడానికి రాగానే, ఆ నాటక సంస్థ నిర్వాహకులు సాదరంగా ఆహ్వానించి, ఆ ఎస్.ఐ ని ముందు వరసలో – మధ్యలో ఉన్న కుర్చీలో కూర్చోబెట్టారు. ఆయన



కూర్చున్న ఓ పది నిమిషాలకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వచ్చారు. ఆయనను చూడగానే ఎస్.ఐ లేచి నిలబడి శాల్యూట్ చేసి, తన కూర్చున్న కుర్చీలో ఆయనను ఆసీనుణ్ణి చేశారు. లోలోపల చిన్న బోయినా పైకి వినయాన్ని ప్రదర్శిస్తూ, ఇలా ఉండగా మరో ఐదు నిమిషాలకు పోలీస్ సూపరింటెండెంట్ దిగారు. ఆయనను చూడగానే సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లేచి నిలబడి శాల్యూట్ చేసి, ఎస్.ఐ పడ్డ బాధను తనూ అనుభవిస్తూ, ఆయనకు తన సీటిచ్చారు. తను ఓ పక్కన ఒదిగి నిలబడుతూ! అప్పుడు ఎస్.ఐ ముఖం ఎంతగా వెలిగిపోయిందో!!

ఈ సంఘటన గురించి ధనికొండ చెప్పగానే, చక్రపాణి నవ్వి ఊరుకున్నారు. ఇది జరిగిన ఏడెనిమిది సంవత్సరాల తర్వాత ధనికొండ – విజయావారి 'పెళ్లి చేసి చూడు' (1952) చిత్రాన్ని థియేటర్ లో చూస్తున్నారు. ఆ చిత్రంలో వియ్యన్న కూతురు పెళ్లి సందర్భంలో తను చెప్పిన పోలీస్ అధికారుల సంఘటనను చక్రపాణిగారు సందర్భోచితంగా ప్రవేశపెట్టడం, ఆ పోలీసు అధికారులు ఒకరి తర్వాత ఒకరు లేచినిలబడినప్పుడల్లా థియేటర్లోని ప్రేక్షకులు ఆ సన్నివేశాలకు పడీపడీ నవ్వడం చూసి ఆశ్చర్యపోయారు. చక్రపాణి గారి జ్ఞాపకశక్తికి, ఆయన 'సమయ' స్ఫూర్తికీ ధనికొండ ఆనందించారు!

హాస్యనటుడి విషాదాంతం!

హాస్యనటుల్లో తొలితారగా వెలిగారు కస్తూరి శివరావు. వాహినీవారి 'గుణసుందరి కథ'లో (1949) ప్రధానపాత్ర ధరించిన శివరావు – ఆరోజుల్లో అత్యధిక పారితోషికం (లక్షరూపాయలు) అందుకున్న తొలి



హాస్యనటుడిగా పేరు తెచ్చుకున్నారు. 'స్టార్' అయిన తర్వాత 1950 లో సొంతంగా తన దర్శకత్వంలోనే 'పరమానందయ్య శిష్యుల కథ' తీశారు. అక్కినేని నాయకుడు. ట్రాజెడీ ఏమిటంటే, ఆ కామెడీ చిత్రం పరాజయం పాలైంది. ఆయనకు వేషాలూ తగ్గిపోయాయి. దాంతో శివరావు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. ఉన్న పెద్ద ఇల్లు, రెండు కార్లు...అన్నీ పోయాయి. దుర్వ్యసనాలకు బానిస అయ్యారు. మద్రాసు వీధుల్లో పెద్ద కారులో దర్జాగా కూర్చుని వెళ్లే కస్తూరి శివరావు – ఆ తర్వాత అదే వీధుల్లో డొక్కు సైకిల్ మీద తిరిగారు. అదీ లేనప్పుడు నడుస్తూ వెళ్ళేవారు. "ఇంటిపేరు కస్తూరివారు....ఇంట్లో గబ్బిలాలకంపు" అని తన మీద తానే జోకులు వేసుకుని నవ్వితే, ఆయన అభిమానులు ఆ మాటలు జీర్ణించుకోలేక బాధపడేవారు.

సినిమాలు లేకపోయేసరికి, రంగస్థల నాటకాల మీద ఆధారపడిన శివరావు 1966 ఫిబ్రవరి 25న తెనాలిలో ఒక నాటకంలో నటించి, రైల్వే స్టేషన్ లో ఓ బెంచీమీద పడుకుని నిద్రలోనే ప్రాణాలు కోల్పోయారు. ఎవరో కొందరు ఆయనను గుర్తించి, జాలిపడి, ఆ మృతదేహాన్ని కారు డిక్కీలో మద్రాసుకు చేర్చారు. అప్పుడు చిత్రరంగంలోని కొంతమంది అభిమానులు చందాలు వేసుకొని, శివరావు అంతిమ సంస్కారాలు నిర్వహించారు. వేలాది అభిమానులను సొంతం చేసుకుని, చిత్రసీమలో 'స్టార్'గా వెలిగిన శివరావు అంత్యక్రియలకు వచ్చినవారు కేవలం ఏడుగురే! అదే ఆయన విషాదాంత కథ!!

లతా మంగేష్కర్ రాగబంధం!

మధురగాయని లతామంగేష్కర్ 'మహల్'(1949) అనే సినిమాలో ఆలపించిన ఆయేగా... ఆయేగా... ఆనేవాలా... ఆయేగా' పాట యువతరాన్ని ఉర్రూతలూగించింది. ఐతే ఆమె నిజ జీవితంలోకి మాత్రం ఆ 'ఆనేవాలా' రాలేదు. నేపథ్య గాయకుల్లో



'లెజెండ్'గా ఖ్యాతి సంపాదించిన కుందన్ లాల్ సైగల్ పట్ల లతామంగేష్కర్ కున్న ప్రేమారాధన – చిత్ర సీమలో అందరికీ తెలిసిన విషయమే. ఐతే, చాలా కొద్ది మందికే తెలిసిన సంగతి మరొకటుంది. కె.ఎల్. సైగల్ మరణవార్త వినగానే శోకసాగరంలో మునిగిన లత – వాళ్లింటికి వెళ్లి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించింది. ఆ సందర్భంలో అలా అడగవచ్చునా, అడగకూడదా అని కూడా ఆలోచించకుండా, "సైగల్ గారి జ్ఞాపకార్థం ఆయన ఉపయోగించిన వస్తువు ఏదైనా నాకివ్వండి... నేను దాచుకుంటాను" అని ఆయన కుటుంబ సభ్యులను అర్థించింది. సైగల్ పట్ల లతకు ఉన్న అభిమానాన్ని అర్థం చేసుకున్న వాళ్లు మరో మాట మాట్లాడకుండా ఆయన వేలి ఉంగరాన్ని తీసి ఆమెకు ఇచ్చారు. అప్పట్నించీ ఇప్పటి వరకూ లతామంగేష్కర్ తన చేతి వేలికున్న ఆ ఉంగరంలోనే సైగల్ ను చూచుకుంటూ ఉంటారు. ఇదేనా 'రాగబంధం' అంటే?!

బాపు 'సెన్స్ ఆఫ్ హ్యూమర్ '

కొందరు దర్శకులు – తాము తీసిన చిత్రాలను ఎవరైనా విమర్శించినా, వాటిలోని లోపాలను ప్రస్తావించినా తట్టుకోలేరు. కానీ ప్రసిద్ధ దర్శకులు బాపు తన చిత్రాలను ఆకాశానికెత్తేసినా పొంగిపోయేవారు కాదు. విమర్శిస్తే క్రుంగిపోయేవారు కాదు. ఆయన తన 'ఫెయిల్యూర్స్' పై కార్టూన్లు కూడా వేసుకుని –



నవ్వించేవారు. విమర్శలను 'స్పోర్టివ్' గా తీసుకునేవారు. ఉదాహరణకు బాపు తీసిన 'బంగారు పిచుక'ను, ఆ తర్వాత కొన్నేళ్లకు 'పెళ్లికొడుకు'గా తీస్తే, జంధ్యాల గారు ఈ రెండు చిత్రాలనూ పోల్చి చూపుతూ – "మొదటిది 'టూ ఎర్లీ' అని, రెండోది 'టూ లేట్' అని తమాషాగా కామెంట్ చేశారు. బాపు అపార్థం చేసుకోకుండా హాయిగా హర్షించారు.

బాపు సెన్స్ ఆఫ్ హ్యూమర్ ఎలా ఉంటుందంటే ఆయన తీసిన 'సంపూర్ణ రామాయణం' చిత్రం నూరు రోజుల పండగ సందర్భంగా ఓ పెద్ద హోటల్ లో ఆ చిత్రంలోని తారలు, తదితర ప్రముఖులూ సమావేశమయ్యారు. అప్పుడు వాళ్లందరిలోనూ కైకేయి పాత్ర ధరించిన జమున – బాపు గారికి ప్రత్యేకంగా కనిపించారు. వెంటనే అప్పటికప్పుడు బాపు పేల్చిన జోకు "రావణాసురుడు సీతను చూడడానికి ముందు కైకేయిని కాని చూసి ఉంటే, ఆమెనే ఎత్తుకుపోయేవాడు" అనే సరికి రావణపాత్రధారి ఎస్.వి రంగారావుతో సహా అక్కడున్న అందరూ గొల్లున నవ్వారు!



బి.కె. ఈశ్వర్

భాష దానంతటదే వ్యాపిస్తుంది. జలపాతంలా భాష కొండలు దిగుతుంది. వాగులై ప్రవహిస్తుంది. ఎటొచ్చీ మనుషులుండాలి. వారి మాటలుండాలి. సమయాన్ని బట్టి, సందర్భాన్ని బట్టి భాష రకరకాలుగా రూపాలు మార్చుకుంటూ వొదిగిపోతుంది. భాషకి ప్రాణం వుంది. భాష ప్రకృతిలో భాగం. నిరంతరం కొత్త చిగుళ్ళు తొడుగుతూ వున్నట్టే భాష కూడా కొత్తమాటలను విడు-స్తూ వుంటుంది. ప్రకృతిలో చెట్లు రకరకాలుగా బీజవ్యాప్తి చేసుకున్నట్టు, భాష భాషని బతికించుకుంటుంది. రకరకాల వాహికల ద్వారా విస్తరిస్తుంది. అన్ని వాహికలూ ఒక్క మనిషి మాత్రమే సమకూర్చగలడు. భాషకు శక్తి ఉంది. దేశం కాని దేశం వెళతాం. మన భాష వారికి, వారి భాష మనకు తెలియదు. కాని వారితో వ్యాపారమో వ్యవహారమో నెరపాలి. అలాంటప్పుడు శక్తిహీనులమవుతాం. భూమ్మీద కనీసం పాతిక కోట్ల మందికి సుపరిచయమైన తెలుగు భాషని జాతి విస్మరించకూడదు. సాంకేతిక పరిభాషలు ప్రపంచమంతా ఒక్కలాగే వుంటాయి. వాటిని అనుసరిస్తూ మాతృభాషని వాడుకోవాలి. భావవ్యక్తీకరణకు తెలుగులో మాటలు లేవని కొందరు ఆరోపిస్తూ వుంటారు. ఇది సరికాదు. వేల సంవత్సరాల చరిత్ర గల తెలుగు భాషలో మాటలకు కొదవా? వజ్రాలు ఖనిజాలు కలిగిన గనులు ఎలా తయారవుతాయో మాటల గనులు కూడా అలాగే తయారవుతాయి. ప్రకృతి సంక్రమింప చేసే పరిణామాలు అమూల్యమైన ముడి పదార్థాలను రూపొందిస్తాయి. భాష రకరకాల కలయికల వల్ల, వలసల వల్ల, ఆర్థిక సాంఘిక మత పరిస్థితుల మార్పుల వల్ల విస్తృతమవుతుంది. పరపరాగ సంపర్కంతో కొత్త పంటలు పండుతుంది. తెలుగు భాష పుప్పొళ్ళు నిండుగా గల పూదోట. దానిని సంరక్షించుకుందాం.

– సంపాదకుడు

ఎవరి యాస వారిదే

ఏ గూటి చిలుక ఆ గూటి పలుకు పలుకుతుందని సామెత. చిలకలే కాదు మనుషులైనా అంతే. పద



కవితా పితామహుడు అన్నమాచార్య పదాలలో నాటి రాయలసీమ జనపదాలలో విహరించే అచ్చ తెలుగు పదాలు పుష్కలంగా వినిపిస్తాయి. జాజర, తుమ్మెద లాంటి పూతలను అన్నమయ్య విరివిగా వినియోగించారు. క్షేత్రయ్య, సారంగపాణి పదాలలో ఆయా ప్రాంతాల నుడికారపు సొంపు వినిపిస్తుంది. కూచిపూడి నాట్యంలో వినవచ్చే ప్రాచీన సంప్రదాయ కీర్తన– " మధురానగరిలో చల్ల నమ్మబోదు, దారి విడుము కృష్ణా" చాలా ప్రసిద్ధమైంది. కృష్ణాతీరంలో మజ్జిగను "చల్ల" అంటారు. ఇప్పటికీ ఆ వాడుక అలాగే వుంది. "వారికి అలా ఇలా లాగే చల్ల కూడా..." అని ఒకాయన చమత్కరించారు. చెట్ల పాదులు తవ్వడమని గుంటూరు ప్రాంతం వారంటే గొప్పలు తవ్వడమని కృష్ణా గోదావరి తీరం వారంటారు. తెలంగాణా ప్రాంతంలో "ఉయ్యాల..." పూతని ఎక్కువ వాడతారు.

బతుకమ్మ తెలంగాణ వారికి పెద్ద పండుగ. పచ్చటి పూలతో బతుకమ్మలను తయారు చేస్తారు. తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ ఆడతారు. "బతకమ్మ బతకమ్మ వుయ్యాలో...బంగారు బతకమ్మ వుయ్యాలో" పల్లవితో ఆ తల్లిని అనేక కోరికలు కోరతారు.

"అక్కడ మామిడి పళ్ళు తూకానికి అమ్ముతారు?" అని హైదరాబాద్ మామిడి సంస్కృతి గురించి ఇతర చోట్ల విచిత్రంగా చెప్పుకుంటారు. అదే మరి గోదావరి జిల్లాల్లో "పరక" అంటే పదమూడు మామిడిపళ్లని అర్థం. పావు అంటే నాలుగోవంతు. పరక అంటే ఎనిమిదోవంతు. వందలో ఎనిమిదో వంతు పన్నెండున్నర. కనుక పదమూడు ఖాయమైంది. ఫలహారశాలల్లో ప్లేటు అంటే రెండు అని అర్థం. కొన్ని చోట్ల మారుతూ వుంటుంది. కొన్ని పదార్థాలు ప్లేటుకి నాలుగు వస్తాయి. చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి "కథలు–గాథలు" చదువుతుంటే ఎన్నో కొత్త నుడికారాలు పలుకుబడులు కనిపిస్తాయి. చెళ్లపిళ్ల పుట్టింది ఇంజరం, పెరిగింది కడియం, చదివింది కకారాది గ్రామాల్లో అంటారు. అంటే ఆయన కడియం, కాపుల పాలెం, కాటవరం, కాజులూరు, కడియెద్ద, కాశీ కాకినాడలలో చదివారు. కనుక అలా చమత్కరించారు. గోదావరి నీళ్ళకు తెలివి , ఆకలి, చమత్కారం ఎక్కువంటారు. "హరీలేదు అచ్యుతా లేదు" అని సామెత. అ నించి హ దాకా ఏదీ లేదని అర్థం. హరి అచ్యుత అనే రెండు విష్ణునామాలతో, ఆది అక్షరం నుంచి అంత్యాక్షరం దాకా చెప్పేసి చిన్న సామెతగా కుదించడం గొప్పగా అనిపిస్తుంది. మరబియ్యం వచ్చి దంపుడు బియ్యానికి కొక్కెట్టాయి– అంటే ఎసరు పెట్టాయని అర్థం. ఎసరు పెట్టడాన్ని మనం నష్టపరచడం, నెత్తిపైకి కొంపమీదికి తేవడం అనే అర్థంలో కూడా వాడతాం. గోదావరి ప్రాంతంలో ఒక పనిని అప్పగించడాన్ని పురమాయించడం అంటారు. కంజాయించడం, బెత్తాయించడం కూడా తరచు వినిపిస్తాయి. దర్జీకి వస్త్రం యిచ్చినపుడు, వడ్రంగికి కలప యిచ్చినపుడు బెత్తాయించికుట్టు, బెత్తాయించి చెయ్యి అని సూచిస్తారు. శాల్తీ, వురుము అనే మాటలు అన్ని ప్రాంతాల్లో వినిపిస్తుంది. శాల్తీ గల్లంతైంది అంటే యిక్కడ మనిషి అనుకోవాలి. ఇంటి నిర్మాణంలో ద్వారాలు కిటికీలు చెప్పేటప్పుడు శాల్తీలు, వురుములు అంటారు. పెట్టె బేడా, మూటా ముల్లెలను లెక్క చెప్పేటప్పుడు కూడా యిన్ని శాల్తీలు, యిన్ని వురుములు అంటారు. ఈ మాటలన్నీ పాతబడి పోయి, ప్రస్తుతం "అయిటమ్స్" వాడుకలో వుంది.

శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి కథల్లో, అనుభవాలలో గోదావరి జాను తెలుగు గుబాళిస్తుంది. " అల్లాంటి తవ్వాయి వస్తే" అని శ్రీపాద కథ. తవ్వాయి అంటే తగువు, సమస్య. "సారాయం తాగుతారు, చెరుకు పానకం పుచ్చుకుంటారు"– యీ తేడాను విడమరిచి చెప్పారు శ్రీపాద. "మొలలోతు దు:ఖంలో మోకాలి లోతు సంతోషం" అనే సామెత గుడ్డిలో మెల్లకు తోబుట్టువు.

"తరవాణి" గోదావరి ప్రత్యేకమైతే మిరప్పళ్ల గోంగూర గుంటూరు ప్రత్యేకత. తరవాణి ఒకప్పుడు సంప్రదాయంగా ఇంటింటా నిలిచేది. తరవాణి కుండ తల్లితో సమానం అంటారు. చద్దిఅన్నం, మజ్జిగ, దబ్బా ఆకులు, ఉప్పు వగైరా దినుసులు కుండలో వేసి పులియబెడతారు. ఉగాదికి దీన్ని స్థాపిస్తారు. వేసవి కాలమంతా దీన్ని సేవించి సేద తీరుతారు. అక్షయ-పాత్రలా తరవాణి కుండని అన్నం మజ్జిగలతో తిరిగి నింపుతూ ఉంటారు. ఎవరి రుచులు వారివి. ఎవరి యాసలు వారివి. అన్నీ గొప్పవే.

దసరా



మనకు వచ్చే పెద్ద పండగలలో ముఖ్యమైంది. తొమ్మిది రోజులు శరన్నవరాత్రిళ్లుగా అమ్మవారికి పూజలు జరుగుతాయి. ఒక అర్ధ శతాబ్దికాలం వెనక్కి వెళితే

ధరసింహాసనమై నభంబుగొడుగై తద్దేవతల్ భృత్యులై

సిరి భార్యామణియై విరించికొడుకై శ్రీగంగ సత్పుత్రియై

పరమామ్నాయము తెల్లవందిగుణమై బ్రహ్మాండ మాగారమై

వరుసన్ నీ ఘనరాజసంబు వర్ధిల్లు నారాయణా!

ఉపాధ్యాయులు యీ పద్యంతో పాటు మరికొన్ని పాటలు పిల్లల నోటికి పట్టించేవారు. విష్ణుమూర్తి ఘనరాజసాన్ని చెప్పే గొప్ప పద్యం. ఇప్పుడు కూడా మన పిల్లలకు నేర్పించి, దాని అర్థం చెప్పి వారిచే పాడించుకుని వినచ్చు. తెలుగు పద్యం ఎంత మహత్తరమైందో గ్రహించి తరించవచ్చు.

దాని తర్వాత జయాభి జైభవ! దిగ్విజైభవ! అంటూ జేజేలు పలికించేవారు. ఆ తరువాత –

పావలా అయితేను పట్టేదిలేదు

అర్ధరూపాయైతె అంటేది లేదు

ముప్పావలా అయితేను ముట్టేది లేదు

విచ్చురూపాయైతే పుచ్చు కుంటామండి

అయ్యవారికి చాలు అయిదు వరహాలు

పిల్లవాండ్రకు చాలు పప్పు బెల్లాలు

జయాభిజైభవ ! దిగ్విజైభవ !


ఇలా సాగేది దసరా పాట. వీధి బడులు నడిపే రోజులలో అయ్యవార్లకు దసరా కానుకలే భృతి. పిల్లలను వెంట తీసుకుని వారిచే విద్యా ప్రదర్శన చేయించి కానుకలు స్వీకరించేవారు. ఈ వేడుకలో మగపిల్లలు విల్లంబులు, ఆడ పిల్లలు కోతి బొమ్మలు ధరించే వారు. విల్లంబులతో బుక్కాలు జల్లే అవకాశం ఉండేది. వూరేగింపుగా బడి మొత్తం ఇంటింటికీ వెళ్లేది. తల్లిదండ్రులు యథాశక్తి గురువులను సత్కరించి పంపేవారు. కలిగిన వారు నూతన వస్త్రాలు, ధన ధాన్యాలు సమర్పించేవారు. అన్ని వృత్తుల వారికీ యీ తరుణంలో దసరా మామూళ్లు (ఈనాం) ముట్టేవి. ఇప్పుడీ మొహమాటాలు అంతరించి పోయాయి.

దసరా పులివేషాలు గొప్పవేడుక. విచిత్ర మేమంటే పులివేషం కట్టేవారిలో ఎక్కువ మంది ముస్లిం సోదరులే వుండేవారు. వొళ్లంతా రంగు పూసుకుని, పులు ముసుగుతో డప్పు వాద్యానికి అనుగుణంగా పులి ఆట ఆడేవారు. ఉత్సాహంగా, రౌద్రంగా, భయంగా, ఆవేశంగా పులి నాట్యంలో నవరసాలను ప్రదర్శించేవారు. వూరి వారందరికి అదొక వేడుక.

ఈ విజయదశమి వేడుకలలో ముఖ్యమైంది ఆయుధ పూజ. పనివారికి వారి పనిముట్లే ఆయుధాలు. పూర్వం రథాలను, ఆయుధాలను పూజించే వారట. ఇప్పుడు కూడా తమ వాహనాలను పూజించుకుంటారు. సుత్తి, దాగలి, తరిమిడి చక్రం, కొలిమి, గాలి తిత్తులు కమ్మరపు ముఖ్య పనిముట్లు. ఉలి, బాడిత, రంపం, బరమ, చిత్రిక గుల్ల (కొన్ని చోట్ల దుగోడ అంటారు) వడ్రింగి పనిముట్లు. సారె కుమ్మరి ఆయుధం. కదురు, కండె, చిలప, చిలక, మగ్గం నేత శిల్పి సరంజామా. తాపీ, మట్టం, వడంబం కట్టడపు మేస్త్రీ పనిముట్లు. పలుగు, పార, కొడవలి, గొడ్డలి, నాగలి, బండి ఇంకా ఏతం సామగ్రి, మోట సామగ్రి యివన్నీ రైతు పూజించే ఆయుధ సామగ్రి. నిత్యకృత్యంలో తమకు ఉపయోగపడే పరికరాలను గుర్తించి, గౌరవించి, పూజించే అత్యుత్తమ సంస్కారం మన జీవనాడులలో ఉంది. అందుకు మనం గర్వించాలి. పనిముట్లు మారచ్చు. సాంప్రదాయం మారదు. దసరా శుభవేళ అందరికీ జయాభిజైభవ !

దిగ్గజాలు

తెలుగులో అష్టదిగ్గజ కవులుగా ప్రసిద్ధి పొందిన కవులు అల్లసాని పెద్దన, అయ్యలరాజు రామభద్రుడు, తెనాలి రామకృష్ణుడు, ధూర్జటి, నంది తిమ్మన, పింగళి సూరన, భట్టుమూర్తి మాదయగారి మల్లన. వీరు ప్రబంధ రచనలు చేసి ప్రసిద్ధులయారు. మన



కావ్యభాషని, శిల్పాన్ని సుసంపన్నం చేసిన మహనీయులు. వారి పేర్లతో బాటు వారు రచించిన కావ్యాలను, అందులోని గొప్ప పద్యాలను పిల్లలకు చెబితే మనకూ ఆనందంగా ఉంటుంది. వికటకవిగా హాస్యచతురునిగా పేరుబడ్డ తెనాలి రామకృష్ణుని పాండురంగ మహత్యంలో పద్యాలు మరోసారి చదివి ఆనందించండి.

సామెతలు

ఆకాశానికి నిచ్చెనలు – అంటే శక్తిని మించిన ఆశలు పెట్టుకోవడం. అసాధ్యాలను తలపెట్టడం. "కొండకు నాగళ్లు పట్టించడం" దీనికి సమానమైన సామెత.



కొండని నాగలితో దున్ని చదును చేయాలనుకోవడం జరిగే పనికాదు. స్వర్గానికి నిచ్చెనలు – ఇది కూడా ఆ కోవలోనిదే. ఈ పేరుతో విశ్వనాథ సత్యనారాయణ మంచి నవల రాశారు.

ఏదైనా ఒక కాగితానికి విలువ లేదా చెలామణీ లేకపోతే, అది నాలుక గీసుకోవడానికి కూడా పనికిరాదు అంటారు. ఈ వాడుక, యీ ప్రయోగం ఎలా వచ్చింది? కాగితంలో నాలుక గీసుకోవడమేమిటనిపిస్తుంది. నిజానికి ఇది చాలా ప్రాచీనమైన సామెత. కాయితం తయారీకి ముందు, రాత వ్యవహారాలన్నీ తాళపత్రాలపై జరిగే నాటి సామెత. ఆ రాతకు ఏ మాత్రం విలువ లేదని చెప్పడానికి, తాటాకు కాబట్టి నాలుక ప్రస్తావన వచ్చింది. రాతలు కాగితం మీదకు వచ్చి నాగరికత మారినా సామెత మాత్రం మిగిలిపోయింది. అలవాటుగా వాడేస్తాం గాని దీనిపై ఎవరికీ సందేహం కూడా రాదు. ఇలాంటి సామెతలు, జాతీయాలు చాలా దొరుకుతాయి.

పొడుపు – విడుపు

పొడుపు :

ఎగురుతుంది గాని పక్షి కాదు, రంగులుంటాయి గాని పువ్వుకాదు. అయినా అందరూ గౌరవిస్తారు.

[illegible]

– శ్రీరమణ


మనవి

ఇది తెలుగు మాటలను రకరకాలుగా తలుచుకునే శీర్షిక. మీరు కూడా యీ శీర్షికలో చేరండి. మాతృవందనం చేయండి.

– సంపాదకులు
ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక

ఇంగ్లీషులో శేషేంద్ర షోడశి

అర్థ శతాబ్ది ఆలస్యమైనా అమృతమే!



Shodasi: Secrets of Ramayana
పేజీలు : 248, వెల : 400/-
ప్రతులు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో...

గుంటూరు శేషేంద్రశర్మ గారు మన కవి, విద్వన్మణి, మన సంపద. మన ప్రాచీన, ఆధునిక కావ్యాత్మని ఆవాహన చేసుకొని పాతకొత్తల మేలు కలయికగా నిలిచిన ఆధునిక మహకవి శ్రీశ్రీ. ప్రాచీన కవిత్వంలో కూడా వేదోపనిషత్, ఇతిహాస, మహాకావ్యాల భారతీయ వాఙ్మయాన్ని ఔపోసన పట్టిన శేషేంద్ర శ్రీశ్రీ కంటే రెండాకులు ఎక్కువే. కానీ, ఆయన అభ్యుదయ 'యుగకవి ' గా, 'విప్లవ భాషా విధాత ' గా అపకీర్తి పొందారు. అది స్వయంకృతాపరాధం. 'పక్షులు (1958)', 'ఋతుఘోష (1963)' నాటికే అత్యద్భుతమైన కవిత్వాన్ని అందించిన శేషేంద్ర 1970–74 ప్రాంతాల్లో తెలుగు ఆధునిక కవిత్వం పేరిట చెలామణి అవుతున్న నినాదప్రాయమైన అభ్యుదయ, విప్లవ కవిత్వాల మీద పోట్లాట లాగా రాసిన పరాయి కవిత్వమే ఆయన ఆధునిక కవిత్వం ('మండే సూర్యుడు' ? 1974, 'రక్తరేఖ', 'నా దేశం – నా ప్రజలు'వగైరాలు) . ఆధునిక కవులు కొందరికి మొలిచిన కొమ్ములు, ముందుయుగం దూతలుగా వారికి తగిలించిన భుజకీర్తులు పండిత కవి శేషేంద్రకి సహజంగానే ఆగ్రహం కలిగించి ఉండొచ్చు; దాని ఫలితమే కవిసేన ఉద్యమం. కవిసేన సైనికులు (కవులు) కవిత్వమంటే ఏమిటో నిరూపించడానికి పంతం కోసం రాసినందు వల్ల, వారి కవిత్వమంతా ఒట్టి పదాడంబరంగా, శబ్ద లౌల్యంగా సాహితీ చరిత్రలో మిగిలి పోయింది. 'నేనెప్పుడు గొంతెత్తినా నా కోసం కాదు... ఐదు కోట్ల మంది కోసం కాదు... యాభై కోట్ల మంది కోసం... '(ఇప్పుడా సంఖ్య 125 కోట్లు దాటిపోయిందనుకోండి..) అని ప్రకటించుకున్న కవిసేన సేనాని– శేషంద్ర తన అస్తిత్వ మూలాల్లో ఉన్న వైదికభాషని తనది కాని విప్లవ కవిత్వానికి ఉపయోగించి 'విప్లవ భాషా విధాత ' అయ్యారు. అందుకే అది ఆయన తనకు తాను చేసుకున్న చేటేనని ఇరవై ఏళ్ల క్రితం రాసిన ఓ వ్యాసం (ఆధునిక కవిత్వానికి కాందిశీకుడు శేషేంద్ర)లో రాశాను.

దానివల్ల జరిగిన నష్టం ఏమిటంటే, 'నా దేశం – నా ప్రజలు' వంటి రచనలు అనేక భాషల్లోకి అనువాదమై ఆయనకి అంతర్జాతీయ ఖ్యాతి దక్కింది గానీ, ఎక్కడ శేషేంద్ర కవితాత్మ ఉందో, ఆ 'స్వర్ణహంస', 'ఋతుఘోష', 'శేషజ్యోత్స్న', 'సాహిత్యకౌముది', 'షోడశి' వంటి రచనలు అనువాదానికి నోచుకోలేదు. ఇప్పుడు, 'షోడశి : రామాయణ రహస్యములు(1964)' ప్రచురితమైన అర్థ శతాబ్దికి ఇంగ్లీషు అనువాదం "Shodasi: Secrets of Ramayana" వెలువడడం శేషేంద్ర సాహితీప్రేమికులకి కొంత ఊరట. మహాభారతం రామాయణానికి ప్రతిబింబమని శేషేంద్ర సాధికారంగా సోదాహరణంగా చేసిన ప్రతిపాదనకి తాను సంభ్రమాశ్చర్యాలకి లోనయ్యానని కవి సమ్రాట్ విశ్వనాథ వారే షోడశి 'పరిచయ పీఠిక'లో రాశారు. అనుష్టుప్ ఛందస్సు అనే తేనెపూతతో కుండలినీ యోగమనే పరమౌషధాన్ని రామాయణ మహాకావ్యం ద్వారా వాల్మీకి మానవాళికి బహూకరించాడని అంటారు శేషేంద్ర, షోడశిలో. వాల్మీకి రామాయణం అంతరాత్మ, ఆ రహస్యాలు పండిత లోకానికి పరిమితం కాకూడదనీ, ఆ ఋషి హృదయాన్ని ప్రజలందరికీ పంచాలనీ పూనుకోవడమే శేషేంద్రలోని అసలైన విప్లవస్ఫూర్తి.

ఆధిభౌతిక రహస్యాలను విడమర్చిన షోడశిని ఇంగ్లీషులోకి ఇప్పుడు ఒక భౌతికశాస్త్రవేత్త (డా. గురజాడ సూర్యనారాయణ మూర్తి) తీసుకురావడం ఓ ముచ్చటైన విరోధాభాస. తెలుగేతరులకి, తెలుగు అంతగా రాని నేటి సైబర్ యుగం తెలుగు వారికి ఈ ఇంగ్లీషు అనువాదం ఒక గొప్ప వరం. ఈ అనువాదాన్ని తీసుకురావడానికి పాటుపడిన శేషేంద్ర తనయుడు, కవి సాత్యకి అభినందనీయుడు.

– నరేష్ నున్నా

గాయాల గానం విజయ్ కవిత్వం

"కనుల అంచులు తాకే నిదుర పడవకై ఇలా మెలకువ తీరాన యెదురు చూడవలసిందే యిక/ ఈ రాత్రి నదిని భారంగా ఈదవలసిందే..."

కోడూరి విజయకుమార్ రాసిన 'ఒక రాత్రి... మరొక రాత్రి'కవితా సంపుటంలో అదే శీర్షికతో వున్న కవితలోని మొదటి నాలుగు వాక్యాలతో మొదలైన ఆ అక్షర స్నేహం మొదటి పేజీ నుండి చివరి పేజీ వరకూ నిరాఘాటంగా హృదయం వెంట ప్రవహించింది. అత్యంత నిరాడంబరమైన వాక్యాల నుంచి భావం ఒక్కో వర్ణంలోకి తర్జుమా అవుతూ, కవర్ పేజీలోనీ వెన్నెలా, చీకట్ల దోబూచులాట లేదా నిర్మల స్నేహమా అనిపించేలా మనసుతో స్నేహిస్తుంది. ఆనందాన్ని వెతుక్కుంటూ మనమెటు పారిపోయినా మనసు మాత్రం

'గాయపరచిన మాటల శకలాల్ని/ ఒకటొకటిగా మోసుకు సాగవలసిందే' అని తీర్మానించేశారు విజయ్. నిదురపడవ, మెలకువ తీరం, రాత్రి నది... యీ మూడు ప్రతీకలు తర్వాతి కవితల్లో వొచ్చే హృదయ గానానికి ముందుమాటలు మాత్రమే.

మొదటి కవితలో ఇంకా ముందు కెళ్తే, 'దోసిలి పట్టిన హృదయంలో తాజా పుష్పమొకటి/ ఎప్పటికైనా చేరుతుందని ఎదురు చూడడటం ఒక భ్రమ...' అంటారు. సత్యమైనకూడా, ఇతరుల అనుభవాలు నిరూపిస్తున్నా కూడా ప్రతి మనసూ తన చుట్టూ నిర్మించుకునే అందమైన ఆ కలల కల్లల గూడుని ఎంతో సున్నితంగా చెప్తారు.



ఒక రాత్రి మరొక రాత్రి
కోడూరి విజయకుమార్
వెల: రూ. 50, పేజీలు: 125
ప్రతులు : అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో...

మాయమైన అడుగులూ, వెనక్కి వెళ్ళలేమన్న సత్యం... బొమ్మ బొరుసుల్లాగ నిత్యకృత్యం. 'ముఖాన్ని కప్పిన తడి చేతులతో/ ఒక రాత్రి మరొక రాత్రి...' ఒక కవితా... మరొక కవితా.. అలా ముప్పైయారు కవితలూ.

"సుమధుర గీతంలా సాగుతుందని ఆశించే యాత్ర ఏదైనా/ అంతిమంగా గాయాల గానంగా మిగులుతుందనే ఎరుక.." విజయకుమార్ గారి కవితలన్నిటిలోనూ మనల్ని మునకలు వేయిస్తుంది.

– జయశ్రీనాయుడు

నేటి నిన్నటి తరాల మధ్య వంతెన!




మా అమ్మానాన్న కథలు,
వెల: రూ. 99, పేజీలు: 246
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో...

ప్రతి యుగంలోనూ తరానికీ తరానికీ మధ్య స్వల్ప వ్యత్యాసాలున్నప్పటికినీ రెండు తరాల మధ్య ఎంతో కొంత సమన్వయం కానవచ్చేది. కాని నేటి తరంలోని యువత జీవన విధానంలోని ఎన్నో మార్పులు వచ్చాయి. ఈ మార్పులకు వారి ఆలోచనా విధానం, విద్యా ఉద్యోగావకాశాలే కాకుండా తక్కువ సమయంలో మితిమీరిన ధనం సంపాదించాలనే వెర్రికాంక్ష, సినిమాల ప్రభావం కూడా కొన్ని ప్రత్యేక కారణాలని చెప్పుకోవచ్చు. అందువలన నేటి పెద్దలకు, పిల్లలకు మధ్య ఒక పెద్ద అగాధం ఏర్పడి ఎవరి మార్గాన్ని వాళ్ళు ఎంచుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ నవధోరణిలో సాగిపోతున్న నేటి యువకులను, వారి తల్లిదండ్రులను దృష్టిలో పెట్టుకొని అనేక మంది సీనియర్ సిటిజన్స్ (రచయితలు) వ్రాసిన కథలు వివిధ పత్రికలలో ప్రచురింపబడి ప్రజాదరణ పొందాయి. తెలుగు కథ రచయితల వేదిక ఇటువంటి మంచి కథలన్నిటినీ ఏర్చికూర్చి 'మా అమ్మానాన్న కథలు' అనే పుస్తక రూపంలో ప్రచురించి పాఠకులకు అందించడం ఎంతో అభినందనీయం.

ఈ పుస్తకంలో వివిధ అంశాలతో కూడిన 37 కథలు ఉన్నాయి.

కె.విమలరాణి

మన ఆధునిక నాటకం ఎలా ఉంది?



నాటకరంగ వ్యాసాలు
ఎన్.ఎస్.కామేశ్వరరావు, వెల: రూ 120; పేజీలు: 148,
ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో...


'నాటకం, జీవితనాటకం, జగన్నాటకం – ఈ మూటింటినీ నాటకమనే అన్నారు. అంటే ఈ మూడు ఒక దానికొకటి అద్దం. ఒకటి మరొక దానిలో చూసుకుంటూ కనబడుతూ ఉంటుంది. అంచేత ఈ మూడు నాటకాల సంగతి కాస్తో కూస్తో తెలిస్తే గానీ అసలు నాటకం తీరుతెన్నులు తెలుసుకోలేమని నా మతం'అన్నారు ఆత్రేయ ఓ సందర్భంలో నాటకం గురించి చెబుతూ. ఎన్.ఎస్. కామేశ్వరరావు 'నాటకరంగ వ్యాసాలు' చదివినప్పుడు – ఈ మూడు నాటకాల గురించి ఆయనకు బాగా తెలుసనే భావం నాటక ప్రియులకు కలుగుతుంది. ముందుమాటలో మునిపల్లె రాజుగారు చెప్పినట్లు 'ఈ వ్యాసాల వెనుక ఎంతో అధ్యయనం, పరిశోధన, జ్ఞానవిస్తరణ ప్రయత్నం వున్నది'. అంతేకాదు భరతముని చెప్పినదాన్ని కాదనగలిగే తెగువా ఉంది. ప్రసిద్ధి చెందిన 'మరో మొహంజదారో' వంటి నాటకంలో తమకు అసహజమనిపించిన అంశాలను అధిక్షేపించడానికి ఆయన ఎంతమాత్రం వెనకాడలేదు. గంభీరమైన చర్చనీయాంశాలతోపాటు 'నాటకాలక్షేపం కబుర్లు" కూడా ఉల్లాసంగా ఉన్నాయి.

బి.కె. ఈశ్వర్


స్వీకారం




అక్షరాంజలి (కవిత్వం)
భగీరథ
వెల: రూ. 200/–
పేజీలు: 92
ప్రతులకు:
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.



నాగరికథ (కథలు)
అనిల్ ఎస్. రాయల్
వెల: రూ. 80/–
పేజీలు: 144
ప్రతులకు:
విశాలాంధ్ర, నవోదయ, ప్రజాశక్తి, ప్రముఖ పుస్తక కేంద్రాలు.



ప్రియమైన...మీకు గుప్పెడు (కవిత్వం)
గండికోట వారిజ
వెల: రూ. 170/–
పేజీలు: 72, **ప్రతులకు:**
పలమనేరు బాలాజి, 6–219, గుడియాత్తం రోడ్డు, పలమనేరు –517 408, చిత్తూరు జిల్లా
ఆర్.ఆర్. బుక్ సెంటర్, పలమనేరు, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.



కవిత్వం ఓ సామాజిక చైతన్యం! (వ్యాసాలు)
డాక్టర్ రాధేయ
వెల: రూ. 140/–
పేజీలు: 190
ప్రతులకు: కవిత నిలయం, 13–1–606–1, శిర్డి నగర్, రెవెన్యూ కాలనీ, అనంతపురం – 515 001, విశాలాంధ్ర బుక్ సెంటర్, నవోదయ బుక్ సెంటర్ కాచిగూడ, హైదరాబాద్.

ఇప్పుడెందుకు విశ్వనాథ ?

విశ్వనాథ సత్యనారాయణ కవిత్వంలో అలంకారప్రాయమైన డొంకతిరుగుళ్లు ఉంటాయిగాని, ఆయన జీవితంలో లేవు. దెబ్బతిన్నా సరే, ముక్కు సూటిగా వెళ్లడమే ఆయన పద్ధతి . కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడడం ఆయన పంథా.

ఒకసారి చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి తన శిష్యులందరినీ ఇంటికీ భోజనానికి పిలిచారు. ఇష్టాగోష్ఠి నడుస్తోంది. గురువుగారు ఒక పద్యం చదివి, ' ఇది నాదో, తిరుపతి శాస్త్రిదో చెప్పగలరా?' అన్నారు. అందరూ 'మీదేనండి' అని ముక్తకంఠంతో చెప్పారు. మాట్లాడక కూర్చున్న విశ్వనాథని గుచ్చి గుచ్చి అడిగారు చెళ్లపిళ్ల. వెంటనే విశ్వనాథ "ఈ పద్యం తిరుపతి శాస్త్రిగారిదేనండీ' అన్నారు. "అంత ఘంటాపథంగా ఎలా చెప్పగలవ్" అన్నారు చెళ్లపిళ్ల. "మీ జన్మలో మీరిలాంటి పద్యం రాయలేరు" అన్న విశ్వనాథ జవాబుకి చెళ్లపిళ్ల నిరత్తుడైనారట.

తనకు నచ్చిందిగాని, నచ్చందిగాని చెప్పేటప్పుడు అందరిలాగా లౌక్యాలు మర్యాదలు పాటించడం విశ్వనాథకు తెలియదు. ఒక సభ నిమిత్తం రాజమండ్రి వెళ్లిన విశ్వనాథ ఒక శిష్యుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. అదే సమయంలో ఒకాయన వారిని కలవడానికి వచ్చారు. నిజానికి ఆయన పద్యకావ్యం వినిపించే పనిమీద వచ్చారు. ఆయన ముందే అనుమతి పొంది వుండడంవల్ల విశ్వనాథకు విషయం అర్థమైంది. బద్ధకంగా ఉందని కబురంపినా వచ్చిన పెద్దమనిషి అర్థం చేసుకోవడంలేదు. చివరకు "నాకు ఛందోబద్ధకంగా వుంది" అని సమాధానం పంపారు. అప్పుడుగాని ఆ వచ్చినాయన వదల్లేదు.

❖ ❖ ❖ ❖

విశ్వనాథ శతాధిక గ్రంథకర్త. పద్యరచనలో ఆయన శైలి ఆయనదే. కిన్నెరసాని లాంటి పాటలలో విశ్వనాథ ముద్ర ప్రస్ఫుటమవుతుంది. ఇక ఆయన రాసిన లక్షపుటల వచనంలో వైశ్వనాథీయం ప్రతి అక్షరంలోనూ తొంగిచూస్తుంది.

"ఆ గడియారము తన తండ్రి చిన్ననాటిది. ఎనిమిదేండ్లు పూజా పునస్కారములు లేకున్నను తిరుగుచునే యుండెను. పదేండ్లకు నిద్రపోయెను. తండ్రి యేదూరు కెళ్లినప్పుడు తానచటున్న పదమూడు దినములు దానికి 'కీ' యిచ్చెను. అది మరల తిరిగెను, ఈ రెండేండ్లు తానప్పుడప్పుడు వచ్చినప్పుడు మాత్రమే యది యాడును. లోని సరంజామ తుప్పైన పట్టదా? దానికి తైల సంస్కారము చేసిన పాపమున నెవ్వడును నెన్నడును పోలేదు. క్రొత్త గడియారములంత నిశ్చలముగా నుండవు. ఇది పాత గడియారము. పాత వస్తువులకు జాంచల్యము లేదు. చెడిపోవుటలేదు. ఆ గడియారము గంటలు కొట్టుచుండ సీత మాటాడుచున్నట్లతని స్వప్నములో దోచెను. సీత మాటాడుచున్నదా? సంగీతము తీయుచున్నదా? సీత స్థిరమైన వస్తువు. చాంచల్యము లేని వస్తువు. తన చేతి



విశ్వనాథ సత్యనారాయణ

గడియారము రెండు వందలు పెట్టి కొనెను. దాని కైదేండ్లలో మూడుసార్లు మరమ్మతు తగిలెను. సీత భారత దేశాత్మ....."

ఇది జేబు దొంగలు నవలలో చిన్న భాగం. ఇది విలక్షణమైన విశ్వనాథ వచన శైలికి మచ్చుతునక. ఒక చిన్న అంశాన్ని సాకల్యంగా చెప్పడం, అక్కడ నుంచి చిన్న చర్చ సాగించి ముగించడం విశ్వనాథ పద్ధతి. నిజానికి ఆయన రచనల్లో ఇతివృత్తంలో కనిపించే ఆసక్తికన్నా, వివరాలలో విపులీకరణలో వుండే అంశాలే చదువరులను కట్టిపడేస్తాయి.

❖ ❖ ❖ ❖

ఒకప్పుడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ పోస్టుకి విశ్వనాథ దరఖాస్తు చేశారు. ఇంటర్వ్యూకి పిలిచారు. అక్కడ కూర్చున్న వారిలో ఒక సీనియర్ ప్రొఫెసరు, "మీరేమైనా పుస్తకాలు రాశారా" అని అడిగారు. విశ్వనాథకు ఆ ప్రశ్నతో అగ్గెత్తుకొచ్చింది. "నేను ఏమి పుస్తకాలు రాశానో తెలియకుండానే నువ్వు ప్రొఫెసరయ్యావా" అని తీవ్రంగా ప్రశ్నించారు. నేను మళ్లీ ఈ విశ్వవిద్యాలయంలో అడుగు పెట్టను. కానీ ఈ విశ్వవిద్యాలయంలో నా పుస్తకాలు చదివేట్టు మాత్రం చేస్తానని శపథం చేశారట. చాలా మంది ఆయనని అహంకారిగా చిత్రీకరిస్తారు. కాదు, ఆయన గంభీర మూర్తి. జీవితంలో ఎన్నో దెబ్బలు అనుభవించిన బ్రాహ్మీమయ మూర్తి. చెళ్లపిళ్ల వారు ఆంధ్ర కవిత్వ మహోదధి. విశ్వనాథ ఆ మహోదధిలో ఎగసి పడిన వుప్పెన. ఆంధ్రులకు దక్కిన వరం.

సభారంగంలో ఆయన ప్రచండంగా వుండేవారు. ఒకసారి గుంటూరు హిందూ కళాశాలకు అతిథిగా వెళ్లారు. సాహితీ ప్రియులైన వల్లభజోస్యుల సుబ్బారావు కళాశాల ప్రిన్సిపాల్. సమున్నతమైన వేదిక మీదకు ఆహ్వానిస్తూ "జలధి విలోల వీచి విలసత్కలకాంచి సమంచితావనీతల..." అన్న పద్యం చదువుతూ విశ్వనాథకు చెయ్యి అందించారు. శర్మిష్ఠను నూతిలో నుంచి బయటకు తీసేవేళ యయాతి తన చెయ్యి అందిస్తున్న సన్నివేశంలో పద్యపంక్తి అది. వెంటనే విశ్వనాథ, "నా అంత పొడుగైన నాయిక మీ ప్రిన్సిపాలంతటి పొట్టి నాయకుడు – ఎంత సొగసుగానైనా వుంటుంది సరాగం" అంటూ వేదిక ఎక్కారు. సభ కరతాళ ధ్వనులతో ఆరంభమైంది.

❖ ❖ ❖ ❖

విచిత్రం! అంత రౌద్రమూర్తీ ఒక్కసారి మెత్తబడి పోవడమూ కద్దు. ఒక సభలో విశ్వనాథ పి. హెచ్‌డి పట్టా గ్రహీతలందరినీ ఘాటుగా దుయ్యబట్టారు. ఎందుకో ఉన్నట్టుండి వారి దృష్టి అటుమళ్లింది. లోతు లేని చౌకబారు పరిశోధనలు చేస్తున్నారని ఆరోపణ. అప్పుడు ఆచార్య జీ.వి.సుబ్రహ్మణ్యం వంతు వచ్చింది. చాలా వినయంగా సుబ్రహ్మణ్యం ఆరంభించారు. "అయ్యా, మేం మీ మీదనే పరిశోధన చేస్తున్నాం. మిమ్మల్ని అర్థం చేసుకోడానికి పరిశోధన ద్వారా ప్రయత్నం చేస్తున్నాం. ఇలా చేస్తున్న వారిపై ఆగ్రహించవద్దు. వీరంతా మీరు వెలిగించిన దీపాలు. విశ్వనాథ సాహిత్యం లేకపోతే ఈ దీపాలు వుండేవి కావు. మీ ఆగ్రహాన్ని మేము అనుగ్రహంగా, ఆశీస్సులుగా స్వీకరిస్తున్నాం. మా పురోభివృద్ధిని కాంక్షిస్తూ మమ్మల్ని దీవించండి" అంటూ శిరసువంచి నమస్కరించారు. విశ్వనాథ ఆ మాటలకు పడగదించిన పాములా అయిపోయారు. నిర్వాహకులు ఆయన కోసం తెచ్చిన శాలువా జీవికి స్వయంగా కప్పారు. ఇష్టమైతే కట్టలు తెగి పోయేటంత యిష్టం. అదీ విశ్వనాథ !

సాహిత్యంలో ఎన్ని శాఖలున్నాయో వాటన్నింటినీ పండించిన మహాస్రష్ట విశ్వనాథ. శశిదూతం, కిన్నెరసాని పాటలు, తెలుగు రుతువులు లాంటి లఘుకావ్యాలు విశ్వనాథకు ఎంతో కీర్తి తెచ్చి పెట్టాయి. రామాయణ కల్పవృక్షం ఆయన తపోఫలం. వేయిపడగలు నవల తెలుగుజాతి నిలువుటద్దం. ఇతర నవలలు, కథలు కవి సమ్రాట్ కథా కథనానికి, వచన శిల్పానికి అక్షర సాక్ష్యాలు. నాటక రచనలో సైతం స్వీయముద్రను ప్రకటించుకున్న నాటక కర్త. ఎన్ని వ్యాసాలు, ఎన్ని విమర్శలు, ఎన్ని పీఠికలు, ఎన్ని ప్రసంగాలు? కవి సమ్రాట్ విశ్వనాథ సమకాలికులుగా పుట్టిన వారెంతో అదృష్టవంతులు. గిరగిర తిరిగే అలాత చక్రంతో తన చేతనను గొప్పగా పోల్చుకున్నారు విశ్వనాథ. నిర్విరామ సాహిత్య సృజనావ్యాసంగంతో కడదాకా కలం దించని సాహితీమూర్తి. సంగ్రామశీలి.

భారతీయతకు, సనాతన సంప్రదాయ విలువలకు విశ్వనాథ పతాకం. తెలుగుజాతికి గిరిశిఖరం. ఈ తరుణంలో మనం విశ్వనాథను సముచితంగా సంభావించుకోవలసిన అగత్యం వుంది. నవ్యాంధ్రప్రదేశ్ అవతరించిన వేళ, విశ్వనాథ సృజనని కృషిని నవతరానికి అందించాలి. విశ్వనాథ సంస్కృతీ కేంద్రాన్ని కృష్ణా తీరంలో నెలకొల్పాలి. వేయిపడగలతో ఆ కేంద్రం తెలుగు సాహిత్యాన్ని సాంప్రదాయాన్ని సంస్కృతులనూ సంరక్షించాలి. అది తెలుగువారికి "కల్పవృక్షం" కావాలి. ఆంధ్ర జాతికది శ్రీరామరక్ష కావాలి.



శ్రీరమణ

మన రాష్ట్రం – మన ప్రభుత్వం

విజయవాడ నుంచే పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న దృశ్యాలు.

ఛాయాచిత్రం 1: వసతులు లేకపోయినా, విజయవాడ నుంచే పాలన చేయాలన్న పట్టుదలతో, తాత్కాలిక కార్యాలయంలోకి లాంఛనంగా ప్రవేశం చేసిన శుభగడియల్లో ముఖ్యమంత్రి చిరునవ్వులు. చిత్రంలో ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, ఆర్థిక శాఖ మంత్రి యనమల, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఐవిఆర్ కృష్ణారావు.

ఛాయాచిత్రం 2: విజయవాడలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో దిశానిర్దేశం చేస్తున్న ముఖ్యమంత్రి

ఛాయాచిత్రం 3: విజయవాడలో బక్రీద్ పండుగ వేళ ముస్లిములకు శుభాకాంక్షలు అందజేస్తున్న చంద్రబాబు నాయుడు







Regd. No.HD - 962/2015-17
Published on 01-10-2015

ఆంధ్రప్రదేశ్

RNI No. 10926/1957
Posting: 4th & 5th



Mohan PUBLICATIONS
ఆధ్యాత్మిక గ్రంథనిలయం

అజంతా హోటల్ ఎదుట, కోటగుమ్మం,
రాజమహేంద్రవరము - 533101.
ఫోన్ : 0883 - 2462565
e-mail : mohanpublications@gmail.com

మావద్ద లభించు గ్రంథములు



వ్రత కథలు - పూజలు

1.	శ్రీ వినాయక వ్రతం	వెల రూ. 10-00
2.	శ్రీ విఘ్నేశ్వరపూజా-పుణ్యాహవాచనం	30-00
3.	శ్రీ విఘ్నేశ్వరపూజ (కాణిపాకక్షేత్రమాహాత్మ్యంతో)	10-00
4.	సంకష్టహరచతుర్థి శ్రీమహాగణపతి వ్రతం	30-00
5.	వరలక్ష్మీవ్రతం	10-00
6.	కేదారేశ్వర వ్రతం	10-00
7.	త్రినాథ వ్రతం(కలర్)	10-00
8.	త్రినాథవ్రతం(సాదా)	5-00
9.	క్షీరాబ్ధి వ్రతం	12-00
10.	మంగళ గౌరీవ్రతం	10-00
11.	వైభవలక్ష్మీవ్రతం ఫోటో యంత్రంతో	25-00
12.	శ్రీలక్ష్మీకుబేర వ్రతం (ఫోటో యంత్రంతో)	25-00
13.	కనకమహాలక్ష్మీవ్రతం (కామేశ్వరీపాటతో)	25-00
14.	సంతోషీమాతా వ్రతం	25-00
15.	ఏడు శనివారాల వ్రతం	25-00
16.	సత్యనారాయణవ్రతం	25-00
17.	శ్రీ సువర్చలాహనుమద్దీక్ష	30-00
18.	శివదీక్ష	10-00
19.	కాత్యాయనీ వ్రతం	20-00
20.	సౌభాగ్య గౌరీవ్రతం	20-00
21.	తిరుప్పావై (ధనుర్మాసవ్రతం)	36-00
22.	స్త్రీల వ్రతకథలు	36-00
23.	స్త్రీలవ్రతకథలుస్థూలాక్షరి (నేదునూరిగంగాధరరావుగారి)	54-00
24.	పెళ్ళి పాటలు - స్త్రీలపాటలు (కామేశ్వరిపాటతో)	36-00
25.	సర్వదేవతా పూజావిధానం	25-00
26.	ఆరువ్రతాలు	30-00
27.	రాహుకాలంలోదుర్గాదేవీపూజా	10-00
28.	తులసి నిత్యపూజ, తులసీఉపయోగాలు	10-00
29.	శ్రీ చక్ర రహస్య విజ్ఞానమ్	36-00
30.	శ్రీచక్ర పూజావిధానం(పెద్దది)	36-00

31.	లక్ష్మీ - గౌరీ నిత్యపూజ	10-00
32.	శ్రీ సరస్వతీ నిత్యపూజ	10-00
33.	శ్రీ దుర్గానిత్యపూజ	10-00
34.	కాలభైరవ నిత్యపూజ	10-00
35.	శివపూజ	10-00
36.	వీరభద్ర పూజ	10-00
37.	ఆంజనేయ నిత్యపూజ	10-00
38.	నాగేంద్ర స్వామి పూజ	10-00
39.	సుబ్రహ్మణ్య నిత్యపూజ	10-00
40.	రామదేవుని కథ	10-00
41.	శివదేవుని కథ	10-00
42.	లక్ష్మీనరసింహపూజ	10-00
43.	వేంకటేశ్వరపూజ	10-00
44.	బ్రహ్మంగారి నిత్యపూజ	10-00
45.	సూర్య నిత్యపూజ	10-00
46.	నవగ్రహ నిత్యపూజ	10-00
47.	రుక్మిణీ కల్యాణం	25-00
48.	ఉమామహేశ్వర వ్రతం	36-00
49.	శ్రీ కామేశ్వరీ వ్రతం	36-00
50.	16 సోమవారముల వ్రతము	25-00
51.	పార్వతీకల్యాణం	25-00
52.	సహస్రకమలవర్తి వ్రతము	25-00
53.	పంచముఖ ఆంజనేయ పూజావిధానము	36-00
54.	అష్టనాగపూజ	36-00
55.	పూజలు ఎందుకుచేయాలి ?	36-00
56.	ఏ దేవునికి ఏపుష్పాలతో పూజించాలి?	36-00
57.	ఏ దేవునికి ఏప్రసాదం నైవేద్యం పెట్టాలి?	36-00
58.	ఏదేవునికి ఏవిధముగాదీపారాధనచెయ్యాలి?	36-00
59.	ఏదేవునికి ఎన్ని ప్రదక్షిణలుచేయాలి ?	36-00
60.	హనుమద్ వ్రతం	36-00
61.	పంచాయతన పూజ	63-00
62.	28 వ్రతములు	120-00
63.	కలశపూజలు (9ఒకేసారి)	150-00
64.	కలశపూజలు (విడివిడిగా) (ప్రింటులో)	....
65.	హ్రీంకార మహాయజ్ఞం (ప్రింటులో)	....
66.	గోమాత	40-00



స్తోత్రాలు సహస్రనామములు

1.	శ్రీ లలితా విష్ణు సహస్రనామస్తోత్రాలు పురాణపండ రాధాకృష్ణమూర్తిగారి సంకలనం	45-00
2.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (హిందీ) ,,	50-00
3.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రములు (ఇంగ్లీషు) ,,	50-00
4.	స్థూలాక్షరిలలితావిష్ణుసహస్రనామస్తోత్రములు(పత్రికసైజ్)	99-00
5.	లలితావిష్ణు (కేస్ బైండ్) 1/8 డెమ్మి	63-00
6.	స్థూలాక్షరీ లలితావిష్ణు (క్రౌన్‌సైజు)కేస్‌బైండ్	108-00
7.	సర్వదేవతా స్తోత్రమంజరి	120-00
8.	సకలదేవతా అష్టోత్తరశతనామావళిః (63)	24-00
9.	విష్ణుసహస్రనామస్తోత్రమ్ (క్రౌన్)	25-00
10.	లలితా సహస్రనామ స్తోత్రమ్ (క్రౌన్)	36-00
11.	లలితా సహస్రనామములు	24-00
12.	లక్ష్మీ సహస్రనామములు	24-00
13.	దుర్గా సహస్రనామములు	24-00
14.	ఆంజనేయ సహస్రనామములు	24-00
15.	శివ సహస్రనామములు	24-00
16.	విష్ణు సహస్రనామములు	24-00
17.	గణపతి సహస్రనామములు	24-00
18.	సుబ్రహ్మణ్య సహస్రనామములు	24-00
19.	గాయత్రి సహస్రనామములు	24-00
20.	లలితావిష్ణు సహస్రనామస్తోత్రాలు	24-00
21.	శ్రీరామా సహస్రనామములు	24-00
22.	సరస్వతి సహస్రనామములు	24-00
23.	సూర్యసహస్రనామములు & ఆదిత్యహృదయం	24-00
24.	శ్రీవేంకటేశ్వరసహస్రనామములు	24-00
25.	మణిద్వీపవర్ణన (పెద్దది)	24-00
26.	సంధ్యావందనం	24-00
27.	మంత్రపుష్పమ్	....
28.	త్రిభాషా హనుమాన్‌చాలీసా	15-00
29.	హనుమాన్ చాలీసా	10-00
30.	మణిద్వీపవర్ణన (పాకెట్)	10-00
31.	ఆరు చాలీసాలు	10-00
32.	శివారాధన (శివస్తోత్రాలు)	10-00
33.	వేంకటేశ్వర సుప్రభాతం (పాకెట్)	10-00
34.	ఆరుదండకాలు	5-00
35.	వేంకటేశ్వర గోవిందనామములు	5-00

36.	అష్టలక్ష్మీ స్తోత్రమ్ కనకధారాస్తోత్రమ్	10-00
37.	దేవీఖడ్గమాలాస్తోత్రమ్ (మహిషాసురమర్దనీస్తోత్రంతో)	10-00
38.	సుందరకాండ (పాకెట్)	10-00
39.	భగవద్గీత మూలం	27-00
40.	రామరక్షాస్తోత్రమ్	15-00
41.	స్తోత్ర రత్నావళి	36-00
42.	పురాణపండ లలితా-విష్ణు సహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
43.	పురాణపండ లలితాసహస్రనామస్తోత్రమ్(మినీ)	10-00
44.	పురాణపండ విష్ణు సహస్రనామస్తోత్రమ్	10-00
45.	పురాణపండ ఆదిత్య హృదయం	10-00
46.	మంత్రపుష్పం (మినీ)	10-00
47.	శివానందలహరి-సౌందర్యలహరి	36-00
48.	కుజదోషం	10-00
49.	కాలసర్ప దోషం	10-00
50.	మీ అప్పులు తీరాలా?	10-00
51.	దృష్టిదోషాలు నివారణ	10-00
52.	పంచసూక్తములు	10-00
53.	సంధ్యావందనం	10-00
54.	రుద్రనమకమ్-చమకమ్	10-00
55.	గాయత్రీమంత్రాలు	10-00
56.	హయగ్రీవ స్తోత్రమాల	10-00
57.	దక్షిణామూర్తి స్తోత్రమాల	10-00
58.	ద్వాదశ జ్యోతిర్లింగాలు - పంచారామాలతో	10-00
59.	శ్రీసూక్తం పురుష సూక్తం	10-00
60.	నవగ్రహస్తోత్రమాల	36-00
61.	మహాన్యాసమ్	36-00
62.	సుందరకాండ గానామృతం	36-00
63.	గోమాతపూజావిధానము	10-00
64.	ఆనందసిద్ధి - 1 శ్రీదేవీ స్తోత్రమాల	108-00
65.	ఆనందసిద్ధి - 2 ఏ సమస్యకు ఏ స్తోత్రమ్ పారాయణచేయాలి	108-00
66.	ఆనందసిద్ధి-3 మానసదేవీ స్తోత్రమాల	108-00
67.	శ్రీ కాలభైరవ రక్షా కవచమ్	63-00
68.	అర్చన	40-00
69.	నిత్యదేవతార్చన	40-00
70.	సర్వదేవతా స్తోత్ర నిధి	99-00
71.	శ్రీచక్ర నవవరణార్చన	63-00
72.	చండీ సప్తశతి పారాయణ క్రమం	99-00
73.	శ్రీదేవి స్తోత్ర రత్నావళి 32 దేవి స్తోత్రాలకు తాత్పర్యంతో	99-00
74.	వనదుర్గా మంత్రానుష్ఠాన క్రమమ్	63-00
75.	శ్రీ కాలభైరవ వ్రతము	63-00



శ్రీ సాయి దత్త గ్రంథములు

1.	శ్రీ సాయిబాబా సచ్చరిత్ర	120-00
2.	సంపూర్ణ శ్రీ గురు చరిత్ర	120-00
3.	శ్రీ సాయిఆరాధన-షిర్డివైభవం	120-00
4.	శ్రీ సాయిబాబా జీవిత చరిత్ర (క్రౌన్)	63-00
5.	శ్రీ గురుచరిత్ర (క్రౌన్)	63-00
6.	నవనాథ చరిత్ర	99-00
7.	శ్రీసాయిచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
8.	శ్రీగురుచరిత్ర (బైండు) ప్రయాణపుపారాయణగ్రంథం	63-00
9.	సత్యదత్తవ్రతం దత్తాత్రేయపూజాకల్పం,సహస్రంతో	30-00
10.	అనఘాదేవీ వ్రతం	30-00
11.	భక్తుల ప్రశ్నలకు బాబా జవాబులు	30-00
12.	శ్రీ సాయిపూజాకల్పం (సహస్రంతో)	25-00
13.	శ్రీ సాయిభజనమాల	20-00
14.	శ్రీ సాయి భజన్స్	20-00
15.	శ్రీ సాయిభక్తి గీతాలు	20-00
16.	శిరిడిహారతులు (భావంతో)	20-00
17.	"శ్రీసాయి"కోటి	27-00
18.	"శ్రీసాయిరామ్"కోటి	20-00
19.	శ్రీ సాయినాథ స్తోత్రమంజరి	10-00
20.	శ్రీ సాయివేయినామాలు	8-00
21.	శ్రీ సాయి హారతులు (పాకెట్)	15-00
22.	శ్రీ సాయి స్తవనమంజరి	10-00
23.	హిందీ శ్రీ సాయి హారతులు	15-00
24.	శని సింగణాపూర్ క్షేత్రమాహాత్మ్యం	63-00
25.	ఇంగ్లీషు శ్రీ సాయిహారతులు	15-00
26.	షిరిడి దర్శనం-శ్రీసాయి వైభవం	99-00
27.	సాయిసత్యవ్రతం	30-00
28.	సాయి అనుగ్రహమ్	120-00
29.	నవగురువారాల వ్రతకల్పము	15-00
30.	శ్రీదత్తలీలామృతము	99-00
31.	హృదయంలో సాయి	15-00
32.	శ్రీషిరిడీసాయి లీలామృతం(శ్రీసచ్చరిత్ర)	120-00
33.	గజాననమహరాజ్ చరిత్ర	99-00



జ్యోతిషాలు

1. 'కాలచక్రం' గంటలపంచాంగం (గార్గేయ)	72.00
2. గ్రహభూమి పంచాంగము (గార్గేయ)	108.00
3. ఆనందసిద్ధి పంచాంగం (వై.వి.శాస్త్రి)	63.00
4. ములుగు వారి రాశిఫలితాలు (12రాశులువారికి)	45.00
5. ములుగు వారి రాశిఫలితాలు విడివిడిగాఒక్కొక్కటి	12.00
6. కాలచక్రంజ్యోతిషక్యాలండర్	30.00
7. గ్రహబలం క్యాలండర్ (శ్రీనివాసగార్గేయ-భక్తిటివి)	30.00
8. శుభమస్తు (పిడపర్తి) క్యాలండర్	30.00
9. సాదా క్యాలండర్	5.00
10. పాకెట్ క్యాలండర్	15.00
11. తాజకనీలకంఠీయమ్	100-00
12. కేరళ జ్యోతిష రహస్యాలు	180-00
13. జ్యోతిష బ్రహ్మ రహస్యాలు	180-00
14. మానసాగరి జాతకపద్ధతి	180-00
15. వరాహమిహిర జాతకపద్ధతి	180-00
16. వధూవర వివాహమైత్రిద్వాదశకూటములు	99-00
17. సింపుల్ రెమిడీస్	180-00
18. శంభు హోరప్రకాశిక	250-00
19. పూర్వ పరాశరి	100-00
20. పరాశర జ్యోతిషవిజ్ఞాన సర్వస్వం	200-00
21. ప్రశ్న సింధు	99-00
22. నక్షత్ర విశేష ఫలితాలు	63-00
23. సూర్యసిద్ధాంతపంచాంగగణితంచేయడంఎలా?	180-00
24. దృక్సిద్ధాంతపంచాంగగణితం చేయడంఎలా?	180-00
25. ఆయుర్దాయ నిర్ణయం	63-00
26. జాతక గణిత ప్రవేశిక	63-00
27. జ్యోతిషమర్మబోధిని	63-00
28. జ్యోతిష ప్రశ్నోత్తరమాల	63-00
29. ముహూర్తం నిర్ణయించడంఎలా?	63-00
30. జాతక మకరందం	63-00
31. జ్యోతిష సరస్వతి	63-00
32. మీజననకాల విశేషాలు	63-00
33. ముహూర్త విజ్ఞాన భాస్కరం	63-00
34. జ్యోతిష స్వయంబోధిని	63-00
35. శుభముహూర్త శిరోమణి	63-00
36. నక్షత్ర ఫలమంజరి	36-00
37. పంచాంగం చూసే విధానం	36-00
38. సర్వార్థ జ్యోతిషం	36-00
39. ప్రాథమిక జ్యోతిషం	36-00
40. నవరత్నములు శుభయోగములు	36-00

41.	శుభశకునాలు	30-00
42.	హస్తరేఖాఫలితాలు	36-00
43.	సంఖ్యల్లో భవిష్యత్	36-00
44.	ముహూర్త దీపిక	99-00
45.	పుట్టుమచ్చలు ఫలితాలు	30-00
46.	కలలు ఫలితాలు	30-00
47.	జాతక చక్రం వేయడం ఎలా?	36-00
48.	మానసాగరి (ప్రాచీనజ్యోతిషగ్రంథం) -పుచ్చాశ్రీనివాసరావు	250-00
49.	జ్యోతిషశాస్త్ర చిట్కాలు	120-00
50.	గుప్తా శతాబ్ది పంచాంగం (1940-2050)	999-00
51.	ప్రశ్నచండేశ్వరమ్	63-00
52.	ద్వాదశభావ ఫలచంద్రిక	250-00
53.	జ్యోతిష శతయోగరత్నావళి (నూరుయోగాలఫలితాలు)	120-00
54.	అంగసాముద్రికం	36-00
55.	హస్త సాముద్రికం	63-00
56.	లాల్ కితాబ్	99-00
57.	శకునశాస్త్రం	63-00
58.	ఆధునికప్రశ్నశాస్త్రం	120-00
59.	పరాశరజ్యోతిష ప్రశ్నజ్యోతిషం	180-00
60.	అష్టకవర్గు (కొండపల్లి)	63-00
61.	బృహత్‌జాతకం (ప్రాచీనప్రతికిపునర్ముద్రణ)	250-00
62.	లగ్నరత్నాకరం	63-00
63.	షట్పంచాశిక	120-00
64.	40 రోజుల్లో జ్యోతిషంనేర్చుకొనండి	270-00
65.	40 రోజుల్లో సాముద్రికంనేర్చుకొనండి	180-00
66.	40 రోజుల్లో సంఖ్యాశాస్త్రం	180-00
67.	40 రోజుల్లో నక్షత్ర (నాడీ) ఫలితములు	270-00
68.	40 రోజుల్లో వైద్యజ్యోతిషం నేర్చుకోండి	250-00
69.	మీ పుట్టినతేదీ అద్భుతరహస్యాలు (సాయిగణపతిరెడ్డి)	270-00
70.	కె.పి.జ్యోతిషం (పరిచయం)	63-00
71.	ముహూర్తచింతామణి	99-00
72.	సూర్యచంద్ర గ్రహణములు	63-00
73.	ప్రసిద్ధవ్యక్తుల జాతకాలు (వేరేకొండప్ప)	180-00
74.	అదృష్టరెమెడీస్	144-00
75.	గ్రహసంచార ఫలనిర్ణయదీపిక	63-00
76.	జ్యోతిష రెమిడీస్	300-00
77.	జాతకమార్తాండం పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
78.	జ్యోతిషవిద్యాప్రకాశిక పాతప్రతికి యథాతథం (కొండపల్లి)	250-00
79.	నాడీజ్యోతిషం	63-00
80.	నక్షత్రపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00

81.	లగ్నపారిజాతం (గోరసవీరభద్రాచార్య)	63-00
82.	గౌతమసంహిత	63-00
83.	హోరరత్నమాల	63-00
84.	జాతకఫల మణిమంజరి	200-00
85.	పుష్కర పంచాంగం (2013-14నుండి 2024-25)	560-00
86.	దశాభుక్తిఫల నిర్ణయం	250-00
87.	వింత జోష్యములు	63-00
88.	షోడశవర్గులు	200-00
89.	రవిగ్రహ సమస్త ప్రభావములు	99-00
90.	చంద్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
91.	కుజ గ్రహ సమస్త ప్రభావములు	99-00
92.	బుధ గ్రహ సమస్త ప్రభావములు	99-00
93.	గురు గ్రహ సమస్త ప్రభావములు	99-00
94.	శుక్ర గ్రహ సమస్త ప్రభావములు	99-00
95.	శని గ్రహ సమస్త ప్రభావములు	99-00
96.	రాహు & కేతు గ్రహముల సమస్త ప్రభావములు	99-00
97.	ఆధునిక గ్రహములు-ఉపగ్రహములు సమస్త ప్రభావములు	99-00
98.	ముహూర్తమార్తాండం	63-00
99.	లఘుజాతకం	63-00
100.	జాతకాలంకారము	63-00
101.	మేషలగ్న ఫలితములు	99-00
102.	వృషభ లగ్న ఫలితములు	99-00
103.	మిధున లగ్న ఫలితములు	99-00
104.	కర్కాటక లగ్న ఫలితములు	99-00
105.	సింహలగ్న ఫలితములు	99-00
106.	కన్యలగ్న ఫలితములు	99-00
107.	తుల లగ్న ఫలితములు	99-00
108.	వృశ్చిక లగ్న ఫలితములు	99-00
109.	ధనుస్సు లగ్న ఫలితములు	99-00
110.	మకర లగ్న ఫలితములు	99-00
111.	కుంభ లగ్న ఫలితములు	99-00
112.	మీన లగ్న ఫలితములు	99-00
113.	నారద సంహిత	200-00
114.	పంచాంగపీఠికలేఖికాగణితం	250-00
115.	తారాబలం - చంద్రబలం (వేరే కొండప్ప)	99-00
116.	సులభలగ్న సాధన (చిత్రాలగురుమూర్తిగుప్తా)	200-00
117.	రాహు కేతువుల యోగము	99-00
118.	ఛాయాగ్రహములు	99-00
119.	జ్యోతిషవిజ్ఞాన దీపిక	63-00

బి.వి.రామన్ గారి గ్రంథములు

120. జ్యోతిష విద్యారంభం	50-00
121 గ్రహభావ బలములు	50-00
122. కాలచక్రదశ	50-00
123. అనుభవ ప్రశ్నాజ్యోతిషం	50-00
124. జ్యోతిషశాస్త్రంలో వాతావరణ భూకంపాలు	50-00
125. పురోగామి జాతకం	50-00
126. భావార్థరత్నాకరం	75-00
127. భారతీయజ్యోతిష సర్వస్వం	75-00
128. అష్టకవర్గ పద్ధతిః	75-00
129. జ్యోతిషశాస్త్రంలో సందేహాలు,సమాధానాలు	75-00
130. ప్రశ్నతంత్ర	75-00
131. ముహూర్తం	75-00
132. విశిష్ట జాతకములు	125-00
133. భారతీయఫలితజ్యోతిషం	125-00
134. 300 ముఖ్యమైన యోగములు	125-00
135. జాతకంపరిశీలించడంఎలా ?	300-00

రాష్ట్రపతి అవార్డుగ్రహీత, మహామహోపాధ్యాయ, వాచస్పతి
శ్రీ మధురకృష్ణమూర్తిగారి గ్రంథములు

136. బృహత్పరాశరహోరాశాస్త్రము-1	200-00
137. బృహత్పరాశరహోరాశాస్త్రము-2	200-00
138. బృహత్పరాశరహోరాశాస్త్రము-3	200-00
139. బృహత్పరాశరహోరాశాస్త్రము-4	200-00
140. భావార్థరత్నాకరము	100-00
141. ముహూర్త చింతామణి	100-00
142. ముహుర్త చింతామణి-పార్టు2	200-00
143. స్వప్న శాస్త్రము	36-00
144. శతయోగమంజరి	50-00
145. వ్రతనిర్ణయకల్పవల్లి	250-00
146. దైవజ్ఞవల్లభం	75-00
147. వసంతరాజశకునమ్ (బృహత్శకునశాస్త్రం)	250-00
148. వాస్తుశాస్త్రవివేకము-1	100-00
149. వాస్తుశాస్త్రవివేకము-2	200-00
150. వాస్తుశాస్త్రవివేకము-3	100-00
151. వాస్తుశాస్త్రవివేకము-4	200-00
152. అనుభవసులభవాస్తు - 1	50-00
153. అనుభవసులభవాస్తు - 2	100-00
154. పంచాంగ వివేకము	99-00
155. వశిష్ఠ సంహిత	360-00
156. పంచపక్షి శాస్త్రం (కేస్‌బైండ్)	200-00



వాస్తులు

1. 40 రోజుల్లో "వాస్తువిద్య" నేర్చుకొనండి	180-00
2. వాస్తుశాస్త్ర రహస్యములు	200-00
3. వాస్తునుబట్టి మీ ఇల్లు	63-00
4. మీరూ మీ వాస్తు	63-00
5. గృహవాస్తు చిట్కాలు	63-00
6. వాస్తు పూజ	63-00
7. వాస్తు సూత్రములు	63-00
8. వాస్తుశాస్త్ర రహస్యాలు	63-00
9. గృహవాస్తు వర్గులు	99-00
10. విశ్వకర్మవాస్తు శాస్త్రరీత్యా మీ ఇంటి ప్లానులు	63-00
11. విశ్వకర్మ వాస్తుశాస్త్రరీత్యా మీఇండ్లఆయములు	99-00
12. విశ్వకర్మ వాస్తు శాస్త్రం(చిత్రాలగురుమూర్తిగుప్తా)	180-00
13. ఆధునిక గృహవాస్తు	99-00
14. శుభవాస్తు	270-00
15. వాస్తుయంత్ర రత్నావళి	120-00
16. వాస్తుశాస్త్రం	120-00
17. హౌస్ ప్లాన్స్	63-00
18. గృహనిర్మాణ వాస్తు	63-00
19. వాస్తు రెమెడీస్	63-00
20. గృహవాస్తు దర్పణం	63-00
21. జ్యోతిష-గృహవాస్తుచంద్రిక	200-00
22. వాస్తురత్నాకరం (కొండపల్లి)	63-00
23. వాస్తుశిరోమణి ,,	120-00
24. వాస్తుసంగ్రహమ్ ,,	63-00
25. పంచవాస్తు పారిజాతం ,,	120-00
26. వాస్తుడిండిమమ్ ,,	63-00
27. వాస్తుదుందిభి ,,	120-00
28. విశ్వకర్మవాస్తుప్రకాశిక (కేస్‌బైండ్)	250-00
29. కృష్ణవాస్తుశాస్త్రము	63-00
30. జలవాస్తు,శల్యవాస్తు (దంతూరిపండరీనాథ్)	99-00
31. మయవాస్తు (గోరసవీరభద్రాచార్య)	120-00
32. వాస్తు జ్యోతి	63-00
33. మన ఇల్లు-మనవాస్తు	99-00
34. వాస్తవ వాస్తుపూజావిధానము	108-00
35. వాస్తు దర్పణం	120-00



మంత్రశాస్త్రాలు



1.	మంత్రసాధన	63-00
2.	తంత్రజాలం	63-00
3.	మంత్రశక్తి	63-00
4.	దత్తాత్రేయ తంత్రవిద్య	63-00
5.	దత్తాత్రేయ మూలికాతంత్రమ్	63-00
6.	తాంత్రిక పంచాంగం	63-00
7.	యక్షిణీ తంత్రం	63-00
8.	మంత్రానుష్ఠాన చంద్రిక	63-00
9.	సర్వదేవతా మంత్రకవచములు	63-00
10.	మంత్రాక్షరాలరహస్యం (బీజాక్షరనిఘంటువు)	63-00
11.	సర్వదేవతా మంత్రరత్నావళి	63-00
12.	సదాచార దీపిక	63-00
13.	యోగినీ-వామకేశ్వరతంత్రం	63-00
14.	ప్రపంచసారతంత్రం	63-00
15.	బదనిక తంత్రమ్	63-00
16.	ఉచ్ఛిష్ట గణపతి తంత్రమ్	63-00
17.	గుప్త సాధన తంత్రం	63-00
18.	గంధర్వ తంత్రమ్	63-00
19.	సౌందర్యలహరి (మంత్రయంత్రరత్నావళి)	63-00
20.	యంత్ర మంత్ర తంత్ర	63-00
21.	పాశుపత తంత్రం	99-00
22.	పంచదశ మహాఖడ్గ తంత్రం	99-00
23.	రుద్రాష్టాధ్యాయః	99-00
24.	మంత్రసిద్ధి	120-00
25.	పరశురామతంత్రమ్	108-00
26.	శ్రీలలితావిలోమ పంచదశీ	108-00
27.	శ్రీ గురు తంత్రం	108-00
28.	గాయత్రీ తంత్రమ్	108-00
29.	మహాశక్తి మంత్ర తంత్ర రహస్యాలు	150-00
30.	శ్రీ దుర్గ తంత్రమ్	200-00
31.	మహామృత్యుంజయఅమృతపాశుపతమ్	200-00
32.	సర్ప (నాగ)తంత్రం	250-00
33.	హవన తంత్రం	250-00
34.	షోడశనిత్యతంత్రం	250-00
35.	శాక్తేయతంత్రం	250-00

36. రుద్రయామళతంత్రం	250-00
37. లక్ష్మీప్రత్యంగిరా తంత్రమ్	250-00
38. హిరణ్యశూలినీ తంత్రమ్	250-00
39. మాయాప్రత్యంగిరా తంత్రమ్	250-00
40. శ్రీ విశ్వరూప ప్రత్యంగిరా తంత్రమ్	250-00
41. స్వర్ణాకర్షణభైరవతంత్రం	250-00
42. కాశీవిశాలాక్షి తంత్రం	250-00
43. శాంతితంత్రమ్	250-00
44. యంత్రసిద్ధి	360-00
45. శ్రీ లక్ష్మీ తంత్రమ్	360-00
46. మంత్రమహోదధి (స్త్రీదేవతాకల్పమ్)	360-00
47. మంత్రమహోదధి (పురుషదేవతాకల్పమ్)	360-00
48. మంత్రశాస్త్రం (గ్రంథము)	360-00
49. ప్రత్యంగిరాకృత్యాతంత్రం	360-00
50. కామధేనువు తంత్రం	360-00
51. శూలినీదుర్గాతంత్రం	360-00
52. శ్రీవిద్య రహస్యం	290-00
53. కులార్ణవ తంత్రమ్	150-00
54. ఆచార్య సిద్ధ నాగార్జునతంత్రం (ఒరిజనల్)	390-00
55. సిద్ధమూలిక రహస్యం (మంత్ర,యంత్రసహితం)	63-00



గ్రంథాలు - ఆరాధనలు

1. భగవద్గీత శ్లోక తాత్పర్య సహితం	54-00
2. భగవద్గీత (వచనం)	99-00
3. భగవద్గీత శ్లోకతాత్పర్యం-కేసుబైండింగ్	72-00
2. గణేశ ఆరాధన 1	99-00
3. గణేశోపాసన 2	99-00
4. నవగ్రహవైభవం	99-00
5. నవగ్రహ రెమెడీస్	99-00
6. నవగ్రహ వేదం	99-00
7. శనిగ్రహారాధన	99-00
8. ఆదిత్యారాధన	99-00
9. సుబ్రహ్మణ్యారాధన	99-00
10. శ్రీ శివ ఆరాధన	99-00
11. లక్ష్మీ ఆరాధన	99-00
12. హనుమదారాధన	99-00
13. లలితారాధన	99-00

14.	శ్రీ చక్రారాధన	99-00
15.	గాయత్రీ ఆరాధన	99-00
16.	వీరభద్రారాధన	99-00
17.	కుజగ్రహారాధన	99-00
18.	భైరవారాధన	99-00
19.	దైవారాధన	99-00
20.	గీతారాధన (భగవద్గీత శ్లోకతాత్పర్యసహిత)	99-00
21.	శ్రీవేంకటేశ్వరాధన	99-00
22.	హయగ్రీవారాధన	99-00
23.	లక్ష్మీనరసింహారాధన	99-00
24.	శ్రీ బాలాత్రిపురసుందరీ స్తోత్ర కదంబం	99-00
25.	దేవీ లీలామృతం	99-00
26.	పురాణపండ సుందరకాండ వచనం	99-00
27.	పురాణపండ రామాయణం	99-00
28.	పురాణపండ భారతం	99-00
29.	పురాణపండ భాగవతం	99-00
30.	(సూరి) వాల్మీకి రామాయణం	99-00
31.	కాలసర్ప యోగం	99-00
32.	నిత్య జీవితములో రుద్రాక్షలు	99-00
33.	నిత్య జీవితములో నవరత్నాలు	99-00
34.	వేదసూక్తములు	99-00
35.	వేమన పద్యసారామృతం	99-00
36.	పండగలు పర్వదినాలు	99-00
37.	సూక్తిరత్నాలు	99-00
38.	హనుమచ్చరిత్ర	99-00
39.	నవగ్రహ దర్శనమ్	99-00
40.	నిత్యజీవితంలో నవగ్రహాలు	99-00
41.	సాలగ్రామములు	99-00
42.	గురుశుక్ర ప్రభావము చంద్రకళానాడీ	99-00
43.	శనిగ్రహరెమిడీస్	99-00
44.	జాతకసుధాసారము-జాతకమోక్షప్రదాయిని	99-00
45.	వివాహజ్యోతిషమంజరి-మ్యారేజ్‌మ్యాచింగ్‌గైడ్ (సాయిగణపతిరెడ్డి)	99-00
46.	మీపుట్టినతేదీనిబట్టి మీజీవితరహస్యాలు (న్యూమరాలజీ లైఫ్‌గైడ్) ,,	99-00
47.	మీఅదృష్టానికి (పేరు) నేమ్‌కరక్షన్ ,,	99-00
48.	న్యూమరాలజీ రెమిడీస్	99-00
49.	మూకపంచశతీ	99-00
50.	శ్రీరామకర్ణామృతం	99-00
51.	రహస్యకుక్కుటశాస్త్రం	300-00
52.	ఉపాసన విధానం	99-00
53.	పంచమవేదం మహాభారతం	99-00

54.	దేవుళ్ళు డాట్ కామ్		99-00
55.	గణపతిభాష్యం		99-00
56.	యజుర్వేద ఉపనయనవివాహప్రయోగమంజరి		99-00
57.	నవయోగులు		99-00
58.	ఆంధ్రప్రదేశ్‌లోనిదర్శించవలసిన ప్రముఖదర్గాలు		99-00
59.	సకలదేవతాఅష్టోత్తరాలు(పెద్దది)-(180అష్టోత్తరశతనామావళులతో)		99-00
60.	సకలదేవతా అష్టోత్తరశతనామావళులు (కేస్‌బైండింగ్)		216-00
61.	సకలదేవతా సహస్రనామములు		99-00
62.	ఆధ్యాత్మిక సూక్తి నిధి		99-00
63.	బ్రాహ్మణులు గోత్రాలు,ప్రవరలు		99-00
64.	సర్వదేవతాస్వరూపుడు శ్రీ వేంకటేశ్వరుడు		99-00
65.	శ్రీ లక్ష్మీసన్నిధి		99-00
66.	శ్రీలక్ష్మీగణపతి హోమకల్పం		99-00
67.	మార్షల్‌ఆర్ట్స్ (కరాటే,కుంగ్‌ఫూనేర్చుకోండి)		99-00
68.	మ్యాజిక్‌గైడ్		99-00
69.	చదరంగం		99-00
70.	పంచముఖ హనుమత్ వైభవం		63-00
71.	గరుడపురాణం		40-00
72.	మాఘపురాణం		36-00
73.	శివపురాణం		36-00
74.	వైశాఖపురాణం		36-00
75.	కార్తీక పురాణం		36-00
76.	కార్తీక పురాణం (చిన్నది)		25-00
77.	సర్వకార్యసిద్ధికి రామాయణపారాయణ		63-00
78.	పెద్దబాలశిక్ష		50-00
79.	గాయత్రీ మహిమ		36-00
80.	వృక్షదేవతలు		63-00
81.	యాజుష స్మార్త సంస్కార చంద్రిక		200-00
82.	సనాతనవైదిక బ్రాహ్మణస్మార్తాగమకల్పమ్		150-00
83.	చతుర్వేదములు		120-00
84.	నవగ్రహారాధన		120-00
85.	తాళపత్ర సమాహార గోపురం		120-00
86.	మనుధర్మ శాస్త్రం (వచనంలో...) (కేస్‌బైండు)		250-00
87.	మానవధర్మములు		120-00
88.	వేదమంత్ర సంహిత		120-00
89.	సహస్రలింగార్చన		120-00
90.	శ్రీ శివగీత		120-00
91.	ద్వాదశఉపనిషత్తులు		120-00
92.	పురాణపండవారి సౌందర్యలహరి	(కేస్‌బైండ్)	250-00
	(శ్లోకతాత్పర్యసహిత విపులవ్యాఖ్యతో)	సాదా	120-00
93.	బృహత్ శివ స్తోత్ర రత్నాకరము		200-00
94.	బృహత్ దేవీ స్తోత్రరత్నాకరము		200-00
95.	బృహత్ విష్ణు స్తోత్రరత్నాకరము		200-00

96. కేదారనాథ్ బదరీనాథ్ యాత్రాగైడు	63-00
97. దక్షిణావృత శంఖములు	63-00
98. 108 దివ్యదేశాల విష్ణుక్షేత్రదర్శని	36-00
99. ధర్మసింధువు(కేస్‌బైండింగ్)	270-00
100. భారతీయ శైవక్షేత్రయాత్రాదర్శిని	99-00
101. చిలుకూరి బాలాజీచరిత్ర	36-00
102. భగవత్‌స్తుతి	63-00
103. సూర్యోపాసన	36-00
104. కాశీఖండం	250-00
105. దేవీభాగవతం	360-00
106. శ్రీ ఆంజనేయం	216-00
107. ధర్మసందేహాలు	216-00
108. ఆధ్యాత్మిక దైవిక వస్తువులు	250-00
109. రామాయణం	600-00
110. పోతన భాగవతం	900-00
111. శివమంత్రములు	63-00



వైద్య గ్రంథాలు

1. ఆహారం ఆరోగ్యం	36-00
2. మూలికావైద్య చిట్కాలు	36-00
3. ఆయుర్వేద వైద్య చిట్కాలు	30-00
4. గృహవైద్య రహస్యాలు	36-00
5. గృహవైద్యసారం	36-00
6. హోమియోవైద్యం (ద్వాదశలవణచికిత్స)	63-00
7. ప్రకృతివైద్యం	36-00
8. ఆహారం-వైద్యం	99-00
9. సంపూర్ణ ఆయుర్వేద-చిట్కా వైద్యం	99-00
10. ఆయుర్వేదమ్	36-00
11. ఆయుర్వేద మూలికావైద్యదీపిక	99-00
12. దుంపకూరలు, ఆకుకూరలు, కాయగూరలు (వాడకం - ఉపయోగాలు)	99-00
13. ఏకమూలికావైద్యం	99-00
14. అష్టాంగ హృదయం (4భాగాలు)	1200-00
15. రహస్యసిద్ధయోగవైద్యసారమ్	99-00
16. ప్రాథమిక హోమియోవైద్యం	99-00
17. ఒబెసిటీ	99-00
18. హెల్త్‌గైడ్	99-00
19. ఆయుర్వేదం-జీవనవేదం	99-00
20. ఫుడ్‌థెరపి	63-00

21.	న్యాచురల్‌థెరపి	99-00
22.	సంపూర్ణఆరోగ్యానికి 20ని॥	63-00
23.	కీళ్ళనొప్పులు మీ సమస్యలైతే...	99-00
24.	యోగామంత్ర	63-00
25.	యోగా మండే టు సండే	63-00
26.	హెర్బల్ మెడిసిన్-హెల్త్‌టుడే	99-00
27.	హెల్త్‌ఫైల్	108-00
28.	వస్తుగుణపాఠం	250-00
29.	రసాయన వాజీకరణ తంత్రం	150-00
30.	వస్తుగుణ మకరందం	400-00
31.	నాటువైద్యం -(కేస్‌బైండ్)	360-00
32.	నాటువైద్యం (చిన్నది)	99-00
33.	ప్రాణాయామము-యోగ	63-00



అయ్యప్ప - భవానీ రకాలు

1.	శ్రీ అయ్యప్ప లీలామృతం	30-00
2.	శ్రీ అయ్యప్ప భజనపాటలు	63-00
3.	శ్రీ అయ్యప్ప పూజాకల్పం	20-00
4.	శ్రీ అయ్యప్ప భక్తి గీతాలు	20-00
5.	హారతిగైకొనుమా	40-00
6.	శ్రీ అయ్యప్ప దీక్ష F	10-00
7.	శ్రీ అయ్యప్ప భజనమాల F	10-00
8.	శ్రీ అయ్యప్ప నిత్యపూజ P	10-00
9.	శ్రీ అయ్యప్ప నిత్యనియమావళి P	10-00
10.	భవానీదీక్ష (శ్రీ భవానీ లీలామృతం)	36-00
11.	దేవీలీలామృతం	99-00
12.	శ్రీ దేవీ పూజాకల్పం	20-00
13.	దేవీ భక్తిగీతాలు	20-00
14.	భవానీదీక్ష P	10-00
15.	దేవీ భక్తిమాల F	10-00
16.	శ్రీ అయ్యప్ప భజనావళి	120-00
17.	అయ్యప్పపూజావిధి (జేసుదాసుసాంగ్స్‌తో)	24-00



భజనలు - కీర్తనలు

1.	అన్నమయ్య కీర్తనలు	20-00
2.	శ్రీరామదాసు కీర్తనలు	20-00
3.	సర్వదేవతా మంగళహారతులు	20-00
4.	వసుంధర మంగళ హారతులు	25-00
5.	సౌభాగ్య దేవతా మంగళహారతులు	36-00
6.	సర్వదేవతా భజనలు	36-00
7.	చిట్టి పొట్టి పాటలు	10-00
8.	జాతీయ గీతాలు	10-00
9.	దేశభక్తి గీతాలు	36-00
10.	పండుగలు-పుణ్యక్షేత్రాలు భక్తిగీతాలు	36-00
11.	గొబ్బిళ్ళపాటలు,లాలిపాటలు,కోలాటపాటలు	36-00
12.	అన్నమయ్య సంకీర్తనలు	99-00
13.	పెళ్ళిపాటలు-స్త్రీలపాటలు	36-00
14.	భక్తానంద భజనకీర్తనలు(ఓల్డ్‌సినీస్టైల్)	36-00
15.	సర్వదేవతాభక్తిమణిమాల	36-00
16.	బతుకమ్మ ఉయ్యాల పాటలు	36-00
17.	అన్నమయ్య సంకీర్తనానిధి(1000కీర్తనలు)	270-00



హిట్ సాంగ్స్



1.	ఘంటసాల భక్తిగీతాలు-భగవద్గీత	36-00
2.	ఎస్.పి.బాలు భక్తిగీతాలు	36-00
3.	ఘంటసాల సుమధురగీతాలు	99-00
4.	పి. సుశీల సుమధురగీతాలు	99-00
5.	ఎస్.పి. బాలు సుమధురగీతాలు	99-00
6.	ఎస్.జానకి సుమధురగీతాలు	99-00
7.	వేటూరి సుందరరామమూర్తిహిట్స్	99-00
8.	సర్వదేవతా సినీభక్తిగీతాలు	99-00



స్త్రీలకు ఉపయుక్త పుస్తకములు

1.	శ్రీకాంతామణి వంటలు (వెజ్)	63-00
2.	శ్రీకాంతామణి వంటలు (నాన్‌వెజ్)	63-00
3.	శాకాహార వంటలు	30-00
4.	మాంసాహారవంటలు	30-00
5.	చిట్టిచిట్కాలు	30-00
6.	అందానికి చిట్కాలు	30-00
7.	పిల్లల పేర్లు (పెద్దది)	30-00
8.	పిల్లల పేర్లు (చిన్నది)	10-00
9.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ శారీబోర్డర్స్	36-00
10.	లేటెస్ట్ ఎంబ్రాయిడరీ డిజైన్స్	36-00
11.	చిన్నారులకు చిరుతిళ్ళు	30-00
12.	పసందైన ఫాస్ట్‌ఫుడ్ వంటలు	30-00
13.	పలావ్‌లు, ఫ్రైడ్ రైస్‌లు, వెరైటీరైస్‌లు	30-00
14.	వేపుళ్ళు-ఇగుర్లు	30-00
15.	బ్రేక్‌ఫాస్ట్ వంటలు	30-00
16.	పండుగలలో చేసుకొనే పిండివంటలు	30-00
17.	మైక్రోవోవెన్ వంటలు	99-00
18.	సర్వదేవతాభక్తిమాల	36-00
19.	పిల్లలపేర్లు (బాబు)	36-00
20.	పిల్లలపేర్లు (పాప)	36-00
21.	మోడ్రన్ మెహంది (గోరింటాకు డిజైన్స్)	36-00
22.	మోడ్రన్ పిల్లలపేర్లు	99-00
23.	నోరూరించే నాన్‌వెజ్‌వంటలు	99-00
24.	మోడ్రన్ టైలరింగ్ (లేడీస్ & జంట్స్)	99-00

వివిధ రకములు

ఎందరోమహానుభావులు	270-00
యోగాసనాలు	36-00
సూర్యనమస్కారములు	36-00
పొడుపు కథలు (చిన్నవి)	10-00

హిందీ-తెలుగు-స్వబోధిని	20-00
ఇంగ్లీషు-తెలుగు-స్వబోధిని	20-00
జనరల్ నాలెడ్జ్	20-00
నూరు ఎక్కాలు	10-00
1-100 టేబుల్ బుక్	10-00
1-100 టేబుల్‌బుక్ (క్రౌన్‌సైజు)	4-50
శ్రీరామకోటి	27-00
శ్రీశివకోటి	27-00
మేజిక్	30-00
అంకెలతో గారడీ	30-00
హృదయస్పందన (కవితలు)	30-00
వాత్స్యయన కామసూత్రాలు	36-00
ఎ.పి.టూరిస్ట్ గైడు	36-00
ఇంద్రజాల రహస్యాలు	30-00
మహేంద్రజాల రహస్యాలు	30-00
శరీరభాష (బాడీ లాంగ్వేజ్)	99-00
క్రియాయోగం	36-00
ఆనందంగా జీవిద్దాం	99-00
హరిశ్చంద్ర నాటకం	50-00
వాత్స్యాయనకామసూత్రాలు	99-00
పంచసాయకం	99-00
రతిరహస్యాలు	99-00
అనంగరంగం (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
శృంగారకేళి (కంభంపాటి స్వయంప్రకాష్)	99-00
గాయత్రీవిజ్ఞాన్	99-00
చింతామణి (నాటకం)	50-00
బాలనాగమ్మ	50-00
కాళహస్తి స్త్రీల వ్రతకథలు	36-00
కాళహస్తి రామాంజనేయ యుద్ధం(బదిరెడ్డి)	50-00
కాళహస్తి గోవింద నామాల భగవద్గీత	36-00
కాళహస్తి గృహవాస్తు చింతామణి	99-00
కాళహస్తి గృహవాస్తు మర్మాలు (బైండు)	63-00
రామరాయవాస్తుశాస్త్రం(ముద్రగడరామారావు)	90-00
ఎం.ఎస్.ఆర్.హనుమాన్‌చాలీసా	10-00
ఎం.ఎస్.ఆర్.సుందరకాండ	80-00
బ్రహ్మంగారిజీవితచరిత్ర (జవంగుల)	125-00
శ్రీ ఆదిశంకరాచార్య దివ్యచరితామృతం	40-00
కాశీరామేశ్వర మజిలీ కథలు	63-00
శ్రీలలితాసహస్రనామము(భాస్కరభాష్యం)	600-00

ప్రకృతిసిద్ధాంతములు-వేదవిజ్ఞానము-ఫలితజాతక సూత్రములు		595-00
ముదుండి విశ్వనాథరాజుగారి గ్రంథములు		
విశ్వకర్మ ప్రకాశము		80-00
ప్రాచీనవాస్తుశాస్త్రాలు-ఆధునికవాస్తుపరిశీలన	,,	250-00
నారద సంహిత	,,	150-00
వాస్తురాజవల్లభము-మూలానువాదము	,,	60-00
మయమతము - వచనము	,,	80-00
బృహత్సంహిత - వచనము	,,	160-00
వాస్తువిజ్ఞానజ్యోతి		......
పురోహిత దర్శని (గోరసవీరభద్రాచార్య)		....
విశ్వకర్మవాస్తువిద్యారహస్యములు	,,	....
వాస్తు విజ్ఞాన చంద్రిక	,,	....
మహాదశా పారిజాతం	,,	....
వాస్తు నారాయణీయం	,,	120-00
యోగావళీఖండం	,,	120-00
ముహూర్తసింధువు		150-00
సర్వార్థచంద్రిక (4భాగాలు)		1208-00
మీరే న్యూమరాలజిస్ట్ (దావూద్)		370-00
నిర్ణయసింధు (2భాగాలు)		590-00
సాయి...	,,	45-00
శ్రీ దుర్గానందలహరి	,,	200-00
ఆరతిసాయిబాబా	,,	11-00
ప్రతిష్ఠకల్పః(సాగి నరసింహమూర్తి)		500-00
తాజుద్దీన్‌బాబా సచ్చరిత్ర		100-00



సుమారు 100 సం॥రాలు నాటి ప్రాచీన ప్రతులు (జిరాక్స్ ప్రింట్)

శ్రీరామ మంత్రానుష్ఠానము	300-00
శ్రీరామనవరాత్రోత్సవకల్పః	300-00
సీతారామ కథా సుధ అయోధ్యకాండ	200-00
సీతారామ కథా సుధ బాలకాండ	150-00
అరణ్యకాండ	100-00
శ్రాద్ధము ఎందుకు పెట్టాలి ? షోడశ సంస్కారములు	200-00
స్మార్త కాపర్ది కారికలు	200-00
నపుంసక సంజీవనము, వైద్య శిరోమణి	200-00
విషవైద్య చింతామణి	200-00
హేమాద్రి సూరిణా ప్రాయశ్చిత్తాధ్యాయః	300-00
సర్వమూలికా గుణరత్నాకరం	300-00
ఆపస్థంబీయ ధర్మసూత్రాలు	300-00
సర్వశాంతి దర్పణం - అపర ప్రయోగ దర్పణం	200-00

మావద్ద లభించు గ్రంథములు...మోహన్ పబ్లికేషన్స్, కోటగుమ్మం,రాజమహేంద్రవరం.

గణకరంజని	200-00
సంతాన దీపిక	200-00
తిథినిర్ణయ కాణ్డః	250-00
ముహూర్త దర్పణం	200-00
జ్యోతిష శాస్త్ర రత్నము (శ్రీపతిజాతక పద్ధతి)	250-00
లఘుతాచకము	200-00
శ్రీ వైఖనస పైతృమేదిక ప్రయోగః	300-00
స్మృతి రత్నాకరము (ధర్మశాస్త్రం)	400-00
జాతకామృతతసారం	300-00
జాతక బోధిని	300-00
సంగీత విద్యాదర్పణం	300-00
సంగీత సర్వార్థసారసంగ్రహం	300-00
ముహూర్త మార్తాండం(టీకతాత్పర్యం)	450-00
జాతకరహస్యం	200-00
రాజమార్తాండం	200-00
ఆయుర్దాయదీపిక	200-00
వైద్యామృతం	200-00
అనుపానమంజరీ	200-00
నవగ్రహశాంతి విధానం-ఉదకశాంతి విధిః	200-00
చికిత్సరత్నము	200-00
స్వరచింతామణి	200-00
ద్వాదశలోహ భస్మవిధానం	200-00
దైవజ్ఞయశో విభూషణం	200-00
అనుపాన రత్నకరము	200-00
కాలామృతము	250-00
దైవజ్ఞకర్ణామృతము	300-00
రసేంద్ర చింతామణి	300-00
రసరత్న సముచ్చయం	300-00
వస్తుగుణరత్నాకరము	300-00
హోరానుభవదర్పణము	360-00
విశ్వకర్మ ప్రకాశిక వాస్తుశాస్త్రము	250-00
స్త్రీజన కల్పవల్లి	450-00
సంగీత సర్వార్ధ సంగ్రహం	300-00
సంగీత సుధాసంగ్రహము	250-00
అర్క ప్రకాశము	200-00
సంగీత మార్తాండము	200-00
సంగీత ప్రధమబోధిని	200-00
వైద్యకల్పతరువు	200-00
రసప్రదీపిక	250-00
గణకానందము	250-00

శ్రీ లలితాసహస్రనామావళిః-వివరణాత్మక భావంతో	200-00
నవచండీ వేదోక్త శ్రీ దేవీ పూజాకల్పం	200-00
శ్రీ గాయత్రీ అనుష్ఠాన తత్త్వప్రకాశిక	360-00
సంగీతమార్తాండము	250-00
సారావళి	360-00
భేషజకల్పము	200-00
గురుశిష్య ఆయుర్వేద వైద్యచింతామణి	360-00
జాతకమణి	200-00
సర్వశకున ప్రకాశిక	200-00
యాజుష ప్రయోగ చంద్రిక	250-00
శిక్షావల్లీ-ఆనందవల్లీ-భృగువల్లీ	300-00
వసంతరాజ శకునము	250-00
తొట్టి వైద్యం	450-00
జ్యోతిష సిద్ధాంత సంగ్రహము (పంచాంగ గణితం)	300-00
సహస్ర యోగప్రకాశిక	300-00
శ్రీవిద్యారహస్యం	290-00
మహర్షుల చరిత్ర 1,3 300+300	
వేంకట సోమయాజీయం అను ధర్మశాస్త్రకాండము	250-00
శ్రీఆంజనేయం	216-00
రాశితుల్యావత్సర ఫలితం	200-00
నాడి జ్యోతిష విశ్లేషణ	400-00
రహస్యకుక్కుటశస్త్రం	300-00
స్త్రీ ధర్మరత్న బాండాగారము	200-00
శైవోత్సవరత్నాకరం	300-00
యాజుషప్రయోగ చిన్తామణి	300-00
సుస్వర ఋగ్వేద ప్రయోగదర్శిని	300-00
ఆయుర్వేద వైద్య సంగ్రహం	300-00
వశిష్ఠ సంహిత	360-00
హోమియోపతి గృహవైద్యం	200-00
వ్రతచూడామణి	300-00
వైశ్యధర్మప్రకాశిక	300-00
ఆలయ నిత్యార్చన పద్ధతి	200-00
స్మృతిముక్తాఫలం	300-00
ఆపస్తంబయల్లాజీయమ్	300-00
జ్యోతిషశాస్త్రసంగ్రహము	200-00
కర్మవిపాకాఖ్యయం	360-00
ముహుర్త రత్నావళి	250-00
సుదివిలోచనం	300-00
ఉత్తర కాలామృతం	200-00
సర్వవిషయ సర్వస్వసంగ్రహం	200-00